UNIVERSAL LIBRARY
OU_204394
UNIVERSAL LIBRARY

OUP—552—7-7-66—10,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. Accession No.

Author

Title

This book should be returned on or before the date last marked below.

# నా పడమటి ప్రయాణం

అనువాదము

అడివి బాపిరాజు
విద్వాన్ విశ్వం

నాలుగు రూపాయలు బి. జి.

నా తండ్రిగారికి

వారికి నా మీద ఎంతో నమ్మకం

— కరుణా

# ప్రకరణాలు


| | | పుట |
|---|---|---|
| 1. | పూర్వరంగం | 1 |
| 2. | పైమెరుగు | 35 |
| 3. | సమాజం | 56 |
| 4. | చేయరానివి | 76 |
| 5. | తెల్లరంగు పిల్లదేవుళ్లు | 111 |
| 6. | మా విచారము | 136 |
| 7. | భాగ్యవిధాతలు | 148 |
| 8. | తిరుగుబాటు | 165 |
| 9. | రంగు | 181 |
| 10. | ప్రేమ, కామము, నీతి | 204 |
| 11. | నమ్మకం | 238 |
| 12. | పేదతనము — దురభిమానము | 254 |
| 13. | ఇంకా ముగియలేదు | 275 |

# ప్రవేశిక

కరకాగారు జగద్విఖ్యాతి పొందిన ఆంగ్లభాషా రచయితలు. గాఢ దేశాభిమాని, నవీన జీవితాభిమాని. ఆలా అవడంచేత దేశం మహా వేగంతో స్వరాజ్యం సంపాదించుకొని ప్రపంచంలోని మహా రాజ్యాలతో సమానం కావాలని ఆశిస్తాడు కరకాగారు.

ఇంగ్లండులో ఆక్సుఫర్డు విశ్వవిద్యాలయంలో చదువుకొన్న ధీమంతుడు. బాపుజీ అంటే ఎంతో గౌరవం వీరికి.

నుడికారంతో కాకుడితో రాసిన ఈ చక్కని ఆంగ్లభాషను సాధ్యమైనంతవరకూ తెనుగు నుడికారంలోకి మార్చాలని ప్రయత్నం చేశాము. మా ప్రయత్నం పాఠకలోకం ఎదుట పెట్టినాము. మీ సహృదయత్వం సర్వవిధాలా వాంఛిస్తున్నాము.

25 ఏప్రిల్ 1947
హైదరాబాదు-ద.

అడివి బాపిరాజు,
విద్వాన్, విశ్వం.
అనువాదకులు.

# నా పడమటి ప్రయాణం

## పూర్వరంగం

**బా**రిస్టరీ ఉత్తమపరీక్షలో ఒకతూరీ, ఐ. సి. యస్‌లో. ఒకతూరీ బాగా అపజయంపొందినప్పటికీ నాకింకా బహుపెద్దమర్యాద వుంది. రెండోతూరి ఆ ఘనకార్యం జరిగినప్పుడు మా నాన్నగారనేశారు. "బాగా అభివృద్ధికొస్తాడనీ ఒకప్పుడిండియాలో నన్ను గ్లార్చి, అనుకునేవారనీ, యిప్పుడు నా పేరు మంటలో కలిసిపోయిందనీ.

నాకు బుద్ధొచ్చినప్పటినుంచీ మర్యాద నా అడుగుజాడల్లో నడచింది. గౌరవమూ, సంప్రదాయమూ, ప్రతిష్ఠా గల కుటుంబానికి చెందినవాణ్ణి. మా నాన్న మర్యాదస్థుడైన ప్రభుత్వోద్యోగి. ఒక మాటనిపించుకోకుండా ఉద్యోగం చేసి విశ్రాంతిపుచ్చుకున్నవాడు. అంతకుముందు వారితండ్రిఅంతే, వారి తాతా అంతే. అందఱూ పెద్ద మనుష్యులు. చాతుర్యమూ లోకజ్ఞతా, విచక్షణా గలవారు.

సరే యథాపూర్వంగానే, నేను చక్కగా చదువుకునేవాణ్ణి, మర్యాదస్థుణ్ణి గనుక ఉద్యోగానికే నన్ను ఉద్దేశించారు. మా అవ్వ చెప్పిన సంగతొకటి జ్ఞాపకముంది. మా పూర్వుడొకాయన చనిపోగా స్టార్ ఆఫ్ ఇండియా పతకం వెనక్కివ్వాలిసొచ్చింది. ఆమెఏమో దానికి వెనక ఓ గుర్తుపెట్టి, ఎన్నటికైనా ఆ పతకం తిరిగీ నాకు ప్రసా

దింపబడుగాకయని ప్రార్థించుకొని యిచ్చివేసిందట. కాని తర్వాత నీతి విలువ మారింది. నేను గానీ నా సంతానంలో యెవ్వరుగానీ మరీ ఆ పతకం మొగంచూడరనేది విస్పష్టమేగదా!

నేను పార్శీని. అదేమంత విశేషంకాదు. భారతీయులకన్నా మాకొక ప్రత్యేకతుందా? ఆ ప్రత్యేకత నిరర్థకమూ అనవసరమూ కూడా-చూపేందుకు మా ప్రాచీనపర్షియా సంబంధాన్ని చెప్పుకోవడం మా వారిలో చాలామంది మామూలుగాచేసే పొరపాటే మేము పర్షియావదలి 1300 యేండ్లయింది. ప్రామథియానిజం మత చిహ్నం విడిస్తే, మిగతావారెంత భారతీయులో మేము అంతే.

మా ప్రవక్త జెరాతుస్ట్రా, మా వేదం జెండ్ అవెస్తా. మాకో అగ్నిదేవాలయం వుంది. మేమక్కడ ప్రార్థనలు చేస్తాము. మౌనమౌన భవనశిఖరంమీద మృతులను గ్రద్దలకు వేస్తాము. జెరాతుస్ట్రా ఉవాచ ఉందోలేదో మాలో యెకొద్దిమందికో తెలుసును కానీ, నీత్షే మా మతవేదాంతం రాశాడు. చదివినవాళ్ళు మరీతక్కువ. ఇది మా విశిష్టత మా జాతిలక్షణ అసహజత. మాలో యే మహాత్మ్యమూ లేదు. మా వాళ్లంతా బాంకు గుమాస్తాలూ, బేహారులూ, సహజంగా తిరుగుబోతుజాతి. చక్కని గాలి యిలా విసిరేప్పటికి ఆ జాతి భారత తీరంలో దిగింది. తదాదిగా, ప్రజాభిప్రాయమెలాపోతే అలా వెళుతున్నాం. బ్రిటిష్ రాజ్యం దృఢంగా బలంగా ఉన్నప్పుడు మేం ప్రభుభక్తి పరాయణులం. ఇప్పుడు కాంగ్రెసుభారీప్రవాహంపొంగిరావడం, భారత జాతీయోద్యమం పెరగడంతో, దేశానికై మనకర్తవ్యమిదని మాజాతి జాగృతమైంది. అరబ్ ఇస్లాం ఉప్పెననుంచీ పవిత్రాగ్నిని రక్షించు

కునేందుకై పదమూడు శతాబ్దులక్రింద పర్షియానుంచి పారివచ్చి నప్పుడు మా కాశ్రయమిచ్చింది యీ దేశం. ప్రపంచంలో మా సంఖ్య నూరువేలు. ఈ సంఖ్య సరియైందని ఋజువుచెయ్యడానికి పూనుకోను. అసలుసంగతి, మేము భారతంలో అత్యల్పసంఖ్యాకుల మనేదే అయినా యూధులలాగా డబ్బుసంపాదనలోనూ, ముఖ్యస్థానాలాక్రమించడంలోనూ మాది సహజప్రజ్ఞ.

ఏ విధంగానూ మాది గొప్పజాతికాదు. మాలో ప్రపంచ ప్రఖ్యాతుల్లేరు. అంతపెద్దదానికి మేమూహించం. సంకుచితబుద్ధి. విశాల దృష్టి తక్కువ. మేమూట్టెదూరం వెళ్లం. వెళ్ళాలనే వారివిషయంలో మాకంత నమ్మకంలేదు. చుట్టూ దినమూ కన్పించేవే మాకర్థమవు తాయి. ఎక్కువగా పెద్దపట్టణాల్లోనేఉన్నా చిన్న పట్టణాల రకం మనుష్యులం.

అదీ నా జీవితానికి పూర్వరంగం. ఎలాగో, రుస్తుమో సొహ్రాబో మా పూర్వీకులుకదా అని గర్వపడే వాణ్ణొక్కప్పుడు. మా వంశం కనీసంమరీ మరీ పెద్ద అనే నమ్మకంలో పెంచారు. అంత కులీనత కష్టంగా ఉండేది. చిన్నప్పుడు నా స్వతంత్రాన్ని కది ఆటంకంగా తలచాను. మా మతపవిత్రతకూ, జాతిపరిశుద్ధతకూ, కుటుంబమర్యాదకూ, న-వాంఛలూ, ఆదర్శాలూ సదాలొంగిపోయ్యేవి క్రమంగా మిగతాబాధ్యతలు తలసూపినవి. పర్షియావంశజత్వం నన్ను ఎంతో దూరంతీసికెళ్ళలేదనీ, ఎన్నోతరాలనుంచీఉన్నట్టే ఇంతకూ యిండియాలోనే నాజీవితం గడపవలసివుందనీ, యీ సత్యాన్నెంత త్వరగాగ్రహిస్తే అంతమంచిదనీ తెలుసుకోనమొదలెట్టాను. బాల్య

ములో ఉన్నదున్నట్లు అనుభవించాను. మిథ్యానటనలతో జీవితమారంభించాలనే తలంపువదలివేశాను. చాలాఏళ్ళ తర్వాత యింకో సంబంధం కల్పించుకున్నాను. అది కులమూ, ఆదర్శమూ, మతమూ జాతీ వీనిమీద ఆధారపడలేదు. మా దేశస్థులందరిలాగే నేనూ పక్కనున్న కోట్లమందివలెనే పుట్టుకతోనే నల్లవాణ్ణనే సత్యంమీద అది ఆధారపడింది. మిగతావర్గీకరణాలన్నిటికన్నా నన్నిది యథార్థంవరకు తీసుకువెళ్ళింది.

1911 లో పుట్టాను. కాలానుగుణంగా కుటిలనీతివ్యాప్తయుగాత్పూర్వయుగానికి చెందినవాణ్ణి. కానీ స్వభావతఃయుద్ధజాతుణ్ణి. అభిప్రాయాల్లో యుద్ధానంతర సంతానానికి దగ్గరచుట్టాన్ని. ఆ బాల్యములో, అన్నేండ్లక్రిందట యూరోపులో దారుణసంగ్రామం జరుగుతున్నదనే నేనెఱగను. దాని తీవ్రతా అర్థంకాలేదు. ఇండియాలో నా బాల్యం శాంతంగా నింపాదిగాగడిచింది. యూరోపులోనడుస్తూన్న గొప్ప సేనలగూర్చి ఇంట్లో యెన్నడూ యెవ్వరూమాటలాడియెరుగరు. స్పష్టంగాకనిపిస్తున్న భావంఏమిటంటే సంతృప్తి-ఆత్మతృప్తికింద వారికున్న పరిపూర్ణానందం. జాతీయతా హృదయమూ వీనిబాధ మెరుగని నిశ్చల సౌఖ్యభావమిది. పిల్లలంతాకలసి ఇలస్ట్రేటెడ్ లండన్ న్యూస్ కాగితాలు తిరగవేస్తూ ముండ్లతీగకంచెలూ బందూకులూ శవాలూ బొమ్మలపై కళ్ళుపెట్టిచూస్తూ గాభరాతో యుద్ధం అని విస్తుపడిపోయేవాళ్లం.

ఐనా మేం చూసిందల్లా అంతమాత్రపు యుద్ధమే! అలజడీ అశాంతీ యెక్కడో ఉన్నట్టుండేది. కనక అదింకో ప్రపంచంలోనే జరుగుతున్నట్టుండినది. మాకుగానీ మా పక్కనున్నవాళ్లకుగానీ యే చీకు

చింతా లేదు. మా ఆడవాళ్ళు బండెక్కి లేడీస్ జింకానాకు వెడు తూండేవారు. గాయపడినవారికని రెడ్ క్రాసుకు గుడ్డలు కుట్టించే వారు. ప్రతికుట్టుకూ మధ్యే మధ్యే శాండ్ విచ్ ఒకటీ కేకుముక్క ఒకటీ తింటూ ఎవరినో ఆడిపోసుకొని గప్పాలు కొడుతూ ఉండేవారు. అయినా ఈ మాత్రం చేస్తున్నారుగదా అని నేను గర్వపడేవాణ్ణి. ఇవి నా అతిబాల్య స్మృతులు. అస్పష్టంగా ఆవృతంగా ఇప్పుడున్నవి. అవన్నీ తలచుకోడం కష్టమిప్పుడు.

ఇంతకూ, యెప్పుడూ యే గొప్పసంగతీ జరిగేదికాదు. ఇది మామూలు దినచర్య. ఆఫీసూ, సాయంత్రం క్లబ్బూ; రాత్రి ఇంట్లో నో, మిత్రుల ఇంటిలోనో భోజనం, ఇది మగవాళ్ళబతుకు. ఆడ వాళ్ళేమో పొద్దునపూట పెద్దపెద్ద ఇంగ్లీషుస్టోర్సకెళ్ళి అవీ యివీ కొనేవారు గనుక చక్కగా సింగారించుకొనేవారు. మామూలు బజారుకు వెళ్ళేటట్లయితే మాసిపోతాయేమో అని మంచిదుస్తులు వేసుకునేవారుకాదు. ఇంతకూ తామేమో బగ్గీలనుంచీ కార్లనుంచీ కాలుకూడా దింపకుండా అంగడి ఆయనే సామాన్లు తీసుకొచ్చే వరకూ కాచుకునేవారు.

భోజనాలప్పటి సంభాషణంతా పొద్దున కొనుకున్న వానిని గూర్చే! అందులో పడుచువారు కొత్త పెత్తనాలనుగూర్చీ పుట్ట బోయ్యే పిల్లల్నిగూర్చీ మాట్లాడుకొనేవారు. పొద్దుటికార్యభార శ్రమ తీర్చుకొనేందుకు మధ్యాహ్నం కాస్త కన్నుమూసేవారు. తర్వాత తేనీరు. సాయంత్రం యే చీర కట్టుకోవాలి అనేదానిపై

ఘాటైన చర్చలు. ఇవన్నీ, 'నా ఇండియాలో' అతిముఖ్యసంఘటనలు.

మాకు తెలిసినవి రెండే ఋతువులు. ఎండకాయడమో, వాన రావడమో ఎంతవాన కురిసేదని! అంతా నిక్కచ్చిగా నడిచేది. నిశ్చితంకాని విషయమేలేదు. చామనచాయ శరీరాలు చెమటో డ్చేట్టు ఉక్కగానన్నా ఉండేది. చల్లబడితే సాయంత్రం సముద్ర మారుతంలో చల్లగానన్నా వుండేది. కాబట్టి మేమనుకున్నట్టే అన్నీ జరుగుతాయనే ఆశతోనే పెరిగాము. జీవితం యింతేననుకున్నాము. అనుకోకుండా ఉండేందు కాస్కారమేలేదు. మా జీవితవైశిష్ట్యమే మంటే మా జీవితంపైన "పరదా ఏమీలేదు" అనీ ముద్రపడింది. మేము ధనికులంకాదు కానీ పేదతనం మాత్రం ఏమీలేదు. దరిద్రు లంకావడానికి మేము కులీనులం.

మాయింట్లో విందులు చేయడం నాకు జ్ఞప్తికున్నది. వాటిలో పాల్గొనలేని చిన్నతనం నాది. పెద్దపెద్దవారు వస్తూంటే యేదో వాకిలి సందుల్లోంచి చూడాలని ముసలి 'ఆయా'ను వేధించేవాణ్ణి. డిన్నర్ జాకెట్లు సాయంకాలపు వస్త్రాలూ నాకు చాలాయిష్టం. స్త్రీల దుస్తులమీదంతా మెరిసే సరిగంచులుచూచి మురిసిపోయేవాణ్ణి. ఒక పక్కగా ఉన్న భోజనశాలలోకి అందరూ క్రమంగా అదృశ్యులయ్యే వారు. అల్లరిచేయనని ఒప్పుకుంటే నేను నాపడకగదికి పోయేముందు వారిభోజనం ఆఖరి వడ్డన అయిన ఐస్‌క్రీమిచ్చేవారు. కలలోనూ నాకు వీరే కన్పించేవారు. పొద్దున్నే లేస్తే చాలా గొప్పవారిని కలుసు కున్నట్టు భావనకలిగేది.

మా కుటుంబ చరిత్ర ఏ రకరకాల ముక్కలూ కత్తిరింపులు ఒకచో సమకూర్చి రంగు వేసి, సరిచూచి ఓగ్యతాపత్రాలందుకొన్న పిదప నా చెవిని వేసేవారు ఏదో యెడ్వర్డు, వేల్సురాజకుమారుడుగారు భారతంలో దిగినప్పుడు మా ముత్తాత భారత ప్రజలపక్షంగా స్వాగతపత్రం చదివిన సంగతి పదేపదే ప్రస్తావించేవారు. ఎడ్వర్డు ఇంగ్లాండు రాజుగా ఉన్న రోజుల్లో లండన్‌లో జరిగిన ఓ రాచవిందులో మా కుటుంబపు పెద్ద ఒకాయనతో యీ సంగతి చెప్పాడట. ఇలా మా కుటుంబచరిత్ర భారతతీరాల్లోనూ యూరోపురాజాస్థానాలలోనూ ప్రసారమయింది.

నా పుట్టిన పండగలకు మా నాన్న నాకు జాబులు రాయడం కూడా జ్ఞప్తికుంది. ఆశీర్వాదాలమధ్యే అదో మాదిరి వంశవృక్షం వుండేది. దాన్నొకమారు చూస్తే నేనవతరించిన కులంలోని విజయాలూ బిరుదాలూ కనిపిస్తాయి, కాబట్టి నన్ను గూర్చి చాలా గొప్పవాడవుతాడని జోస్యం చెప్పేవారు. పూర్తి నేను చేయదలంచని గొప్పసంగతులు. ఏళ్లు గడచినవి. స్కూలూ కాలేజీ, మామూలు దినచర్య మా నాన్నను మార్చినప్పుడు మాత్రము ఇల్లు మారడం మందీమార్బలం కొత్త మొగాలూ అన్నీ అర్థంలేని సంగతులు. కావలసినదల్లా వాళ్ళంతా సెక్యూరిటీ కోసం పనిచేశారు. చక్కని ఉద్యోగాలు సంపాయించారు. కొడుకులను కన్నారు. మా ఆ చిన్న ప్రపంచంలో సాంకర్యం కనిపించదు. ఒక్కడూ చేతులు కట్టుకోవడానికన్నా మంచేమీ చెయ్యలేదు. ఆడవాళ్ళసంగతిలో వివాహపరిభాషలో మాత్రమే ఆలోచించుకొనేవాళ్ళం.

ఒకనాడు 'షా' రాసిన 'కాండిడా'ను చదివాను. పాశ్చాత్య స్త్రీలనుగూర్చి భావాలు రూపొందుతున్నాయి. ఆత్మవ్యక్తీకరణ కోసం ఆరాటపడ్డాను. కలలు కంటున్న అదృష్ట ప్రపంచాలకోసం, చుట్టూవున్నవారు కాక యితర జనావళి కోసం. ఆక్రోశిస్తూ అతినిష్ఠతో అలా నిలచిపోయాను.

రాత్రిళ్ళు పొద్దుపొయ్యేవరకూ గదిలోకూచొని చదువుకునేవాణ్ణి. మేమున్న కస్టంహౌసు పైనుంచి అంగడికొట్లు రేకుల కప్పులు కనబడేవి. వెన్నెల్లో మంచుపడి జలజలలాడేవి. ఇంకొంచెంపైగా నల్లటి కేరినులచాయా విగ్రహాలు గగనంపై పడే కృత్రిమ ఛాయలు; మిణుకుమిణుకుమంటూన్న దేవుదీపాలూ కనిపిస్తాయి. ఆ ప్రశాంత నిశానిశ్చలతలో దూరంలోని నీటికదలికలు వినొచ్చు. నేనెన్నడూ వెళ్ళని లండన్, ప్యారిస్, న్యూయార్కు పట్టణాలను భావించుకో ప్రయత్నిస్తూ అవెందు కంతదూరంలో ఉన్నాయా అను నేవాణ్ణి. పడమట యేదో నన్నాహ్వానిస్తూండేది. వాసిసి భారతదేశంలో నాపరిసరాల ఆడంబర మర్యాదబంధుటికి రాసీలేదు.

నా చిన్నతనంలో మాఅన్న అంత్య సంస్కారాన్ని గూర్చి రాశాను. అదింకా జ్ఞాపకముంది. అదే నేను తొలిసారి శవాన్ని చూడడం. మనుష్య శరీరాన్నావరించిన బూడిదరంగు తెరను చూచాను. తొలిసారి చల్లటి చలసరాత్రిపై పడుకొని చావడమంటే యేమిటో తెలుసుకున్నాను. నాశరీరాన్ని యేదో వకనాడు పార్సీ ఆచారప్రకారం మౌనశిఖరంలో గద్దలకు పడవేస్తారుకదా అనే విషాదభావం తర్వాత కలిగింది. ఇలా అంత్యక్రియలు చెయ్యడం

క్రైస్తవుల సమాధిపద్ధతికన్నా ఆరోగ్యప్రదమమని వైజ్ఞానికులు వెల్లడించినప్పటికీ. నాకు చాలా వెగటుగా తోచింది. ఇదంతా భావించిరాశాను. నా భావం తేలికా. హృదయపూరితమూ!

ఆధునికుడని నే ననుకున్న రాబర్టుబ్రూకు మీద రాసినవ్యాసమూ. దాన్ని చదివినప్పుడు మా నాన్న ముఖంలో తోచిన దరహాసమూ కూడా నాకు జ్ఞాపకమున్నాయి. నేను పిల్లవాడననీ రచన పేలవంగా ఉన్నదనీ అన్నట్లు తోచింది, అది నాకు కష్టం కలిగించినది. నే నా నాటి. కరాచీ పత్రిక ఒక దానికి పేరులేకుండా పంపాను. నాకు ఎంత ఆశ్చర్యమైనదంటే దాన్ని వాళ్ళంగీకరించినారు! అది తొట్టతొలి అచ్చుపడిన నా రచన కొన్నాళ్ళయిన తర్వాత సింధు అబ్జర్వరును విప్పిచూస్తే మా నాన్న చూపిన ఔదాసీన్యానిపై దెబ్బగా సంబరం కలిగింది.

అట్లా జీవితం గడచింది నాకు. నాకు కుటుంబంలో యెంత ప్రోత్సాహమున్నా ఇవన్నీ ప్రవహిస్తూన్న ఊహల్లాగా. చమత్కారంగా ఉన్న వినోదాల్లాగా మట్టుకే నాకు కపబడ్డాయి కాని ఒక పెద్ద చిక్కు వచ్చింది ఇండియాలో పత్రికారచన (జర్నలిజం) సారస్వతరచనా, న్యాయవాదవృత్తిని, సివిల్ సర్వీస్ వృత్తిని చూచినంత గౌరవంగా చూడరు. ఇంగ్లీషు సివిల్ సర్వీసూ మర్యాదస్థులకు గీటురాళ్ళూ, నిజమయిన పెద్దమనిషి లక్షణాలూ. కాబోయ్యే అత్తగార్లకు పెండ్లిబజారులో కనిపించే రెండు అద్భుత గుణాలు./

నేను పుట్టిన కాలం నాటి ఇండియానూ. అప్పుడు మా పై అధికారంచేస్తున్న అభిప్రాయాలనూ గ్రహించుకోనేందుకే విషయం

చెప్పడం అవసరం. భారత గుణాలన్నిటికన్నా ఆత్మగౌరవం మాకు అతి సన్నిహితం. అయితే మా స్వతంత్ర పోరాటములో యువకులు తమ తలిదండ్రులు ప్రతిపక్షంలో ఉన్నట్లుగుర్తించి తెల్లపోయారు. వివరాలన్నీ చక్కగా తెలుసుగనక నా జీవితంలోనుంచే ఉదహరించాను గానీ ఇదంతా మా తరం వారందరీ యథార్థకథనం. కేవలం సూత్రప్రాయంగా యితరులు వివరించే సమస్యలను స్వతహాగా విమర్శించుకొని పనిచేయడానికి ఈ భావాలు ప్రతిపదికలైనవి. చెప్పినట్టు వినే నూరుమంది సేవకులూ గంటమీద వేలుపెడితే చిత్తం అంటూండే సివిల్ సర్వీసులో చేరివుంటే యెంత బాగుండేది ? ఇంకెప్పటికైనా కాంక్షలు ముందు తీర్తాయో యేమో ? నెలనెలా ఒకటో తేదీ ఖచ్చితమైనమొత్తం నా స్వంత ఖజానాకు జమ అవుతూ, ఉద్యోగంచేసే కొద్దీ పెరిగిపోగలిగే ఉద్యోగం ఎంత బాగుంటుంది, ఇల్లూ, ఇల్లాలూ, పిల్లలూ, కావలసిన వసతులూ చక్కగా ఉంటే యెంత మేలు ! ముసలి తనంలో పెన్షన్ కూడా వచ్చేదిగదా! వీటన్నిటికీ యెన్నడైనా ఆవేదన చెందుతానో లేదో యిప్పుడు మాత్రం చెప్పలేను. ఈ నడుమ నా హృదయాన్నీ చైత్యాన్నీ చాలా భాగం ఆత్మ స్థిరీకరణయుద్ధం అలుముకుంది. రాయాలనే వాంఛను (సంబరమని కాని ఉబలాటమని కాని అనడం అక్రమం.) అణచిపెట్టలేకపోయాను. వాక్స్వాతంత్ర్యవాంఛ, భావస్వతంత్రవాంఛా ప్రపంచయాత్రావాంఛ; అధికారమహత్త్వాది కేవలభౌతికవిషయవాంఛా; మర్యాదకులాచారాది ధిక్కారవాంఛా; పానవాంఛా; కామినీవాంఛా; నా వయసులోని మనిషికి సహజమైన యీ వాంఛ

లు పరిపరివిధముల సంతృప్తి పొందాలి.

నా జీవితం ముగిసిన తర్వాత శవాన్ని గద్దలకు వేసినాసరే నాకు దాంతో పనిలేదు. అంత్యక్రియల తర్వాత నా యవ్వనంలోని అవిచక్షణతను క్షమించమని ప్రార్థిస్తారు. నా తర్వాత వారు తమకు ఇష్టం వచ్చినట్టు నిర్ణయాలు చేసుకోనీండీ ?

ఇదీ మానవస్వభావమార్గం. ఇతరులనుంచీ పరస్పరసంభాష ణాలనుంచీ ఇదే మనం నేర్చుకుంటాము. ఆసంభాషణా విషయాలు వైయుక్తికాలై మనసు మీద శాశ్వత అవిచ్ఛిన్నముద్రలను అంకితం చేస్తాయి. ఒక నాడు సభాభవనంలో మూలగా గోడకానుకొని నిల్చుని సరోజనీదేవి యువకుల కొరకుచేసిన ప్రసంగం విన్నాను. యువకుణ్ణి ఒరలో మడచిన ఖడ్గం...... అన్న దామె! వయసు చెల్లిపోయిన యీ సుందర మహిళ, (ఈ మాట కాస్తకటువుగా కని పిస్తే నన్నామె క్షమించాలె) జీవితాన్ని సంపూర్ణంగా అనుభవించి నది. జీవితాన్నుంచీ తానెంతో లాభం పొందింది. ప్రోత్సాహ మవసరమైన నా వంటి వానికి కావలసినంత ప్రసాదించినదామె ఆరో గ్యంగా వున్న నా శరీరంపై కప్పుకున్న మాలిన్యాన్ని తుడిచివేసేం దుకై హృదయానికి తగిన ఉత్సాహాన్ని కలుగజేసింది. యావ్వన మంటే యెలాంటిదో. దాన్ని అనుభవించగల సామర్థ్యమంటే యేమిటో అప్పుడే నాకు తెలిసింది.

మొదటిది నన్నావరించివుండే పరిసరాలకు చిహ్నంగా ఒఱ. ఖడ్గమూ దాని పదునైనఅంచూ; చంపేందుకూ ఖండించేందుకూ దానికున్న శక్తీ; దాని మిఱమిఱలూ మెఱుగూ; మా తరం వారి

అశాంతే ఒడిలో చిక్కుకోవడం. అది యువకుడయ్యేందుకు అప్పటినుంచీ ఆ భావ చిత్రాన్ని నా తోనే ఉంచుకున్నాను. సరోజనీదేవి చాలా రాసింది, చాలా చెప్పింది. తఱుచుగా ఆమెను భారత కోకిలమంటూంటారు. కానీ నా కదంతా ముఖ్యంకాదు. రాజకీయ రంగంలో ఆమె కురిపించే వాగ్ధాటితో నేను ఆకర్షితుడనూ కాలేదు. యౌవనాన్నామె అర్థంచేసుకున్న విషయానికివన్నీ రెండోవే. ఆ విషయంలో ఆమె ఆఖరు మాట చెప్పివేసింది. అది కేవలం ఉటంకించడానికి అన్నమాటే అయినా సరే!

ఇదంతా జ్ఞప్తికొస్తోంది. యీ సంఘటనలు కాలక్రమంగా యివ్వాలని నా తలంపుకాదులెండి. కానీ ప్రతి చిన్న సంఘటనా ఒక ప్రత్యేకతపొంది. చెఱపరాని గుర్తునుంచిపోయినది. ఇంకా మిగతా చిన్న సంఘటనలు కూడా తమ గుర్తులనుంచి పోతూ ఉంటాయి.

గ్రీష్మభవనంలోని ఒక భాగంనుంచీ, కొత్తవైస్రాయి ఆగమనవైభవాన్ని చూశాను. ఆయన లార్డు ఇర్విన్ ఇప్పుడు లార్డు హాలిఫాక్సు. అది ఏప్రిల్ నెల. భారత సింహద్వార శిలలపై (గేట్ వ్ ఆఫ్ ఇండియా) ఆతపం మెఱుస్తోంది. సిమెంటు చేసిన గచ్చునేలపై యెఱ్ఱ తివాసీ పరచినారు. ముఖ్యవ్యక్తులందరూ తమ తమ నిర్ణీత వేషాలల్లో భారతవస్త్రాల్లో. రాజసేవనంలో రంగుపోయిన పొద్దుటధరించే అంగరఖాలలో మెఱిసిపోతున్నారు. ఈ రకరకాల దుస్తులకలగాపులగంమధ్య భారతసేనను చుట్టుపెట్టిన కాకీదుస్తులు అక్కడక్కడా చెదరివున్నవి,

ఓడరేవులో దిగేస్థలానికి ఎదురు పి. అండ్ ఓ. కంపెనీవారి మహానౌక లంగరు వదిలింది. బ్రిటిషువారి పతాకం ఎగురు ఒక ప్రత్యేకలాంచి హిజ్ ఎక్సలెంసీ దంపతులను భారతీయ సింహద్వార సోపాన పంక్తి పాదమూలానికి కొనివచ్చింది. అక్కడ వైస్రాయిదంపతులు ఆ చిన్న నౌక దిగినారు. సింహద్వారం క్రింద బంగారు పూతపూసిన ఎర్ర మొఖమల్ ఆసనాలమీన వారు అధివసించి ప్రజలతరఫున అర్పించిన స్వాగతపత్రం అందుకొన్నారు. ఇదివట్టిఅతిశయోక్తి, మన దేశములో నూటికి ఆరుమందే చదువుకున్నవారు అయినా "ప్రజల" తరఫున బొంబాయి, మేయరో షెరిపుగారో "తమ విధేయులు" "కృతజ్ఞత" "ఎక్సలెంసీగారయిన తమరు" అని వచ్చినచోటల్లా తలవంచి, వంగి, నమ్రత తెలుపుతూ ఆపత్రం చదివారు. ఆపత్రంనిండా నడుం పూర్తిగా పడిపోయేటట్లు వంగవలసిన ఆలాంటి మాటలు లెక్కలేనన్ని ఉన్నాయి ఆ స్వాగతపత్రసమర్పణ అయింది. పట్టణవీధుల వైస్రాయి దంపతులు రాజఊరేగింపు బయలుదేరారు. ఊరేగింపు గౌరవార్థం వీధులన్నీ ఖాళీచేశారు. ప్రభుత్వభవనం వరకూ ఊరేగింపు సాగింది. అక్కడ మరునాటి ఉదయంవరకూ వారు విడిదిచేసి, ఒక ప్రత్యేక రైలుబండి మీద ఢిల్లీకి ప్రయాణమయ్యారు.

మేయరుగారు స్వాగతపత్రం చదువుతూఉంటే, కాంగ్రెసు వారు హర్తాళం జరుపుతున్నారు. దేశవిచార సూచకంగా బజారులన్నీ మూసివేసినారు. లండను పత్రికలో ప్రధాన వ్యాసాలూ

వార్తలూ రాజప్రతినిధి ప్రజల హృదయాలలో చిరనివాసం ఏర్పాటు చేసుకున్నాడనిన్నీ బ్రిటిషు సామ్రాజ్యం ఎప్పటివల్లెనే సురక్షితంగా ఉన్నదనిన్నీ ఉద్ఘోషించాయి. ఈ చిన్న నాటకం భారతదేశ సింహద్వారం దగ్గిర ప్రతి అయిదు సంవత్సరాలకూ ఆడబడుతూ ఉంటుంది. ఇందులో పాత్రలైన నాయక నాయికా భూమికలు ఈ చిట్టి మూగ నాటకంలో మారుతూ మాత్రం ఉంటారు.

ఘింకానాలోనూ క్లబ్బులోనూ ఆ సాయంకాలం మా సాంఘిక నాయకులందరూ వారి వారి భావాలను సరిచూచుకొన్నారు. కొత్త వైశ్రాయిగారిని గూర్చి ఎవరి అభిప్రాయాలు వారు వెళ్ళబుచ్చుకున్నారు. కాని కొత్త గవర్నరు జనరలుగారి మోము గంభీరమైనదనీ ఆయన చాలా పామేదగా కనబడినాడనీ వారందరు మాత్రం ఏకాభిప్రాయులైనారు. ఈ మన సంఘ నాయకులైన వీరికి ఎవరికి వాళ్ళకు ఏదో విచిత్ర భావనాశక్తి ఉన్నది. ఒక మనిషిగాని ఒక వస్తువుగాని పనికివచ్చేదీ లేనిదీ అన్నది వాని వాని రూపువిలాసాలని పట్టి నిశ్చయం చేస్తారు వీరు. తాము నివసించడానికి అనువుగా ఉన్న ఇల్లు అందమైనది. ఆకర్షణీయమైన మందహాసం చేసే వనిత చాలా మంచిది. ఎప్పుడూ తగ్గని ఆదాయం కలిగిన యువకుడు మంచివాడు. లండనులో ప్లెయిడెల్ అండు స్మిత్తు కంపెనీనుంచీ వచ్చిన లాగూ కోటూ, సుల్తానుంచివచ్చిన టయ్యా అందమయినవి మంచివీ. కాబట్టి హిందూదేశ గవర్నరు జనరలు వైస్రాయిగారూ అలాగే తప్పక మంచివారు అయితీరాలి.

హిందూదేశానికి ఒక కొత్త వైస్రాయిరావడం కొంత ముఖ్యమైన విషయమే. కాని హిందూదేశంలో నగర వీధుల్లో వైస్రాయిగారి రాజ ఊరేగింపు, ఇంగ్లండు దేశంలో నగర వీధులలో రాజుగారి రాజ ఊరేగింపువంటిది కాదు. ఇంగ్లండులో ఇంగ్లీషు ప్రజలకు తమ రాజంటే ఉన్న గౌరవమూ భక్తి భారత దేశంలోని భారతీయులకు గవర్నరు జనరలు పదవి యందు ఏలాఉంటుంది. ఇంగ్లండులో రాజ సంస్థ ఇంగ్లీషు ప్రజా హృదయంలోంచి ఉద్భవించింది గనుక వారికి తమ రాజు అంటే తగని ప్రేమ. రాజసంస్థ వారిలో భాగం దానికి తగినట్లు ఈమధ్య వచ్చిన ఇంగ్లండు రాజులుకూడా ప్రజల గౌరవ భక్తి ప్రేమలకు తగినట్లు సంచరిస్తున్నారు. ఎంతకాలం ఇంగ్లీషు ప్రజా గౌరవం నిలిచిఉంటుందో అంతకాలం ఆ రాజసంస్థ నిలిచిఉంటుంది. అదిపోయిన మరుసటి క్షణం ఆ రాజుకు సింహాసన పరిత్యాగం తప్ప వేరే గత్యంతరంలేదు. అదే ఈమధ్య మనం కళ్ళారాచూచాము.

కాబట్టి, ఇంగ్లండులో రాజపదవి సజీవమై, అనుభవనీయమై ప్రజారాజ్య పాలకులగు రాజులవల్ల మానవమై నిలిచిఉన్నది. ఈ కారణాన ఇంగ్లండు రాజసంస్థాభావం ప్రియతరమైంది.

రాజభవనంచుట్టూ మూగిన గుంపులు ఆనాటి యింగ్లీషుప్రజల భావపరంపరలకు ప్రతిరూపాలు. జాతీయత అనండి, దేశభక్తి అనండి, రాజుమీదా దేశంమీదా వున్న ప్రేమ అనండి, ఏదో విద్యుచ్ఛక్తి,

యేదో ఉత్సాహం, యేదో దివ్యమూ బాధానివారకమూ అయినది ఇంగ్లీషుప్రజలో విద్యుత్ప్రవాహంలాగా ప్రాకిపోయినది. వారది తెలుసుకున్నారు. తమ భావవ్యక్తీకరణం చేయగలవ్యక్తి తమరాజే తమ దేశభక్తికీ, తమ స్వదేశప్రేమకూ ఆయన సజీవచిహ్నం.

కాని ఇండియాలో మాకదివేరు. మారాజభక్తి ప్రభుత్వసాహచర్యాల వైముఖ్యానికి, రాజప్రతినిధుల రూపంతోవున్న నకిలీ రాచరికం వారెంత మంచివారైనా అసలువస్తువు యింగ్లీషుప్రజలకు తోచినట్టుగా మాకెన్నటికీ తోచదు. బకింగ్‌హామ్ రాజ భవనంచుట్టూ దర్శనార్థం ప్రజలు ఇంగ్లండులో మూగినట్టుగా వైస్రాయి భవనం చుట్టూ మూగరు. ఏదో ఒకటెప్పుడూ లోపించినట్టు కనిపిస్తుంది. కొత్త వైస్రాయితో రాజగిరం భారతద్వారంవదిలి యింపీ వెలుగులో వెళుతుంటేగా ఏదో లోపించినట్టు నాకుతోచింది.

ఇందుకు చక్కని ప్రత్యామ్నాయంగా సి. ఆర్. దాసు అంత్యసంస్కార చిత్రం నామనసునున్నది. ఆయినవృత్తిలో వకీలు; భావాల్లో జాతీయవాదీ కాంగ్రెసువాదీ; స్వభావతః దేశభక్తుడు ఆయిన్నా సామాన్యంగా దేశబంధుదాసంటారు తమ దేశానికై గొప్పత్యాగం చేసినవారే ప్రియతమమైన ఆనామధేయంతో పిలవబడతారు. "దేశబంధు" ఏ వ్యక్తిఅయినా యింకోవ్యక్తికిచ్చే బిరుదం కాదు. ఏమాత్రం ముందుగా చర్చలూ సమావేశాలూ లేకనే, అప్రాంతంగా ప్రజల్లోనుంచి పొంగివచ్చేదది.

ఆయన కలకత్తాలో చనిపోయాడు గనకా, నేను చాలాదూరంలో ఉన్నాను గనకా, ఆ అంత్య క్రియల్లో నేను లేను; కానీ-నేనాయిన మరణశయ్య దాపున ఉన్నట్టుగా, ఆ జీవితం నాకు ముఖ్యమిత్రుడైనట్టుగా ఖేదాన్ని, స్వదేశీయుని మరణాన్ని భావించుకున్నాను. దేశమంతా ఆలాగే అయింది. అంత్య సంస్కారం చూపే ఛాయా చిత్రాలు ఆయిన్ను ఆఖరుదర్శనం చేసుకొని పోయేందుకు వచ్చిన జనసమూహాన్ని తెలియజేసినవి. నిరాడంబరమైన అనంతశయనంపై దహనప్రదేశాని కాయన్ను తీసుకెళ్ళారు. హిందూ ఆచార ప్రకారం అంత్యక్రియలు జరిపి అస్తులను కలిపివేస్తారు అనుచరుల్లేరు, అంగరక్షకుల్లేరు ఆయుధాలు తలకిందుగా పట్టుకున్న సైనికుల్లేరు గౌరవార్థం బందూకాలు పేల్చలేదు. ఆ చూపిన గౌరవమంతా, ప్రజల హృదయాల్లోంచే తొలకిసింది. అ దాయన కెంతో ప్రియమని నా నమ్మకం.

అప్పుడు నాకు తెలిసింది. నా దేశాన్ని నే నర్థంచేసుకోవాలంటే, నా నెత్తినరుద్దినభావాలు తుడిచివేసుకొని నా చుట్టూవున్న పరిసరాలను తెంచుకొని, సరికొత్తగా ప్రారంభించాలని! అదేమంత సులువైనదికాదు. తరతరాల శ్రమను నిర్మూలించడం నాకెంతో ఆప్తులైనవారిని దూరంచేసుకోవడం అన్నమాట. నాలో ఏ కాస్త వ్యక్తిత్వాన్ని అనుమానించినా, కుటుంబములోని పెద్దల విచారణసమితి సభజరిపి, యెన్నెప్పుడూ వేరుచూపించుకోని యింటిలోకి చేరనున్న

యీ మహా అవినీతి భావానికి కారణమేమో ఆలోచిస్తారు. ఏదైనా సరిపడని పక్కబడి నా లేత బుర్రమీదపడిందేమోనవేవారు. అలాంటప్పుడుదాన్ని వెంటనే చికిత్స చెయ్యాలి. వ్యాధి ముదరకముందే క్రిమి చంపాలి. నా మిత్రుల జాబితా జాగర్తగా పరీక్షించేవారు. చదివే పుస్తకాలు సెన్సార్ చేసేవారు. ఆ విచారణ ఫలితమేమైనా కానీ ఆరోగ్యానికి నాకు చికిత్సేమో జరిగేది. అప్పుడప్పుడు నాపై అవిధేయత, మూర్ఖత కృతఘ్నత, అనే నేరాలుమోపబడేవి. ఏదైనా చెబుతామంటే అది కోరుధిక్కారణం కిందకివచ్చేది. నేరాపాదకులూ జూరీలూ న్యాయాధిపతి అంతా ఒకరే. తీర్పు సామాన్యంగా దోషి అనే. ఏదో మొదటి పొరబాటు మన్నించడమనే వాదంతో సామాన్యంగా క్షమాపణ దొరికేది. కొన్ని తూర్లు కొన్ని గంటలసేపు నిజంగా నేనెంతవిచారపడుతున్నానో చూచితేతప్ప ఆ పై అధికారులు మాటాడేందుకు నిరాకరించేవారు. ఎప్పుడు మంచిరకం చార్లీచాప్లిన్ సినిమా చూడాలన్నా, శృంగార గాథ గ్రేగార్బోను చూడాలన్నా ఇది సామాన్యంగా జరిగేది.

జనసామాన్యం అనుభవించే బాధలకన్నా, భారతదేశ దరిద్రం కన్నా, బ్రిటిష్ పాలనా ఫలితం కన్నా, అవి నా కప్పుడు ఎక్కువ ముఖ్యంగా ఉండేవి. సరే విచారపడుతున్నట్లు ప్రకటించి సినిమాకు వెళ్ళేవాణ్ణి. మా కుటుంబంతో నేను చేసుకున్న సంధిని, హిట్లరు, జర్మనీ వర్సేల్ సంధిని చూస్తున్నట్టే చూచేవాణ్ణి.

ఇదంతా చాలానాళ్ళ కిందట జరిగింది. గాంధీటోపీ పెట్టుకోవడం నేరంగా భావింపబడే రోజులవి. ప్రభుత్వ కార్యాలయాలో దాదాపురాజద్రోహంకింద, లేదా ఆ ఉద్దేశ్యంఉన్నట్లో లెక్కింపబడేది. ఎలా అయినా ఆ నేరం ప్రమాదకరమైన దే. ఆ దురదృష్టవంతు డెంత త్వరగా గుర్తిస్తే అంత ఉత్తమం. పై నాలుగునూర్ల కుటుంబాలో అదో గొప్ప కార్యంలా హై నెక్ స్వెటర్‌తో లండన్ డెర్బీ స్వాగతానికి వెళ్లేలాంటిది.

ఆ తర్వాత గంగలో చాలా నీరు ప్రవహించింది. ఆ జలంలో స్నానంచేసే చిన్నపిల్లలు యువతీ యువకులుగా పెరిగినారు. తీరంలో కొత్తపచ్చిక మొలిచింది. తుంగమాత్రమే పూర్వముండేది. ఇంకిప్పుడు బీటలువారిన భూమికాదు ఇప్పుడు సంప్రదాయం పేరుతో అదృశ్య చాందస సైనికబలం తమ బలువుజోళ్ళతో భూమిని దద్దరిల్ల చేయుటంలేదు. కొత్త రాజ్యాంగాలు, కొత్త ఓటరు, కొత్త నీతిస్థాయి, కొత్త ఆదర్శాలు, కొత్త జీవితం పుట్టుకొచ్చినవి,

మేమీమార్పు గమనించాము.

మొగం తిప్పుకునే నాజూకు నాతులు తమ సరిగ సిల్కుచీరలనువిడిచి ఖద్దరు కట్టడం చూచాము. అయినా సిల్కేమో యిప్పుడు పారిస్ నుండీ షాంగై నుంచీకాక కాశీనుంచీ పిఠాపురంనుంచీ వస్తున్నది. “పినేట్” బూడ్సులు వదిలి భారత చర్మకారులుచేయు చెప్పులు వచ్చి

నవి. ప్రఖ్యాత స్వదేశీ-షాపుల్లో కూచుని కులీన కుటుంబాలకు చెందిన హుషారు బాలలులు దినమ్మా గంటలకొలది స్వచ్ఛందంగా పనిచేస్తున్నారు. ఇదంతా ఓ మెఱుపులా జరిగిపోయింది ఈ మార్పుతోపాటు నడవలేనివారు వెనకే నిల్చిపోయినారు. తండ్రికీ కొడుక్కూ వచ్చిన భావసంఘర్షణవల్ల కొన్ని కుటుంబాలు విచ్ఛిన్నమైపోయినవి.

కాబట్టి, దృక్పథంలోనూ, ఆదర్శాల్లోనూ దినదినమూ మారుతున్న యీ దేశం మనక్కూడా కొత్తదే. కిప్లింగు రచనలు చక్కని సారస్వతమే కావచ్చు. కాని నేటికది బొత్తిగా సరిపడని సంగతి. కిప్లింగువంటివారే భారతదేశాన్ని భారతీయులకు చూపింప దలచుకొని 'నాగరికత' దేశాలనుండి వచ్చిన మిస్ మేయోవంటి సంస్కారబోధకులున్నా. మనలనుగూర్చి మనలోవాళ్ళే వ్రాయవలసిన సమయమిది. విక్టోరియాకాలంనాటి పాతరకం స్వగతంలాంటి శైలిలో కాక, మన తప్పులుకూడా ఒప్పుకొంటూ కొత్త శైలిలో రాయాలి మనది రాగిరంగైనా మనలనుకూడా మొహాన్ని ఎఱ్ఱబరిచేటంత సిగ్గుబడవలసినంత కారణం ఉంది.

మన దేశస్థుల్లో భాగ్యవంతులు పలుకుబడీ ప్రాముఖ్యం కలవారూ ఎంత అసహ్యంగా ప్రవర్తించేవాళ్లుంటే వాళ్ళని చూస్తే నే వణికిపోయేవాడిని. మన పరిసరాల రక్షణ పీడిపోయిందంటే బయటి ప్రపంచంలో యెంత అసంబద్ధంగా వుంటామో నాకు తెలుసును.

ఇల్లు వదలిపోవడమంటే ప్రపంచంలోకి దూకడమంటే. యేమిటో నాకు తెలుసు. ఆ ప్రపంచం నీ వంశాన్నిగానీ జాతిపవిత్రతనుగానీ మీ కుటుంబ పరిశుద్ధ చరిత్రనుగానీ లెక్కపెట్టదు. అక్కడ లెక్కకొచ్చేవి రెండే, నీ బాంకులో ఖాతా, నీ రంగూ అప్పుడు నేను పారశీకుణ్ణి కాను, భారతీయుడను గాను. ఇంకేదీజ్ఞాపక ముండదు తోచే ప్రధాన సత్యమల్లా నేను నల్లగా పుట్టాననే. నల్ల పుట్టుక దక్షిణఫ్రాన్సులో తాత్కాలికంగా తెల్లవారికివచ్చే శ్యామలం వంటిది కాదు. ఇంక మా దేశంనుంచి యిక్కడికివచ్చే చాలామంది పెద్దమనుష్యులకు ఈలా బండగా మనుష్యుల్ని విభాగించడం సరిపడదు. ఏలాగో ఏదో రకమైన ఇంగ్లీషు సమాజంలోకి మాయగావచ్చిన కొందరు ఈ విభాగాన్ని నిరసిస్తారు. పర్షియన్లనో బ్రిటిషువారనో పిలిపించుకొనడానికి యిష్టపడతారుగాని నల్లవాళ్ళనీ భారతీయులనీ అంటే వారికి తలవంపు. కాని నిజంగా మనమంతే కాదా! నేనూ ఆలాగే బాధపడేవాణ్ణి. కాలక్రమేణా నా మనస్సు మొద్దుబారి సున్నితమైన భావాలు కరడుకట్టాయి నాకు. ఇల్లు విడిచిన యీ యేడేండ్లలో నాలో ఉన్న దేదో చచ్చిపోయింది. అదే మంచిదయింది. మనం ఇంగ్లండుకు వచ్చినప్పుడంత అమాయికంగా అంత ఆశాపూర్ణంగా అంత విశ్వాసంతో ఉండకూడదని యెన్నిమార్లో అనుకుంటాను. కాని నాలాగే సంతోషంతో గడిపి మన గృహాలనుంచి బయలుదేరి. ఇంగ్లండులో చదువుకొనే ప్రయత్నంతో వచ్చేవారిని ప్రతి

పి. అండ్ ఓ. స్టీమరూ చాలామందిని తీసుకొనివస్తూనేఉంటుంది. ఈ వైరుధ్యం మాత్రం భరింపరానిదవుతుంది. మన తలిదండ్రులు మనం ఇంట్లో ఉన్నప్పుడు పక్కసందుకు మలుపు తిరుగనిచ్చేవారు కాదే, ఆలాంటిది మనలను వేలకొలది మైళ్ళు చదువుకోసం ఎల్లా వెళ్ళనిచ్చే వారో అని ఆశ్చర్యంపడుతూ ఉండేవాడిని ప్రపంచమంటే ఏమిటో, అంతకన్నా జీవితం అంటే ఏమిటో యేమీ తెలియదని దద్దమ్మలులా వాళ్ళకు కనబడుతాము.

మార్సెల్సునుంచి రైలులో నాతో ప్రయాణించిన మన దేశస్థుడు ఒకాయన చేసిన పని తలుచుకుంటే సిగ్గుపడిపోతాను. అతనో పచ్చ ట్రంకును ప్రయాణికులతో నిండిన ఆ పెట్టెలో వాళ్ళ కెదురుగా లాగి దింపాడు. దానిమీద తెల్లటి పెద్ద అక్షరాలతో ఆయన పూర్తి పేరు ఫలానా "బి. ఏ., ఎల్. ఎల్. బి." అనే బిరుదూ కనిపించింది. అందు కాయినెన్నడూ క్షమించలేను నేను. చదువుకొన్న సామాన్యపు భారతీయుని హృదయమూ ఆత్మా ఏలాటివో నాకు అవగాహనం అయింది జర్మనీలో డాక్టరు బిరుదులా లెక్కలేనన్ని బి. ఏ. లూ ఎం. ఏ. లూ, ఎల్. ఎల్. బీ. లూ మనకు లెక్కలేనంతమంది ఉన్నారు. ఇక యూరోపు మధ్యలో ఆ పసుపురంగు ఇనపట్రంకు మీద ఆ మామూలు డిగ్రీలు ప్రదర్శించడం నాబోటి సున్నితమైన మనస్సులు కలవాళ్ళు మాత్రం భరించలేని విషయం, కాని పాపం అతనికెప్పుడూ అవకాశం చిక్కందే? అందుకనే నాకు పారిస్ చేరే

తోగా ఆ బాలకుడంటే చాలా జాలేసింది. ఎప్పుడూ యిల్లు విడవని ఇతడు పాపం ఏ అలంకారానికో ఇంగ్లాండుకొచ్చాడనుకొందాం. ఒకొక్కప్పుడు అదే అసలు నిజం! ఆలా విలాసాల ననుభవించేం వచ్చేవాళ్ళు డబ్బు చాలా ఖర్చుపెట్టుకుంటారు. అతణ్ణి గమనిస్తూ ఈలా అనుకుంటూండగానే పారిస్ గరేడిలయాన్సు స్టేషనుకుముందు వచ్చే డియో, లయాన్సు వగైరా స్టేషన్లురైలుదాటింది. పూర్వ సంప్రదాయపు శాఖాహారి అవడంవల్ల పన్నెండు గంటలు అతడు ఒక్క కబళమైనా నోటవేసుకోలేదు. ఒక్క స్టీమరులో తప్ప ఇల్లు దాటి తడు ఇంకోచోట భోజనంచేయులే దిదివరకు అక్కడైనా మాత్రం అన్నీ తెలిసిన. పి. అండ్ ఓ. వాళ్ళు తమ సనాతనాచార వంతులైన భారత ప్రయాణీకులకు శాఖాహారం ఇస్తూఉంటారు. ఉదయం తిన్న మాంసంవంటకమూ, మధ్యాహ్నా తిన్న చేపసంటకమూ యింకా నా నోట్లో చవులూరుతుఉన్నాయి. రాత్రి పొద్దుపోయిపాక పారిస్‌కు వెడితే అక్కడ భోజనానికి ఏమి ఏర్పాటుచేసుకొన్నారని అడిగాను ఆయన్ను. ఫ్రెంచిభాష ఒక్కమాటరాదు. అతనికి రెండు డిగ్రీలున్నా ఇంగ్లీషు అధ్వాన్నమే! తనకేమి లెక్కలేనట్లు "బజారులో యేదో పండు కొనుక్కుంటాను." అన్నాడు. ఒక్కసారి కాదు. పదిసార్లు ఆయనకన్న ముందుగావచ్చిన మాబోటివాళ్ళు దద్దమ్మలైనటుగానే ఆయనా యూరపుయాత్ర మిల్లులో నలిగితయాతు కావలసినదే! ఒకటే! ఈయన క్రింద అంతస్తులోకాక అతిఅడుగు భాగంనుంచీ ప్రారంభించాలన్నమాటే!

నా అదృష్టంచొప్పున నాకది మాత్రం ప్రథమ యూరపు యాత్ర కాదు. పారిసు నాకు బాగా తెలుసు. నాకా పట్నంఅంటే అతి ప్రేమ. ఆయనకుమాత్రం ఆ నగరం ఓ దొంగలగూడెం. అక్కడుండే మనుష్యులంతా నరాంతకులు, కాస్త రేపితే కత్తులు దూస్తారు; ఆడవాళ్ళను చావగొట్టారు. "ఫాలీసు బర్గరీని" గుర్తించి ఆయన విన్నాడు. ఆడవాళ్ళంతా నగ్నంగా అక్కడ ఉంటారట. అందువల్ల అవినీతిపరులట వాళ్ళంతా! సరే జీవితసంగ్రామాన్ని యెదుర్కొనేందుకు సర్వసన్నద్ధుడై ఏంచెయ్యాలో యేంచెయ్యరాదో వివరంగా యింటివద్ద చెప్పించుకొని వచ్చాడాయన. కాబట్టి నే నేమీ ఆయనకు సాయపడలేకపోయాను. చాలా వారాలతర్వాత లండన్‌లో ఆయన్ను యాధాలోపంగా కలుసుకొని పారిసు అంత ఘోరంగా లేదుగదా అని అడిగాను. నేనన్నట్లే ఘోరంగానే ఉందట! మన దేశీయుడే ఒకడు అతన్ని సువాసన మార్గాన్ని పట్టించాడట కొత్తవారికి సహాయంచేసే పెద్దమనిషిలా స్నేహనో మనమిత్రుని కలుసుకొని తన దేశంవాడు కనుక సాయపడుతున్నానని పది నిమిషాలలో పారిసు పట్టణంలో మారుమూలలో ఓ చిన్న హోటలులో దించాడట. ఏమాత్రం అనుమానించకుండా టోపీలో పడిపోయినాడు. [illegible]మిత్రుడు. ఆరాత్రి కొంతసేపైన తర్వాత ఆతను స్నానంచేసి [illegible]ప్పటికి తన పక్కమీద పిలువని పేరంటం ఒకావిడ వెల్లకిలా పడుకుని ఉంది.

ఏదో రకంగా చేసుకొన్న ఒదులుగౌను లోనుంచి ఊటలూరించే నగ్నస్వరూపాన్ని వెలువరుస్తూంది. అది ప్రమాదకరమైన స్వరూపమని లోనెరిగే ఉన్నానని పాపం అతను ఒప్పుకున్నాడు. ఫ్రెంచి పోస్టుకారు బొమ్మ యథార్థమైనట్టుగానే వుందట.

ఎంతో కష్టం మీద ఆమె నతను వదిలించుకోగలిగాడు. డబ్బు సంచీ కూడా ఖాళీఅయింది. బాగానే ఖాళీఅయింది. పైగా ఆనే యితని డబ్బు సంచిలోంచి ఆతని రైల్వే టిక్కెట్టునూ, బంగారు గడియారాన్నీ కొట్టివేసింది తన కథంతా చెప్పుతూ తాను మాత్రం చాలా అదృష్టవంతుడవటంవల్ల చాలా చౌకగా తప్పించుకోగలిగానన్నాడు

భారత దేశంలో నేము ఇతరులతో పోలిస్తే చాలా అమాయకులం. మా మర్యాదన్నిాది పట్టుదల మమ్మల్ని చాలాదూరం తీసుకపోదు. మాయపప్రపంచ పద్ధతుల్ని నేము చదువుకున్న వారంకాదు. ఇంకా ప్రాచీన కాలపు మనుష్యులం./ విదేశీయమైన నాగరకతను వెర్రిగా అనుకరింపబోతూ, మా సంప్రదాయానుగతమైన సభ్యతను తిరస్కరిస్తూఉన్నాము. పూర్వ నాగరకతలో కావలసినది, త్రవ్వి తీసుకొనడానికి సిగ్గుపడుతున్నాము. అందుకే నేము ఆధునికులకు చాలా వెనకవారిగానూ ప్రాచీనులకు నమ్మకంలేనివాళ్ళుగానూ నిలిచిపోయాము, మా సంతానం ఏ నాడో మేలొక్కని తానే పక్కను వెళ్ళాలో నిర్ధారించుకొంటారేమో! నిజంగా తమ దేశం

ఎలావుందో చూచే అవకాశం వారికిచిక్కి అప్పుడు యేం చెయ్యాలో వారు నిర్ణయించుకోనూవచ్చు. ఆలాంటి అవకాశమే నాకో శనివారం మధ్యాహ్నం దొరికింది. నేను "పురుషుడూ, మహాపురుషుడూ అన్నషాగారి నాటకం పుటలు తిప్పుతూ అందులో కొన్ని భాగాలను "ఈ నాటివి" అని గుర్తుపెడుతున్నాను. మా నాన్నగారారోజు త్వరగా ఆఫీసునుంచీవచ్చారు. కాసేపు నన్నెగాదిగా చూచి ఏమీ లేకుండానే "నీకు ఆక్స్‌ఫోర్డుపోవడం ఇష్టమేనా?" అని చటుక్కున ప్రశ్నించారు.

# ౨

# పై మెరుగు

సరే మరో అధ్యాయం ప్రారంభమైంది. ఇంకో యేడాదికి లింకాలన్ కళాశాల పోర్టర్ల నివాసంలో 'క'నిబిగుర్తు పెట్టిన గూటి లోని రకరకాల జాబులను తీసుకుంటూ కూచున్నాను. అందులో చాలాభాగం ప్లానలూ చైనా, క్రీడాసాధనాలు, మొదలైన ఆకర్షుర్డుకు కొత్తగావచ్చినవారికి అవసరమైన వస్తువులగూర్చి వ్యాపారస్తులు పంపిన ప్రకటనలు అందులో కొన్ని నాకు చాలా పరిచితాలైన తపాలబిళ్ళలతో ఇండియానుంచి వచ్చినవి. వానిలోని సంగతులు కనీసం పక్షం రోజుల కిందటివి. ఆ ఇండియా నా కిప్పుడెంతో దూరం. ఆ తొలిజాబులు మాత్రం ఎంతో సంతోషం కలిగించాయి, ఎంతైనా అదే మా దేశం అనే భావం నా కెప్పుడూ ఉండేది.

నడుమనడుమ ఎన్నో కళాశాలల కార్యదర్శులు ఆ క్లబ్బులో చేరమనీ, యీ సమాజంలో చేరమనీ అందులోచేరితే ఉన్న అవకాశాలను గూర్చి నన్నడగడానికి వస్తూండడంవల్ల ఆగిపోతూ వున్నా యెలాగో ఆ జాబులన్నీ చదివేశాను. తర్వాత •పరిచితమైన ఆడదస్తూరీతో ఒక జాబు కనిపించింది. బిళ్ళమీద ఆక్స్‌ఫర్డు తపాలా ముద్రఉంది· లోపలి విలాసం వుడ్‌స్టాక్ రోడ్డు అనివుంది. ముక్తసరిగా నాలుగు మాటలతో ఉందా జాబు.

"ప్రియమైన కరకాగారూ,

మీరు ఇండియానుండి వచ్చారని? తెలిసింది. మీ దగ్గర 'బైబిల్' ప్రతి వున్నదా? లేకపోతే నేను పంపనా?

### మీా విశ్వాస పాత్రురాలు
### "ఫలానా ఫలానా"

"ఓసిమ్లేచ్ఛస్త్రీలు !" నాలో నేననుకున్నాను. ఆ ప్రియవనిత గారు నన్ను మ్లేచ్ఛుడుగానే భావించివుంటుంది. ఒక మత గురువు వితంతు వామె అనీ, "ఆమెకు" పుంజాబ్ (పంజాబ్)లో ఒక చెల్లెలుందనీ తర్వాత నాకు తెలిసింది. ఆవిడ ద్వారా చేరదలచుకున్న ఆశాపథం చేరే అవకాశంవచ్చింది నాకు. ఏమో చూతామని ఒక మధ్యాహ్నం ఆమె యింటికి తేనీటికి వెళ్ళాను. కాస్త ఆలస్యమైంది. నేను పోయేప్పటికే అక్కడో మరి పన్నెండుగురు నాలాటి మ్లేచ్ఛులే ఓ ఇంగ్లీషువారి గృహాంతరంలోకి వచ్చినవాళ్ళు నాకుదర్శనమిచ్చారు.

సంభాషణ ఇండియావేపు చాలాదూరం ప్రసరించింది. గబగబా నేనూ కలుసుకున్నాను. మా దేశమంతా సింహాలతో పులులతో నిండివున్న సంగతప్పుడే తొలిసారి నాకు తెలిసింది. బొంబాయి, కలకత్తాల వీధుల్లో ఆ మృగాలు దుముకుతూంటాయట. క్రైస్తవ మత బోధకులూ రెండో రకం ఇంగ్లీషు రాజకీయవేత్తలూ ఇంగ్లండులో ఇటూ అటూ ప్రయాణిస్తు యాదాలాపంగా హిందూ దేశాన్ని గురించి అన్న ముక్కలమీాదే లక్షమంది ఇంగ్లీషువారికి హిందూదేశాన్ని గూర్చిన పరిజ్ఞానం ఆధారపడి ఉన్నదన్నమాట. భారత దేశంలో తలిదండ్రులు తమ దేశాన్ని గూర్చి తమ పిల్లలకు బోధించేది ఆత్మహత్య అయితే, ఇంగ్లీషువారు తమ పిల్లలకు ఈ తమ సామ్రాజ్యభాగం గూర్చి బోధించేది నీతి

ఆక్సుఫర్డులోగాని, లండనులోగాని, ఈ ప్రియస్త్రీగారింటికిగాని, ఇంకో ప్రియస్త్రీగారింటికిగాని ఇంకోచోటకుగాని నేను తేనీటి విందుకు వెళ్లడం అదే ఆఖరుసారి. ఈ విందులో నేనొక్కడినే కాదు! నాతోపాటు ఆక్సుఫర్డుకు వచ్చిన తక్కిన అతిథులున్నా నేనూ కలిసి, మాకు ఆతిథ్యం ఇచ్చిన ఆవిడకు, మాలో చాలామంది పశ్చిమ కనుమలలో ఎక్కడో చిన్న చిన్న రాతి విగ్రహాలకు పూజలు అర్పించమనీ, మావాళ్లకు చాలామందికి చదువు లేకపోయినా, మా మతాలలో నట్టి ఆడంబరపు పూజలు చాలా ఉన్నా, మాలోనూ శక్తీ, జీవమూ కలిగిన దేదో యథార్థమైనది ఉందనీ చెప్పడానికి ఎన్నిసార్లో గట్టిగా ప్రయత్నించాము. జీవితం అంటే లెక్కలేనట్లు ఆడంబరంగా కనబడడం, ఎప్పుడూ ఏమున్నా విసుగు కనబర్చడంలాంటి అక్కడి దొంగ నవజవానులకుమల్లే కాకపోయినా మేమూ నాగరికత కలవాళ్లమే అని తెల్ప ప్రయత్నించాము.

వాళ్లూ ప్రయత్నించి, ప్రయత్నించి లాభంలేదని వదిలేశారు. ఉత్తర ఆక్సుఫోర్డులోఉన్న ఆ దేవాలయంపై తిరుగుబాటుచేసిన ఒక్కొక్క కొత్త పాపాత్ముని కలుసుకొన్నప్పుడల్లా నాకు సంతోషం కలిగేది.

భారత సమస్యలో ఆదో భాగం. ఇంగ్లీషువారు ఇది తమ మత విధి అనుకుంటారు. ఆ మాటంటే నాకు మంట. ఈ సంగతి తెలుసు

తుంటే ఓ విషయం జ్ఞాపకం వస్తుంది. పెద్ద కుటుంబాల స్త్రీలు కొందరు పతిత స్త్రీల కోసం ఉద్ధారకసంస్థలు స్థాపిస్తూఉంటారు. వాళ్ళకు వీలయినప్పుడు దయచూపిస్తూ నీతిని గూర్చి బోధిస్తూ ఉంటారు. కడుపునిండా మెక్కే భోజనసమయాలల్లో పాపం ఈ తెల్లబానిసలగూర్చి విచారిస్తూ మాయకబుర్లు చెప్పుకుంటూ ఉంటారు. అందుకని మేము పాపం ఇల్లూ వాకిలీ విడిచి ఎంతో దూరం ఆశా, కీర్తీ నిండిఉన్న ఈ దేశానికివచ్చినట్టి జాలిచూపించగల చిన్న హిందూ బాలురము. ఉత్తర ఆక్సుఫర్డులో ఉన్న ఈ కరుణార్ద్ర హృదయులైన ముసలమ్మలు మా చేతులు పట్టుకుని మమ్మల్ని కష్టపుదారియైన సత్యసుందరపథంలో నడిపించుకు తీసుకునివెళ్ళడానికి ప్రయత్నం చేస్తూఉన్నారు.

ఇంగ్లీషు పాఠశాలలలో చదివితేతప్ప, ఏ భారతీయునికైనా ఆక్సుఫర్డులో ఉండటం బహు ఇబ్బందిగా ఉంటుంది. ఆక్సుఫర్డులో ఎన్నో రహస్యకూటాలు ఒకదానికొకటి అంటుకుపోయి పెళ్ళతరబడి ఉన్నాయి కాబట్టే పైవాడునస్తే ఏమీ తెలియక ఉక్కిరి బిక్కిరి అయిపోతాడు. మాలో చాలామంది ఒంటరితనంవల్ల బాధపడి ఆక్సు ఫర్డంటే అసహ్యించుకుంటాం. కాని కొందరు కొందరు అదృష్టవంతులూ ఉంటూఉంటారు.

నేనుమాత్రం యూనియన్ చుట్టూ తిరిగే చిన్న మిత్రశ్రేణిలో చేరాను. యూనియన్‌లో చేరిన పట్టపరీక్షకు చదివే విద్యార్థులు

కొందరు మాతో కాఫీకివస్తూ, మా విందులన్నిటిలోనూ పాల్గొనే వారు అందులో కొందరు సహృదయులు. అది సహజమే మరి. కానీ తక్కినవారు అలా దూరదూరంగా ఉండడానికి కారణమేదో ఉందని గ్రహించుకోవడానికి నాకు చాలాకాలం పట్టింది. ఆ కారణం వ్యక్తిగతం కాదు, నా రంగుకు సంబంధించింది. అక్కడనుంచి జాగ్రత్తగా పరిశీలించసాగాను.

నీ యోగ్యతవల్లనో అయోగ్యతవల్లనో నిన్ను సరిగా చూడలేదనుకోడం వేరు ఇంగ్లాండుకు ముఖ్య విశ్వకళా నిలయంలో ఓ కులీనాంగ్ల కన్యక నిన్ను తారసిల్లిందంటే ఆమె పెద్దలు ఆవమె భారతీయులన్నా చైనా దేశీయులన్నా వాళ్ళతో సంబంధం పెట్టుకోవద్దని తీవ్ర నియమాలుచేశారని ఎలా నుకుంటాం? నేను తారసిల్లిన ఆబాలిక ఫిన్షను పుచ్చుకున్న ఓ. ఐ. సి. యస్ గారి కుమార్తె అతడు బ్రతికింది, కుడిచింది, తన పిల్లలను చదివించింది భారత ద్రవ్యంతోనే! ఇప్పటికీ అతను పుచ్చుకునే పెన్షను, ఇండియా ధనాగారంనుంచే వస్తున్నది, అప్పుడే మొదటిసారి గాంధీజీయూ మరికొందరూ భారత ద్రివ్య దుర్వ్యయంగూర్చి చెప్పే మాటల్లో యేదో సత్యనంతమైనది ఉందని తెలుసుకోగలిగాను మా దేశస్థులు చాలా మందికి కలిగే ద్వేషానికి నిజమైన కారణముందని నిశ్చయించుకొన్నా ఎప్పుడో! ఒకప్పుడు బాకీలు వడ్డీతో తీరుతాయి అన్న నమ్మకంవల్ల ఆ ద్వేషం కొంచెం చల్లారుతూ ఉంటుంది.

కొన్ని నెలలు గడిచాయి. ఆస్పత్రుల్లో కొత్త నెలలు ప్రారంభంఅయినాయి. నేను లింకన్‌పురం వెడుతూ "టరల్"లోకి తిరిగాను. ఆ అమ్మాయి నావైపు వస్తూ కనిపించింది. ఈమె ఎన్ని తూర్లో కావాలని నన్ను తప్పించుకొనేది. మా యిద్దరికీ యీ తారసిల్లడం కష్టంగానేఉంటుందని నాకు తెలుసు. ఆమెను కలుసుకోడానికి నాకు ముఖ్యంగా ఇష్టంలేదు. కాబట్టి ఆ వీధి మలుపులో ఒక దాపులోకిపోయాను. వైకి కనబడేటట్లు ప్రదర్శించిన ఒక చొక్కా ఖరీదునుగూర్చి ఉఋనుపోని ప్రశ్నలు వేస్తుఉంటిని. నేను బయటికి వచ్చే వరకూ ఆమె నాకోసమే వేచిఉంది; ఎప్పుడూ ఏమీ జరగనట్లుగా చాలా ఆదరంగా మాట్లాడసాగింది. నేనెక్కువగా మాట్లాడకుండా నిల్చుంటే, ఆమే చాలా ఉత్సాహంగా వచ్చే "టర్మ్"లోని విందులు సమావేశాలను చర్చించసాగింది. చాలాసేపటికీ నేను ప్రశ్నించా.

"ఏమిటీ మార్పు——"

"నే పెరిగాను అంతే." అన్నదామె.

అంతకుమించి చెప్పవలసిందేముంది! ఆమె తాను పెరిగినట్లు నాకు తెలియాలని ఇల్లాచేసింది అంతే! పైకి కనబరచకున్నా నాకు సంతోషం కలిగింది. పైగా నేనే, తెచ్చిపెట్టుకొన్న దరహాసం పెదవి చివరల అవహాసం వంపులు తిరగుతూ కాస్త నిరసన చూపించంగా కావాలని అతిమర్యాదగా మాట్లాడాను. నా నడత కిరికెటు

కాపోవచ్చును, కాని క్రికెట్టు ప్రత్యేకం ఇంగ్లీషువారి సొమ్మే—మా హిందూ దేశంలోను ఆడడం ప్రారంభించాం. ఒక్కొక్కప్పుడు దాని నియమాలు మారిపోవాలనీ కోరుతూ ఉంటాము.

నేనింకా ఆక్సుఫర్డులో ఉన్నప్పుడే అనేక ముఖ్యసంఘటనలు హిందూ దేశంలో ఇంగ్లండులో సంభవించాయి. గుండ్రబల్లల సమావేశాలూ, గాంధీగారు రావడాలు, కొత్త రాజ్యాంగం ఏర్పరచడమూ హిందూ దేశ సమస్యను ముందుకు కొనవచ్చాయి. భరత దేశంలో జరిగిన సంఘటనలగూర్చి తెలిసికోడానికి కష్టపడే మాబోటి వాళ్ళంటే ఆక్సుఫర్డువారు కలసుకోవడానికి ఎక్కువ కుతూహలం కనబరచసాగారు. ఈ కొత్త విషయంలో మేము పండితులై పోయాం.

ఆక్సుఫర్డు సంయుక్తసమితి సమావేశంలో భరత దేశాన్నిగూర్చి వ్రాసిన నా మొదటి ఉపన్యాసం చదివాను. వెంటనే గ్రంథాలయ సంఘానికీ ఆ తర్వాత స్థాయిసంఘానికీ నన్ను ఎన్నుకొన్నారు. ఆఖరికి "రాజూ—దేశమూ అన్న విషయాన్నిగూర్చి మేము చర్చించిన ఆ గడబిడ 'టెరమ్'లోనే నేను కార్యదర్శి కూడా అయ్యాను. ఆ చర్చావిషయోపన్యాసలూ అవీ రాయడంలో బాగా సరదా కలిగిందినాకు. ఆ 'టరమ్' మిగతభాగమంతా తెల్లవారేసరికి ప్రపంచ వివిధప్రాంతాలనుండీ వచ్చే వందల జాబులలో మునిగి ఆనందించాను. అదే ఒక విజ్ఞానసాధనం. ఆ అనుభవమూల్యాన్ని నా పేరుకంటించిన యే డిగ్రీలూ ఎప్పటికీ తెలియజేయలేవు.

ఆ యూనియన్‌లోని సంఘటననంతా యితరులకన్నా నేను వేరు దృక్పథంతో చూడగలిగాను. ఈ వివాదాస్పదచర్చాసందర్భం లోకి వివిధపరిస్థితుల సమ్మేళనంతో ఆసమితిలోకి పరాయిగా వచ్చిన వాడననే సంగతెప్పుడూ నాకు జ్ఞాపకమే. ఇంగ్లాండు యువజనులు ఛాందసంపై సాధారణ ప్రజాభిప్రాయంపై తిరుగుబాటు చేయడం చూస్తే ఎంతో తృప్తి కలిగేది నాకు. సమితిలోని అధికసంఖ్యాకుల లాగే నేనూ ఆలోచించడాని కెన్నోనాళ్ళు పట్టలేదు. యూరోపు ఆలాటి కలుషిత మనస్కంగా ఉన్న ఈ సమయంలో అహింసే అంద రికీ నచ్చింది

ఒక వారమయినాక మేం కలిసినప్పుడు యథాప్రకారం అధ్యక్షుడు కార్యదర్శిని గత సభానివేదిక చదవమన్నాడు. జాతీయ అంతర్జాతీయ పత్రికల్లో అప్పటికే తుపాను రేగింది. గనక సభ్యులు కిక్కిరిసి వున్నారు. రాసేఅదను నాకు వచ్చిందనే గర్వంతో చదివి కూచున్నాను. నేనుకూచున్నట్టుగానే చాలామంది సభ్యులువచ్చి కూర్చున్నారు. అప్పుడయ్యా నాకు తెలిసింది: కొందరు నాచుట్టూ మూగారనీ, మరునిమిషంలో దేశభక్తులైన యువకులు కొందరు ఆ నివేదికను చించివేస్తున్నారనీని—వారి దేశభక్తి ఒక స్మాత్తుగా పొంగిపోయింది. నాదగ్గరో చిన్న ముక్క ఉంచుకొని మళ్ళీ రాశా నా నివేదికను. అప్పటికప్పుడున్న వారెవరూ యిలా జరుగుతుందని యెరగరు. కాని, ఇంత ఆనాకర్షపు హంగామా వార్తను, ఈకొత్తరకంమాన్పును పత్రికలన్నీ పెద్దగా ప్రకటించాయి.

మాంచి ఉత్సాహవంతుడైన పత్రికా రచయితగారి కల్పన వల్ల నన్నో ఆమె చ్యూర్ ముష్టియుద్ధ వీరుణ్ణిగా ప్రఖ్యాత ముష్టియుద్ధ నిపుణునిగా ముష్టియుద్ధంలో ప్రథముడుగా చిత్రించారు. ముష్టియుద్ధపు గ్లోవుసంచీలలో చేతులు పెటడమన్నా ఎరగను నేను లండను వార్తాపత్రి కల్లోమాత్రం ఆ ప్రఖ్యాతి నిలిచిపోయింది. ఎవరో ఆకాశ రామన్న లూ అతి దేశభక్తులు నన్ను భయపెడుతూ ఉత్తరాలూ రాయసాగించి నాకు ఈ పేరునాకు ధైర్యంఇచ్చింది. ఆలాంటి సమయంలో మంచిముష్టి యుద్ధ ప్రవీణుడన్న కీర్తి చాలా ఉపయుక్తం గనక ఆ వార్తలను కాదనలేదు. ఏ కొందరు రౌడీ లేంచేస్తారో తెలియదు గనక, దుస్తుల్లో లేని యూనివర్సిటీ పోలీసులు జాగర్తగా నా గదిని చాలా రోజులు కాపలాకాశారు. ఈ సంబంధపు గ్రంథంనుంచి ఆ నివేదికను తుడిచి వేయించాలనే తీర్మానాన్ని రాండోల్ఫు చర్చిలూ లార్డు స్టాన్లీ ఆఫ్ ఆల్డర్లీగారు పెట్టిఓడిపోయినరోజు కొందరుపట్టపరీక్షవిద్యార్థులు చర్చా మందిరంలోకి పొడుగాటి నల్లగడ్డాలు ఆ ఊళ్ళో వేషాల కొట్టులోనుంచి తగిలించుకొనివచ్చారు. దానివల్ల ఈ తీవ్ర విషయచర్చలో కాస్త వినోదం కూడా కలిగింది. నేనూ యేలాగో ఆలాంటి గడ్డాన్నే సంపాయించాను. సరిగ్గా నాకుకుదిరిపోయిందది. ఆరాత్రి వినోదాలతో గడిపాను. అర్ధరాత్రికి మా ఇంటికొచ్చి గడ్డంతో లోనికి నడిచేసరికి మా యింటావిడ నవ్వీనవ్వీ నవిలింది ఓ నిమిషమైనాక తలుపుగంట మోగింది. దుస్తులులేని పోలీసు అప్పుడే లోనికివచ్చిన గడ్డంమనిషిని

గూర్చి ప్రశ్నించాడు. పోలీసులు నన్ను చాలా జాగర్తగా చూస్తున్నారని అప్పుడు తెలిసింది నాకు.

కార్యదర్శిపదవి, కోశాధికారిపదవి, గ్రంథాలయాధికారం వరసగా అన్నీ పొందాను. దగ్గిరదారులేమీ ప్రయత్నించలేదు. ఎందుకంటే: నాపై ఉన్న అధికారవర్గం నాకన్నా బలవంతులు. అందులోనూ ఇద్దరు నాకు పరమమిత్రులు. వారితో నా ప్రతి టరమ్ లోనూ చాలా భాగం గడిపాను. నా వంతు వచ్చేప్పటికి నా మూడేండ్ల చదువూ ముగిసేదే! నే నెంతో అభిలషించే అధ్యక్షపదవికి ప్రయత్నించకుండా వెళ్ళిపోవడం నాకు సిగ్గయినవిషయ మనిపించింది ఇంకో టరమ్ ఉంటే, ఆఖరులో ఎన్నికల ఫలితం తెలుస్తుందనీ, ఇంకో టరమ్‌కూడా ఉండనివ్వమనీ మా తండ్రికి జాబు రాశాను. అంటే నా సివిల్ సర్వీస్ ప్రయత్నానికి వాయిదావెయ్యడమే. కానీ నాకా అవకాశ మాయన యిచ్చాడు. అందుకెప్పుడూ నేను వారికి కృతజ్ఞుణ్ణి.

పరిస్థితులన్నీ నా కనుకూలి చాయి. ఓట్లు లెక్కపెడుతున్న రాత్రి పొద్దుపోయాక వార్త తెలియగానే అస్పష్టదరహాసంతో నవ్వాను. ఏంజరిగిందో పూర్తిగా తెలుసుకొనేందుకు నేనుమరీ ద్రిమ డనై వున్నా నప్పుడు. నన్నుగూర్చి, జీవితాన్ని గూర్చి, ఆక్స్‌ఫర్డునుగూర్చి సంతృప్తి కలిగింది. నా యెన్నిక నా వ్యక్తిగత

జయంకాదు. దాన్ని త్రోసిపుచ్చే పరిస్థితులెన్నో వచ్చాయి. నాకన్నా బాగా ఎక్కువ అర్హులైన అభ్యర్థులను లోనికి రానివ్వని కఠోర సంప్రదాయపు కోటను ఛేదించి చొచ్చుకున్నట్లే వచ్చాను. పొద్దున్నే కళాశాలకు పోయేటప్పుడు నేనో కొత్త మనిషినయినట్లే భావం. ఏదో మహత్తరమైనది సాధించినట్టు తోచింది—నాకే కాదు నా దేశీయులక్కూడా! నేను భారతీయుణ్ణిగనకా, నాజాతి నల్లనిదిగనకా మొదటి మూడేండ్లూ నన్ను చూడనివారుకూడా అంత పనికిమాలిన వాడుకాదులే అనుకోసాగినారు. నన్ను చూస్తే అసహ్యించుకొనేవారు కూడా యూనియన్లో మాటాడే అదను సంపాదించుకొనే ఆశతోనే ఫలహారాలకీ భోజనాలకీ నన్ను పిలవసాగారు. అయినా యీ రోజు సరదా అంతా ఓ లండను పత్రికలోని ఒక పేరాతో పాడయి పోయింది. మర్యాద విహీనంగా అందులో సూచించిందేమంటే, ఇప్పుడు యూనియనుకు భారతీయుడు అధ్యక్షుడయినందువల్ల ఆ స్థానానికి గౌరవం లేదని దాన్నెన్నడూ మరవాలేదు దాన్ని వ్రాసినవాణ్ణి క్షమించాలేదు అదియెప్పుడో బాకీ తీర్చవలసిన విషయంగా నిలిచిపోయింది.

కాని ఆక్సుఫర్డు మటుకు నన్ను బాగా గౌరవించింది. ఆ సమయంలో ఆక్సుఫర్డులో రాజకీయభావాలు పొదివికొనిఉన్నాయి. అతివాదులజట్టుబలంగా ఉందక్కడ. నా అదృష్టంకొద్దీ వారంతా విజ్ఞానంలో పెద్దవాళ్ళు. ఇంకేమిచేసినా చెయ్యకపోయినా ఆక్సుఫర్డులో గడిపిన ఆ చివరి టరం మాత్రం నాకు ఐ. సి. యస్. పనికి రాదని

నిర్ణయించుకో జేసింది. ముందూ వెనకా చూడకుండా ఆ పరీక్షకు హాజరుకావడం నాకు మంచిదికాదు. ఆ సర్వీసుకూ అందులో ఏలాగో దూరగలిగితే ఆ పదవికీ మంచిదికాదు. ఆక్స్ఫర్డులోగానీ ఇండియాలో గానీ మొదటి తరగతుల్లో పడేందుకేమీ ప్రయత్నంచేయలేదు. కానీ యెప్పుడూ పరీక్షలలో ఓడిపోలేదు నేను ఎలాగో తోసుకు వచ్చేవాణ్ణి. ఏదో అపజయం తెచ్చుకోవడమంటే నాకు సరిపడదు. ఎలాగో కూర్చొని నేను అపజయం పొందాను. ఆక్స్ఫర్డులో గడిపిన కాలంలో చాలా ఆనందాన్ని ఆ అపజయం మింగివేసింది

నావంటి రకం యెన్నటికీ సివిలు సర్వీసులో చేరలేదని నాకు తెలుసు. కట్టుబాటంటే నాకు పడదు. నా ఉన్నతోద్యోగి తోడి భేదాభిప్రాయాలతో నాకు శాస్తి అయ్యేది. సివిల్ సర్వీసుకు దిట్టంగా, ఆరోగ్యంగా మర్యాదగాఉండే రకం కావాలి దానికి పనికివచ్చేందుకు ఇంతని తెలివి కావాలి. అమితమైన శ్రమ పడగలగాలి. దినానికిన్నిగంటలని బట్టీయం మీదే విజయం ఆధారపడి వుంటుంది. విధిగావున్న పఠనీయాంశాల్లో, సామాన్య విజ్ఞానవిషయ మొకటి. మంచునుగూర్చి ఆ దెలా తయారవుతుందనే దాన్ని గూర్చి నాకెందుకు తెలియాలో అర్థంకాలేదు. ఇంకా సామాన్య ఇంగ్లీషు భాషా ప్రశ్నాపత్రంలో ఒక పాదంవిడిచి ఒక పాదానికి అంత్యప్రాసగా నాలుగు పాదాల పద్యాలు శుక్రగ్రహంలోనికి పోయివచ్చిన వైమానికునిగూర్చి మమ్మల్ని వ్రాయమన్నా సివిల్ సర్వీసు ఉద్యోగి

జీవితంలో ఈశక్తి భావనా బలప్రదర్శనానికి కాకపోతే నాలుగు పాదాల అంత్యప్రాస పద్య రచనకు అవసరం ఏమి కలుగుతుందీ? ఏలాగో కాలం వెళ్ళబుచ్చడం నేర్చుకోవడమా ఇది, ఎప్పుడైనా దూరస్థలానికి మారవలసివస్తే?

బ్రిటిషు పరిపాలనలో భారత రాజ్యాంగములలో వేరే కోర వలసింది మరేమీ లేదనుకొనే ఐ. సి. యస్. లు-భారతీయులమాటే యెవ్వరూ లేరనే చెప్పొచ్చు. పై పెచ్చు యెన్ని తీవ్ర విమర్శలు సివిల్ సర్వీసులోని యువజనంలోనుంచీ వస్తున్నవి! కాని వారు కాస్త చాతుర్యమూ విచక్షణాకలవారు గనక తమకు సుపరిచితమైన వర్గాలల్లోన్నే వెల్లడిస్తారు. మనతండ్రుల ఉద్యోగపు సివిలుసర్వీసుకూ దీనికి చాలా తేడా ఉంది. అయినా వాళ్ళ స్వతంత్రానికి పరిమితి ఉన్నది. చాలావిధాలుగా అది కుండెడుకూడుకు ఆత్మ నమ్ముకోపడం వంటిదే.

అయినా ఆ పరీక్షలో ఉత్తీర్ణుణ్ణి కాకపోవడంవల్ల జన్మంతటం ఓ రకం ఆ రుచి పుట్టించింది. ఇండియాలో నా మిత్రులన్నవారిలో చాలామందిని దానివల్ల పోగొట్టుకున్నాను. ఒక్కరాత్రిలో అభివృద్ధి కొచ్చే అబ్బాయి నన్ను భానంనుంచి, నా కాలాన్నీ మా నాన్న సొమ్మున్నూ పాడిచేసేవాణ్ణయిపోయాను, బాగా తాగుతాడు కాబోలు అన్నారు వాళ్ళు. హోదానుమించి తిరిగినవాణ్ణయ్యా

నన్నారు. అవినీతిగా ప్రవర్తిస్తున్నానన్నారు, వారి ఉద్దేశం ఏదైనా కానీ ఇంతకూ నేను ఏమీ పనికిరాని కుఱ్ఱవాడిని నన్నెవరూ అనుకరించరాదు అని సారాంశం తేల్చారు. ఇంతా అయినా నామీద విశ్వాసమున్న బహుకొద్దిమంది మిగిలారు. కానీ ఈకొద్దిమందీకూడా తగ్గిపోయారు. ఒక్క నలుగురు మాత్రం ఆశవదులుకోలేదు. తండ్రీ, తల్లీ, చెల్లెలూ, తమ్ముడూను, వారివల్ల కాకుంటే, ఆక్స్‌ఫర్డు నాకు సాధ్యమయ్యేదేకాదు, నా జీవితంలో నిర్వహించినపని ఏదీ సాధ్యమయ్యేదికాదు.

ఆక్స్‌ఫర్డే నాకు మార్పు తెచ్చిన ప్రదేశం అంతకు ముందేదీ చెయ్యనిరీతిగా, భారతాన్నిగూర్చి నా కండ్లను తెరిచింది. గంటల కొలదీ, రౌండు టేబిలు సమావేశపు నివేదికలు రెండు సంపుటాలనూ చూచేవాణ్ణి పుటలుపుటలుగా సాక్ష్యాలు చదివేవాణ్ణి అక్కడక్కడా ఆకర్షకంగా వున్నా చాలాభాగం చచ్చుగా విసుగెత్తించేవి. మొత్తం మీద వచ్చిన భావమేమంటే ఇంగ్లాండుకు కొంతమంది భారత రాజకీయ వేత్తలు విందులు కుడిచేందుకు విలాసమాత్రిగావచ్చారనీ, ఆది ఇంగ్లీషు రాజకీయాజ్ఞులతో కలిసి భాయి భాయీ అనుకునే సమ్మేళనం అనీ ఈభావం ఇంగ్లండులో వ్యాపించింది. భారతప్రతినిధు లనబడే వారు వైస్రాయి యేరుకున్నవారు. మర్యాదగా ప్రవర్తించే వారే పంపబడ్డారన్నమాట. అలవాటులేని ఉదయపుసాయంత్రవస్త్రాల్లో మార్చుకుంటూ వారు బయటికీ లోపలికీ గంటలు వేయడంచూస్తే

మొదటినుంచీ భారత సమస్యాపరిష్కారం—ఎలాగైనా కాగితంమీదే లెండి జరుగుతుందనిపించింది. రెండు దేశాలమధ్యా ఉన్న అన్యోన్య సద్భావాన్నిగూర్చి ఉపన్యాసాలుచేశారు. కనులనీళ్ళతో ‘ఎంత కాలం విడిచి ఉండేదీ’ అన్న పాటల శ్రుతితో వీడుకోలిచ్చుకొన్నారు.

మన ప్రతినిధులందరూ యింతేననికాదు నేననేది, చాలామంది యింతేనని. వారి శక్తిసామర్థ్యాలు మధ్యరకంవి. ఇంగ్లీషు మహా మేధావులను తమ కెదురుగా చూచేప్పటికి మన ప్రతినిధులు చాలామంది తాముచేసేవి అధికప్రసంగాలేమో అని భయపడినారు. మన ప్రతినిధుల కలవాటుపడినచోట కాకుండా సభ యేర్పరచినందువల్లనూ మన దేశంలోనే సభ ఏర్పాటయిఉంటేనూ తెలిసిన దానికన్న మననాయకుల యోగ్యత నాకు చక్కగా తెలిసింది. ఇలా విందునుంచీ విందుకు పరువెత్తడం అక్కడ ప్రభువులతో మాట్లాడడం వారిని స్పృశించడం అంటే చాలామందికి గాభరాలెత్తించింది. మన భారత నాయకమ్మన్యు లెంతోమంది నైట్‌హుడ్డుకోసం ఆత్మల్నికూడా బలి ఇవ్వడానికి సిద్ధం. దానివల్ల వాళ్ళకు ఆకాశంమీద తేలిపోయినట్లే అవుతుంది. ఇంక మన బారోనెట్లులా, వాళ్ళు తేలిపోయే ఆకాశం శుద్ధనీలమయిన ప్రాణజనిత వాయుసహిత ఆకాశమే అంటాను. ఘుటని అసలు గాజుగొట్టాలలోనుంచి వచ్చినదట. ఆ ప్రాణజని.

భారత సమస్యలు పత్రికా ప్రథమపుటల్లో పడుతున్న రోజుల్లో ఆక్స్‌ఫర్డు యూనివర్శిటీ లిబరల్ క్లబ్బుకు లాయిడ్ జార్జిగారువచ్చారు. పట్టపరీక్షకు పోనున్న విద్యార్థులకది చాలా ముఖ్యమైన సంఘటన అందుకని ఆ సమయానికి యూనియను సభామందిరము అడిగి తీసుకున్నారు. ఆయనతాను ఉపన్యాసమిచ్చేముందు క్లబ్బుకమిటీవారిచ్చినవిందుకు అతిథిగా వచ్చాడు. మహత్ క్లిష్టపరిస్థితిలో ఇంగ్లాండుకు ప్రధానిగా ఉండిన యీ పూజనీయవ్యక్తి గౌరవార్థం మేమంతా అర్ధచంద్రికా రకంగా వున్న బల్లముందు భోజనానికి సిద్ధమై కళ్ళు అప్పగించి కూర్చున్నాము. ఆయన కళ్ళలో జీవకళ మెరుస్తూంది. ఆయన మంచువన్నె నెరిసిన వెండ్రుకలు ముఖభంగిమను మృదుతరం చేస్తున్నవి. భోజనమయ్యేటంతసేపూ మానవంతులమై పూజించే చూపులతో ఆయన్ను చూస్తూ కూచున్నాము. కాఫీ అయిందిఆయనలేచి ముందునడిచాడు. అధ్యక్షుడు వెనకనడిచాడు. ఆయనకు ముందుగా ఆయనకు దారీ యిచ్చేందుకని మేమంతా గోడకు ఇరుకుగా ఆనుకున్నాము. ఆయన మెల్లగా మమ్మల్ని ప్రతి ఒక్కరి ముఖంలోకి చూస్తూ నడుస్తున్నాడు, అనుకోకుండానే మేము అంగరక్షకుల పంక్తిగా పర్యవేక్షణకై నిలిచినట్లయింది. ఆయన వస్తూఉండగా ఆయన్ని గమనిస్తూ నిలిచాను. నాముందు నిలబడి ఆయన నన్ను ప్రశ్నించాడు.

"యిండియా యెలా వుంది ? "

ఆయనకు బదులేంచెప్పానో జ్ఞాపకంలేదు. ఆ చెప్పిందేమీ అంత సందర్భశుద్ధికలదిగా ఉండిఉండదు; ఎందుకంటే నేను గాభరా పడిపోయాను. అలాంటి అవకాశమే మళ్ళీ దొరికితే, "మా దేశమా?" రక్తం ప్రవిస్తూవుంది. నమస్కారం! అని చెప్పి, బదులేమొస్తుందో ఎదురుచూచేవాణ్ణి. అదే అప్పుడు తోచివుంటే అనేందుకేమీ వెనుదీసివుండనని నా నమ్మకం. అదే ఇండియాలోనే అయితే, అలా అనిఉండను. గౌరవ కుటుంబానికి చెందిన మర్యాదస్తుడైన నేను అలా అనివుందునా? ముమ్మాటికి అనను. అప్పటి భారతస్థాయినిబట్టి చూస్తే యిలా సమాధానముండాలి, "పూజ్యపాదు లడిగిన ప్రశ్నకు నేనెంతో ధన్యుణ్ణి. నే జన్మించిన దేశపరిస్థితిని వెల్లడించుటకు సాహసించినందుకు క్షంతవ్యుణ్ణి! భగవంతుని కరుణవల్లనూ, బ్రిటిష్ ప్రభుత్వ కృపాకటాక్షముననూ భారతములోని బ్రిటిష్‌విధాన ఆదర్శం క్రమక్రమాభివృద్ధి నందుచున్నది. అదే మన సామ్రాజ్యాంతర్భాగముననే యెన్నాళ్ళనుండియో కోరుచున్న అధినివేశ ప్రతిపత్తిని సాధించుటకై స్వపరిపాలనా సంస్థలు నెలకొల్పుచున్నది" ఆప్రశ్నకు ఆస్పృష్టలో నేనేం చెప్పివుందునో దానికీఇండియాలోనన్నేం. చెప్పమనివుంటునో ఆ నాంటి దానికి అంత తేడా ఉంది. ఆవిశ్వ విద్యాలయంలో మూడున్నరేండ్లు ఉండడంవల్ల భారత సమస్యపై నా దృక్పథమార్పు ఎల్లాచెందిందో దీనివల్లఆ కారణంకూడా సూచితమౌతుంది

ఎన్నో ఆస్పృశ్యుల సమాజాలకు చాలామంది ప్రతినిధులు అతిథులుగా వచ్చారు — గాంధీ, సప్రూ, జయకర్, సరోజినీదేవి, మాలవ్యా. యింకా యెంతోమంది. నాగరికతనూ అరాజకతనూ నింపుకోవడానికై గోపురాలతో నిండిన ఆ విద్యా దేవాలయానికి వచ్చిన మా భారతీయ యువకులకు రెండు మాటలు చెప్పేందుకై గాంధీజీ అరుదెంచిన సాయంత్రం నాకు బాగా జ్ఞాపకం. ఏదో అద్భుతమైన శక్తి తెరలా, ఆవరించిఉన్న ఆయన్ను, ఓమారు దర్శించు కుందామని నగర సభాభవనంలో మేమంతా చేరాము. ఆయనచుట్టూ ఉన్న తెరవంటిది జవహరాఫ్ చుట్టు అరేబియాలారెన్సులచుట్టూకూడా లేదు. అవును ఆది ఒక పరమరహస్యమే ఆయనలోని లోతుల్లో కెవ్వరూ దిగలేదు. ఆయన రౌండుటేబిలు దగ్గరకు భారత ప్రతినిధిగా ఇంగ్లాండుకు వచ్చినాడు.

ప్రపంచమంతా ఆయన సలిపే ప్రతి కార్యాన్నీ గమనిస్తూ ఆయన ప్రసంగాలను గ్రహించుకుంటూవుంది. వానిమీదనే రెండు దేశాల రెండు జాతుల అదృష్టం ఆధారపడివుందని ప్రపంచానికి తెలుసు. అయినా తన భుజములపై ఉన్న యీ భారాని కాయన యేమాత్రం కలతవడలేదు. పరిశుద్ధుడుగా మిలమిలలాడుతూ పసి పాపలా లండను తూర్పువీధుల్లోని పిల్లలతో, ఇచ్చటి హీనగృహాల లోని పిల్లలతో, పేదవారి పాపలతో ఆడుకున్నాడు. కాని ఇంగ్లీషు వారుమాత్రం ఆయన్ను అర్థంచేసుకోలేరు. ఆయన మాటలు చాలా

తేటగా ఉంటాయి. జీవితవిధానం ఋషితుల్యం. క్రైస్తవుల కాయన ఉత్తమ క్రైస్తవుడు. ఆయన నడిచిన ప్రదేశమంతా పవిత్ర క్షేత్రమనీ, ఆయన అడుగుజాడలనంటి అవతార పురుషునిగాఎంచి భారత ప్రజాకోటి చరిస్తుందనీ వారికి చెప్పారు. ఆయనెక్కడవున్నా ఏదో శాంతిపుంజంలా ఆయన ఉన్నట్లు ప్రతివారి హృదయానకూ తోచేది. అల్లాగే నాకూ అనుభవమయింది. కానీ నేను అనుకున్నది వేరు. ఆక్స్‌ఫర్డు కోరేది వేరొకటి. ఏదో వాగ్ధోరణి కావాలి. సప్రూ జయకర్‌లు వారి కర్పించినలాంటిది కావాలి. ఆలాంటివి ఆక్స్‌ఫర్డు వారు జుర్రేశారు సణుగుగొలేకుండా. గాంధిజీ వారి విజ్ఞానగర్వాని కేమీ అందివ్వలేదు, వారి మేధ సంతృప్తిపొందలేదు. హృదయోద్వేగంమాత్రం కలిగింది. నిజమైన భారతావని కెంతో దగ్గరగా ఉన్న ఈ భారతీయ మహాపురుషుడు వారికి నచ్చలేదు, ఎందుకంటే యీతడు కరడుకట్టిన ఆ శుష్క వేదాంతుల కర్థంకానిభాషలో ఆయన మాట్లాడినాడు. ఆయన్ను నిరాడంబర శుద్ధ ఖద్దరు వస్త్రాలల్లో చూడడం వారికి సరదాఅయింది అంతే— వాన కురుస్తూన్న ఆదివారం మధ్యాన్నం బొమ్మల పుస్తకం చూచుకుంటూకూర్చున్నట్లే.

యూనియన్లో నా పదవికాలం జరజరా జరిగిపోతున్నది. నేనో నూతన ఆసక్తిని సభ్యులలో కలిగించాను. ఎన్నడూ చర్చలకు రానివాళ్ళు అప్పుడప్పుడూ తొంగిచూడడం మొదలెట్టారు. ప్రతి గురువారం ఎనిమిది గంటలకు తెల్లటి 'టై'సీ కుచ్చులూ తగిలించు

కొని ఆనాటి ఉపన్యాసకులనూ ఉద్యోగులనూ ముందుండి నడిపిస్తూ వచ్చేవాడిని. నేనిలా చేస్తున్నానని సిగ్గుకలిగేది. నా అదృష్టంకొద్దీ త్వరలో వారు నా కలవాటుపడ్డారు. లేదా నా ఆత్మజ్ఞత్వం చచ్చి పోయి ఉండాలి. ఎలాఅయినా వాళ్ళు నన్ను గౌరవించేవారు అందు కనే నేను బలి కావలసిన ఆవసరం లేకపోయింది. నన్ను భారతీయు ణ్ణిగా భావించక సర్వదేశాలకు చెందినవాణ్ణిగా ఎంచుకున్నారు. ఈజిప్టియన్ మనిషికీ దక్షిణామెరికన్ మనిషికీ మధ్యరకం సంకరు ణ్ణిగా, విదేశీయుణ్ణిగా, తెల్ల నల్ల సంకరుని ఆకారంతో కలవానిగా, చక్కని ఇంగ్లీషు మాటాడేవానిగా చూచేవారు. అవసరమైతే ఆక్సు ఫర్డు ఉచ్చారణతో మాటలాడేవాణ్ణి. సెలవుల్లో పారిసుకుపోతూ రుంభానాట్యం ఆడేవాణ్ణి. తెల్లటి దుస్తులతో బండిమీద పారిస్ తిరిగి చూచేవాడిని ఈ వివరాలన్నీ కలసి సనాతనాచారపరుడైన భారతీయునకూ నాకూ తేడాలు కనబరచాయి వాళ్ళకు. అందువల్ల నన్ను యితర భారతీయులలాగే చూస్తారో లేదో నాకు తెలియదు. కానీ ఒకటే ఒక్క సామ్యమే నాతోటి దేశస్థులకూ నాకూ ఉంది. ఎన్నున్నా నన్ను ఇంకా రంగు మనిషిగానే భావిస్తూవచ్చారు. అందెంతో నాకు సంబరంకూర్చేది. నా కొచ్చేదంతా గ్రహించి చేతనైనప్పుడూ సరదా పుటినప్పుడూ తిరిగి దెబ్బకొట్టేవాణ్ణి. అవ కాశంలేని యెన్నోవందలమంది దృక్పథాన్ని సమయం చిక్కినప్పు డెల్లా వెల్లడించేవాణ్ణి.

ఇలా నా ఆత్మవ్యక్తీకరణ ఆక్స్ ఫర్డు లో జననంపొందింది. అలా జరగడానికికారణం నాజీవితంలో భావాలు గ్రహించుకున్నేయవ్వనంలో అక్కడ వుండడంవల్లనే కావచ్చు; లేక నా చుట్టూవున్న పరిస్థితుల ప్రాబల్యమైనా కావచ్చు; లేదా ఆత్మ వ్యక్తీకరణేచ్ఛ నాలో అణగివుంటే దానికి ఆక్స్ఫర్డు ముందుకు నెట్టిఅయినా ఉండవచ్చు. ఏ సంగతీచెప్పడం కష్టమే! ఆయాసమయాల్లో నాలో కలిగే మార్పులన్నీ ఆ సమయాలకే అంటగట్టాలనిపిస్తుందినాకు. బర్గ్సన్ చెప్పే జీవశక్తి నేను దగ్గరచేరడానికి భయపడే వస్తువులదగ్గకేర కొనిపోతూండడం గ్రహించుకోగలిగాను. ఇది నాకు సంబంధంలేని బాహ్యశక్తో లేక ఆక్స్ఫర్డులో గడపిన కాలమహిమో ?

౩

# "సమాజం"

ఆక్సఫర్డులో జరిగినదంతా నేను భాగమయిన భారతదేశానికి అర్థంకాదు. నా చుట్టాలకి వారికి నా గొప్పా తక్కువలు నా సివిల్ సర్వీస్ పరీక్ష జయాపజయాలమీద నేఆధారపడిఉంటాయి ఇంకనూ ఫైర్డువీధి స్వస్తి అనేది విస్పష్టంచెప్పడం నావిషయంలో మాత్రమే అది మలబార్ హిల్ అక్కడే మాకోటీశ్వరులంతా కేంద్రీకరించుకొన్నారు. అక్కడేకళలూ మేధస్సూను, అక్కడే బాంకు నిల్వలూ మానగోపురం అదీ మా "సమాజం" పెద్దఅక్షరాలతో రాయవలసి సమాజం! వాళ్ళయ్యా నాపై విచారణసలిపి "చ్, చ్" అనే పెద్దలు ఈ నేను పుట్టడమే భాగ్యమని నేననుకొన్న సమాజ నవనీతాన్ని తలుచుకుంటే అప్పుడప్పుడు నాకు సిగ్గుకలుగుతుంది. వారి జీవితాల్లో సత్యబద్ధమైనది కాని నిత్యామూల్యమయినది కానీ శూన్యం. ఈ ప్రపంచానికి వారు చేసినది మృగ్యం. వాళ్ళ బ్రతుక్కే ఏమీప్రయోజనమంటూ లేదు. సాయంత్రం పొద్దుగుంకుతూనే యీ ఊరిపోయిన అంగుష్టమాత్రులు బంగారు గొలుసులున్న గడియారాలతో, కాషలను ప్రవాహంలో "కఫే పెరేడు"లో గంటకు రెండుమైళ్ళ ప్రకారం నడపుతూ కనిపిస్తారు. తలకు మించిన దర్జా. వారి స్త్రీలు - వివాహ బంధనంతో వారికి భార్యలైనవారు-వారి పక్కన వజ్రాలకకం

కాలతో అడుక్కు కత్తిరించిన రవికలు వదలిన స్థలమంతా పచ్చలూ కెంపులూ హారాలు నింపుకొని, నగలు దిగేసుకొని కూచుంటారు. వీరిద్దరూ పవిత్ర వివాహంతో ఏకమై భగవత్ప్రీతిగా సంతానం కనడానికి ఒకరినొకరు కలుసుకొన్నారు. ఒక్కమాటు వారిని చూచారంటే నిలబడి ఆలోచించి చేతికి చిక్కిన నిఘంటువుకోసం పరుగెడతావు. నీవు వెదకే పదం "సంతాన నిరోధత్వం" అనేది మొన్న మొన్ననే ఒక పెద్ద సమాజం భారతస్త్రీ నేనిటీవలనే లండను నుంచీ తిరిగివచ్చానని తెలిసికొని "ఏపాఠశాలలో చదివావు?" అని అడిగింది. ఏదో క్షమాపూర్వకంగా "ఏదో ఆక్సుఫర్డుముగించా"నని చెప్పాను. ఇందుతో ఆమెకు కాస్త ఉత్సాహం కలిగింది. తాను ఇంగ్లాండుకు పోయివుంటిననీ, పెద్దరకం ఇంగ్లీషువాళ్ళల్లో తిరిగాననీ ఆమె చెప్పింది. వాళ్ళ ఆహ్వానంపైన వాళ్ళ పల్లెటూరి యిళ్ళల్లో వారాంతపు సెలవు రోజులెన్నో గడిపానని చెప్పింది. ఆమెను రాజ దంపతులకు కూడా పరిచయం చేశారుట. నా మీద కుమ్మరించిన ఈమాటలన్నీ ఆక్సుఫర్డులో నాచదువునుముంచేశాయి. ఆమె సాంఘిక విజయాల జాబితాల మధ్య ఎవరో ఒకరు ఈమె స్వంత అల్లుడు కూడా ఆక్సుఫర్డులో చదివాడని తెలిపింది. ఆమె " అది కాదమ్మా నేనెరగవా అతను బాలియెల్లో చదివాడు." అని రఫీమని జవాబిచ్చింది.

హాయిగా బతుకుతూ, తమ అమూల్య ఆభరణాలను చూడక పోతారేమోనని ఛాతీ కనబడేట్టు ముందుకుచాపి నిటారుగా కూర్చునే రకంలోని యీామె భారతదేశంలో కనబడే ఉత్కృష్ట మహిళా మణుల్లో ఒకతె, అంతమంది యెదుటగా నా కామె పితృదేవతా భక్తి, కర్తవ్యనారాంశం బోధించింది పాపం అది నా బాగు కోసమే. మర్యాదగా తలపంకిస్తూ, ఆమె చెప్పిందానికల్లా అవునన్నాను ఆమె చాలా తృప్తిపడి బొంబాయి గవర్నరిద్దరి పలుకులు ఉటంకించింది. కాసేపు ఊరికే నా అంతరాంతరాలు గ్రహించేటట్టు కళ్ళల్లోకి చూచింది. "ఇంగ్లాండులో నీకో అమ్మాయి ఉందనుకుంటాను!!" అని తీర్పు చెప్పింది. "ఇంగ్లాండులో చాలామంది మ్మాయిలున్నారు కానీ..." అని తెలుపుతూ నేను పూర్తి చేసే లోగానే యే మాత్రం బాగా లేదన్నట్లుగా తలూపి ఆమె మా జాతి పరిశుద్ధతను గూర్చి మా కులీనతా సంప్రదాయాన్ని గూర్చి యే కరువుపెట్టింది నేను ఒప్పుకున్నాను కానీ "నీళ్ళు విడిచిన చేప" అనే ఓ చిన్న ముచ్చటైనవాక్యం అంటేనేగాని ఆమె తృప్తిపడలేదు. తెల్ల ఆడవాళ్ళమీాద ఆమె నిశ్చితాభిప్రాయమది. దాన్నామె వెళ్ళగ్రక్కాలి మరి. ఇండియాలో శ్వేతస్త్రీలు నీళ్లువిడిచిన చేపలు. నేను మరోతూరి అంగీకారం తెలిపాను, కానీ నా యీా సంభాషణ వింటూన్న లోకజ్ఞతలేని మరో యువకుడామె ఆత్మతృప్తిని ఒక్కమాటతో చెదిర్చివేశాడు. "అయి నాళ్ళు చేపలేగా?" అని

పిడుగుపడ్డట్టుగా ఆమె విలవిలలాడిపోయింది. పొదుచుకొనివచ్చిన ఆమె వక్షోజాలు గాలిపోయిన టైర్లలా అయిపోయినవి. "అబ్బ నే వినాలని ఎదురుచూస్తున్న నవ్య భారతకంఠమిది" అని అనుకున్నాను నాలో. తానన్నమాటలోని శక్తి ఆ యువతికి ఏమీ గ్రహింపు కాలేదు.

అప్పుడు నేనో బొంబాయి పత్రికకు "కబుర్లు" అని కాలం రాసేవాణ్ణి. ఈ విషయాన్ని రికీర్ద్దామని మూడుతూర్లు ప్రయత్నించినా మొదటనే తుంచివేశారు పత్రికాధిపతులూ భారత భాషాపత్రికలలో అంతకన్నా భారతంలోని ఆంగ్ల పత్రికలూ చప్పబడ్డాయంటే, ఒక్క ఈగను కూడా చంపడానికి జంకుతాయవి. ఇంగ్లాండులోనూ యితర చోట్ల, పత్రికల దెబ్బకు హడలిపోతారు ప్రజలు. అలాంటి ఘోరమైన విమర్శనలలో నేను "ఆర్చిబిషప్పుగారికి స్పష్టమయిన మాటిది" అన్న వ్యాసంచదివాను అదిమిస్టర్ జేమ్సు డగ్లస్ రాశాడు. మాంచి తెలివైన వ్యంగ్యరచన. ఎనిమిదవ ఎడ్వర్డు పదవీ విసర్జన కాలంలో, కల్పించుకున్నాడని ఆ కాంటర్బరీ ఆర్చిబిషప్పుపై నిరసనకై యిదిప్రయోగింపబడింది. కాని ఇండియాలో మాత్రం ప్రజలకే పత్రికలుభయపడతాయి.

ఎవరైనా ప్రఖ్యాతవ్యక్తి యెంత పాడుగా ఉపన్యసించినా విమర్శించడానికి వీల్లేదు. వచ్చేనెల్లో ఆయనతో సంపాదకుడుగారు సెలవు

దినాలుగడపబోతున్నారుగా దామరి విందులోసంపాదకునిసతీమణిగారిని ఒక ఉత్తమ వనిత తానిచ్చిన విందుకు పిలవకపోవడంచేత ఆ ఉత్తమ వనితచేసిన సేవను పొగడడానికి వీలులేదు. భారతీయ ప్రముఖ పత్రికలకు ఇలాంటివారే సంపాదకులవుతారు. ఏ-మొదటిరకం ఫ్లీటుసీధి పత్రికారచయితా ఈలాంటి ఉద్యోగానికి వప్పుకోడు కాస్త నైతిక బలం కలిగిన వాస్తవ పత్రికారచయిత మన దేశంలో పెట్టుకోగలిగిన నాడు. ఆ పత్రికాపాఠకులు మూడింతలు పెరుగుతారన్నమాటే! అంతవరకూ భారత పత్రికలు సామాజికమైనవేగానీ జాతీయమైనవి కాలేవు. ప్రభుత్వాన్ని విమర్శించలేవు అది రాజద్రోహం; సంస్థానాధిపతులజోలికి పోలేవు. వారికి రాజరక్షణచట్టముంది. ఆ సంస్థానాధిపతులలో చాలామందికి ఆ చట్టం ముఖ్యావసరం,

మిస్టర్ మాక్స్టన్ పెండ్లినిగూర్చి నేనురాయడం జ్ఞాపకముంది. ఆయన బ్రహ్మచారిగా వున్నప్పుడు ముగ్గురు కలిసివుండేవారు ఇద్దరు ముదిరిన సోషలిస్టులు అనెక్కడో చదివాను జీవిత ప్రధాన సమస్యల మీద ఘాటుగా చర్చించేవారు గానీ వీలున్నప్పుడు బ్రిడ్జి లోటు తోప్రిట్ అనే వీలున్నప్పుడు ముగ్గురే ఆడే ఆట ఆడుకొనేవారు. పందేలు మాత్రం విప్లవాత్మకమేనని వ్రాశాను. పత్రికఅచ్చులో చూస్తే "ఆ విప్లవాత్మకమైన పందెం" అనే మాటలు తొలగించి వేశారు. అందుతో కథంతా చెడిపోయింది. స్థలంలేక దాన్ని తీసివేసివుంటే కూడా; మంచి సంపాదకత్వం మాత్రం కాదనుకున్నాను.

ఒకవేళ సిద్ధాంతదృష్ట్యా తొలగించివేశారేమో అని తర్వాత తోచింది. "విప్లవం" అనేది వాడరాని చెడుపదం. నిరక్షరులైన భారత ప్రజలకు దుష్ట భావాలు మొలకెత్తించవచ్చు ఆ పదం! ఈ పత్రికకు కమ్యూనిస్టు భావాలున్నాయనే భావం కలిగించవచ్చు. అది పనికిరాదు, అలాంటి అతివాదం సమాజం ఒప్పుకోదు. ఈ సామాజికులంతా జేబుల్లో చేతులుంచితే బంగారు తగిలే రకం ఆయను.

అసలు ఈ పెద్ద కుటుంబాల సామాజికులు ధనవంతులు. వారి గౌరవమంతా వారి డబ్బుమీద ఆధారపడిందే. అందులో చాలా మంది బిరుదాంకితులు కలవారు. డబ్బు ఖర్చుచేసుకొన్నది ఆ బిరుదులు కొనడంకోసమే! వెల ఎంత అని ప్రభుత్వభవనాలకు వాక ర్పించుకొంటారు. ఎందుకంటే పెద్ద ఇంగ్లీషు షాపులలోలా ప్రభుత్వ బిరుదులకు నిర్ణీతమయిన ధరలున్నాయి. అప్పుడప్పుడు ఆ షాపులలో వలెనే వీనికి క్రిస్టమస్ తగ్గింపు ధరలలాంటివి ఉన్నాయి.

నాగరికతకోసం వారెంత ప్రయత్నించినా నాగరికులు మాత్రం కాలేరువాళ్ళు. నాజూకుకూ నాగరికతకూ, ప్రేమకూ యాదృచ్ఛిక స్త్రీపురుష సమాగమానికీ వారికి భేదం తెలుస్తుందనుకోను. చీకటిలో తిరుగుతూ "గిగోలో" (ఆడవాళ్ళతో నాట్యంచేయడానికి ఇంగ్లండు నాట్యశాలలో ఏర్పాటు కాబడిన మగవాడు) లాంటి పదం

పట్టుకొని ఇదేదో పురుష పురుష స్త్రీ స్త్రీ దుష్టసంబంధాన్ని గురించిన దని వారనుకొంటారు. ఓ పెద్దమనిషి "హాన్సడివోరెసు" (ఒకరకం తినుబండారం) కావాలి. అనేటప్పుడల్లా సిగ్గుపడేవాడట. ఎందుకంటే "హోర్సుడివోవర్ అజ్" (రండలు మన్నిమింగుతారు)అనే మోస్తరుగా ఆయన ఉచ్చరించేవాడు. తర్వాత ఆయన పారిసుకు వెళ్ళినప్పుడు "వీనస్ డిమైలో (గ్రీకు రతిదేవి శిల్పము) చూచేందుకు, 'లోరీ' తప్పక వెళ్ళాలని చెప్పాడట. తాను పోయే కష్టంపడలేక ఆమెగారిని తన ఫోటోల్లోనే చూస్తానన్నాట్ట. అదో దేవీ విగ్రహమని చెబితే, తన ఉద్యానవనంలోకి బాగా ఉంటుందని నిర్ణయించుకొని కొంటానన్నాడు. వాళ్ళమ్మనన్నారు గనక దాని ప్రతికృతి ని చలవరాతిలో చేయించాలనుకొన్నాడు. తాను బొంబాయికి తిరిగి వచ్చాక చాలా నెలలకు ఆ సుందర స్త్రీ విగ్రహం పెద్ద పెట్టెలో దిగింది. అది చాలా విలువకలదిగనక తానే విప్పాడు. కానీ ఉద్యానంలో పెట్టుకోకుండానే దాన్ని తిరిగి పంపుతూ జాబు: "విగ్రహం విరిగిపోయివచ్చింది చేతులు కనిపించడంలేదు" అని (ఆ విగ్రహానికి చేతులు విరిగే ఉన్నాయి) రాశాడట!

కళ వారికి అర్థంకాదు. ప్రకృతి వారిని ఉత్సాహపర్చలేదు. వాళ్ళు లారెల్ హార్డీనే బహు మెచ్చుకుంటారు. టర్నర్ సాయంకాల చిత్రాలు నిరర్థకాలు. "మొనాలిజా మందహాసం" (ఒక మహా ప్రసిద్ధ చిత్రం) అడిగితే నోరుకుట్టిందని వారి భావం. పేటర్ పేరు

(గొప్ప కళావిమర్శకుడు) వారెప్పుడూ వినలేదు. వారి సారస్వత విలాసయాత్ర మారిస్ డి కొబ్రా దాటిపోదు. అరేబియా లారెన్సుకూ "సకస్ అండ్ లొవర్స్" అనే పుస్తకంకూ యేదో సంబంధముందనీ, "షా" మహాకవి నిజంగా షేక్స్పియరేననీ, హేమ్లెట్ సమాప్తి సుఖాంతంగా బాగుండాలనీ వారి నమ్మకం.

ఒకోతూరి సంగీత కచ్చేరీలకువెళ్ళి షూబర్టును (జర్మన్ సంగీత పాటకుడు) వింటారు. "బీథోవెన్" పాటలను "వాగ్నర్" కు అంటగడతారు. "బాచ్"సంగీతం శ్రుతికోసం అనుకుంటారు. బాలెట్ నాట్య సంగీతం వారికీపడదు. అదంతా యెగరడమేనట! వాళ్ళెప్పుడూ ఘూసైన్ అంటేగాని, మార్కోవా అంటేగాని వినలేదు. సర్కసు లో ట్రిపీజీమీద ఉయ్యాల లూగడంమాత్రం ఎరుగుదురు.

వారికి ప్రతిభ తక్కువ. వారి రాజకీయాలన్నీ కలగాపులగం. వారు వార్తాపత్రికల్లో శీర్షికలు మించి చదవరు. అయినా కారల్ మార్క్సు గ్రంథాలు చదవరు. ఎందుకంటే సినీమాల్లో మార్క్సు సోదరులు హాస్యగాళ్ళున్నారు. వాళ్ళతోపాటే వారి సోదరుడు కారల్ మార్క్సునూ అంటారు. అయినా, శతాబ్దులముందు భవిష్యత్తు చెప్పిన అవతారపురుషులులా నగరవీధుల్లో కాంతిమండలాలు వారి వజ్రాల బొత్తాములచుట్టూ తళతళమంటూ ఉండగా

తిరుగుతూఉంటారు. వారు ప్రపంచానికిచ్చే సందేశ మొక్కటేఉండి. వారి షర్టులు "శుల్కా" కంపెనీనుంచీ వచ్చినవని! షర్టులకు "మొయిరీస్" టైలకూ శుల్కాకంపెనీ మూడు ప్రధాననగరాల్లోనూ సుప్రసిద్ధం. "శుల్కా"లో వస్తువు కొనడమంటే అదో విలాసవంతమూ, గొప్పానూ. ఇండియాలోని ఈ నాల్గునూర్ల ధనికోన్నత కుటుంబాలలోనూ "శుల్కా" చీటీ ఉన్న వస్తువుండడం పెద్దమనిషికి యోగ్యతాచిహ్నం.

ఓ సాయంత్రం మా మేడమీదజరిగిన విందుకొచ్చిన పెద్దలను సాగనంపేభారం నామీదపడింది. వారు పోవాలని సిద్ధంకాగానే, ప్రతి జతవెంటా నేను వెళ్ళి లిఫ్టును" పైకి గంటమీటనొక్కి రప్పించి కిందికి వారితో వెళ్ళుతుంటిని. అలా కిందికి పోతూండడంలో నేను దారిచూపే ఒక పెద్దమనిషినిచూచి, నా అధికప్రసంగాన్ని మన్నించమని కోరుతూ ఆయన నల్లటి "టై" యెంతో ముచ్చటగా వుందని తెలిపాను.

"ఇది శుల్కా" అని ఆయన గర్వంగా చెప్పాడు.

"చాలా బాగుంది" అన్నాను.

"నా షర్టుకూడా 'శుల్కా' దే"

"నిజంగా?"

"చాలా వస్తువు లక్కడే కొంటూఉంటాను"

"ఎంత చక్కని విషయమూ!"

కింది అంతస్తులో లిఫ్టులోనుంచీ దిగుతూనే ఆయన నామీదికి [illegible] రహస్యంగా నా చెవిలో చెప్పాడు. "నేను లోపల ధరించేవి కూడా" అని. ఓహో పరిపూర్తిగా పెద్దమనిషి కావాలనే భావ మెలాంటిదో తెలుసుకున్నానప్పుడు. మనకందరికీ సాధ్యమయ్యే గొప్పతనం కాదది. లండనులో పెట్టిన విరాళ సంపాదనోత్సవంలో నూరుకాసులు చందా యిచ్చిన ఒక భారతీయ పెద్దమనిషి చరిత్ర ఓటిఉంది. ఆ సాయంకాలమే ఒక సమయంలో అధ్యక్షుడీ విరాళాన్ని ప్రకటించాడు. ఆనందపడుతూ సభ్యులంతా హర్షధ్వానాలు చేశారు. ఆ మీదట మీ సోదర దేశీయుడు ఉరికిలేచి అంగీకార సూచకంగా చిరునవ్వు నవ్వి తన విరాళాన్ని ఇనుమడించినాడు. మరింత హర్షధ్వనులు లేచాయి. మరి ఈయన మూడోతూరి లేచి మళ్ళీ అంత అన్నాడు తనపై తానే మూడుసార్లు వేలం ఆడుకొన్నాడు. ఈలా ఇంగ్లీషు సమాజ హృదయంలో శాశ్వత స్థానం సంపాదించుకొనేందుకు సరైన మార్గం తొక్కుతున్నాననే నిష్కపట విశ్వాసంతో తన పాటనే మూడుతూర్లు యెక్కించి ఆఖరుకు కూచున్నాడు. ఈయనే పెండ్లి అతిథిగా ఏ ఇంటికైనా వెడితే భారతాచార ప్రకారం అరటాకుమీద వేళ్ళతో భోంచేస్తాడు. చేతులు కడుక్కున్న తరువాత నూరు రూపాయిలనోటు తీసి, మానేజరును గట్టిగా పిలుస్తాడు. అందరెదురుగా గృహస్థులు ఉక్కిరిబిక్కిరవుతూంటే దీన్ని సేవకులంతా పంచుకోండని తెలియజెప్పుతాడు. మరెక్కడైనా ఈలాంటి చర్య పూర్తిగా అసహ్యించు

కొంటారు. కాని, ఇండియాలో మాత్రమిది గొప్పవాళ్ళ మర్యాదగా భావిస్తారు.

ఓ తూరి మదరాసుకు వెళ్ళినప్పుడు గవర్నరుగారి ప్రభుత్వ భావనానికి వెడదామని నిశ్చయించుకొన్నాను. అక్కడ భారతంలోని ఉత్తమ కుటుంబ మర్యాదలుంటాయని ఆశించేందుకే నాకు హక్కుఉంది గా మరి వెళ్ళి సందర్శించేవారిపుస్తకంలో సంతకంచేశాను. వృత్తిని మాత్రం పూరికే వదిలివేశాను. సువర్ణమకుట ముద్రతో ఓ చక్కని కార్డు కొన్నాళ్ళకు దిగింది. ఉద్యానవనపు విందు అని మర్యాదగా పిలవబడే విందుకు, మధ్యాహ్నం నాలుగు గంటలకు మండు టెండలో బయలుదేరాను. మా కారు ముందున అద్దంమీద పెద్ద ఎర్రటి అక్షరాలతో సి. ఇ. (ప్రవేటు ఎంట్రీ–ప్రత్యేక ప్రవేశం)అని ఉంది, కాని భేదమేమీ కనిపించలేదు. అందరమూ అదే ద్వారము లోనే ప్రవేశించినాము. ఉద్యాన వన ద్వారంలోనూ అలాంటి గందరగోళమే.

నన్నెవరైనా విందుకు పిలిస్తే నన్ను ఆహ్వానించేందుకు గృహస్థు వస్తాడననుకుంటాను. అయినా మేము వెళ్ళేప్పటికి. తోటలో కొన్ని వందలమంది అతిథులు సమకూడారు. యేంచెయ్యాలో ఎక్కడికి పోవాలో వాళ్ళకేమీ పాలుపోవటం లేదు. ఏదో జరుగుతుందని కాచుకున్నాము. ఇద్దరు గవర్నరు అంగరక్షకులు తోటలో అటూ యిటూ గబగబా ఇటూ అటూ తిరుగుతున్నారు. కొంచెందూరంగా

బ్రిటిషు రాజగీతం కొద్దిగా వినబడుతూనే మేమంతా ఖచ్చితంగా లేచి రాజభక్తుల్లా కనిపిస్తూ నిలిచాము. ముందు నల్గురు సైనికాధికార దుస్తులలో ఉన్న మనుష్యులూ, వెనక నల్గురు బూడిదరంగు దుస్తుల్లో చేతిలో టోపీలుపట్టుకొని కూడరాగా హిజ్ ఎక్సలెన్సీగారు తమ భావనంలోనుంచి ప్రత్యక్షమయ్యారు. మెరిటి రత్నకంబళిమీద నడుస్తూ వారా ప్రదేశంలో ఆఖరు కొసకు వెళ్ళారు. అక్కడ ఒక షామినా (నేల్కట్టు పందిరి) నిర్మాణమైఉంది.

ఆరుమంది అంగరక్షకులు గవర్నరు పక్కన నిలుచున్నారు. ఆయన కెరుకపరుపబడేందుకు అతిథులు శ్రేణిగా నిల్చున్నారు. ఆయన వెనక ఆయన వైద్యుడు నిలుచున్నాడు ఇదంతా. అతిథులకు ఏమి గౌరవం? సరే ఒకొక్కరినిగా మమ్మలను ఎరుకపరిచారు. మాదగ్గిర ఉన్న మా పేరులున్న అతిథి ఆహ్వాన పత్రాలుచూచి గోడలు దుంకివచ్చిన రకం కాదన్నట్టుగా మా పేళ్ళు చదువుతూ ఎరుకపరిచారు. తర్వాత మేము ఫలహార స్థలానికి వెళ్లాము. పాఠశాల సంస్థాపకుని దినోత్సవంలో ఉచితంగా ఐస్ క్రీము పంచిపెడుతూఉంటే జోరబడేబడిపిల్లల గుంపులాఉంది దృశ్యంఅక్కడ. కరస్పర్శ చేయించిన తర్వాత మా తోడ విందులో పాల్గొనేందుకు గవర్నరుగారు అరుదెంచారు. మాలో కొందరివైపు చూచి అస్పష్టంగా మందహాసం చేసి ఒక్కడున్న ఒకే ఒక బల్లముందు కూచోడానికి వెళ్లారు, వచ్చిన నన్నూరుమంది అతిథులనుంచీ యే అరుమందినో పిలి[illegible]

తన పంక్తికి బల్ల దగ్గరకు ఆహ్వానించాడు. మిగిలిన మేమంతా బల్ల ముందు హాయిగాకూచున్న మా గృహస్థు గవర్నరుగారిని చూస్తూ చుట్టూ నిల్చున్నాము. భారత దేశంలోని 'సమాజం' అదీ.

గొప్పవాళ్ళూ బలవంతులూ అయిన వారి మర్యాదను విమర్శించడం అధిక ప్రసంగమవుతుంది. మా ఆతిథ్యానికై భారత ద్రవ్యం నుండీ డబ్బు తీసుకొనేవారు, మమ్మల్ని ఆలా అవమానం చేయడం నాకు చాలా తలవంపులైంది. ఎప్పుడో ఎవరో దీన్ని సవరించే అర్థంగా చెప్పవచ్చు. ఉన్నత పదవులలోనివారి కనుసన్నల సవరించే మన సంఘం అలవాటుపడడంచేత, ఇలాగ గవర్నరుగారి భవన ద్వారాల అతిథి పుస్తకంలో సంతకాలు పెడుతూఉంటాము, గొర్రెల మందలా చూడబడుతాము. ఆ పవిత్ర ప్రదేశాలలో మేసేటందుకు పిలవబడతాము. అక్కడ వున్న ఆ ప్రముఖుల్లో ఒక్కరూ యేమనడానికీ సాహసించలేదు. ఒక్కరు తెలివితక్కువచేస్తే "ఖాను బహదూర" య్యే అవకాశం శాశ్వతంగా పోయిందన్నమాటే! లేదూ 'సర్' బిరుదానికి వారు ఇంకా ఎక్కువ సమర్పించుకోవలసిందే

మా పిప్స్ అవెన్యూలోని సుందర భవనాల్లో నివసించే సమాజమలాంటిది. శాశ్వతంగా సంతుష్టులై అద్దాల మేడల్లో నివసిచుంటూ ఒకరిపై నొకరు బతాని గింజలు విసురుకుంటూవుండే సంఘము మాది వారి జీవితాలకు ఉపయోగంలేదు. వారు జీవిత ప్రవాహంలో తేలుతూ ఆ వరదతో అటూ యిటూ కొట్టుకుపోతూఉంటారు.

ప్రజాభిప్రాయం వారి దేవత. జనమేమంటారో అని వారికెప్పుడూ భయమే. వారికెప్పుడూ ఏమీ సంభవించదు. 'పిసా' ఒక (నగరం)లో గోపురంలా వారెప్పుడూ వినాశానికి సరిహద్దుల్లో ఉంటారు, అంతే సరిగ్గా అంచుల్లోనే! మా సమాజంలో గమ్మత్తు ఏమిటంటే దానికి గమ్యస్థానం లేదు, ఈ దినముక్కడుంటుంది. రేపెక్కడికీపోదు, వాళ్ళు జీవించరు, జీవించనీరు. వారు ఛాయలు-అతిడాబుగా ఉన్న మాయ రూపాలు అతిఖరీదుగల భ్రాంతి రూపాలు. బ్రతుకుదారిలో వారు బాటసారులుమాత్రమే వారు సహజమయిన చావులే పొందుతారు. వాళ్ళు జ్ఞాపకం పెట్టుకోరు..

లండను పారిస్ నిగూర్చి ఎవ్వరూ వియన్నా పట్టణాలు ఇప్పుడు జ్ఞాపకం వస్తున్నాయి. ఆ పట్టణాలూ పాశ్చాత్య నగరాలు, అతిపాప భూయిష్ట పట్టణాలు, దుర్మార్గ సంకలిత నగరాలు అవి. 'కోటేడీ. అజూరునూ, దక్షిణఫ్రాన్సునూ, 'మార్సవిల్లీ'నీ తలచుకు, పెరెనీసునూ (ఫ్రాన్సు స్పెయినుమధ్యనున్న పర్వతపంక్తి) డాల్మేటియక్ తీరాన్నీ-మంచుకప్పిన స్విస్ పర్వతాలను-నీలపు మధ్యధరా సముద్రాన్ని అక్కడి వసంత గగనాలను భావించుకుంటాను. ప్రతిదానిలోనూ దాని సమాజముంది. ప్రతిదానిలో రసికులయిన మనుష్యులున్నారు. అయితే వీళ్ళల్లో ఏదోజరుగుతూంటుంది. ప్రేమా, కామం మొదలైన భావాలు వారికి కలుగుతూంటాయి. విడాకుల కోర్టుల్లో వారిపై వచ్చే సాక్ష్యాలే అందుకు నిదర్శనం. కాని పరిసరాలూ చిత్రవిచిత్ర వాతా

వరణమూ. ఆంగ్లేయత్వమందిన ప్రాచ్యస్థితి అన్నిటితో బాటూ భారతీయ సమాజం నాకేమీ పులకరం కలిగించదు. ఎన్నో ఏండ్లుగా నాబోటి యువకులమంతా పెద్దలు చెప్పినదానికల్లా చేసిందానికల్లా తలవంచాము కాని పురుగుకూడ తనలోకి ఇనుముతనం ప్రవేసిస్తే ఎదురుతిరుగుతుంది.

వారో పాడుమూక. వారిలో శాడిజము (క్రూరత) అంకురా లున్నవి. అది మానసిక క్రూరత — మరొకటి వారికి అర్థంకాదు. ఇతరులను బాధించడం అంటే వారు ఆనందిస్తారు. వారిని మర్యాదగా చూస్తే నీ మొగాన ఉమ్మేస్తారు. కానీ వెనకాల తంతే నీ చెప్పులు నాకుతారు. మోస్తారు.

బీద సంస్థలకు వారి ఉదార విరాళాలనుగూర్చి చదువు తుంటావు. వాళ్ళివ్వడం ధర్మంకోసంకాదు. వారి స్వోత్కర్ష దరిద్రాన్నే అవినీతిగా చేస్తుంది. వాళ్ళిచ్చే పద్ధతి వారికీతీసుకొనేవారికీ కూడా నీచత్వమే! కృతజ్ఞతనువాళ్ళుస్పష్టంగావాంఛిస్తారు. కాబట్టేతీసు కున్నమందివాళ్ళముందు దుమ్మునని భావించుకోవలసినగతిపడుతుంది.

భరతదేశంలో మిగతా దేశమంతా మార్పువచ్చినా ఈ సమాజం దుమ్ముబట్టిన భావాలనే పట్టుకొని వేలాడుతోందింకా. ఇంకా ఈ సమాజానికి వారి జీవితపథంలో వాళ్ళ ఆచరణకు అవి అలా యాతింక కొన్నేండ్లలో భారత భూమిమీద పేరులేకుండా తుడుచుకొని

పోయ్యేట్టు అవకాశాలు కనిపిస్తూన్నా వీరు ఓమర్ యగంధర్వనగరంలో విహరిస్తుండడంచూ స్తే విచారం కలుగుతుంది. భారతంలో వారి స్థితి విప్లవ ప్రారంభం సమయమందు జారు రష్యాలోని ప్రభువుల కుటుంబాల స్థితిలా ఉంది. [1]

వారి జీవితమంతా ఆజ్ఞలిచ్చారు, అభిప్రాయాలు వెలిబుచ్చారు. తాము చెప్పిందానికంతా యువకులు 'చిత్తమండీ' అనాలని ఆశించారు. నే మనక పోయేప్పటికి దిగ్భ్రాంతులయ్యారు. అసమ్మతిగా తలపంకిస్తూ మమ్మల్ని కృతఘ్నులంటున్నారు. ఓ మధ్యాహ్నం బొంబాయి రోటరీ క్లబ్బువాళ్ళు నన్ను పన్యసించమని కోరినప్పుడలా జరిగింది. ఇండియాలో ధనికుల స్వంత విలాసం యీ రోటరీ ఉద్యమం వారానికో తూరి వారంతా ఫలహారానికి సరిగ్గా ఒంటిగంట కక్కడ దిగుతారు. వారి కోట్లమీద పేరూ వృత్తీ తగిలించుకొని వుంటారు తమలో యెవరో ఒకరు, వినీవినబడకుండా, యే చరిత్రనుగురించో ఏ అమెరికా ఇంగ్లాండు ప్రయాణ స్మృతిని గురించో చేసే అస్పష్ట ఉపన్యాసం వింటూఉంటారు. ఇంకేమీ సంభవించదక్కడ. ఏమీ జరుగుతుందనీ అనుకోరువారు. కాబట్టి వాళ్ళ కార్యక్రమపత్రంలో ఖాళీ స్థలాన్ని పూర్తి చేయడానికి నన్ను ఉపన్యాసం ఇమ్మని వ్యవధి లేకుండా ఆహ్వానించారు. నే పోవునప్పటికి ఆ మేనావృతైన శ్రోతృం ముఖాల్లో పచ్చి విసుగు కనిపెట్టాను. అందులో చాలామంది నాకు రెండింతలు వయస్సున్నవారూ. నన్ను తమకు జ్ఞాపకం

ఉన్నప్పటినుంచీ చూస్తూ ఉన్నవారు. వారు పలకరించడంలో చాలా దారుణంగా వాత్సల్యం కనిపించింది. పిల్లవాళ్ళను చూడాలి కానీ వినకూడదనే వారింకా నమ్ముతున్నట్టు నాకు తోచింది. ఫలహార సమయమంతటా నేనో కణం కూడా నోటబెట్టలేదు. అదెలాగో ముగించుకొని బయటపడదామనుకున్నాను. వారు తింటూంటే చూస్తూకూచున్నాను. సోమరితనం, తృప్తి మంచితిండీ, వారికింకో చింతేలేదు. ఇటలీ అబిసీనియామీద యుద్ధం ప్రకటించిందని కానీ, నానా జాతి సమితి డబల్ న్యూమోనియాతో బాధపడుతున్నదని కానీ వారికి తెలీదు. వారికి తెలిసిందల్లా, తాతా ఆర్డినరీ షేర్లు కొంత పెరిగాయనీ భూమి ప్రత్తి ధర అలాగే నిలిచివుందనీ మటుకే. ఉపహారమవుతూనే అధ్యక్షుడు లేచి ఆ దినం వసూళ్ళనుగూర్చి ఆ దినం ఉపన్యాసకుని పేరు ప్రకటించారు. నను పరిచయం చేయ వలసిన వసరంలేదని చెప్పి మరీ నన్ను పరిచయంచేయ మొద లిడిహారు. గౌరవం హక్కులాంటి మాటలు కొన్ని ఉపయోగించి, కడపట, ఉపన్యాసకునికీ శ్రోతలకూ వ్యవధానం కల్పించనంటూ ముగించాడు. నిజానికీ మాట్లాడినా, మాట్లాడకపోయినా ఆ శ్రోతలకు ఏమీ అవసరంలేదు. ఉపాహారం స్వీకరించారు. వసూళ్ళ డబ్బీలో తమ విరాళం వేశారు. ఇంకేం. రోటరీ ప్రధాన సూత్రాలు రెండు పరిపూర్తి చేశారన్నమాట.

నేను మొదలెట్టాను. వళ్ళల్లో యిరుక్కున్న నలుసులు కొట్టు కుంటూ శ్రోతలు కాసేపు బుర్ బుర్ శబ్దాలుచేశారు. తర్వాత నేనేదో హాస్యం వినిపిస్తాననుకొన్నారుకాబోలు. ఓ చిన్న హాసం వినిపించింది. కానీ తర్వాత గదంతా విషణ్ణమౌనం ఆవరించింది. మా పెద్దల ముఖాలు వివర్ణాలైనవి. కనుబొమ్మలు పైకెత్తి ముఖ మంతా భయంకరంచేసి యెప్పటికన్నా మరీ మిథ్యావాదిలాగా కనిపించేందుకు ప్రయత్నించాను. సమాప్తంచేస్తూ, ఏదో కంగారుగా మెడ కాలరును సవరించుకొంటున్న అధ్యక్షుని వేపు తిరిగి యిలా అన్నాను:—

"అధ్యక్షా, యిలా//మీ తరానికీ మా తరానికీ పోరాటం జరుగుతూఉంది. ఇది విషాదదృశ్యమే, అయినా మీరు దీన్ని భావించ గలరని నా ఆశ. తన జీవిత మార్గద్వయమధ్యంలో నిల్చున్న యువ కుని చిత్ర మిది. రాత్రి, చీకటు అలముకొన్నవి. తుపాను వేగంవల్ల దారుల చూపే సూచీఫలకం యెగిరిపోయింది. మరి యీ యువకునికి తా నేదారినుంచి వచ్చాడో కూడా జ్ఞానంలేదు. నే నిలా జరగడం ఎన్నిసార్లో చూచాను. తమ నవ వయస్సులో పొంగి పొరలుతున్న భావాలతో తమ తరంవారి ఆత్మబలంతో నిబిడీకృతులై దివ్య భవి ష్యత్తుపై తాము చేయనున్న మహత్కార్యాలపై ఆశతో ఉన్న యువకులను నేను చూచాను. మరి ఆ యవ్వనంలో నే యువకుమారు లను తలలు వంచుకొని ఉత్సాహం అణగిపోయి సృష్టించే ఆశలన్నీ

పాడుపోయి, వ్యక్తిత్వం చచ్చిపోయి, సైబీరియా యెడారిలోని సేన లాగా పాలిపోయిన దయ్యాలవలె మరణప్రయాణం చేస్తున్నారు. ఇంతయినా మీ ముఖాల్లో కాస్తైనా విచారముందా ? లేదు. ఆ విచార యాత్రాదశాన్ని చూచి మీకు చిరునవ్వుమాత్రం వస్తుంది. 'అప్పుడే చెప్పాం యిలా అవుతుందని' అని మాత్రమే మీ రంటారు. ఈ తీర్పు చెబుతూనే కుర్చీలపై ఆనుకుంటారు. తీరాన్ని ప్రాకులాడే నీటిని చూచేట్టు మీ సౌఖ్యమందిరాల్లో పొగ పీల్చడాని కోవృద్ధుల లాగా మరుసటి సమయంకోసమే నిరీక్షిస్తూ కూచుంటారు.

కుర్చీలో కూలబడ్డాను. రొట్టె కావాలని అడక్కూడదని హెచ్చరించిన తర్వాత, అక్కడున్న ప్రతివారికీ కంగారు కలిగేటట్టుగా, బల్లపొడవునా ఇందుకై చేతులుచాపుతూ ఆ హెచ్చరికను మాత్రం తుచాతప్పకుండా అనుసరిస్తున్న పిల్లవానిలా నాపని అయినదని అనిపించింది. కానీ యెలాగైనా యేంచిక్కులు కలిగేట్టున్నా ఆ బిడ్డడికి రొట్టెమాత్రం చిక్కింది. తల వంచుకొని కూచున్నాను. ఎవ్వరినీ యెగాదిగా చూడలేకపోయాను. మర్యాదగా వారు చేతులు కొట్టారు. తర్వాత అధ్యక్షుడు లేచి, "అత్యంత చమత్కారమైన ఉపన్యాసం చేసినందుకు" అభినందించాడు. హేళన ఆయనకుచేసే ఉద్దేశ్యం లేనట్టు తర్వాత కనిపెట్టాను. అంతేకాదు వారంతా ఓచోటచేరి ఈతని మాటలన్నిటిలో అర్థం ఏమిటి అనుకొని కుట్టువాడికి "దమ్ములు, ఉన్నాయని తేల్చుకొని నా ఉపన్యాసం బాగుందనుకో

దానికి నిర్ధారణ చేసుకొన్నారు. ఈ 'సమాజం'లోని యే భాగానికైనా ఉపన్యసించడం వట్టి మాటలదండుగని అప్పుడు గ్రహించుకున్నాను. వాళ్ళను రేగిపొయ్యేటట్టు చేయడం సాధ్యంకాదేమోననిపించింది. ఎందుకంటే: నేనుపయోగించిన పెద్దపెద్ద మాటలన్నీ, తమకు అభినందన వాక్యాలుగా లెక్క వేసుకొన్నారువారు. ఇంతకూ, మరో ఉపాహారపు విందు ఉండనేఉందిగదా. ఇంకో ఉపన్యాసకుడు వచ్చేవారం తమనుగురించి మంచిమాటలు నాలుగు చెప్పవచ్చు. కాబట్టి ఇంతట్లో నే మునిగిపోయిందేమిటి? వారు చేసిన విమర్శ ఒక్కటే నాకు కోపం తెప్పించింది. నా ధోరణి చక్కగా ఉందనీ, కళ్ళు మూసుకుంటే ఇంగ్లీషువాడే మాట్లాడుతున్నా డనిపిస్తుందనీని వారన్నారు. దానినిబట్టి ఇకముందు నన్ను వీరు ఏ దృక్పథంనుంచి విమర్శనచేస్తారో నాకు తెలిసిపోయింది. నీవు ఇంగ్లీషువాన్నిలా మాట్లాడితేచాలు నీ వేంమాట్లాడినా పరవాలేదు. ఇండియాలోని 'సమాజం' యీ ఆదర్శంకోసమే ప్రాకులాడుతూంది. అలాంటివారే, నాకు నీతిని ఆదేశించేవారూ, జీవితము, సత్యము, సుందరము వీనిని గురించి వ్యాఖ్యానించి తెలిపేవారూను.

౪

# "చేయరానివి"

"రెండుజాతుల ప్రజలకూ చక్కని మైత్రి యేర్పడాలని" మొన్న మొన్ననే యేర్పాటుచేసిన భారత–ఐరోపీయ అభ్యుదయ సమాజాల సంయుక్త యాజమాన్యంతో జరుగుతున్న సభకు బొంబాయి తాజ్ మహాల్ హోటెలు వెళ్లుతున్నాను. మీకది విడ్డూరంగా తోచవచ్చుగాని, భారతసమితికి నియమావళి రాయడంలో నేనూ తోడ్పడ్డాను. తాజ్ మహాలు ప్రత్యేక గదుల్లో కలిసిన వాళ్ళు విస్కీ, నారింజరసాలు తాగుతూ మధ్య మధ్య తమ పక్షాన్నిగూర్చి చూపిన శ్రద్ధాభక్తులను చూచానుగనక ఆలా రాయ వచ్చాను. యువకులైన ప్రజ్ఞావంతుల్ని తమ ప్రక్కకు తిప్పుకోవాలనే తీవ్ర వాంఛతోనూ, యేదో ఒక ప్రయోజనానికి యువలోకాభి ప్రాయాన్నొక నిర్మాణంలోకి తీసుకరావాలనే ఆసక్తితోనూ ఉన్నవా రందులో కొందఱున్నమాట వాస్తవం. కానీ అసలు రాజకీయాలే తెలియనివారూ సభ నెలానడపాలో యెరగనివారూ చాలామంది ఉన్నారు. తాజు హోటలులో కలిసి ఏ రాజకీయ సమష్టికో చెందడం మర్యాదచిహ్నమనుకొనడంవల్ల చేరినవాళ్ళూ చాలామంది అందులో ఉన్నారు.

ఈనాటి సాయంత్రం సభకు ఉపన్యాసకుడు ఒక పార్సీ ధన వంతుడు కొావాస్జీ జెహాంగీరు. ఒకప్పుడాయన గవర్నరు కార్యవర్గ సభ్యుడు. అందుకే యీాయనతండ్రి పోయి వారి బారొానెట్సీ బిరుదు వారసత్వం పొందేముందు 'సర్' అయ్యారు. ఇప్పుడీయన కేంద్ర శాసనసభలో సభ్యుడు. ఉదార మితవాదుల దృక్పథాన్ని వెల్లడిస్తుం టాడు. ఆ పక్షానికీయన యిటీవల ప్రధాన నాయకుడు అయ్యాడు.

మరీ చిన్నతనంలో నేనీయన్ని ఎరుగుదును. ఇంకా చిన్న ప్పుడే యీాయన్నుగురించీ విన్నాను. 'మంచి' పిల్లవాడుగా భావించిన కాలంలో తన కెమెరాతో నన్నీయన ఫొటోకూడా తీసుకున్నాడు. కాని తర్వాత చాలా కథ నడిచింది. సివిల్ సర్వీసులో పోవడం నా చరిత్రమీాదో పెద్ద గీత గీసిపోయింది. అదీగాక బొంబాయి రోటరీ క్లబ్బు ఉపన్యాసంలో కాస్త మరుగుగా యీాయన సంగతి ఎత్తాను: "మితవాదపక్షపు కారుముందు దీపాలవంటి ఇద్దరు కపటచ్ఛాయలను మన రాజకీయ విశ్వాసాంధకారంపై ప్రసారిస్తూ ఎల్లప్పుడూ రక్షణ ముందు అన్న భావం మహా పాతకాల్లోకల్లా పాతకం" అయిన భావంప్రకారం నడచే పెద్దలు అన్నాను. ఆయన ఆ సభలో లేడు గనక యెవరైనా చెప్పగా విన్నాడేమో అందుకు చాలా నొచ్చు కున్నాడేమోగానీ, తర్వాత నా ఫొటోలు తీసుకోవడం మాానేశాడు.

ఆ సాయంకాలం ఓ అమ్మాయితోపాటూ మెట్లు ఎక్కుతూ ఉండగా దారిలో యీాయన తారసిల్లితే పెద్దవాడుగనక టోపీ ఎత్తి

నమస్కారం చేశాను. నన్నూ ఆ తర్వాత నాతో ఉన్న బ్రహ్మా యినీ చూచి నాకు ప్రతినమస్కారం చేయలేదు ఆయన. ఏం మాట్లాడాలో ఆలోచిస్తూ పరధ్యానంగా నన్ను చూడివుండకపో వచ్చు. కొందరు మనుష్యులు తమలో తాము ఏదో ఆలోచిస్తూ, తాము చెప్పే ఉపన్యాసాన్ని గూర్చి ఆలోచిస్తూ ఉండవచ్చు. నేను అలా నమ్మవచ్చు కాని ఆ క్షణంలో అలా తోచలేదు నాకు.

నా నమస్కారం హృదయపూర్వకమూ గౌరవపూరితమూ గనక నా జీవితంలో అలా మరెప్పుడూ అవమానపడలేదు అని భావించుకొన్నాను. కానీ ఆఖరు తురుపుముక్క నా చేతుల్లోనే ఉంది అధ్యక్షుడు నన్ను వందన సమర్పణం చేయమని అడిగాడు.

గంటంపావుసేపు, విసుగెత్తించే కొత్త రాజ్యాంగచట్టాన్ని వివరిస్తున్న నీరసపు చచ్చుమాటలతో ఆ మితవాదపక్ష నాయకుడు ఉపన్యాసం వింటూ కసి తీర్చుకొనేందుకు కాచుకూర్చున్నాను. ఆయన ప్రసంగంలో అనుకున్నట్టుగానే హాస్యం లేదు రెండోరకం కళాశాలాచార్యుని స్థాయిలో చట్టంలోని వివరాలకు దిగాడు. పట్టి విషయాలు, లెక్ఖలురకంగా మాట్లాడుతూ, ఏ ముఖ్య విషయాల మీదనో తప్ప ఆయన అభిప్రాయ మేదీ వెల్లడించక పోవడంవల్ల, దెబ్బ కొట్టడానికందులో అవకాశం తక్కువైపోయింది. "అపూర్వ మైన ఉపన్యాస మిచ్చినందుకు ఉపన్యాసకునికి కృతజ్ఞతా వందనము

లర్పించే " భారతాచారంప్రకారం చెప్పడమే నాకు మిగిలిందింక. అలామాత్రం చేయడానికి నా కేమీ ఇష్టంలేదు. ఒక గంటముందే నన్నవమానించిన మనుష్యు డెవ్వడూ నావల్ల మామూలు ఆచారం ప్రకారం కృతజ్ఞతావందనా లందుకోలేడు. కాచుకొని వున్నాను. ఇంతలో దేవతలు ప్రసన్నులయ్యారు.

ఆయన సుదీర్ఘప్రసంగాంతంలో తన్ను నూతనాధ్యక్షుడుగా యెన్నుకున్న మితవాద పక్షాన్నిగూర్చి యేదో గొప్ప చెప్పకోకుండా ఉండలేకపోయ్యాడు. తను మాట్లాడేవిషయానికేదేమీ సంబంధించిందికాదు. కాని తన యెన్నిక మనస్సు కలతపెడుతోందికాబోలు. రాజ్యాంగ విచ్ఛేదనం చేయాలనుకున్న కాంగ్రెసువారి చేతుల్లో ఆ నూతన రాజ్యాంగం పడితే యెంతో ప్రమాదాన్ని — భారతప్రజ యెదుర్కోవలసివస్తుందని వారికి మితవాదపక్షమొక్కటే గతి అనిన్నీ చెప్పాడు. కూచున్నాడు. నుదురు తుడుచుకొన్నాడు. తర్వాత తన్నడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాడు. శ్రోతలు చాలా పలచబడిపోయారు. వెంటనే అధ్యక్షులు నన్ను వందనసమర్పణానికి పిల్చారు అప్పటి సంగతంతా సరిగా జ్ఞాపకంలేదుకానీ నామనస్సులో ఉన్నదంతా గుమ్మరించేశాను. యింకా పూర్తిగా మనస్సు కన్నీరాలేదే అని విచారించాను. అదంతా పైకి కక్కివేసినందుకు మాత్రం ఆనందం పొందా. నానుంచీ మర్యాద కావాలనుకుంటే, ఆయననుంచీ ఆయన తరంవారినుంచీ మేమూ మర్యాద కావాలను

కొనే వాళ్ళుండనీ ఆయనా ఆయనవంటివారూ గ్రహించుకొంటారనే నా మాటలు పనికివస్తాయని నా ఆశ మేము వారికి టోపీ ఎత్తి నమస్కరించాలంటే వారూ అలా చేయాలని మేమూ అనుకుంటాము.

అయినా నేను మాట్లాడిందంతా సభా మర్యాదబద్ధమే హద్దుల దాటి నేనేమీ అనలేదు కాని చాలా నిర్దయగా మాత్రముందని ఒప్పుకోక తప్పదు. నేను ముగిస్తూనే ఆయన కుర్చీలోంచీ, ఉరికిలేచి, తన్నూ, తన పార్టీనీ సమర్థిస్తూ వాదించడం ప్రారంభించి నాకు కొంచం అనుభవం, తెలివీ యింకా యేదో యేదోనూ తెచ్చుకుంటా నని ముగించాడు. అంత వయసూ రాజకీయానుభవమూ వున్న మనిషి అలా మాట్లాడడమూ ఏమీ బాగాలేదు. కానీ యెల్లప్పుడూ తాను చెప్పిందానికంతా, యువకులు ఊకొట్టుతూండడానికలవాటు పడిన మనిషి విషయంలో అది క్షమార్హమే. తన్ను గూర్చి తన రాజకీయాలను గూర్చి యువకు లేమనుకుంటున్నారో తొలిసారి వినడంతో ఆయనకు పెద్ద దెబ్బ తగిలినట్లే అయింది, ఆతని ఆ నాటి రాజకీయ జీవితఘట్టంతో ఆ దెబ్బ ఆయనకు చాలా కలతపెట్టి వుంటుంది. అయితే ఏం లాభం సజీవుడైన అసలు పార్సీ బారొనెట్‌ను తమ కులానికల్లా యెదురులేని నాయకుణ్ణి విమర్శించిన యువకుని వృథాభిప్రాయమెన్నటికైనా మంచిందంటుందా? అలాంటి స్థితికివచ్చిన యే వ్యక్తికైనా ఆ మాటకొస్తే రాజకీయశక్తి, గౌరవం

తెలివీ, చదువూ అన్నీ ఆయనకు వున్నాయని అనుకుంటారు గాని. పనికిరాదండి! ఈలాంటి సంఘటన ఇండియాలో ఎప్పుడూ జరగదండి అని అందరూ నాతో చెప్పారు.

కానీ పెద్దవీ చిన్నవీ చాలా తప్పటడుగులు వేశానని విచారపడుతున్నాను. అయితే ఏం వాటిని గురించీ ఆలోచించడం చాలా రోజులకిందే మానివేశాను. నన్ను విమర్శించిన వాళ్ళంతా చాలా బుద్ధి దారిద్ర్యాన్ని వెల్లడించారు గనక, నన్ను గానీ ఇంకెవ్వరినీ గానీ విమర్శించే అధికారం వారు పోగొట్టుకున్నారు. సెలవు రోజులు కొంచెముక్కువగా వున్నప్పుడు వెనక ఇంగ్లండు నుండి నేను బొంబాయి వచ్చిన మరుసటి దినం జ్ఞాపకమొస్తోంది. దారిలో గుడ్డలన్నీ అయిపోయాయి, దిగేప్పటికి నా భోజనకాలపు షర్టు మాసిపోయింది. తాజ్‌లో నన్ను ఒక విందుకు పిల్చారు పారిస్‌నుంచీ వచ్చిన నీగ్రోమేళం అక్కడ ఆవరోహణావరోహణాలతో మేళం సాగిస్తోంది. అప్పుడే పట్నంలో కొత్త సంగీత పాఠకులు ప్రవేశించారు. పారిస్, 'అంబాసెడరీ' వాడైన వియూర్, ఫ్లారెంసు నగరపు 'చెజ్' (ఒక సంగీత ప్రదర్శనశాల) నుంచి డిజ్నీ వచ్చాడు. ఇంకా ఎంతో మంది! వీరందరూ ఏలాంటి సంగీతం పాడుతున్నారంటే నీ వంటిమీద చీమలు పాకుతున్నాయా అనిపిస్తుంది. ఏ రంగు దుస్తులో చాలా ముఖ్యం. చొక్కా రంగులోన ఖచ్చితమైన నియమేమీ లేదు. తెలిక లేతనీలిరంగు పొట్టిచేతుల చొక్కాతొడుక్కుని,

నల్లటి భోజనకాల ‘బౌ’ (మెడకు తగిలించుకొనేది) అలంకరించుకొన్నాను. ఇలా తేతచొక్కాపై భోజనకాలపు కోటుతో పోవడం మామూలయినట్టుగా నేను తాజ్ హోటలులో అడుగుపెట్టాను. నేనప్పుడే ఇంగ్లాండునుండీ వచ్చినవాణ్ణి. ‘ఇజాడ్’ ‘సుల్కాకేటలాగులను అట్టలతోసహా చదువుకున్న బొంబాయి ఫ్యాషను నాయకులు నన్నాక్షేపించడానికి వెనుదీశారు “మనిషీ అతనిదుస్తులూ” అన్న పుస్తకం ఆఖరి కూర్పు ముద్రితప్రతి లో నా కనుకూలంగా రాశారేమోనని వారి జంకు. అయినా వారిని మించి పోతానేమోనని భావం వారికే తలవంపు. అందువల్ల కాస్త బాధపడ్డారు నా దుస్తులు బొంబాయి టెంపో (కాలానుసరణ)కు తూతక లేదు. అది ‘మర్యాద’ కూడా కాదు.

ఆ సాయంత్రం సంగీతం నా తలకెక్కింది. ‘లిమ్గూ’గారు రంభా వాయించడం మొదలుపెట్టేటప్పటికి, భోజనం బల్లనుంచీ నాతో నాట్యంచేసే అమ్మాయితోపాటు నాకు సమర్పించిన “మలచాల”ను (ఒక విధమయిన సారాయి) మైకం తగ్గేట్టు నాట్యం చేశాను. ఆ క్షణాలలో నా కుటుంబ స్థితినీ, పవిత్ర గంగానది ప్రవహించునట్టి నా పెద్దలు నివసించునట్టి స్వదేశానికి తిరిగివచ్చానను అన్న సంగతినీ, ‘సీన్’ నది చాలా దూరంగా ఉందన్న మాటనూ మరచిపోయాను.

మరుసటి రోజు పొద్దున్నే మా నాన్న నా గదిలోనికివచ్చాడు. నా మీద మోపిన నేరాలు నిజమా అని అడిగినాడు. "నేరా"లన్నమాటే ఉచితమైన మాటనుకొంటాను. వేకువనే ముగ్గురు నల్గురు మాతలిదండ్రులకు తమ మురిపాల కొమరుని ప్రవర్తనను గూర్చి ఫోనులో చెప్పారు. అలాంటి నేరాలు జరుగకూడదంతే!

ఆ సమయంలో పారిసు నాకు జ్ఞాపకంవచ్చింది. ఆ ప్రియమైన మహానగరం ఫ్రాంసుకు రాజధాని. ఒకనాటి సాయంసమయ స్వప్నాలు మనస్సులో మెరిసినాయి. ఆ దినం 1932 సంవత్సరాది అనుకుంటాను. నేనూ ఒక ఇంగ్లీషు యువకుడూ కలసినాం, అతడెవరైనా కావచ్చు, కాని. ఇంగ్లీషు తనం ఏమీ ఆతనిలో లేదు. సుఖంగా ఉన్న తండ్రిగారి ఇల్లు వదలి వచ్చినాడు. ఎప్పుడూ అతి తృప్తి ముద్దయిన ఇల్లు, విసుగెత్తించే ఇల్లు, కదలని ఇల్లు ఆశయాలున్న ఆ యువకునికి విసుగెత్తించింది. వారానికి ఒక కాసు జీతంతో లండనులో బిల్లిగ్స్‌గేటు (చేపల బజారు)లో లారీని తోలేవాడతడు. తరువాత పారిసు నగరంలో ఒక ప్రఖ్యాత అమెరికన్ వ్యాపార సంస్థలో ఉద్యోగం సంపాదించాడుఅతడు, ఇక నేను! నాసంగతి మీరెరుగుదురు కదా! మర్యాదస్తులు కొందరు తమ జట్టుతోపాటు విందుకు రమ్మన్నారు. కాని సందులవేట హుషారుగా ఉంటుందని మాకు తోచింది. చక్కగా సందులు తిరగడం—తీయగా, గమ్మత్తుగా సందులు తిరగడం! ఎందుకు దాని సందులు వేటన్నాము? మా

బడాయి కొద్దీని, ఆ సాయంకాలం ఇప్పటికీ జ్ఞప్తికి వస్తూఉంటుంది. మా టోపీల్ని కాలిబంతులుచేసి "చాంప్స ఎలిసీ" వీధిలో ఆడడం—"ప్లేస్—డి—ఎల్—ఓపెరా" వీధిలో పారావాడిచేతులు జాడించడం—అందువల్ల ఆ వీధిలో బళ్ళన్నీ ఆగిపోవడం—"హాబ నేరా"హోటలులో "రుంభా" నాట్యంచేయడం—అదుకని హోటలు అధికార్లు మమ్మల్ని మెచ్చుకుంటూ మాకు "ఛాంపేను" ద్రాక్ష సారాయి బుడ్డి బహుమతి ఇవ్వడం—"పారీసు"లో కలా ఉండంగా వేషం వేసుకొనేదీ. అద్భుతమయిన గాయకి అయిన "నినా-నే-మాకినే" కన్యకకు చీటిరాసి పంపడం—ఇవి ఏవీ మరచిపోలేను. "చెంజ్ ఫ్లారెంసు" భోజన శాలలో ఆమె పాడుతూ ఉండేది అక్కడికి అనేకులు ప్రసిద్ధులు ఇతర దేశాల రాజులు మూగుతూఉంటూరు. ఆవిడరావడం చూచాను. ఏ జట్టుతో కలిసివచ్చిందా అని తర్కించుకొన్నాను, కాని ఆమె తిన్నగా, ఎత్తుగా ఉన్న వేదిక మీదకుపోయి, మధురమైన హృద్యమ్ పాట ఓటి పాడసాగింది, అందరు అతిథులు నిశ్శబ్దంగా పూజ్య భావంతో వింటూన్నారు. ఓపాట మధ్యంలో నా చీటీ మడత విప్పి చూచింది. చటుక్కున వెఱ్ఱి నవ్వు నవ్వడం ప్రారంభించింది. అక్కడున్న వారంతా ఏమిటీ అని ఆశ్చర్యం పడిపోయారు. నేనూ ఏమి జరిగిందా అని ఆశ్చర్యం పడ్డాను. ఆమె దిగివచ్చి "ఎవరా మనిషి, ఉంగరాల చుట్టువాడు." అని అడిగింది. అదయ్యా 'పారిసు' అంటే, ఎప్పుడూమరుపుకు రానిది.

కాని ఇది చేయడమా వద్దా? దీనిని సనాతులు వప్పుకుంటారా ఒప్పుకోరా? నా దేశమైన ఇండియాలో దీనివల్ల ఏమి తగులాటము వస్తుంది? అని ఆగి, ఆలోచించామనుకోండి. నా వయసు పురుషునికి సహజమైన హృదయవాంఛ నలుగురు వెఱ్ఱి ఆచారపరుల కోసం అణిగిపోతుందా? వారు తృప్తి తీరక ఎండిపోయిన కామంతో తమ దద్దమ్మ జీవితాన్ని, ఆ తప్పనిసరి ఎండుతనాన్ని ధర్మమన్నా గాలు చెప్పి సమర్థించుకొంటారు. జీవితాని గూర్చి వేదాంతం బోధిస్తారు. ఆ వేదాంతం సరిహద్దులలోనన్నా మసలలేరు ఆ సనాతనులు.

అవునండీ, భారత దేశంలో సనాతనులకు నీతి బోధనలు చేయడానికి అంటేనూ నీతిగలజీవితం ఉండాలని నిర్ణయించడమంటేనూ మహాసరదా. ఒక నాటకంలో పార్సీ బాలిక ఒకతె నాయికగా, హిందూ యువకుడొకడు నాయకుడుగా నటించడం ఏర్పాటయింది. అప్పుడూ ఈనీతిఅమల్లోకి తెచ్చారు. ఏదో ఒకసంస్థను సహాయంచేయడానికి వేస్తున్ననాటకమిది: దానికి పాత్రధారుల్నంతా విశ్వవిద్యాలయ యువజనుల్నే ఎన్నుకొన్నారు. ఆ నాటకమూ కట్టు తప్పిన భావాలు కలది కాదు కూడా! ఇంక భారతీయ నాటకాలతో చేతులు పట్టుకోడం తప్ప ఇంకేముంటుంది గనకా!

ఆ ప్రదర్శనం జరగబోయే ముందు అవమాన దగ్ధుడైన ఒక పెద్దమనిషి ఒక పార్సీ బాలిక, హిందూ బాలునితో కలిసి నటించడం మహాఘోరమంటూ పత్రికలకు రాశాడు, ఆ అమ్మాయి తండ్రికీ ఉత్తరం రాశాడు. ఆలాంటి అవినీతులు జరగడానికి వీలులేదండీ! కొంచెమెచ్చు తక్కువగా అది అవినీతి సంబంధమన్నమాటే.

కాబట్టి ఈ దారుణం జరగకుండా అవమాన దగ్ధుడైన ఓ ముసలాయన అడ్డం పడవలసివచ్చింది. ఈలాంటి జావకడి సనాతనాభిప్రాయం కలవారు మా జాతిలో చాలా మంది ఉన్నారు. వారు మాకూ దురదృష్ట వశాత్తువారు జన్మించిన భరత దేశానికీ అవమాన స్వరూపులు అని చెప్పవలసివచ్చినందుకు విచారపడుతున్నాను.

సామాన్యంగా వాళ్లకి చదువు తక్కువ. కాని కావలసినంత డబ్బున్న వాళ్ళు. ఈ నిర్బంధ సంకుచిత ఆవరణంలో వారి జీవితాలను గడుపుతున్నారు. వారినుండి ప్రేమకానీ చక్కని కామవాంఛగాని ఎన్నెన్నడూ పొడసూపలేదు. వారికి కలిగినవల్లా ఛండాలమూ వికారపు పిల్లలూ! తమకు బాగా వంటకాలు వండుకొని పెద్ద పొట్ట లన్నీ నింపుకున్న తర్వాత పాప పరిహారార్థం అగ్న్యాలయానికి పోయేముందు మహా ధర్మపరులుగా త్రేపులు త్రేన్పుతారు. తమ కర్థంగాని ప్రార్థనలు ఏదో పుస్తకంనుండి చదువుతారు, ఆలా చేయాలిగనక. నిజానికది గౌరవనీయమైనదే. దీనిని ముక్తితోనూ, ఆత్మతోనూ, ముడిపెట్టుకొని, తమపై దేవుని ఆగ్రహం పడకుండా, ఇంతెంత ప్రార్థనలను కంఠాపాఠంగా అప్పచెప్పగల అజ్ఞాన పురోహిత వర్గాన్ని మాత్రం కావలసినంత హాయిగా ఉండేటట్లు పోషిస్తారు.

మాపార్సీమతంలో వున్నదంతా మిగతా మతాల్లోనూ ఉంది. మానవ హృదయ వ్యక్తీకరణమయిన ఏ ఆధునిక విధానం పయి నయినా ఈ అసహ్యాత సనాతనమనే పేరుతో దొంగవేషం వేసుకొని ప్రసరించి ఉంది. భారతజీవిత పథాలన్నిటా ఇది కనబడుతున్నది. పాత ఆచారాలు, సంప్రదాయాలూ, మూఢ విశ్వాసాలూ విచిత్ర మయిన నమ్మకాలూ, అవిద్య, సామ్రాజ్యవిధాన విజృంభణ, ప్రజా

కోటి శక్తి సర్వస్వమూ కుళ్ళబెట్టడం, వీటన్నిటికీ అదే కారణం. సనాతనత్వం ప్రసుత సమాజ వ్యవస్థలో ఎలాంటి తీవ్రమయిన మార్పులూ రాకూడదని శాసిస్తున్నదికాబట్టి దుర్భర దారిద్ర్య ప్రదర్శనం మన ఎదుట అలాగేఉంది. అస్పృశ్యతా, చంటిపిల్లల పెండ్లిండ్లూ, దేవదాసీలూ ఇన్నాళ్ళు భారతంలో ఉన్నాయంటే ఈ సనాతనాభిప్రాయ బలమే.

ఇటీవలనే ఎఫ్.ఇ .దీన్షా భారత దేశంలో చనిపోయాడు. భారత దేశం గర్వించదగిన మహామేధావులలో ఇతనొకడు. లార్డ్ బర్కెన్ హెడ్ లాగా ఇతనిని ప్రేమతో పొడిఅక్షరాలతోనే - ఎఫ్. ఇ అని వాడడం అలవాటు. ఇతను మహాసమర్థుడు. పరిఖ్యాతి అంటే ఇతనికి ఇష్టంలేకపోయినా ఇతని శక్తి భారతదేశంలో బాగా వ్యక్తమైంది. ఇతనిమీద దేశీయులకున్న అభిమానం ఏకగ్రీవం. ఇతని మాటకు మంచి విలువవుండేది. ఇతనిని వివరించే కథొకటుంది. ఇతనివద్దకు సహాయాపేక్షులయివచ్చిన అనేక యువజనులకితను జీవనోపాధి కల్పించేవాడు. ఒకప్పుడో యువకుణ్ణి ఒక బ్యాంకు యజమానివద్దకు తీసుకువెళ్ళాడు బ్యాంకు యజమాని యువకుణ్ణి చూచి చిరునవ్వుతో అన్నారు. "అయితే నీవిక్కడ ఉద్యోగం కోరుతున్నావన్నమాట" అని. దీన్షా అడ్డువచ్చి అనుపమానమైన తనపద్ధతిలో ఇలా అన్నాడు." కాదు కాదు అన్నీ కలయతిరిగి తనకే వుద్యోగం కావాలో నిశ్చయించుకొమ్మని చెప్పాను నేను" అన్నాడు. అదీ ఆ మనిషిశక్తి, అదీ ఆయన ఆత్మబలం కాని అతను పార్సీ, కాబట్టి ఆతని గమ్యస్థానం "టవర్" ఆఫ్ సైలెన్స్ (మౌనగోపురం(పై చచ్చిన శవాలను పెడితే రాంబందులు అవీ వచ్చి తింటాయి) ఈ గోపురం అక్కడి శవాలను

తీసికొనిపోయి గద్దలు తినగా మిగిలిన ఎముకలను బలమయిన రసాయన ద్రవ్యాలతో (అక్కడేఉన్న) బావిలో కలివివేస్తారు. అయినప్పటికి ఆయనకు ఆశ వుండేది. అదేమంటే, ప్రాణ ప్రియంగా ప్రేమించే భార్య సమాధి పక్కనే తన్నూ సమాధిచేయించుకోవాలని. ఆయన భార్య తనకంటే ముందు చనిపోయింది సనాతనాభిప్రాయాన్ని ఎదిరించి పూనాలో తన స్థలంలోనే ఆమెను సమాధిచేయించాడు. కాని అతనుచేయగల పనిని ఇతరులు చేయలేరు. అప్పుడు లండనులో వున్న అతనికొడుకు ఫోన్ ద్వారా తన తండ్రి కోరికను నెరవేర్చాలని విపరీతంగా ప్రయత్నంచేశాడు. అప్పుడతని గదిలోనే నేనున్నాను. అతని ప్రయత్నాలను ప్రోద్బలం చేయగలిగాను. ఇంతయినా పార్సీ వారి కుల నాయకులనే వారిలో-బంధు మిత్రులలో-పార్సీ సనాతనాభిప్రాయానికి విరుద్ధంగాపోయి చెడ్డపేరు తెచ్చుకోడాని కెవ్వరూ సిద్ధం కాలేదు దీన్షాగారి కోరిక నెరవేస్తే చెడ్డపేరు వస్తుందని భయం ఇందువల్ల మాలో కొందరి సత్తా తెలిసింది. ఇండియాలోని సనాతన భయంకర శక్తి తెలుస్తుంది. తన దేశాని కెంతో చేసిన మనిషి, తోటి పార్సీ మతంవారికి ఎంతో గౌరవం సంపాదించిన మనిషి, తన శరీరాన్ని ఏంచేసుకోవాలో నిర్ధారణచేసుకొనే హక్కును కోలుపోయాడే అని నా మిత్రునకు నాకు చాలా దుఃఖం కలిగింది

సనాతనత్వం ఎంతోమంది యువకుల సౌఖ్యాన్ని నాశనం చేసింది. ఎవడైనా దాన్నెదిరించడానికి సాహసిస్తే నడుములు విరుగ తన్నుతుంది. ఈ కారణాలవల్లనే ఒక హిందూ అమ్మాయి మహమ్మదీయుణ్ణో, పార్సీనో పెండ్లిచేసుకోవాలంటే ఆ యిద్దరూ ఎంత గాఢంగా పరస్పరం ప్రేమించుకున్నప్పటికీ అవినీతిగా పరిగణింపబడు

తుంది. తన మతంగాని మతంలో పెండ్లి చేసుకోవాలంటే ఏ అబ్బాయి విషయంలోనూ అమ్మాయి విషయంలోనూ ఈ నియమం అనువర్తి స్తుంది. సనాతన జీవిత దృక్పథం నూతన పరిస్థితులకు అనుగుణంగా మారడానికి నిరాకరిస్తుంది. దానివల్ల ఆ విరుద్ధ ప్రపంచాన్నెదురో్కొ-గల ధైర్యంకలవారు ప్రవాహంలో దూకుతూన్నారు. ఒకొకప్పుడు మునిగిపోతున్నారు. ఒకకప్పుడు సౌఖ్యంలో ఓలలాడుతూన్నారు. సామాన్యంగా వారు (పిల్లా పిల్లవాడూ) రహస్యంగా పారిపోవడమో ఏదో చేయవలసివస్తుంది. అప్పటికీ వారిని హంతకున్నట్లు తరుము కొనివస్తారు. ఊరిపోయిన ఆ సనాతనులు శిష్టవేసి ఆ ఇద్దరు ఆచార నాశకులకు తాము కలిగించగలిగిన అసౌభాగ్యాన్ని చూచి మురిసి పోతారు. అంతర్వివాహా లెప్పుడూ సుఖదాయకాలు కావనే నీతిని ఉపదేసిస్తారు. భారతదేశం సనాతనుల అధికారమంత బలవత్తర మయినది.

ఏనుగంత బలముండడం గొప్పదేకాని, ఆబలాన్ని ప్రయో గించడం మట్టుకు రాక్షసమూ, నీచమూ అని సనాతనులు భావిస్తు న్నట్లులేదు. తమబారిని పడిన ప్రతివాని నీతినీ రక్షించేబాధ్యత తమ పైన వేసుకుంటారు. వారినీతి భగవచ్ఛాసనంపై ఆధారపడలేదు. పురాతనమత సంప్రదాయాలమీందా, మూఢ విశ్వాసాల మీందానూ. ఇవి ఏకాస్త తెలివివున్న వాడైన సహింపలేడు. తామే ధర్మోద్ధా హరణంగా తాముబోధించే వేదాంతాన్ని నిర్ధారణ పరుస్తారు.

జీవిత "భద్రతం"టూరా–చూడవలసిందే! అది భారతదేశంలో చాలా అర్ధంగలపదం. యువకులకు దీన్ని మహామంత్రంగా దీక్షగా

ఉపదేశిస్తారు. కాని దీనిని నేనెప్పుడూ వయసుముదిరిన వారికి శర ణ్యాంగా భావిస్తాను. ఇదంటేనా కేమీా ఇష్టంలేదు. దినదినానికీ జీవిత పోరాట, భయంకర మవుతూన్నప్పటికీ చాలామంది యువకులు తమ రక్షణకోసం తమలోని వ్యక్తిత్వ కణాలన్నిటినీ త్యాగంచేయ గలుగుతూన్నారు. దీనిని పెండ్లికి పూర్వరంగంగా భావిస్తారు. ఆ బలంతోనే ప్రపంచంలో అడుగుపెట్టాలట. మొట్టమొదట మానుండి కోరేదిది ప్రతితండ్రి తన కొడుకునుండి ఈ మంత్రం కోరాలని సనాతన ధర్మం శాసించింది.

ఈ విషయంలో నేనెక్కువగా గౌరవించే మాతండ్రి మిత్రుడొకా యనతో వాదించినసంగతి నాకు జ్ఞాపకముంది. మాకుటుంబాదా యం పరిమితంగనక నేనేదో ఒక జీవితోపాధి కల్పించుకోవాలని ఆయన నచ్చచెప్ప సాగినాడు. "టాటా" కంపెనీలో డైరక్టర్ కుర్చీలో కూర్చుని తిరుగుబాటు చేస్తూన్న నా తలలోకి కాస్త తెలివి నెక్కించాలని ప్రయత్నిస్తూండడం నాకింకా దృశ్యం అవుతూనే ఉంది. ఎచ్. పి. గారు ఉపదేసించే దానికీ, ఆయన జీవితానికీ, చాలా భేదముండింది కాబట్టి గౌరవంతో ఆయన మాటలన్నీ విన్నాను. ఈ జీవనోపాధి వేదాంతం అనుసరించే వానిలాగా కాక ఆయన జీవి తంలో జీవిత "భద్రత"భావాన్ని ఎన్నిసార్లో కాలదన్నాడు. అప్పుడు నాతో చెప్పుతున్న సంగతికీ దానికీ అతకలేదు. కాని మా తండ్రికీ ఆయన ఎంతో కృతజ్ఞుడుగా ఉండవలసి ఉందిగనుక మా యువజనుల విషయంలోనూ నా విషయంలో ఆయన చూపించవలసిన ధర్మం చూపింపలేకపోయాడు. కాబట్టి ఆయనచెప్పే ఒక్క అక్షరంమీాదా నమ్మ కంలేకున్నా ఆయన చేసిన ప్రయత్నానికిమాత్రం అభినందించాను.

అదృష్టవశాత్తూ ఎచ్. పి. గారు హాస్య ప్రియుడు మిగతా భారత మేధావుల్లా కాకుండా ఆవలవాని దృక్పథాన్నర్థం చేసుకునేందుకు ప్రయత్నించేవాడు. వ్యక్తిత్వ స్థాపనంకోసం ఎన్నోసార్లు ఈ భద్రతాభి ప్రాయాన్ని తిరస్కరించిన ఆయన వంటివాడు జీవనోపాధినే నమ్ముకోమనడం కొంత ఆశాభంగం కలిగించిందని నేనొకతూరి వ్రాశాను. తానా వాదాన్ని ఖండించలేనని ఉదారంగా ఆయన ఒప్పుకున్నాడు. కాని, తనవిజయం కేవలం అదృష్టంకొద్దీ పరిస్థితులన్నీ సమకూరడం వల్లనేనని ఆయన వినయంగా వ్రాశాడు. అదృష్టంకొద్దీ పరిస్థితులు కలిసి వచ్చాయని—ఇంకా చాలాకాలంవరకూ నాకు "భద్రత" అవసరంలేదు గనకఅనీ, నేనూ ఓరోజున ఆలాగే చెప్పగలుగుతాననీ ఆశిస్తున్నాను.

ఈ 'భద్రత'సమస్య విషయంలో నేనుబొంబాయినుండి 'బార్ ఆఖరిపరీక్ష కోసం లండనుకు పోయేప్పుడు పారిస్‌లో జరిగిన సంగతి చెప్పకతప్పదు. ఇటువంటిది జీవితంలో ఒకేతూరి జరుగుతుంది— అంటే, ఇదో చిన్నకథ. అయినా భారతంలో సనాతనులు దీన్ని ఆవి నీతి అంటారు. ఆకథ నేను చెప్పుతోంటే బహుశా అదిరిపడతారు. అదెలాగున్నా ఈ ఒక్క సంఘటనా నా జీవితంలోని చాలాశూన్యానికి పరిపూర్ణతఇచ్చింది. చాలా బాధపడినప్పుడు, విరక్తుడ నయినప్పుడు వేదన సమయాల్లోనూ సామాన్యంగా దీన్నిజ్ఞాపకం తెచ్చుకుంటాను.

పి. అండ్ ఓ లైనరు (ఓడ) 'ట్రియితార్డు' బొంబాయి నుండి తెచ్చి మార్సెల్స్‌లో విడిచింది. త్వరత్వరగా ఓ పోర్టరును పిలిచి సామానందించి. పాస్‌పోర్టూ కస్టంసూ లాంఛనాలు ముగించుకొని పొద్దున్నే పారిస్‌కుపోయే రైలుకోసం పరుగెత్తాను.

నేను రైలుపెట్టెలో కూర్చుని నా సంగతంతా ఆలోచించాను. పెద్ద జబ్బుపడిలేచాను. ఆ డిఫ్తీరియా జబ్బుతో కొన్ని నెలలో నేను బాధపడుతున్నప్పుడు నాతలిదండ్రులెంతో ఆదుర్దాపడినారు. పారిసును చూస్తామనే భావం నాకో నూతన జీవితాన్నిచ్చింది. మా ఇలు ఇదా అదా అనిపించేటంతయినట్లు అక్కడినుంచి ఇక్కడికి రావడం వంటిదది. మేధాదృష్టితో పశ్చిమానికీ, హృదయదృష్టితో తూర్పునకూ చెందినట్లనిపిస్తుంది. ఆదో విచిత్రమయిన సమ్మేళనం ఎలాగో అవి రెండూ నాలో చేరినవి.

నా ఇరవై ఐదేండ్లు జీవితంలోని చాలా భాగాన్ని పశ్చిమంలో గడిపిన తూర్పువాణ్ణి నేను. పారిసును బాగా ఎరుగుదును. పారిసును సమీపించిం తరువాత నేను ముందెన్నిసార్లు వచ్చానో న్ని లెక్కించుకొన్నాను. ఇరవై మూడుసార్లు అయింది ఒకసారి రెండు నెలలున్నా వారాంతం సెలవుగా ఒకటి రెండు రోజులున్నాగాని ఒక పరిమాణం క్రిందనే లెఖ్ఖవేశాను.

రైలు నడవలో కిటికీ కమ్మీ నానుకొని నిలుచున్నాను, పచ్చటి చలి, కిటికీ అద్దం మీదంతా పొగమంచుతో నిండింది. సుపరిచితము లయిన పారిస్ దీపాలు అస్పష్టంగా కనిపిస్తూన్నాయి. మిగతాసార్లు వచ్చినప్పుడు నేను చాలా ఆదుర్దాగా ఉండేవాడిని. దేనికోసమో ముందుకు చూచేవాడిని. ఇప్పుడావలి వైపు పారిసు మాత్రమేవుంది. పారిసక్కడ ఎప్పుడూ వుంటుంది. అందువల్ల తొందరపడవలసిన పనేమీ లేదు. ఇది కేవలం దృక్పథంలో కలిగిన మార్పు ఇది డిఫ్తీరియా పురుగుల మూలంగా వచ్చిందో బహుశా నాలోనే మార్పు కలిగిందో చెప్పలేను.

“గేర్డ్ లియర్” స్టేషనులో దారిచేసుకొని టాక్సీ దగ్గిరకి వెళ్ళి “ఇటోయ్ లీ”కి వెళ్లాను. “ఫౌబర్గ్ సెంట్ హానోరీలో” (ఒక పేట) ఇంటిలో ఓ చిన్న భాగానికి వెళ్లాను. దాన్ని నా “గార్ కొాన్సైర్” చిట్టిఇల్లు అని పేరు పెట్టుకొన్నాను. మంచినీళ్ళస్నానం చేయడం, రెండువారాలు ఓడ మీాద గడిపిన తర్వాత ఎంతో హాయిఅనిపించింది. నున్నగా క్షవరం చేసుకొని తెల్లటిబట్టలు వేసుకొని వేరే మనిషయిపోయాను. పెద్ద ప్రయాణం తరువాత తిరిగీ స్థిమితంకలిగి రాత్రికి తయారుగా వున్నాను. నా వంటిలో రక్తం ప్రవహించడం కనిపించింది. మళ్ళీ యువకుణ్ణి.

వీధిలో కార్లు పందేలు వేసుకొని పరువెత్తుతూ గిర్‌మంటూ తమ బ్రేకులు వేస్తూ తకీమని ఆగుతూ పోతున్నవి. మహావేగంగా నడపడం ప్రమాదమేదో వస్తే సరిగ్గా కాలానికి ఆపడం, మరీవేగంగా మరీ వేగంగా పోనివ్వడం.

ఆ సాయంత్రం “క్రీ–” కోసం ఫోనుచేశాను. అతను నాకు చాలా స్నేహితుడు. కాని అతడు బయటికి పోయివుండడంవల్ల నేను వచ్చానని చీటి వుంచడంకన్నా ఏంచేయగలను? సరే నేడాబుగా దీపాలు వెలుగుతున్న “కేఫేమూంఫికి” వెళ్ళాను. ‘బలలైకా’ వాద్యాల తీగెలు వాయిస్తూ కొసాక్కులు (రష్యాలో ఒక జాతివారు) పాడడం వింటూ కూచున్నాను. చాలా నెలలకు నా ప్రథమ ‘పెర్నాడు’ ద్రాక్షసారాయి తాగుతూఉన్నాను. అర్ధరాత్రయిం తర్వాత ‘మాంట్‌మార్ట్రేకి’ టాక్సీలో వెళ్ళాను. ‘క్లోచ్ డి ఆర్’ (భోజన మందిరం)లో ఓ ప్లేటు మాంసవంటకం, ద్రాక్ష సారాయిబుడ్డి

ఓటి త్రాగాను. పుచ్చుకున్నాను. నా చుట్టూ మరపునకురాని పాత ముఖాలన్నీ వున్నవి. ఎన్నో ఏండ్లక్రితం చూచినముఖాలవి. కొన్ని హుషారుగా ఉన్నవి, కొన్ని వాలిపోయినవి. కొత్త ముఖాలూ ఉన్నాయి సరికొత్త సరకు. వారిపై నా మనసు పోలేదు. వారంతా ఒకటిగానే కవలపిల్లలులా కనిపించారు. ఆడవాళ్ళంటే నా వైఖరి అది. జీవితాన్ని గూర్చికూడా అంతే!

తరువాత "మెలొడీస్ బార్" (త్రాగుడు స్థలము) కు వెళ్ళాను "మైటర్ డి హోటెల" (హోటలు మేనేజరు) మారాడు. డబ్బు పెట్టెదగ్గర మాత్రం అదే నడివయసు ఆమె కూర్చుని చిరునవ్వుతో నన్ను పలకరించింది. నేను ఇరవైమూడు తూర్లు వచ్చినప్పుడూ ఆమె చూచింది. నా అలవాట్లూ, నాకు కావలసిన "షాం పైనూ" సారాయీ నా ఆడవాళ్ళ అభిరుచీ ఆమెకు తెలుసు నేనులేచి నాట్యం చేశాను, ఈ హోటల్లో "రుంభా" నాట్యానికి సంగీతానికి ప్రత్యేకతఇంకా వుంది. వేడి సంగీతానికి ప్రసిద్ధమయిన ఇక్కడ ప్రాచీన టాంగో (నీగ్రో సంగీతం) గీతాలు కూడా ఇక్కడ ప్రవేసించాయి. వద్దైతే ఏమిలేదు.

తెల తెల్ల వారుతూ నా బస నేను పోకుయాను పది గంటల విమానంలో లండనుకు పోదామని నిశ్చయించు కున్నాను. పారిసు పూర్వంలా కనిపించలేదు.

ఎనిమిదిగంటలకే ఫోనుమ్రోగింది. 'పి'- చీటీఅందుకున్నాడు. ఫోనులో అతడే మాట్లాడాడు. సోమవారం లోపుగా నేను వెళ్ళిపోవడం అతనిష్టపడడంలేదు. అతనికి లండనులో ఏదో పనుందట. ఇద్దరమూ ఆదినం విమానంలో వెళ్ళడానికి నిశ్చయంచేసుకున్నాము ఆ

దినంశనివారం త్వరగా ఆఫీసులుమూస్తారు. 'పీబర్స్'లో టీకి కలవాలని అనుకున్నాము. అన్నిటికీ సరే అన్నాను. వాదించేదానికి కూడా ఓపికలేదు మాట్లాడడం అవగానే నిద్రకు ఒరిగాను. మధ్యాహ్నం వరకూ నిద్రపోయాను. ఇంటి వంటమనిషి ఫోనులో పిలిచి ఫలహారం ఒకరికా ఇద్దరికా పైకి పంపవలసింది అని అడిగింది. ఇది నేను ఎరిగిన పారిసు ఇది కాఫీయూ రొట్టె బొండాములు, ఒకరికైతేనేమి!

పొద్దుపోయింతరువాత భోంచేశాను. "చెజ్ కార్మెలోఫ్"లో నుంచి బయటికివచ్చేటప్పటికి 'పీ'తో టీకి కలవవలసిన సమయమింకా గంటవుంది. ఒక టాక్సీ తీసుకుని ఎలిసిసు గుండా వెళ్ళుతూన్నాను అప్పుడో పిచ్చి ఊహకలిగి "లోవ్రి"కి తీసుకెళ్ళమని డ్రైవరుకు చెప్పాను. అదే తొలిసారి అక్కడికిపోవడం. ముందక్కడ పోక పోవడానికి సిగ్గుపడవలసిందే కాని కళాక్షేత్రాలకువెళ్ళడం నా పారిసు డైరీలో ఎక్కడా తావుపెట్టుకోలేదు, పాతపద్ధతిలో నేను పారిసుగానీ ఇంకే రాజధానినిగాని చూడలేదు: యథాచారంగా జరిగే యాత్రలంటే నాకు గిట్టదు.

నాకున్న ఆ కొద్దిసమయంలో ఏది చూడాలో నిర్ణయించుకొన్నాను. తొలుత 'మోనాలిజా' చూడాలనుకొన్నాను. ఆమె చిరునవ్వు విషయమై "పాటర్" అంత వెఱ్ఱిగా రాశాడు ఆ తర్వాత "ఎల్ గ్రికోసు"ఇంకా నేను చూడవలసిందొకటుంది అదెక్కడుందో ఎవరికీ తెలిసినట్లులేదు. అక్కడున్నవారు తెల్లపోయి ఒకరి మొఖాలొకరు చూచుకున్నారు. అక్కడవారు సంవత్సరాలుగా పనిచేస్తున్నారుగాని "హెలెక్ ఆఫ్ టార్రియు" పేరే వినలేదు. ఆమె అక్కడవుందని నేను గట్టిగా వాదించాను.

ఆ పొడుగాటి నడవల్లో కాసేపు తిరిగాను. ఎన్ని అమూల్య విగ్రహాల్ని నేను దాటిపోయానో! కాని వానిని చూడడానికి నే నాగ లేదు. ఓ శ్రేణినుండి క్రిందికి దిగుతూన్నాను. దారిలో ఓ చోట "రాతి రెక్కలు జంట" చెక్కినది ఉన్నది. అది ప్రఖ్యాతమయిన శిల్పం ఎందుకో దానిమీదా నాకు మనసుపోలేదు. వ్యవధి చాలా తక్కువ. "పీ–" నా కోసం వేచివుంటాడు. కుడివైపుతిరిగాను. ఒక్క నడవంతా ఖాళీగా వుంది. ఆఖరులో ఒకే ఒక ప్రతిమ ఉంది. అక్కడామె నిలుచున్నది. కాని వాస్తవానికి నేను చూడదలచుకున్నది. "వీనసు డీమిలో" (గ్రీకు ప్రేమ దేవత) కాని మనస్సు కంగారుపడి, ఇంకో పేరుచెప్పినాను. నిలిచి ఆమెను చూచాను లావణ్య స్త్రీత్వాలకు ఛాయ అది. విన్యాసంలో భంగిమలో ఉత్తమ రచన. నేను నిలుచున్న చోటికి అది సర్వాంగపూర్ణంగానూ రేఖావిలాస పరమమంజులం గానూ కనిపించింది. ఆమె నిలుచున్న తీరు! భారం ఒకకాలిపై మోపి చేతులెలా ఉంచుకోవాలో అనే బాధలేకుండా విరిగిపోగా వక్షోజాలు అనాచ్ఛాదితమైఉండగా ఆమెనలువ కొంచెమయితే జారిపోయే స్థితిలో, పైకి ఎక్కడికో కాంక్షాయుత విషాదంతో చూపులు ప్రసరిస్తూ ఉండగా, ఆమె ఉన్నట్లు ఇవన్నీ ఆ రేఖలు సూచిస్తూ ఉన్నవి.

ఇంకా దగ్గరికి వెళ్ళాను. ఒక్కడుగే ముందుకు ఆ చల్లటి రాతికడకు పోతూన్నాను. ఇమె వక్షోజాల ఉబుకు , రాతిలో విన్యసించినబొడ్డు, గాంధారించిన చెక్కడంగుర్తులు కనిపించేటంత దగ్గరికి వెళ్ళాను. శిలావిగ్రహం చుట్టూతిరిగాను. మెడ కాస్త లావుగావుంది. వీపుమీద వంకర ఒకటి ఉంది. అది ఆమె కొంచెం వంగినట్టు సూచిస్తుందికాబోలు. ఈ స్త్రీలో నాజూకు తన మేమీ లేదు పట్టువలువలు

ధరించినా, పట్టు ముఖమల్ ధరించినా అంత అందంగా కనిపించదు. తక్కువ వెలుగులో ఆమె దేహచ్ఛాయ అందంగా ఉండదు. భార్యగా, తల్లిగా, ప్రియురాలిగా ఆమెను మనస్సులో ఊహించుకున్నాను. కాని, ఆమెతో ఏదో తాత్కాలిక సంబంధంకన్న ఎక్కువగా నేను ఊహించుకోలేక పోయాను. అదికూడా కేవలం కుతూహలజనితమే. అంతకన్నా నన్నాకర్షించిన ఆడవాళ్ళెందరో ఉన్నారు. ఆ భావంతో సెలవుకూడ తీసుకోకుండా ఆమెను వదలివచ్చేశాను.

వెనుదిరిగి మరీ అదే మెట్లశ్రేణి మొదటికి వచ్చాను. నిలిచి వెనుదిరిగి చూచాను. నా కవోష్ణదేహంలో ఏదో వణుకు పుట్టింది. ఏదో విద్యుచ్ఛక్తి నా దేహంఅంతా ప్రసరిల్లింది. కనులు మూసుకున్నాను. ఒక సుందర స్త్రీమూర్తి శరీరంలోని వంపులూ రేఖలూ నాకు కనబడినవి. ఆ మనిషేనా అని సందేహం వేసింది. ఆడవాళ్ళందరూ బహుశా ఆలాగే ఉంటారేమో! దూరంనుంచి వాళ్ళనుచూచి ఆనందించ వలసిందే! సరియైన ప్రదేశంనుంచి చూడవలసిన రీతిగా చూస్తే 'వీనస్'లోని కర్కశత్వమై పోయింది. ఆమె శరీరం నాజూకుగా, పలచగా, సుందరంగా కనిపించింది. రాతితో చెక్కిన విగ్రహమే అయినా జీవించిఉన్న ప్రాణివలె ఊపిరి విడుస్తున్నట్లే కనిపించింది. ఆమెలో జీవితంకన్నా పరిపూర్ణత ఏదో వుంది. ఆమెలోని దైవాంశ ఆమెను అమర్త్యను చేసింది. ఆమె దేవత! ఆలాగే పురాణాలు చెబుతాయి, అది వాస్తవం సందేహమేమీ లేదు.

ఆమెను వదలివేసి "పీ"- కాచుకొనివున్న "వీబర్ కు" వరుగెత్తినాను. మేము అధివసించాము. సంవత్సరంక్రిద మేమిద్దరమూ

కలుసుకొన్నప్పటినుంచీ జరిగిన సంగతులన్నీ మాట్లాడుకున్నాము. "డీమిలో "ను గూర్చికూడ మాట్లాడాము. దానిని నేను శీతలమైె లావుగా దిగంబరంగా వున్నట్లు వర్ణించాను. నాస్నేహితుడు నాలో తీవ్రమయిన లోపమేదో ఉందనీ ఇంతకుముందు స్త్రీ విషయంలో నేను వేరుగా చర్చించే వాడిననీ అన్నాడు. నిజమేనేమో! నా కాళ్ళక్రింది భూమి దిగిపోతున్నట్లుగా కనిపించింది. 'భద్రత' లేకపోవడం సనాతనాభిప్రాయ బలమంతా భారతదేశంలో నన్నెదుర్కోడం—ఇవిఎంతంటే, వీనివల్ల ఆ ప్రతిపక్షానికి నా శరీరబలమంతా లొంగిపోయింది నా మోకాళ్ళు పట్టుతప్పి పోయినట్లనిపించింది. ఇది డిప్రెషన్ రియా వచ్చినకారణమేకావచ్చు. ఇంతకు నేనుపరాజితుణ్ణయినట్లు భావించాను. ఈ స్థితికి నిజంగా దూషించవలసింది సనాతనాభిప్రాయాన్నే. తమ అసలుతనానికి వ్యతిరేకమయిన దేనినయినాసరే "పనికిరాదు" అనేవారి ముఖాలలోనిచూపూ, ఏకాస్త వ్యక్తిత్వమో, ఏ స్వంతభావమో కనిపించినా దాన్ని పిందిలోనే తృంచివేసే ప్రయత్నమూ అవే నా నీరసానికి కారణం. ఇవన్నీ కొన్నిటినుండీ నన్ను వెనుదిరుగ జేసినవి. ఎందుకంటే అవన్నీ "భద్రత" మార్గంనుండి నన్ను త్రిప్పివేస్తాయి గనుక.

భోజనమైెంతర్వాత తిరిగీ ఆ సాయంత్రం కలుసుకున్నాము. మరోసారి "మాంటుర్ మాటిర్కి" కారులో వెళ్ళా. అది శనివారం రాత్రి; భోజనస్థలాలు నిండుకుపోయి ఉన్నాయి. నాట్యానికి కూడా తావులేదు. "జాక్ జువాక్ హోటలులో "పి-" గారి మిత్రుల జట్టు ఒకదానిలో విందులో చేరి "షాంపెన్" తాగాము. నా కేదో మనస్సు కలతగాఉంది. తప్పిచ్చేసి, నేనూ "పీ-" యూ కలిసి

"మెలొడీస్" హోటలుకు వెళ్ళాము. ఒక్క ఖాళీ బల్లలేదు. తాగే చోట ఒక అంగుళంతావు లేదు. కానీ యజమాని మాకేదో పక్కగ తెచ్చుకొచ్చి స్థలంచేసినాడు. వాతావరణం ఉక్క బెడుతూంది. పక్క బల్లలదగ్గర అందమైన స్త్రీలున్నప్పటికీ, నాకుచాలా విసుగ్గా ఉంది. ప్రతిదీ నాకు నచ్చేట్టు కనిపించలేదు. అదో పిచ్చిగా తయారయ్యేట్టు కనిపించింది. నేనన్నీ "నా బాగుకోసం" (సంరక్షణ) దృష్టితోనే చూస్తున్నాను. ఒకటి నాకు నష్టకరమైతే, దాన్ని దగ్గఱకు పోయేందుకు తటా పటా యిస్తున్నాను; ఏది సంరక్షణ కరంగా కనిపిస్తే, అది నిరుత్సాహకరంగా, విసుగ్గా కనిపిస్తున్నది. అక్కణ్ణుంచీ మేము "బిస్ట్రోస్ లో" సందులు తిరగడం మొదలు పెట్టాము. మాంసవంట కాలూ, చక్కని రొట్టెతో చేసిన "శాండులిచ్చులూ" (రొట్టెముక్కల మధ్య పూర్ణంలా పెట్టినది) తింటూ తిరుగుతున్నాము.

కాసేపు నేను మొగం కడుక్కోవడానికి వెళ్ళాను, తిరిగి వచ్చేటప్పటికి, మా బల్లవద్ద ఇద్దరు స్త్రీ అతిథులు కనిపించారు. వారే వచ్చి మా 'పి-'పై పడ్డారు. అతనికి వాళ్ళతో మాటాడడం కొంతతమాషాగా కనిపించింది. నా "జాగ్రత"(సెక్యూరిటీ)విషయంలో వారు ఏమీ లాభంలేనివారు. దినదినమూ రెండో మగవా డెక్కడి నుండి వస్తాడో తెలీకుండా బ్రదికే ఆడవాళ్ళ కింకేముంది అనుకుంటాను. నేను మాట్లాడవలసిన ఆమెతో ఎలాగైనా మాట్లాడాను. ఆమె చాలా చిన్నది. ఇరవయ్యేళ్ళుంటాయి సరీగా. ఆమె కళ్లావా లేత వయసును తెలియజేసేశాయి. అయినా ఆమె చాలా జీవితం అనుభవించింది, చాలా చోట్ల తలబొప్పిలు తిన్నది. అదృష్టం ఎగుడు దిగుళ్లామె అనుభవించింది. దుస్తులువెలగలవేగానీ, ఆమె పట్టుచొక్కా

మెడపట్టీ మాత్రమే మాసిపోయిఉంది. ఆమె చేతి వేళ్ళ గోళ్ళకు రంగు పూసుకుంది గానీ అక్కడక్కడ పోయింది రంగు. ఆమె ఉపయోగించిన అత్తరు "గెయిర్ లాక్" అయినా ఆమెచేతిసంచిఅంచు చిరిగి మరకలువడిఉన్నది. త్వరలోనే ఆమె ముసలిదవుతుంది. ముడతలు ఆమె మొగాన్ని అనాకారిగా తయారుచేస్తాయి. ఆమె కనులకింద నల్లటి లోతులు బయలుదేరి మిసిమి నవయౌవనం మాసిపోతుంది. ఇంకేము ఉంది దేహం అమ్ముకునేవాళ్ళ స్థితి ఆమెకూ పట్టుతుంది. ఒళ్ళు కృశించిపోతుంది ఇదంతా మొత్తంమీద ఏ మాత్రం "భద్రత" లేని భవిష్యత్తు. ఆ భవిష్యత్తు హైన్యమూ, భయంకరమూ, విచారకరమూ. ఆమెతో శయనించడం మత్తు తగ్గేందుకు తాగడంవంటిది. విసుగెత్తి యితేనేమి జీవితం ఇంకో దృక్పథంతో చూడలేక పోవడంవల్లనేమి వారిద్దరినీ 'పి'—గారికే వదిలి లేచాను. నా "భద్రత" భావం నా కంత పనిచేసింది.

మరుసటిరోజు 'బోయిస్ లో' భోజనమయిన వెనక పి—తో కలిసి కారులో తిరిగాను. పొద్దెక్కింది, కాస్త చలివేస్తూఉంది. మా నిదురమత్తుకళ్ళకు చల్లటి శుభ్రమయినగాలి తగిలింది. నేనువచ్చేసిం తరువాత జరిగిందంతా 'పి—' చెప్పాడు. ఆ ఆదివారం మధ్యాహ్నం చాలామటుకు ఆ సాయంత్రమూ అతని స్నేహితులను చూస్తూ గడపాము. చాలా రాత్రయింతరువాత "ప్లేసెస్ టెర్నసు" లో ఒక హోటలులో కాఫీతాగి మేమిద్దరం విడిపోయాము పొద్దున్నే విమానంలో పోవాలిగనక కాస్త నిద్రపోతే మంచిదనుకున్నాము. ఓ టాక్సీ తీసుకొని ఇంటికొచ్చాను ఆ డ్రైవరు ముఖం ఏదో మాదిరిగా ఉంది.

అతని ముఖంలో పరిపూర్ణతృప్తి కనిపిస్తున్నది. నిశీథంలా శాంతంగా ఉంది. ఏదో మాట్లాడాలని "మాంట్‌మట్రీ" ఎంతదూరముందని అడిగాను. ఆ దూరంనాకు బాగా తెలుసు కానీ అతనేదో మాట్లాడితే వినాలనిపించింది. "మనస్సు కోరితే ఏదీ దూరంకాదు" అన్నాడా ముసలాయన.

అదిరి పొయ్యాను. నాశక్తి, జీవితవాంఛా తిరిగీ వచ్చినవి. విశ్వాసం పెరిగాను. నా చేతిలోడబ్బు తిరిగీ జేబులో వేసుకొని, మాంట్ మట్రికే తీసుకెళ్ళమన్నాను. అక్కడికి వెళ్ళాలనుకోలేదు నేను. బాగా విసురుగాలి ముఖానికితగిలి తిరిగీ జీవితాన్ని చైతన్యం చేసుకోవాలనిమటుకే అనుకున్నాను. "ప్లేస్ పిగలీ"వద్ద దిగాను. డ్రైవరుకు బాగా యిచ్చాను అతని డ్రైవింగుకు కాక అతని మాటలకిచ్చాను. బాడుగకన్నా ఆ మాటలు రెట్టింపువెల చేస్తాయి. "బోయిటస్" చుట్టూతిరిగాను. నిన్నటికన్నా చాలా నిశ్శబ్దంగా ఉన్నది. నైటు క్లబ్బుల్లో ఎవరూలేరు. తిరిగీ "మెలొడీస్"కు వెళ్ళాను. బారు దగ్గరికి వెళ్ళి, ఆ నడివయసామెతో మాట్లాడుతున్నాను. ఆమె నఖపలకల వజ్రంగల ఉంగరాన్ని మెచ్చుకుంటున్నాను. నా దగ్గరగా కూచున్న ఏకాకి ఆమెకొకటీ, ఆ నడివయసామె కొకటి, బార్ వాని కొకటి సారాయి గ్లాసులు పంపించాను.

సరాసరి ఆ గదంతా చూస్తూ జనాన్ని పరికిస్తున్నాను. ఆఖరు బల్లవద్ద నలుగురాడవాళ్ళు కూచున్నారు. వాళ్ళంతా స్పష్టంగా నాట్యకత్తెలయి ఉండాలి. ఒకామె మాత్రం కాస్త భిన్నంగా కన్పించింది. ఆమె చాలా సంపన్నగా కనిపించింది. మిగతా వారికన్నా

జీవిత మార్గంపై కాస్త దయచూపినట్లు తోచిందినాకు. ఆమె చక్కని మధ్యాహ్నం దుస్తులూ, "సిల్వర్ ఫాక్సు" (వెండినక్క ఉన్నితో చేసిన కోటు అదీ) చిన్న నల్లటోపీయూ ఆమె అలంకరించుకొంది. ఆమె వెలగల దుస్తులు తనకున్నట్లు ఏమీ కనబరచలేదు. ఆమె ఒకటి రెండు తూర్లులేచి, నాట్యంచేసింది గానీ తనతోఉన్న ఒకామెతోనే. ఆమె నాదగ్గరినుంచీ పోతున్నప్పుడు మందహాసం చేసినట్లు కనిపించింది. చాలా సున్నితంగా—మరెవ్వరూ చూడలేదు.

ఆమెను సులుపుగా ఎవరో పోల్చగల ననుకున్నాను. ఆమెకు ఎక్కువ ఖరీదుకు వస్తుంది. ఆమెకూడా ఖరీదు అంది. అయినా ఆమె నా కవసరంలేదు గనక, ఆమె విషయం నాకు సంబంధించింది కాదు. నా పానీయం ముగించాను. అప్పటికి తెల్లవారుజాము మూడ యింది. కళ్ళు తూలిపోతున్నవి. నా హాటూ కోటూ తీసుకొని, బిల్లుకు డబ్బిచ్చి, వెలుపలి వాకిలివైపు వెడుతున్నాను. నేను పోతుం డగా' ఆఖరు టేబల్లమీదినుండీ ఒకామె వచ్చి అన్నది. "క్షమించండీ అయ్యగారూ! నేను మీకోచీటి ఇవ్వవలసిఉంది" అన్నది. చీటిమాట తిన్నగా వినబడలేదు. లేక పరధ్యానంగా ఉన్నానోగానీ, యదా లాభంగా "నేను అలసట పడిఉన్నాను" అన్నాను. అప్పుడామె నాకో చీటి నివ్వడానికే వచ్చానననింది. ఆమె అన్నమాటా"చీటి" అని అర్థమయింది. ఆ చీటీనిచ్చింది, ఆ బల్లవద్ద చక్కని దుస్తులతో నా వైపుచూచి మందస్మితం చేసినామె పంపిందానందేశం. ఆమె నన్ను కలుసుకోవాలనుకుంది కానీ, తమ బల్లదగ్గరికి రావడానికి నాకేదో సంకోచం వేస్తుందని తన పేరూ విలాసమూ ఇచ్చి ఉదయం ఫోనులో మాట్లాడమన్నది. ఆమె పేరు మధురంగా ఉన్న ది. ఆమె

ఉన్న చోటు కాస్త ఆశ్చర్యం కలిగించింది. అది పారిస్ లోని చాలా రుసుము పుచ్చుకునే హోటేలు.

పొద్దున్నే లండనుకుపోతాననీ. ఆ ప్రార్థన నంగీకరింపలేననీ చెప్పాను. ఆ సందేశం తెచ్చినమనిషి నన్ను నమ్మలేదు. ఆమెను ఒప్పించడానికి నా టికెట్టుచూపాను. ఆమె నా చేయిపట్టుకుని ఆ చివర ఉన్న బల్లవద్దకు తీసుకొనిపోయినది. ఆమె స్పానిష్ భాషలో మాట లాడింది. నన్నేదో పరిచయంచేసింది. ఆ బల్లవద్ద అమ్మాయి నాకు నమస్కరిస్తూ చేయి అందించింది.

ఆమె ఇంగ్లీషు తెలుపుకాదు లాటిన్ జాతి, మర్యాదపూర్ణ మృదువుగా. నాజూకుగా, మందహాసంగా, నిరాడంబరంగా తన చుట్టూ వున్న రంగానికి పూర్తిగా భిన్నంగాఉన్న నవయౌవన. ఏమీ డాబుగా కాకుండా ఉత్కాకర్షకంగాఉంది. ఆమెవైపు చాలా సేపు తేరిపార చూచాను. ఏవో ఆవేదనా పూర్ణ నేత్రాలవి. ఆమె మాటాడినదంతా జ్ఞాపకంలేదు కానీ, పోయే లోపల ఆమెతో కొంచెం పానీయం సేవించమని మాత్రం నన్నడిగింది. అప్పటికే నేను కావలసి నంత పుచ్చుకున్నాను. అదీ కాక ఏ స్త్రీ అయినా పురుషుని కాస్త పానీయం సేవించమంటుందంటే, అతనందువల్ల సీసాకంతకూ ఇచ్చు కోవలసివస్తుందని నాకు తెలుసు. ఆ మాయలూ తగులుకోదలచుకో లేదు గనక చాలా మర్యాదగా క్షమించమన్నాను.

"నా మీద కోపంలేదు గదా ?" అందామె.

"కోప మెందుకూ ? లేదే !"

"సరే పోనీయండి. నా ప్రార్థనొకటి వింటారా ? నేనొకటి మిమ్మల్ని కోరవలసి ఉంది !"

"తప్పకుండా, నన్నేమిచేయమంటావు ?"

"వెళ్ళిపోయే లోగా నాతో నాట్యంచేయండి."

నా కోటూ టోపీ తీసిపెట్టి, నాట్యస్థలానికి ఆమెను కొని పోయాను. "ట్యాంగో" (ఒక విధమయిన నాట్యరకం) మానంగా డ్యాన్సుచేశాము. ఆమె శరీరాంగాలు మృదువుగా నా కౌగిలిలో ఇమిడాయి. ఆ కళ్ళల్లోనికి తిరిగిచూచాను. అవును అవి బాధా వేదన పూరితంగానే ఉన్నవి. ఆమె మౌనం వీడి.

"మీరు బహుశా నన్ను సామాన్యురాలనిగా వెకిలిగాభావించి ఉంటారు. నేనలాగే ప్రవర్తించాను. నీవలా అనుకోవడం న్యాయమే కావచ్చు. కానీ మూడురోజులుగా నిన్ను కలుసుకోవాలని చూస్తున్నాను ఇప్పుడు వెళ్ళిపోతున్నావు. ఒక సారైనా నాట్యంచేయమని అందుకే అడిగాను; నన్ను క్షమించవా ?"

నేను చాలా పొంగిపోయాను. ఆమె చెప్పింది నమ్మలేక పోయాను. అయినా కాస్త కుతూహలం కలిగింది.

"మూడు రోజులనుండా ? ఎక్కడ" అన్నాను.

"ఇక్కడే శుక్రవారం తొలిసారిగా కొందరి మిత్రురాండ్రతో నేనిక్కడికి వచ్చాను. నిన్ను పరిశీలించాను. మీరు బాధవల్ల అలా ఉన్నా కేవలం విసుగుతో అలా ఉన్నారు అని అనుకున్నాను. కావాలని విరక్తిగా ఉన్నట్లు నాకు తోచలేదు. అది నన్నాకర్షించి నిన్న సాయంత్రం కొందరి మిత్రురాండ్రతో ఫోంచేయవలసివస్తే, వారినిక్కడకు తీసుకొనిరాగలిగాను. చాలా పొద్దుపోయింతరువాత నీవో మిత్రునితో వచ్చావు. ఇక్కడ సముద్ర మెక్కువగా ఉన్నందువల్లా విసుగెత్తి కాబోలు నీవు వెళ్ళిపోయావు. నేడు నీవిక్కడ కనిపిస్తావని

తోచింది అందుకని ఒంటరిగావచ్చాను. ఇంత పొద్దుపోయిన వేళ లో నేను ఒంటిగా ఎక్కడికీ కదలను. కాని వచ్చాను. మా వాళ్ళకు తెలిస్తే కొంపలు మునుగుతాయి.

ఆమెకు పారిస్‌లో చుట్టాలు ఉన్నారు. ఆమె స్పెయిన్‌నుంచి పారిపోయి వచ్చింది ఆమె వెనకాలే ఆమె సోదరుడు యుద్ధంలో చని పోయాడన్న దుఃఖవార్త వచ్చింది అందులో ఆమె హృదయం విషణ్ణమై కటువై పోయింది.

నేను చాలా అలసిపోయాను. అయినా ఆ వీధిలో ఎక్కడైనా కాస్త ఉపహారమూ కప్పు కాఫీ పుచ్చుకోవాలను కుంటున్నాననీ, కూడా రావాలంటే రమ్మననీ అడిగాను. ఆమె మొగం వికసించింది. ఆమె తన బిల్లు ఇచ్చివేసి, తనవస్తువులు తీసుకొని, నా కోటూ హాటూ కూడా తీసుకొనివచ్చింది. మరు నిముషం తన చేతులు నా చేతులతో పెనవేసుకొని "క్లొచి డి' ఆర్ "కు పోయే "గూఫొం టెన్" వీధిలో ప్రవేసించాము.

అదంతా నమ్మడానికి వీలులేనంత అతిమధురమైన ఘట్టం. నేను సామాను సర్దుకోవాలనీ చాలాసేపు మాటాడుతూ ఆపవద్దనీ కోరాను. ఆమె నాకు నచ్చిందిగనక మాటలో కాలాన్ని మఱచి పోయే అవకాశముంది. ఆమెనన్ను దారిసగంలోఆపి, "నేనుసామాను సర్దుతానని వాగ్దానమిస్తే, నీవు పోయేవరకూ నీతో ఉండవచ్చునా" అని అడిగింది.

నాకు ఆశ్చర్యమే వేసింది. ఈ అమ్మాయెమో సమస్యలా అయింది. ఆమెకు వాస్తవంగా కావలసిందేమిటి? ఇద్దరమూ ఒకే భాషార్థము

లోనే మాట్లాడుతున్నామా? ఆమెఎవరు? మసక దీపాల వీధిలో ఏమి తేల్చుకోవడమూ కష్టమే !

"సరే" ఆమె ఏమిచేస్తుందా అని చూస్తున్నాను. మీకు నిజంగా ఉపాహారం కావాలా అని అడిగింది, అవసరంలేదన్నాను. ఓ కారును పిలిచింది. నే అడ్రసిచ్చాను...నా గదిలో దీపం వెలిగించేప్పటికల్లా, పొద్దున్నే ఉపాహారం ఇద్దరికా ఒకరికా" అని అడుగుతున్న వంటామె పరిచిత కంఠమప్పుడే వినిపిస్తోంది ఈ వ్యవహారంలో ఆర్థిక వైఖరేమీ లేదని వచ్చేటప్పుడే సూచించాను. నేనెంతో యుక్తిగా ఆ సంగతి చెప్పాను. డబ్బు తక్కువవున్నదనీ బిల్లు ఇవ్వడం కోసం ఓ స్నేహితుణ్ణి డబ్బు అడగవలసివుందనీ అన్నాను. అందుకే త్వరగా లేవాలని చెప్పాను. నేను ధనికుడనని ఆమె భావించివుంటే అందుతో ఆమె ఆశ భగ్నమవుతుందనుకున్నాను. కానీ ఆమె సంచి తీసి మూడు వెయ్యి ఫ్రాంకుల నోట్లు తీసేప్పటికి రిచ్చపడిపోయాను. అందులో ఒకటి తీసుకోమ్మంది. అప్పుడున్న మార్గమొకటే, ఓ స్త్రీ దగ్గరనుండి డబ్బు తీసుకోవడం పరాభవంగా నటించడమే. అనవసరంగా అతిజాగర్తతో నాతలపైకి తెచ్చుకున్నాను. ఇదంతా "భద్రత" అండీ! ఆమె సంచినుంచి నావైపు చూపుమలిపింది. కారువెడుతుండగా వీధి దీపాల వెలుతురు ప్రసరిస్తున్నప్పుడూ ప్రసరించనప్పుడూ. ఆమె మోముపైన నీరసపు చిరునవ్వు కనిపించింది. "నిన్నవమానించడం నా ఉద్దేశంకాదు. ఎవరో మిత్రుడిదగ్గర బదులుచ్చుకోవాలన్నావు కదూ? నేనూ నీ స్నేహితురాలను కాదూ? "అని అన్నది.

ఇక నేచెప్పగలిగింది ఏమిఉంది? నాజేబులోంచి డబ్బునిండిఉన్న సంచితీసి చూపాను. దానితో నా అపరాధం నిరూపించు

కొన్నాను. దీనివల్ల తరువాత నేను విచారించవలసిన అవసరం కలుగ లేదు. నాదారిలో చేరిన ఈ చిన్న బాలికసంగతి కనుక్కునే ప్రయత్నం మానివేశాను. నాకు తెలసినందరిలోనూ ఆమెవరో మాయాచ్ఛాదిత మైన లతాంగి. అమేయత నా భావనామాత్రమే. నా భావన మహా అనుమానపూరితమై సహజంగా చూపించే చర్యలనుకూడా సందేహించేదయి పోయినది.

మరునటి ఉదయం లేచేప్పటికి ఎవరోఉన్నట్టు అనిపిస్తున్నది. నన్ను ఎవరో కదిపిలేపడం కప్పుకున్న శాలువ లాగివేయడం ముత్తులో ఆలస్యం అయిందన్నమాట వినిపించింది. నా మొగంపై చల్లటిస్పాంజి స్పర్శ అనుభవించాను. మోకైన మేల్కొలుపే! అప్పటికే ఆమెఅన్నీ సర్దింది. చాకలి తెచ్చిన షర్టుకు గుండీలువేసి, నా స్నానానికి నీళ్ళు సిద్ధంచేసింది. నేలేవకముందే ఉపాహారానికికూడా ఉత్తరువు ఇచ్చింది. విమానాశ్రయానికి లఫాయెట్టీ వీధినుండీ పోయేబస్సుకు పోవాలంటే ముప్పావుగంట వ్యవధి మాత్రమున్నది, గబగబా గడ్డంగీసుకొని, నీళ్ళలోమునిగి, కాఫీగుటకవేశాను. టాక్సీనిపిలిచింది, పోర్టర్ అప్పుడే నా సూటుకేసు అందులోపెట్టాడు. మిగతా చిన్నసామాను చేతి తోలుపెట్టెలో పెట్టేందుకామె కాచుకుంది. ఆమెకిటికీలోంచీ పారిస్‌లో లక్షల భవనాల ఉప్పరిగల విస్తారతవైపు అలా చూస్తోంది. నేనామె సెలవు తీసుకోవడానికివచ్చాను. "నేను నీవిషయం ఏమిచేయగలను?" అని ప్రశ్నించానామెను. ఆమె తలఆడించింది. నేవెడదామని కదిలాను. నా కోటుచేయి పట్టుకుంది. కాసేపు మౌనం. పదాల్లేవు. ఆమె మౌనంవిడచి "మీ పేరేమి?" అన్నది. ఆమె అడిగిందల్లా అంతే.

ఫాౖన్సు విమానాశ్రయ కార్యాలయంవైపు కాస దూసుకొని పోతున్నది. గాజుకిటికీల్పై "భద్రత" అనే పదం ఉండడం చూచాను. దాని అర్థమేమిటనిఎన్నో తూర్లనుకుంటాను. ఆపదానికిఅర్థంఏమిటి. సనాతనులు నాలో చొప్పించిన జీవికా భద్రతభావాన్నే పట్టుకొని వేలాడుతూఉంటే నేనెంత పేదవాణ్ణయ్యేవాణ్ణి. నా జీవితమార్గాన్ని గూర్చి ఏవిధమైన సందియమయినా నా మనసులో ఉండనేఉంటే ఆ పారిసు రెన్నాళ్ళయాత్ర "భద్రత" నా కక్కర లేదని నిర్ధారణగా తేల్చి పారవేసింది. భద్రజీవికమధ్య కూర్చుండి ఈ అస్థిరత జీవితంలో పొందే ఉద్రిక్తానందం పోగొట్టుకొనమని నన్నేమీ ఒప్పించలేదు నేను భరించలేని ఆశాభంగం కలిగితేప నూ!

చాలామంది యువకుల ఆదర్శాలనుమార్చే ఆశ్నుభద్దు నాకు రెండోసంవత్సరం అది. నేనెన్నటికీ సివిల్ సర్వీస్ లో ఉత్తీర్ణుడను కాలేనని మనసులోబాగా నాటుకొని పోయింది. ఈ సంగతిని ఒప్పుకొనే ధైర్యం కలగడానికి చాలాకాలం పట్టింది. నిజంగా చాలా కాలం పట్టింది. నేను ముందే అలాచేసివుంటే, నా తలిదండ్రులకూ నాకూ కుండా కలిగిన మహదాశాభంగం కలగకనేపోయిఉండును. జీవితాన్ని ప్రథమ కళంకంతో నింపేవాణ్ణికాదు. ఆ కళంకం ఎంత పెద్దదంటే, అది తప్ప నిర్మలమైన నా విద్యాజీవితాన్ని మసిచేసి పారవేసింది ఇంకోటిలేదు.

ఇప్పటికీ మిగిలినదల్లా ఆ మచ్చమటుకే! నా బాధ్యత వదిలించుకోవడానికిగానీ నన్ను క్షమించుకోవడానికిగానీ ఈ సంగతి చెప్పడంలేదు. నా వెనక వచ్చేవారి విషయమే నా ఆలోచన. పొరదుకంటే నాదే ఒక ప్రత్యేకవిషయం కాదని నాకు తెలుసును ఐ. సి. యస్.

మంచిదే కావచ్చును. కాని అదే సర్వమూ. జీవితాశయమూ కాదు యువకులకు. సివిల్ సర్వీస్ నచ్చి, హృదయపూర్వకంగా దాని ఆదర్శాల అనుసరించగలవాళ్ళ కంతకన్నా మంచిదిలేదు. కానీ వందలకొలది ఇంగ్లాండుకువచ్చి, ఏదో గౌరవచిహ్నమనుకొని నెత్తిన రుద్దించుకొనేవారికి నే చెప్పేదేమంటే, నాగతివల్లనే తీవ్ర వైఫల్యమూ, గొప్ప ఆశాభంగమూ కలుగుతాయి. ఒకొక్కప్పుడు రెండున్నూ కలుగుతాయి.

సివిల్ సర్వీస్‌తోపాటు చాలా గౌరవోద్యోగాలూ అనేకం వున్నాయి. ఇంగ్లీషు బార్ యట్ ఇంజనీరింగు, వైద్యం. ఇలాంటి రకమయినవి. తమ సృజనాశక్తి మరోవైపు ప్రవహిస్తుంది అని అనుకొని నమ్మే నావంటివారికి ప్రపంచంలో శాంతిగానీ, ఆశగానీ లేదు. పత్రికా రచన తక్కువరకమనుకుంటారు. పుస్తక రచన ఫరవాలేదు కానీ అది మంచి లోతైన సారస్వతం వ్రాయగలిగితేనే! వాని విమర్శలు "ది టైమ్సు" పత్రికలో ప్రచురితమవ్వాలి. అది చదవడానికన్నా లెక్కలేనివారికోసమే! భారతదేశంలో విద్యాధికారులు ఆధునిక సారస్వత ప్రపంచంలో ఏమి జరుగుతున్నదో ఏమీ ఎరగరు, సరికదా, వారు యువకులకు హార్డీ, మాలకన్ను నూతనమైన పాఠ్య పుస్తకాలుగా నిర్ణయించరు. నవలలపై అభిమానమూ లేదు. ఆదరమూ తక్కువ. నవలా పఠనమేదో ప్రోత్సహింపగూడని నీరస భావంగా భావిస్తారు.

ఈ భావానికి వివరణం అంతా "పని"అంటే భారతీయులుచేసే నిర్వచనంలో కనపడుతుంది. బట్టలమ్మడం, గింజలమ్మడం, మోటారు

కార్లు అమ్మడం లేకపోతే బాంకులతోనో స్టాక్ ఎక్స్చేంజ్‌తోనో సంబంధించి ఉండాలి; లేదా ఏదైనా కార్యాలయంలో వారానికి పౌను చొప్పున గుమాస్తాపనో, ప్రభుత్వంలో పెద్ద జీతంపైన ఉద్యోగమో కావాలి. అదే పని! ఇవన్నీ మా గౌరవనీయులనూ, మా దేశంలో పెద్దమనుష్యులూను కానేవారినీ ఆకర్షిస్తాయి. పైన చెప్పినపనులు నువ్వు సంపాదిస్తే కాబోయే అత్తగారు నిన్ను అల్లుడుగా పరిశీలించడానికి ప్రారంభిస్తారు. ఆచూడడం నీ ఆదాయంమీదా నీ అవకాశాలమీదా ఆధారపడే మాట నిజమనుకోండి. ఆ తర్వాత మేధాజీవుల వర్గమనే దొకటుంది. అందులో ఉపాధ్యాయులూ కళాశాలాచార్యులూ ఉంటారు. వీరే దొంగ మేధాపూర్ణులు వీరు సముద్రతీరంలో నడుస్తూ మౌనధ్యానంలోనో, కవితారచనలోనూ, ప్రస్తుత సమాజవ్యవస్థను తారుమారుచేసే ప్రణాళికా రచనలోనో నిమగ్నులై ఉంటారు. వారు పోతూంటే, సనాతనులు వారినిచూచి వెక్కిరిస్తారు. వారి నిజతత్వం సందేహిస్తూ వారి ఏకాకితనంచూసి పాపమనుకుంటూ సమాజంలో వాళ్ళు ప్రమాదకరం కాని మనుష్యులుగా భావిస్తారు. ఇక ఏదో ఇతర లక్ష్యంగల మావంటివారిని స్పృశ్యులనుగా భావిస్తారు. జీవితానికేమీ చేయని స్వప్నసంచారులనుగా—అసాధ్యమైనవాటికోసం ప్రయత్నిస్తూ జీవితాన్ని వ్యర్థంచేసుకొనే స్వప్నజీవులుగా ఆశాభంగంతో, చనిపోయినప్పుడొక జీవైనా కన్నీరు పెట్టనిస్థితిలో మరణించే స్వప్నజీవులనుగా భావిస్తారు. చంద్రికా ధౌతమైన తాజమహలు సంకేతంగా గల ఈ స్వప్నభూమిలో స్వప్నసంచారులమైన మేము బహిష్కృతులమవడం విచిత్రం కాదూ!

# "తెల్లరంగు పిల్లదేవుళ్ళు"

లండనులోని భూమి దొలచి నిర్మించినరైలులో ఏ భారతీయ మిత్రునితోనైనా వెడుతూఉంటే మా ఇద్దరిచూపులు సామాన్యంగా ఒకటేముఖంమీద వాలుతాయి. ఒకొకప్పుడాముఖం, పడకటింటి చూపుల ప్రసరించే అమ్మాయిదయితే మేంఒకరినొకరు చూచుకొని, మా యిరువురిలోనూ ఉద్భవించిన తలపులకు నవ్వుకొంటాము. ఇంకోమాటు దేశంలో చాలాభాగం జీవితంగడపి సెలవుల్లో స్వదేశానికివచ్చిన మనిషి మొగం ఆనవాలుపట్టి, మేం ఒకరినొకరు చూచుకొని నిట్టూర్చేవారము. ఆయనముఖంలో ప్రత్యేకతేమీ ఉండదు. పక్కా యింగ్లీషువాడు. సభ్యతా, సరసతా, మంచితనమూ ఉన్నవాడూ అతను ఇండియాకు వెళ్ళాడు అనినదే మేమెరిగిన విషయం! ఆగ్రహించడం సహజమైనశక్తి. ఎన్నడూ పొరపడేదికాదది. నేరస్తుల పట్టడానికి తయారైన "బ్లడ్ హౌండు" కుక్క పసిలాంటిది.

ఆయన్ను పట్టిచ్చే వివరాలు కొన్నివుంటాయి. ఆయన చొక్కారకమో, వేసవిదుస్తుల విధానమో, లాగుకత్తిరింపుమోస్తరో, కిందిపెదవి విరుపో, ఏదో దూరపుచూపో, కాస్త మచ్చలుపడిన రంగో, ఇవన్నీ భారతదేశంలో పనిచేసిన ఇగ్లీషువాడని నిస్సందేహంగా తెలుపుతాయి. అతను పత్రికచదువుతూ ఉండొచ్చు, లేక తానే సర్వాధికారి నన్నట్లు కలయజూస్తూ ఉండవచ్చు. కానీ ఒక మాటతో ఆయన స్వప్నప్రపంచం పటాపంచలవుతుంది. "సాహెబ్" అంటేచాలు! కళ్ళు తళ తళ మంటాయి తానేదో ఒక తాహతులో

ఉండగలిగిన ప్రదేశానికి తిరిగి వెళ్ళాలన్న బుద్ధి మళ్ళీ ఉద్భవిస్తుంది. ఆ సాహేబు అనేమాట ఆతనికెంతో ఇష్టము! అలా తన దేశంలోనూ తన్ను పిలిచేటట్లైతే! కానీ అతనిక్కడ 'యాకశ్చన' (కోఈకిస్కా) కూలీలతో, కడకు విదేశీయులతో బుజాలు రాసుకుంటూ తిరగాలి. ఆ తక్కువస్థితిలోకి త్రోయబడడం అంటేఆతనికి దహించుకపోతుంది.

తిరిగి ఇండియాకువెడితే మంచి ఉన్నతస్థానమతనిది: ఆ దేశస్థులతనికి సలాంచేస్తారు. సొంతం వంటవాడూ, బట్లరూ, ఇంకా కావలిస్తే డ్రైవరూ, అలంకారిక మనిషీ (వాలెట్) కూడా ఉంటారు తనకు. ఇవన్నీ ఇగ్లాండులో పెట్టుకోలేడు అతనిభార్యకూ యీ భేదం కనిపిస్తుంది. ఇకగ్లాండులో, ఆమె లండన్ పట్నంగ్గిర ఏ పల్లెటూరికోనో, కాపురం పెట్టాలి. ఎప్పుడో పట్టణంలోనికి వెళ్ళడం! అదీ ఏ నాటకానికో. సరకులు కొనేందుకో. తనతోకూడా ఏ కొద్దో ఖర్చుచేయగల అమ్మలక్కలు ఉంటారు. మళ్ళీ తిరిగి వచ్చి వంటచేసుకోవాలి. లేదా మాంసమూ చేపలూ కూరలూ ఉన్న డబ్బాలుకొని, మూతలు తీసుకోవాలి. ఇండియాలో ఎంత భిన్నంగా ఉంటుంది ఆమెజీవితం? తానో పడకకుర్చీమీద వాలి పడుకొని ఆజ్ఞాపించగలదు. అర్ధడజను దేశవాళీ సేవకులు వంగివంగి నమస్కరిస్తూ అమ్మగారి ఆజ్ఞలను శిరసావహిస్తారు. తర్వాత క్లబ్బోబింఖానోఉన్నాయి. గోల్ఫ్, టెన్నిస్, డాన్స్, తనకు ఇష్టంవచ్చిన పూర్తియిన యూరోపు వాతావరణం! ఇవన్నీ లేకపోవడంవల్ల, ఇంగ్లాండులో ఆమెకు తాను తక్కువన్నభావం ఉద్భవిస్తుంది పోని ఇండియాలో వల్లేనే ఇక్కడ చేసుకుందామంటే, డబ్బెక్కువఖర్చవుతూంది. ఆలాంటిఆలోచన కనబరిస్తే చాలు తన బంధుమిత్రులు నవ్విపోతారు.

ఏలాగో అలాగు ప్రథమశ్రేణివరకూ గెంటుకొనివచ్చిన లాంటి రెండోరకం ఇంగ్లీషువాళ్ళు, ఇండియాకు రావడమే మా దేశపు విషమదశలన్నింటికీ కారణమని నా కెప్పుడూ తోస్తూ ఉంటుంది. ఏది మనయెముకలో పుట్టుతుందో అదే మన బ్రతుకులోకీ వస్తుంది. అలాంటి తెల్లవాళ్లల్లో ఉన్న కర్కశత, అసభ్యత—వారి యూరోపియన్ జింఖానాలలోనూ, నావికపు క్లబ్బులలోనూ ణిగి ఉండి, తాము భారతీయులతో కలిసినప్పుడు, బయట పడుతుంది. ఈ రోజుల్లో కాస్త మంచిసరుకును, వలసరాజ్యాలకూ ఇండియాకూ ఎగుమతి చేస్తున్నారు. వారి తొలిసారి సముద్రయానంలో, అహంభావనేమీ లేకుండా, ఏ ద్వేషాసూయలూ లేకుండా, ఏవిధమైన పూర్వనిశ్చయాలలోనూ భారతసమస్యను పరికించకుండా యువకులు వస్తున్నారు. కళ్ళారా భారతస్థితిని గమనించి, స్వయంగా నిర్ణయాలకు రావాలనేవస్తారు. కాని ఈజిప్టుపక్క "పోర్టుసెడ్" రేవులో ఏపాతఘటాల ఇనపచేతుల్లోనో వాళ్ళుపడిపోతారు. హెచ్.ఇ.,(మహోఉత్తములైన) సి.యన్.సి (సర్వసేనాపతి) అలాంటివారి కథలు వాళ్ళు చెప్తారీ యువకులకు కొన్నాళ్ళలోనే ఆపాతవాళ్ళదారిలోకే పడిపోయి, తమ ముందున్నవారిలాగే ఆలోచించడం మొదలుపెడతారు. "పోర్టుసెడ్డు"లో నౌక బొగ్గులు వేసుకుంటూ ఉన్నప్పుడు, వారు దిగుతారు. అక్కడ పాశ్చ్య దేశాలజనుల పేరునఉన్న హోటళ్ళలోనూ పడుపుకొంపల్లోనూఉన్న కుళ్ళూ పాడుకంపూ వారి తలకెక్కుతుంది. ఒక్కనాడైనా నిజమాడడం ఎరగని ఈ నల్లటివారినీ మకిలివారినీ ఎప్పుడూ నమ్మకూడనివారినీ, సందిస్తే ఉన్నదంతా ఊడ్చుకుపోయ్యే

వారినీ ఈ ఇంగ్లీషుయువకులు చూస్తారు. అక్కడే ఆ 'పోర్టుసెడ్డు' నివాసులు దగ్గరికివచ్చి నీచ స్త్రీ పురుష సంబంధపు పోస్టుకార్డు బొమ్మలూ, స్పెయిన్ దేశపు ఈగల పొట్లాలూ అందిస్తారు. ఇవన్నీ తూర్పు దేశాలంటే ఆ యువకున్ని హడలుకొట్టేస్తాయి

ప్రపంచ ప్రఖ్యాతమైన "సైమన్ ఆర్టెజ్" షాపుకువెళ్ళి అక్కడ ఎండటోపీలు కొనడానికి బారులు తీరుస్తారు ఈ యువకులు. "మనమూ తూర్పుదేశవాసులౌదాం" "రూల్ బ్రిటానియా" "బ్రిటను మాతారాజ్యాలేలు" అని ఒకరితో ఒకరనుకుంటూ న్నట్లు సిద్ధం అవుతారు వీళ్లు. తిరిగి తమ నౌకకువచ్చి ..ంత "బీరు" సారాయి త్రాగుతారు. ఆ తర్వాత మన భారతీయ దౌర్భాగ్య సమస్యలన్నిటినీ పరిష్కరించడానికన్నట్లు జేబుల్లో చేతులు దూర్చుకొని నౌకపై పచారుచేస్తూ ఆలోచిస్తారు. వారి గుండుల్లాంటి హృదయాలల్లో, తామొక నాగరికతకలిగిన దేశంనుండి ఇండియాకు, మమ్ములను వ్యాధిబాధలనుండీ దారుణపు జబ్బులనుండీ చావునుండీ రక్షించడంకోసం "గురువులుగా" వస్తున్నట్లు భావించుకొంటారు. ఇలా మాబోటి తోడి ప్రయాణికులు ఓడ తట్టుమీద పడక కుర్చీలపై కూచొని ఈ మా ఉద్ధారకులను చూస్తూండగా, వారటూ ఇటూ ఆ తట్టుపై తిరుగుతూ, ఇండియాలోని మాకేమీ తృప్తికరమైన పరిష్కారాలు దొరకలేనట్టి సమస్యలకు పరిష్కరించే తమ తమ కార్యక్రమాలనుగూర్చి చర్చించుకుంటూఉంటారు. ఆలా గుండ్రంగా ఆ ముందు తట్టుమీద తిరుగుతూ వచ్చినచోటికే వస్తూఉండడము—తాము ఆ సమస్యలను పరిష్కరించే ప్రణాళికాదుల చర్చిస్తూ ప్రారంభించిన వాదానికే మళ్లీ వచ్చేవారి మెదడు పులుముడును సూచిస్తుంది ఆలా

ఇండియాకు రానిముందే అన్నీ నిర్ధారణలకు వచ్చి ఉంటారు. నిష్పా క్షికంగా చూడాలనుకున్న మనస్సులో, ఇక మారని నిశ్చితాభిప్రాయాలు వచ్చేసాయి. ఈలా బ్రిటిష్ సంప్రదాయం సాగుతూనే ఉంటుంది.

చాలా ఏళ్ళక్రితం మా తాతగారు లండనులో ఉన్నప్పుడు, మహాకవి టెన్నిసన్ గారి కొడుకు "లియోనల్ టెన్నిసన్"తో పరిచయం చేసుకున్నాడు. తర్వాత కొన్నేళ్ళకు "లియోనల్ టెన్నిసన్" ఇండియాకు వచ్చాడు. మా కుటుంబం వారికి ఆతిథ్యంఇచ్చి వారికి సౌకర్యాలు అర్పించిందని నాకు జ్ఞాపకం. అయినా మా తాతగారూ చాలాసార్లు కలుసుకునేవారు. ఆయన మా తాతగార్ని భోజనానికి రమ్మన్నాడు. ఆయన యాచ్ (నౌకా) క్లబ్బులో దిగాడు. ఆ క్లబ్బు నియమాలలో, భారతీయులను, అక్కడిసభ్యులు అతిథులుగాకూడా ఆక్లబ్బు ఆవరణంలో రానివ్వకూడదని ఉన్నది. ఆ సంగతి "టెన్నిసన్ గారికి" తెలియదు. మాతాత ఆసంగతిచెప్పి తానురావడంసాధ్యంకాదన్నాడు. ఎవరి భూముల్లోనైతే ఉన్నారో వారినే చివరకు అతిథులుగానైనా రానివ్వనిసంస్థ ఎలా ఉండగలదని టెన్నిసన్ గారు మా తాతగారి మాట నమ్మలేదు. ఇండియాను ఇంగ్లీషువారు ఖడ్గంతో జయించారు. కాబట్టి ఆనియమం వాళ్ళు పెట్టుకోనేందుకు ఆస్కారం. కాబట్టీవారు భారతీయుల కేమీ క్షమాపణ చెప్పుకోనక్కరలేదు. అదే సర్వసాధారణంగా ఇండియాలోని ఇంగ్లీషువారి వైఖరి. కానీ ఈ సిద్ధాంతాన్ని మంచి మర్యాదస్థుడైన "లయనల్ టెన్నిసన్" ఒప్పుకోలేదు. ప్రత్యేకం ఇంగ్లీషుసంస్థలో సభ్యత్వార్హతగల మధ్యరకంవారికంటే, సామాన్యంగా సంస్కారంగల భారతీయుని సహచర్యంమంచిదని బహుశా

ఆయన భావించిఉండడం ఏమీ ఆశ్చర్యంకాదు. ఆయన తిరిగీ ఇంగ్లాండుకు వెళ్ళిపోతూఉండగా ఎఱ్ఱసముద్రంలో ఓడ వెళ్ళు తున్నప్పుడు చనిపోయాడు కానీ అంతకుముందే తన తండ్రి టెన్ని సన్ కవికి తనభారతీయ మిత్రుని సత్కారంగూర్చి వ్రాశాడు.

ఏళ్ళు గడచినవి. మా తాత తిరిగీ ఇంగ్లాండుకు వెళ్ళవలసి వచ్చింది. ' దేశంలో ఉన్నప్పుడు "మార్క్ ద్వీపం" చూడడానికి నాలుగురోజులపాటు వెళ్ళారు. ఆ హోటేలు అతిథుల పుస్తకంలో ఒక భారతీయుని నామధేయం చూచి అక్కడున్న స్థానిక విలేకరి పత్రికలో వేశాడు. అది టెన్నిసన్ కుటుంబానికి తెలియవచ్చింది. ఆ కుటుంబంలో ఒకరు టెన్నిసన్ కవి ఆహ్వానం మా తాతగారికి అందించేందుకు వచ్చాడు. మా తాతగారు టెన్నిసన్ గారి ఇంట్లో ఉండగా ఆ మహాకవి తన పద్యాలు రెంటిని స్వయంగా చదివి వినిపించాడు. ఆయన ప్రేమతో తన సంతకంచేసి బహూకరించిన రెండు కావ్య సంపుటాలు ఇంకా మా కుటుంబం ' ఉన్నవి. ఈ చిన్నకథ విక్టోరియా రాణి యుగంలో జరిగింది. మనమిప్పుడు కొత్త జార్జి యుగంలో ఉన్నాము. కానీ "యాచ్" (నౌకా) క్లబ్బు నిబంధనలు మాత్రం, అలాగే ఉన్నవి.

ఇటీవల యురపియన్లలో పురోగాములు కొందరు, ఇలాంటి క్లబ్బుల నియమాలు మార్చాలని ప్రయత్నించారుగాని ఆ వైకుంఠ ద్వారాలు తీయడానికి—ఆఖరుకు దొడ్డి వాకిలైనా తీయడానికికూడా, అధిక సంఖ్యాకులు అనుమతించలేదు. అలాంటి క్లబ్బులు ఉన్నవని భారతీయులు బాధపడడంలేదు. మరి వానికై అధికారులు చూపుతున్న ప్రాముఖ్యానికే వారి బాధ! ఏ గవర్నరో ఇండియాకువస్తూనే,

భారతీయులకు ప్రవేశంలేని ఈలాంటి సంస్థలలో తాను సభ్యుడుగా చేరనని చెప్పనివ్వండి. ఈ నియమాలు మార్చడానికేదో మార్గం కనిపించి తీరుతుంది. లేకుంటే బ్రిటిషు ప్రభుత్వం ఆ గవర్నర్ల కార్యక్రమం విధిసూత్రాలల్లో ఈ విషయంచేర్చినా చాలు. చాలా మంది ఉన్నతోద్యోగులు ఆ సూత్రాలను మాటుపెట్టుకునే తమ కార్యకలాపం సాగిస్తున్నారు. ఆ రోజువచ్చినప్పుడు, ఇండియాకు ఇంకోరకం ఇంగ్లీషువారు వచ్చారని మనం చెప్పుకోగలము.

ఇప్పుడే, ద్వేషం పెరిగిపోతున్నవి. భారతదేశంలో శాంతి భద్రతా రక్షణం చేస్తామనే వాగ్దానాలెన్నున్నా, భారత ప్రజాహృదయంలో తాము పడుతున్న పరాభవానికి బాధావిద్వేషమూ పొగలు గ్రక్కుతున్నవి. ఆ హృదయాలపై ప్రభుత్వం ఏమి అధికారం చెలాయించగలరు. తమ భావాలు ప్రకటించలేకపోవడం కేవలం భయం వల్లనే! అమాయక ప్రజలపై వేస్తున్న దండనలుచూచి, ధైర్యంగల పురుషులు కూడా ముందుకు రాలేకున్నారు.

భారతీయులు సహజంగా దెబ్బలాటకురారు. స్వభావతః శాంతి వాదులు. పైగా మహాత్ముని అహింసావాదం భారతంలో వేళ్ళుపారినది. ఈలా జరిగినన్నాళ్ళూ, భారతసామ్రాజ్యం బ్రిటిషు కిరీటంలోని వెల లేని మణి అని, ఇండియాలోని ఇంగ్లీషువారిని భరతదేశీయులు గౌరవిస్తారనీ ప్రభుత్వ రహస్యవార్తలు ఇంగ్లండు వెడుతూనే ఉంటాయి.

ఈలోగా భారతంలో ఎన్నో జరుగుతున్నవి. కాని ఇవి పత్రికలకెక్కవు. ఎక్కినా వానిని అణచివేసేందుకు ప్రయత్నం జరుగు

తుంది. పత్రికలకున్న నిర్బంధాలు, పత్రికా ప్రపంచాన్ని ప్రజాకష్టా లను తెల్పలేనివానినిగాచేసి పారవేస్తున్నాయి.

భారత సేనలో పెద్ద ఉద్యోగంలోఉన్న ఒకాయన భార్యకు జరిగిన ఒక దురదృష్టపు సంఘటన జ్ఞాపకమొస్తున్నది. భర్తతో కలుసుకోవడానికై రావల్పిండి క్యాంటూలదగ్గరి కెక్కడికో ఉత్తరాదికి ఆమె పోతున్నది. డిసెంబరు నెల అది. విపరీతమైన చలి. ఆమెతో ఇద్దరు పిల్లలూ ఒక దాదీ ఉన్నారు. అర్ధరాత్రిలో ఆమె ఒక బండి నుండి ఇంకోబండికి మారాలి. వ్యవధి ఏ కొన్నినిముషాలో మాత్రమే ఉంది. ఈ రైళ్ళు మారవలసిన జంక్షన్ మామూలది అంత అర్ధ రాత్రి అక్కడ టాక్సీగానీ, బగ్గీకాని, ఆఖరుకు టాంగాగాని ఊళ్ళోకి పోవడానికి దొరకవు. ఇవన్నీ చాలక ఆమె వస్తున్న రైలు ఆలస్య మయింది. ఆ కాస్తవ్యవధిలో గబగబా ఆమె మారవలసిన రైల్లోని ఆడవాళ్ళ ఒకటవ తరగతి పెట్టెదగ్గరకు పరుగెత్తింది. ఆ ఒక్క పెట్టె ఆరైల్లోఉన్నది. ఆ పెట్టె గుమ్మంలో సైనికోద్యోగిఅయిన ఒక డున్నాడు. తనూ తనభార్యా అందులో ప్రయాణం చేస్తున్నారు. ఆ భారతస్త్రీ లోనికి రావాలను కుంటూంటే అతనికి వెదొలగాని ఆలోచన కలగలేదు సరికదా పైగా. ఇక్కడెవరికీ తావులేదనీ. పెట్టె నిండుగా ఉన్నదనీ అన్నాడు అది ఆడవాళ్ళ పెట్టెఅనీ, అక్కడాయన నుండవలసిన పనిలేదనీ ఆమె అంది. అతను నవ్వేసి, రైలుఇక అర్ధ నిముసమే ఆగుతుందనీ ఆతర్వాత ఆమె ఆ అంశం ఆమెతోనే వాదించుకుంటూ ఉండొచ్చుననీ అన్నాడు. రైల్వే అధికారెవ్వడూ ఆ చుట్టుపక్కల కనిపించలేదు. వ్యవహారతీవ్రతను గమనించి ఆదాది ఉరికి అతని గొంతుపట్టుకొన్నది. ఈ అకస్మాత్తు పరిస్థితితో ఒక

ఇండియన్ ఆడపనిమనిషి తెగపడేటప్పటికి అతడు బేజారై వెనక్కు-జరిగాడు. ఆ అవకాశం చూచుకొని ఇద్దరు ఆడవాళ్ళూ పెట్టెలో దూకారు. లోపల పడడంతో వారికికాస్త స్థానబలంచిక్కింది. గార్డునూ పట్టుకోగలిగారు. ఆ పిరికిఇండియన్ రైల్వేఉద్యోగికి ఏంచెయ్యాలో తోచలేదు. ఇంగ్లీషువానికి కోపమొస్తుందేమోనని భయం అది ఆడవాళ్ళ పెట్టెగనక భారతస్త్రీలను దిగిపొమ్మనడానికీ వీల్లేదు. ఆఖరుకు ఇంగ్లీషాయన దిగిపోయ్యేటట్టు బ్రతిమాలాడు. "బ్రతిమాలాడు" అని గమనించండి. ఆ సమయస్ఫూర్తి లేకపోతే ఆ ఆడవారి అవస్థ యేమయ్యేదో చూడండి. ఇద్దరూ భారతీయులైన ఆడవాళ్ళూ, ఇద్దరు పిల్లలు; మారుమూల స్టేషను; ఎవ్వరూ పరిచితుల్లేరు; చలిలో ప్లాట్‌ఫారంమీద రాత్రల్లా గడపడంకన్నా వేరే మార్గమేలేదు మన డబ్బుతో బ్రతికే ఈ బ్రిటిష్ సేనాధికారులు మనకు ఈలాంటి మర్యాద చూపుతారని మనం అనుకుంటామా? ఈ సంఘటనలో ఇంకో గమ్మత్తుకూడా ఉంది. ఆ ఇంగ్లీషాయన ఆ భారతస్త్రీ భర్త ఉన్న సేనానివేశనానికే మారాడు. పైగా ఆ ఇద్దరు సేనాధికారుల్లో భారతీయుడే పై అధికారి. వారిద్దరూ ఒకే బ్రిటిష్ సామ్రాజ్య ప్రాంతంలో శాంతి భద్రతా రక్షణకై పనిచేస్తున్నారు. ఆ సంఘటన అంతటితో ఆఖరయింది. ఎందుకంటే అంత చిన్నసంగతిని పైకి తెలపడం మర్యాదవిరుద్ధంకదా! మరి కొన్నాళ్ళు జరుగుతూనే పరస్పరం పలకరించుకొని, ఇరువాగులవారికీ తృప్తికరంగా అంతా మఱచిపోయారనుకుంటాను. తాను ఆడవాళ్ళ పెట్టెనుండి దిగిపొమ్మని "మర్యాదగా" చెప్పినందుకు, ఇంగ్లీషాయన కోప్పడలేదుగదా అని ఆ రేల్వేగార్డూ సంతృప్తి పడిఉంటాడు పాపం!

ఈకథే కొన్నేళ్ళక్రితమే ఇంగ్లీషువానికోపంజరిగిఉంటే అగ్గితో చెర లాటమన్నమాటే! లండన్ పత్రికల్లోకూడా ఈవార్త "ఒక పిచ్చి భారతీయస్త్రీ ఇంగ్లీషుమనిషిపై బడింది—సేనాధికారీ అతని భార్యా అద్భుతంగా తప్పించుకున్నారు" అనే శీర్షికతో పడిఉండేది. ఇప్పుడా పిరికి భారతీయుల్లో నే కాస్త వెన్నెముకబలం పొడసూపుతున్నది. అలాంటి సంఘటనే ఇప్పుడు జరిగితే, ఇక తప్పించుకోవడం దుష్కరం. ఇలాంటి అవకాశానికే చూస్తున్న ఆ రైల్లోని భారత ప్రయాణీకులందరూ తామే న్యాయపాలకులయి తమ కసి తీర్చుకొని ఉండేవారు. ఆఅపరాధ ఆంగ్లో శాక్సన్‌గారి తెల్లరంగులో శాశ్వతంగా గుర్తుండేట్టు చితకబాడిచి వదిలేవారు. ఇదీ నిన్నటి భారతానికీ, ఈనాటి భారతానికీఉన్న భేద సారాంశం.

ఇలాంటి కొన్ని సంఘటనలు మాత్రం తెల్పి, చక్కని మానవ సౌహార్దత చూపిన మిగతా సంఘటనలు వదిలివేసి, ఇండియాలోని ఇంగ్లీషువారి నందరినీ దూషించనూకూడదు. ఈ నేరాలన్నీ ఎందుకు బ్రహ్మాండంగా కనిపిస్తాయంటే, వారు ముప్పైఅయిదుకోట్ల మూగ జనానికి సంరక్షకులుగనకా, వారి భుజాలపై యెంతో బాధ్యతా భారమున్నదిగనకా! ఈ సంరక్షణ బాధ్యత మనము మోపిందికాదు సుమండీ జాన్ కంపెనీ కాలం — మా స్వాములు వారు మాకోసం రాసిన మా భారతచరిత్రనిండా పేరెక్కిన క్లైవూ, వారన్ హేస్టింగ్సూ ఇంకా ఇలాంటిరకమూ మాకుగాను ఆ సంరక్షణ భారం వహించారు.

తాను అర్థమనుకున్న కారణంకోసం తమ అసువులు అర్పించినవారి శౌర్యతా స్మరణార్థం, పూర్వం మేము స్మారకసంస్థలు

నిర్మించాము. ఈ స్మృతులు మా పట్టణాలలో కుప్పతిప్పలలాగున్నవి. శౌర్యస్మృతులండీ! మరి వీనిముందు తలమీాది టోపీ తీసివేసి 'శాంతిదినం' నాడు నిలబడి మౌనంగా రెండునిముసా లుంటాము మృత వీరస్మృతికై! వారు చనిపోయారు, అంత్యక్రియ లయిపోయినవి, ఇంకా మోటుగా అంటే విస్మృతులై పోయారు వారు. కానీ ఇంకా శౌర్యం ఏమీాఎరగని బ్రతికిఉండినవారినిగూర్చి మనమేమీా ఆలోచించం. మనం ఓ డిసెంబరురాత్రి ఇద్దరు దీన భారతస్త్రీలకు దారి విడవని సైనికుణ్ణిగూర్చి ఏమీా ఆలోచించం! కాని, లండన్ రైల్లో ఏ ఇంగ్లీషుస్త్రీ వచ్చినా లేచి తావిచ్చివేయాలి, గౌరవార్థం టోపీ యెత్తాలి. పైకి కొనిపోయే యంత్రపుపెట్టెలో మనతో ఏ స్త్రీ వచ్చినా మన టోపీలు తియ్యాలి. క్షమ మానవహృదయ సహజం కాబోలు! ఈ మర్యాదపద్ధతి, దాని ప్రారంభకులకన్నా మాకెక్కువ నచ్చిందికాబోలు!

అయినా ఈ సంఘటనలన్నీ త్వరగా మరచిపోతాం! మన్నిస్తాము క్షమించడం మానవగుణం. ఈ ధనికవర్గగుణం, అన్ని సనాతనమతాలూ ఆదేశించిన ఈ గుణం, ఏ దివ్య ప్రోద్బలమూవల్ల మాకుద్భవించిందని మేం చెప్పడంలేదు. మా దేశంలో కావలసినన్ని మతాలున్నవి. అవి వివిధభాషల్లో ఒకే విషయాన్నే చెబుతూ తమ అనుయాయులకు తగినట్టి కర్మకాండతో మూాలంలో అంతా ఒకటైన, ఈ క్షమాపద్ధతిని ప్రోత్సాహంచేసేవే!

ఇంగ్లీషు సైనికుల శౌర్యసాహసాలనుగూర్చి విన్నప్పుడు, మనం స్మారకసంస్థలు నిర్మించని శౌర్యధనులు, తమ వీరత్వమే గమ

నించకుండా ఆహుతైన వీరచరిత్రులనుగూర్చి నాకు జ్ఞాపకంవస్తుంది. యూరోపులో ఆరంభమైన యుద్ధంకోసం, మెస్పటోమియాలో భారత సేనలు పోరినవిషయం చాలా రోజులక్రిందట జరిగినసంగతి. ఆ వృద్ధ సైనికులలో చాలామందింకా బ్రతికేఉన్నారు. కాని. వాళ్లెక్కడు న్నారో భగవంతుడికే తెలుసును. ఆ యుద్ధంలోనే పాల్గొన్న ఇంగ్లీషు సేనాధికారులూ కొందరు ఇంకా బ్రతికేఉన్నారు. కాని వారి వారి దళాలద్వారా వారి జాడలు తెలుసుకొనవచ్చును, ఆ దళాలల్లో ఉన్నా లేకపోయినాకూడా. అలాంటి పాత ఇండియన్ ఆర్మీ సిపాయి ఒకడు ఇండియాలోని ఒక పెద్ద పట్టణంలో వీధిలో పోతున్నాడు. ఎదురుగా సైనికాధికారి దుస్తుల్లో ఓ ఇంగ్లీషాయన వస్తున్నాడు. అత న్నెక్కడనో చూచినట్టు తోచింది ఆ సిపాయికి! దగ్గఱకువచ్చేసరికి, పాత కథంతా ఓమారు మనసులో మెఱిసింది. బ్రతికివచ్చిన పాత మిత్రుడులాగా కనిపించాడు. ఎందుకుకాదూ, తనతో కలిసి ఒకే యుద్ధరంగంలో పోరాటంలో భుజం భుజంగా పాల్గొన్నవాడతను. ఎవరు బ్రతికిఉన్నారో, ఎవరు గతించారోమాత్రం తెలియదు. ఇంగ్లీషాయన దగ్గఱకెళ్ళి "సాహేబ్ సాహేబ్" అని పిలుస్తూ యీ ముసలి భారతీయుడు ...తే తెల్లతను త్రోసుకొంపు వెళ్ళాడు. అయినా ఇతను వెన్నంటేప్పటికి, ఇంగ్లీషాయన ఇతణ్ణి "సువ్వర్ కా బచ్చా" (ఓరి పందికొడకా) అంటూ పక్కకు త్రోసివేశాడు. ముసలాయన అలాగే నీరవుడై నిలబడిపోయాడు. తన పాత యజ మాని పోతూండగా చూస్తూన్నాడు. ఇతనికోసమే, తామిద్దరూ గాయపడి పడిఉన్నప్పుడు, తాను ప్రాకుకుంటూపోయి త్రాగడానికి నీళ్ళు తెచ్చి ఇచ్చాడు. "సువ్వర్ కా బచ్చా" అని పునశ్చరణ

చేసుకుంటూ, ఇంటికి పెద్ద ఆశాభంగంతో కుములుతూ వచ్చాడు. అన్నము ఎందుకుతినరని భార్య అడిగితే ఏదో వంట్లో బాగాలేదు, వినరానివి వింటున్నాననీ, చూడరానివి చూస్తున్నాననీ అన్నాడు. మ రు స టి రో జు తన ఇనప్పెట్టె తెరచి వెనకటి యుద్ధం పతకాలన్నీ బయటికి తీశాడు. అవన్నీ కిలంపట్టినవి. ఎంతో సంబరంతో వాని నన్నిటినీ తోమి మెఱుగుపెట్టాడు. " సాహెబ్ " గుర్తించకపోయి వుండవచ్చునని తనలోతానే అనుకున్నాడు. ఆ నమ్మకంతోనే తాను మహమ్మదీయుడు అయినప్పటికీ ఆ అవమానాన్ని దిగమ్రింగుకొన్నాడు. ఈ కథెక్కడా పత్రాల కెక్కలేదు. అందుకని ఇది బ్రిటిష్ వ్యతిరేకప్రచారకుల కల్పన అని సులభంగా అనవచ్చును. ఎన్నో యేళ్ళక్రిందట ఈ కథ విన్నాను. ఇది నిజమేమో అని ఆశ్చర్యము పడుతుంటాను. జరిగినా జరిగిఉండవచ్చునను ఆ ఆలోచన మనస్సును కలంగతీస్తూ ఉంటుంది. ఎందుకంటే ఈ ధర్మకర్తృత్వ బాధ్యతలో ధ ర్మ క ర్త అను మానాస్పదుడు కాకూడదన్న సంగతి మఱచి పోకండి.

నౌకలో పోతుండగా ఒకసారి ఒక ఇంగ్లీషాయన్ని ఒప్పించాలని చూస్తే అత నిలా అన్నాడు. " బ్రిటిష్ సైన్యాన్ని ఇండియా నుండి తొలగించండి, ఇ ం డి యా యెక్కడుంటుంది. హిందువుల గొంతులను మహమ్మదీయులు నులుముతూంటే, ముస్లిముల తలలు హిందువులు పగలకొడుతుంటే, ఇద్దరిమధ్యా పార్సీలు నలిగిపోతూంటారు. ఇక అసలు శ్వేతస్త్రీలు "జింఖానా"నుండీ వస్తూ పోతూంటే ఎలాంటి భయంకారావస్థల పాలవుతారో! ఔను బ్రిటిష్‌వాళ్ళు లేకపోతే ఇండియా ఏంకావాలి? " అన్నాడు. నేను సమాధానమివ్వ

సాహసించలేదు. ఉత్తర ఆస్ట్రేలియా తేనీటి విందు జ్ఞాపకంవచ్చింది. అక్కడినుంచీ నా గదికివెళ్ళి "స్టీవార్డు" (ఓడలో పనివాడు)ను పిలిచి, రెండింతల బ్రాండీ బుడ్డి తెమ్మని చెప్పడం మంచిదనుకున్నాను. ఒకోతూరి భారతదేశాన్నిగురించి వాదించేటప్పుడు, అనవసర ఘర్షణకన్న ఇంత సారాయిత్రాగడం మంచిదనిపిస్తుంది. విచారకరమైన విషయ మేమిటంటే, ఇండియా లేకపోతే ఇంగ్లాం డెక్కడుంటుందనేది వారికి తోచనేతోచదు. తా నెక్కడుంటాడు? తన భార్యాపిల్లలూ ఎక్కడ—అలాగే భారతభూమిలో తిండి సంపాదించుకుంటున్న వేలకువేలమంది గతేంకావాలి? కనడా దేశంలో పొలంలో పశువులను తోలడంకన్నా, ఇండియాలో సేనలో ఉండడం మేలుకాదూ. ఇండియాలో, తన ఇంటివెనక తోటలోలాగా తుపాకికాల్పులు ఎంత దగ్గిరగానన్నా జరపవచ్చును. తగిలిన గుండ్లు లెక్కపెట్టి, జననష్టం జాబితాను, కామన్సుసభలో సభ్యులు మౌనంగా వింటూఉండగా, భారత రాజ్యాంగ కార్యదర్శి డగ్గుత్తిక గొంతుకతో చదువుతాడు. ప్రతి పక్షంలోఉండే కార్మికసభ్యులు అసమ్మతి చూపుతారు; వారే ప్రభుత్వంలోఉంటే, కాస్త దయాపూర్వకంగా చూడమంటారు. క్లాఫామ్ (లండనుదగ్గిర పల్లె) లో మరుసటిరోజు ఉదయం, "స్మిత్తు" గారు తోట కంచెపైకి చూస్తూ "ఎలా ఉన్నావోయ్" అని జోన్సు గారిని పృచ్ఛచేస్తే భారత ప్రతిష్టంభన అంతా ఓ వాక్యంలో సంగ్రహించి ఇలా అంటాడు; "ఏమిటో ఆ దేశీయులు మళ్లీ ప్రారంభించారే?" అంటాడు. అంతే వారికి ఇండియాసంగతి తెలుసింది! అంతే వాళ్ళు లెక్కచేసేదీ!

ఆ సమయంలోనే భారత దేశంలో ఇంగ్లీషు దినపత్రికకు సంపాదకుడు, తన భార్య విందుకోసం పంపే ఆహ్వానాలపై బిళ్లలంటిస్తాంటే, పత్రికా కార్యాలయంలో ఉపసంపాదకుడని పిలవబడే బొంబాయి యూనివర్సిటీ ఆంగ్లోఇండియన్ బి. ఏ., యల్. యల్. బి. సంపాదకీయం వ్రాయడాని కారంభిస్తాడు. భారతదేశంలో అన్ని సంపాదకీయాల్లాగే ఇదీ ఆరంభమవుతుంది: "భారత పరిస్థితి మరీ ప్రమాదకరంగా పరిణమిస్తున్నది" అని ప్రారంభమై యథాప్రకారం "శాంతిభద్రతలు నెలకొల్పడానికి, త్వరలోనే "మార్షల్ లా" ప్రకటిత మవుతుందని నమ్మడానికి కారణమున్నది" అని ముగిసిపోతుంది.

చాలీచాలని భోజనపు కోటుతో అవస్థపడుతూ, ఇంగ్లీషువాడున శ్వేతవ్యక్తి బాధ్యతపై భోజనం బలదగ్గర ఆలోచిస్తూ ఉంటాడు. ఆయన ధరించిన దుస్తులే భారత పరిస్థితుల విషయంలో ఆయనకున్న భావం తెలియజేస్తవి. భారతీయ వాతావరణానికి ఆతడు అలవాటు పడలేదు. రాచరికంలో సంప్రదాయభంగం కాకూడదని పట్టుపట్టి ఆతని మనస్సులోని ఓటితనం వెల్లడిచేసుకుంటాడు. ఆ ఓటితనమే తాను ముందు అవలంభించవలసిన మార్గానికి ఆతణ్ణి పసికిరాకుండా చేస్తుంది. తానా మారడు; కాని భారతదేశంమాత్రం తన ఆలోచన ప్రకారం నడవాలట! మేమూ మా పట్టణజీవితంలో వాళ్లను కోతుల్లా అనుకరించావాము కాదండి మరీ!

ఇంగ్లాండులో నా తొలిసంవత్సరం జ్ఞాపకమున్నది. మా తండ్రి మిత్రుడు ఒకాయన, సైంటుజేమ్సు చౌకులోని ఒక క్లబ్బులో నన్ను భోజనానికి రమ్మన్నాడు. ఆక్స్‌ఫర్డులో మేము పూర్తిగా చదువులో

ఉన్నాం. కష్టంమీద మా "డాను" (కాలేజీపెద్ద) అనుమతి పుచ్చు కొని, లండన్ పట్టణానికి మధ్యాహ్నం వెళ్ళాను.

నా కాలేజీ విద్యార్థి బూడిదరంగు దుస్తులుమార్చి పెద్దల నల్ల దుస్తులు వేసుకోవాలనుకున్నాను. రెలు అందుకోవడమా, నల్ల సూటు వేసుకోవడమా అన్న సమస్యవస్తే రెండోదాన్ని వదిలివే శాను. వేసుకున్న దుస్తులు మర్యాదగానే ఉన్నవి. కొత్తగా ఉతికినవి గనక మెరుస్తున్నవి. ట్వీడ్ జాకెట్ కూడా మర్యాదగానే ఉన్నది. విషయం నమ్మకంగా చూచుకున్నాను. అయినప్పటికీ సాధారణ దుస్తులతో నేను కనబడేసరికి మా గేస్తు కాస్త నొచ్చుకున్నాడు. ఆ సంగతి తర్వాత మా నాన్న వ్రాశాడు దుస్తులనుగూర్చి కొన్ని పేజీల జాబు నాకు వ్రాశాడు. ఆ ఒక్క విషయంలోనేకాదు నేనూ మా గేస్తూ అభిప్రాయభేదం పడినది. ఆయన ఇండియాలో ఉద్యోగం చేసి విశ్రాంతి తీసుకునే ఐ. సి. యస్. భారతదేశంలో చాలాయేళ్ళు మంచి వయసులో గడపాడుగనక, అదో విచిత్రప్రేమతో, మాంసం కూరా అన్నం ఆజ్ఞాపించాడు. నేనూ భారతసంపర్కాన్ని ఉంచు కోనేందుకు ఇదే తినాలని ఆయన ఉద్దేశం! మా దేశీయ భోజనపు పాడు అనుకరణను నాపైన రుద్దడంతో సంతృప్తి చెందక, నేను చంచా ఉపయోగించాలనీ పట్టుపట్టాడు. ఆరి దేవుడా! ఇంతకన్న భరించలేనురా అనుకున్నాను. "నైచ్యపు అధికప్రసంగం" అందా మనుకున్నానుకానీ, పైకిచూస్తే వివిధ కాలాల దుస్తులుతాల్చిన చాలా పెద్దమనుష్యులు (బొమ్మలు) గోడమీద ప్రత్యక్షమైఉన్నారు. వారిముందు అలాంటి మాటలు అనలేనని ఎరుగుదును. సరే, నా అన్నమూ కూరా—చంచాతో తిన్నాను. ప్రతి కబళమూ గొంతుక

పట్టింది. ఇక వేరే మార్గంలేదు, నా మొఖాన బలవంతంగా వేశారు! మా భారత దేశంలోని జనమంతా జీవితమంతా చేస్తున్నపని ఈలాగే ఉంది. దిగమింగడం అనుకున్నాను నా నేను.

ఆ పాత ఘటాల ప్రదర్శనశాలనుంచి బయటికి పడేప్పటికి కాస్త హాయితోచింది. లోపలి వాతావరణం ఊపిరాడనివ్వలేదు. నే నేదో చిన్నవాణ్ణిగా పనికిరాని వాణ్ణిగా భావించాను, అలా భావించేట్టు చేశాడు! భారత దేశంనుండి వచ్చిన చాలామంది ఇంగ్లీషువాళ్ళను ఒకేచూరి చూడడంతో, మా దేశీయుల అశక్తత నాకు గోచరించింది. అయినా ఈ ముసలివాళ్ళు, పాత స్మృతులను పట్టుకు వేలాడుతూ, పూనాలోని తమ పాత తాబేదార్లకు, తాను క్లబ్బు కాగితాలమీద ఉత్తరాలు రాస్తూ. కాలం గడుపుతూండడంచూస్తే జాలి పుట్టుతుంది. ఇండియాలో ఆ ధికారం ప్రాభవం అనుభవించిన తర్వాత ఎంత అధోగతి!

ఈ మహాపట్టణంలో తమకన్నా గొప్పవారిలో కనిపించకుండా పోయారు. ఇక్కడ ఎక్కడికిపోయినా ఏ సెంటుజేమ్సు వీధిమూల తిరిగి పికాడిల్లీలోకి వచ్చినా ఎవ్వరూ సలాముచేయరు, ఎవ్వరూ "సాహేబ్" అనరు. మంటిలో దూరుకొనే పురుగుల్లా వీళ్ళు గ్రీన్ పార్కులోని ట్యూబ్ స్టేషనుకు వెళ్ళి భూమిలోకి పోతారు. ఎవరూ లెక్కచేయరు వీళ్ళను.

భోజనానంతరం, ఆ రోజు మా గేస్టు, లండన్ ప్రముఖస్థలాలను చూపుతాను రమ్మన్నాడు. అవి దగ్గిరగానే ఉన్నాయి, కాబట్టి ఆ చోటుచుట్టి ఎన్నో భవనాలుచూస్తూ వెళ్ళాము. అన్నీ ఒకే రకంగాఉన్న ఆ భవనాలను చూపిస్తూ, ఇది ఫలానాఅది ఫలానా

క్లబ్బు అని చెబుతూ, మరీ మెల్లగా అవి అందరికీకాదనీ, కేవలం అతి పైనఉన్న పదిమందికేననీ తనలో అనుకున్నాడు. మేము పాల్ మాల్ లోనికి తిరిగి డ్యూక్ ఆఫ్ యార్క్ అడ్మిరాలిటీ ఆర్చి దగ్గరకు చేరాము. అక్కడ నిలబడి, ఆయన ట్రఫాల్గర్ చౌకులోని విగ్రహ స్తంభం చూపించాడు. దాన్నేదో వెకిలిగాచూచి చాలా సంబరపడి నట్టుగా కనిపించేందుకు ప్రయత్నించాను. అది చాలా పెద్దది. పైన ఏదో విగ్రహం ఉంది. ఎవరాయన అని ఆయన ప్రశ్నించాడు. నేను నవ్వేసి ఆమాత్రం ఇంగ్లాండునుగూర్చి నాకు తెలుసునన్నాను.

ఆయన నమ్మక మళ్లీ అడిగాడు: "ఎవరాయన?"

"ఆఁ నెపోలియనే" అన్నాను. ముఖం మాడ్చుకొని తలవూపి.

"ఆయన నెల్సన్. నెపోలియన్ ఓడించినవాడు. అతని బొమ్మను లండన్‌లో ఎందుకుపెడతాము?" అని అన్నాడు.

నా లోకజ్ఞానం పరిమితం. అందులో నా చరిత్రజ్ఞానం మరీ అధ్వాన్నమని అంగీకరించాలి. ఎలాగా అదృష్టవశాత్తూ ఆమాత్రం దగ్గఱగానైనా వచ్చానుగదా అని సంతోషించాను. అసలు విగ్రహం ఎవరిదైతే ఎవరికెక్కాలి? నెల్సనో, నెపోలియనో, డ్రేకో. బిస్మార్కో నాకేంకావాలి? ఇంతకూ నన్నడిగితే వారిద్దరిలో నెపోలియన్నే స్థాపిస్తాను. అతని జీవితం ఎన్నో ఎగుడుదిగుళ్ళతో దిటంగా నడిచింది నెల్సన్‌కన్నా ఎంతో ప్రపంచవిఖ్యాతుడు. ఆయన్నెందుకు లండన్‌లో శిలాస్థంభంపైన ప్రతిష్ఠించకూడదు? అదే నాకు ఆశ్చర్యంవేసింది. ఈ సంకుచిత ప్రత్యేకబుద్ధి దృక్పథంలో ఏదో హైన్యభావముంది. ఆలాగే భారతదేశంకూడా పారిపాలిత మవుతున్నది—పల్లెలనుండీవచ్చిన సాదారకం ఇంగ్లీషువారికి ఈ భావాలన్నీ

జేమ్సుచౌకు స్ఫష్టపరిస్తుంది, ఇంకా ఎంతోకూడా. అదిమాస్త్రే ఆలాంటి మనుష్యులు, మా దేశప్రజతో శాశ్వత సంధిరాయబారాలు జరపడానికెంత అనర్హులో తెలియవచ్చినది. ఆదీగాక, బయటివారెవరైనా భారత దేశం పాలించాలంటే— ఇప్పుడున్నట్టుగానే ఖడ్గంతోనే పరిపాలించాలి. బ్రిటిష్ భారతసంబంధిత రక్షణకంతకూ భారత దేశంలోని బ్రిటిష్ సేనావాహినే అది తీసివెయ్యండి. 'యూచ్' క్లబ్బులుండవు. యురపియన్ జింఖానాలుండవు. భారతంలో కనిపించే ఇంగ్లీషురకానికీ మాకూ మధ్య పరస్పర హృదయజ్ఞత ఉండలేము. ఒకే సమస్యనుగూర్చి మేమెన్నటికీ ఏకీభవించ లేము—ఎన్నటికిన్నీ.

—★—

## ౬

# "పూ విచారం"

ఓ ఇంగ్లీషువాడా! లండన్ వీధుల్లో పోతున్న భారతీయుణ్ణి ఎవరైనా ఆపి, ఇండియాలో బ్రిటిష్ పాలన మేలా ఉందని నీవెప్పుడైనా అడిగే ప్రయత్నం చేశావా? 1914–18 మహాయుద్ధ మానవమారణంలో ముగ్గురు కొడుకులను కోల్పోయిన ఎవరో ముసలామెను, ఆపి మానవుడవై యుద్ధమంటే నీభావమేమని ఎప్పుడైనా అడిగావా? అలాగే నిలువునా చూస్తూ నిలుచుంటుంది. వెనకటి సంవత్సరాలు తలుచుకుంటుంది, మొగం విషణ్ణమవుతుంది, ప్రతీక్షతో గడసిన ఆ సంవత్సరాలు అందులో వచ్చిన విషాదగాధలూ ఆమె తలపునదొరలిపోతాయి. నోరు మెదపకుండా నిలబడిపోతుంది ముడతలువారిన మొగంమీద కన్నీళ్ళు కారిపోతూంటవి. కంఠం డగ్గుత్తికె బరువులు దిగమ్రింగుతుంది. తర్వాత ఆమె సంబాళించుకొని, ఒక్క మాటైనా అనకుండా వెళ్ళిపోతుంది. ఆలాగే ఆ భారతీయుడూ చేస్తాడు కాస్త తక్కువ విషాదభావంతో అంతే!

దాన్నిగురించి ద్వేషభావాలు మనకక్కర లేదు–అత్యంతావసరమెనంత చాలు. ఓకోతూరి మనం అనవసరంగా రేగిపోయి, ఆ వేశంలో నిందావర్షం కురిపిస్తాము. నిజానికది మనతప్పు కాదు.

మదరాసులో నేనొకనాడు శాంతివాదాన్ని బోధిస్తున్నాను. ప్రభుత్వ కార్యదర్శికన్నా ఉన్నతపదవిలో ఉన్న ప్రభుత్వ సభ్యుడొకాయన లేచి, "ఇంగ్లాండు యుద్ధంలో దిగితే భారతదేశం ఏమిచేస్తుందనుకుంటారు" అని ప్రశ్నించాడు. ఇంగ్లీషువారు యుద్ధంలో దిగడం

ఆత్మరక్షణకే, అన్నట్టుగా ఆయన బహుచతురంగా ప్రశ్నించాడు. ఎవరు దండయాత్ర మొదలుపెట్టినా, ఎందువల్ల ఆ దండయాత్ర చేయవలసివచ్చినా ఏమైనాసరే, శాంతివాదాన్ని అవలంభించవచ్చు ననే నా వాదన.

శాంతివాదుల ధోరణి సామాన్యంగా ఇలా నడుస్తుంది. ఒక మనిషి ఇంకొకణ్ణి చంపితే అది ఖూనీ; ఒక హిందువు ముసల్మానునో, ముసల్మాను హిందువునో చంపితే మతకలహమని అనవచ్చుగాని అదీ ఖూనీయే; ఓ ఇంగ్లీషువాడు ఆ రంగంలో ప్రవేశించి ఇద్దరినీ చంపితే శాంతిభద్రతా సంరక్షణమని మీరనవచ్చుగానీ అదీ తప్పక ఖూనీయేనని.

అలాగే క్రోటు సెర్బును చంపినా, జర్మన్ ఫ్రెంచివాణ్ణి చంపినా, అరబ్బువాడు యూదుణ్ణి చంపినా—అందరూ ఒకేకాలం చంపుకున్నా నీవు దాన్ని మహాయుద్ధమనొచ్చుగానీ అదీ శుద్ధమైన ఖూనీయే. ఆ దేశాల ప్రభుత్వాలు యుద్ధం ప్రకటించినంతమాత్రాన ఇందులో పెద్ద భేదమేమీ కల్గదు. సత్యానికి ఎలా అంశలో భేదం లేదో శాంతివాదానికీ అంశాలలో తేడాలేదు. కాబట్టి నీవు నూటికి నూరుపాళ్ళు శాంతివాదివైనా కావాలి లేదా కాకుండానైనా పోవాలి.

అలాంటి శుద్ధ శాంతివాదదృష్ట్యా సామ్రాజ్యంలో ఏభాగంపై ఎవరుపడినాసరే ఆ భాగం కరుణాసముద్రులైన ఇంగ్లీషువారి భాగమే కావచ్చుగాక- దానివల్ల తేడాఏమీఉండదు. అయినా ఆ పెద్దమనిషి మళ్ళీ ప్రశ్న తెచ్చారు, శాంతివాదంలో ఆత్మరక్షణకు మాత్రం తావు ఉండదంటాడు భారతంపైన ఎవరైనా ఎత్తివస్తే, భారతీయులు

ఆత్మరక్షణం చేసుకుంటారని నిర్ధారణ చేశాడు. తన తల్లిని లాఠీలతో కొట్టారనీ, తలపై పడుతున్న దెబ్బలనామె నోరు మెదపకుండా అనుభవించిందనీ విన్నప్పుడు, తన అహింసనూ, తన శాంతివాదాన్నీ జీవితమంతా ధారవోసి సాధించుకున్న సత్యాగ్రహాన్ని పూర్తిగా మరచిపోయానని నెహ్రూగారే అన్నారని ఆయన వాదించాడు: మహాత్ముని బోధనలన్నీ, ఆత్మసంయమన పాఠాలన్నీ, మంటపునకు వచ్చినవి. మనిషిలోని పశుత్వం బయటపడింది. తనకు ప్రాణప్రియమైన—తన తల్లిని— రక్షించుకోవాలనే వాంఛ బలవత్తరమై పైకి పొంగింది. అలాగే ఇంగ్లాండుకోసం భారతదేశం పోరాడుతుందా? నన్నడిగినప్రశ్న సారాంశమది. దీనికి సమాధానమేమంటే, నెహ్రూ తన తల్లి విషయంలో భావించినట్టుగా, ఇంగ్లీషువారికి అక్కఱ వచ్చినప్పుడు మనకూ అలాంటి తలంపే కలిగిందంటే. భారతదేశం ఒక్క మనిషిలా లేచి పోరాడుతుందనడంలో ఏమాత్రం సందేహంలేదు. కానీ అలా అనుకుంటామా? అనుకోగలమా? పోయిన యుద్ధంలో భారతదేశమే అన్నివిధాలా లాభంపొందిందనీ, నష్టం చాలాతక్కువ అనుభవించిందనీ అదే అనడం విన్నాము. చావులజాబితాలో వచ్చిన నష్టమంతా, వస్తురూపేణా పెంపునకు కారణమైందట. ఎగుమతి పెరిగిందట! నాణెంవిలువ తక్కువ కాలేదట. ఆహారం కావలసినంతట, లేమికార్డులే ఎరుగమట. ఈ వివాదగ్రస్త సమస్యలో మరో దృక్పథమూ ఉన్నది. భారతానికెంత లాభమైనా కానీ, ఒక్క మనుష్యుని జీవితమే ఆహుతికానీ—చచ్చినకుక్కే ఆహుతికానీ—భారతదేశం త్యాగంచేసిందంటే, అది మహత్తర త్యాగమే. ఎందుకంటే మన మింకొకరికోసం యుద్ధంచేసినాము గనుకా!

ఇదిమాత్రం నిజం వెస్టుమినిష్టరు శాసనంతర్వాత వైటుహాలు (మంత్రుల భవనం) పరితలంనుండీ, ఆయుధాలు తీయండి అనగానే వలసలూ అధినివేశాలునూ బాకలు తీరుతాయన్నమాట హుళక్కి. దక్షిణాఫ్రికానూ, ఆస్ట్రేలియానూ, కనడానూ బ్రిటన్ బలవంతం చేయలేకపోతే, భారత [illegible]లతోనూ, భారత ద్రవ్యంతోనూ, భారత జీవితాలతోనూ తన ప్రాభవం ప్రదర్శింపలేదు. ఆ రోజులు గతించినవి.

హిందూదేశంలో స్పష్టంగా, రాజభక్తి లేకపోవడానికి కారణ మేమని మీరడగవచ్చును. మనము ఇంగ్లాండుకు ఎంతో ఋణపడి వున్నామని అనవచ్చు. తన సంస్కృతి ప్రసాదించి, మన హీనమతం సముఖానికి స్వర్గసౌఖ్యాలను తేలేదా? ఇవన్నీ ఇంకా మరికొన్నీ ఇంగ్లాండు చేసిఉండొచ్చు. కానీ అవన్నిటికీ ఖరీదు ఇచ్చుకొన్నాము. ఇంగ్లీషువారు తెచ్చుకొన్న ప్రతి పౌనుకూ మరి రెండుపౌనులుకూడా తీసుకెళ్ళారు. మనదే ఎక్కువ జమ! ఇక సానుభూతుల కొలతలతో తూకం సరిజేయవలసిన అవసరంలేదు.

భారతంపైకి ఎవరైనావస్తే, ఇంగ్లాండంతా మనప్రక్క నిలబడుతుందని వాగ్దానం చేశారట! తప్పక నిలబడుతుందిలెండి. అందుకు మేము కాదనడంలేదు. కాని అది భూతదయతో చేసే పని మాత్రం కాదు. ఆ భూతదయయే వారి కంటగట్ట తలుచుకుంటే చైనాను జపాను నంచివేస్తున్నప్పుడు, అబిసీనియా ఆఖరు అసరాతో పోరాడుతున్నప్పుడూ ఆ భూతదయ ఏమయిందో మేము తెలుసుకోవాలి. ఇక ఇండియా అంటే అది వేరు. సామ్రాజ్య కిరీటంలో

అమూల్య రత్నమది. దానిని మరో చేతుల్లోకి ఇంగ్లాండు పోనిస్తుంది. అనుకోవడం బుద్ధితక్కువ అలా చేయలేదు. ఇండియాలో బ్రిటిష్ సేనకు అచ్చుకుంటున్న కోట్ల రూపాయలను జ్ఞాపకం చేసుకోనండి. ఇక్కడ ఉద్యోగాలు చిక్కించుకున్న లక్షలకొలది ఇంగ్లీషువారికి ఇచ్చే జీతాలసంగతి ఆలోచించండి. పురుషులకు ఉద్యోగంపోతే ఇంగ్లాండులో కడుపుకాలేవారి భార్యలనూ పిల్లలనూ తలచుకోండి. అప్పటికీ మీకు ఇష్టముంటే భారత రక్షణ భూతదయా ప్రేరితమనండి. కాని ఉద్దేశ్యంగూర్చిమాత్రం నిష్కపటంగా ఉండండి.

ఇంగ్లాండులో అలాంటి అభిమానం మాకు లేదు. మావి మాకు చాలు, మామీదే మేమాధారపడతాము. మాకు కావలసిన కాస్త తిండికీ ఇంగ్లాండుమీద ఆధారపడం. మా తండ్రిలకూ కొడుకులకూ ఇంగ్లండు తిండిపెట్టడంలేదు చూపించలేదు. మాకది కేవలం ధనికుల క్రీడాంగణము, సెలవులుగడిపే ప్రదేశమూను. చారిత్రిక సభలు రౌండు టేబిల్ లాంటివీ, వినోదాలూ జరిగే రంగస్థలమూ కాని అన్నింటికీ మేమే డబ్బుచెల్లించాము. ఇంగ్లాండంటే ఇంతమాత్రమే అయినప్పుడు; ఇకమీదట లండను జార్జియన్ నర్తనశాలలో నాట్యం చేస్తేనేమి, పారిస్ 'బాయిలెస్'లోనయితేనేమి, బెర్లిన్ ఉద్యానాల్లో నయితేనేమి? భారతంలోని బ్రిటిష్ పాలనవల్ల మా ఉద్భవించి కలిగిన ప్రతిస్పందనం ఇంతమాత్రమేనేమో?

ఒక రాజకీయతత్వవేత్త, నాతో ఒకప్పుడిలా అన్నాడు —

"యూరపులోని ప్రభుత్వాలకూ ఇంగ్లాండు ప్రభుత్వానికీ భేదమున్నది. ఇదేమో శాసనప్రభుత్వమూ, మిగతావి అధికార ప్రభుత్వమూ. అధికార దృష్టితో ప్రభుత్వాన్ని చూచేదశను ఇంగ్లాండు

దాటిపోయిందన్నారు. సారాంశం ఏమిటంటే శాసనవిధిబలం క్రమ క్రమముగా వెనుకబడి పోతున్నది.'

ఆయన్ను "మీ అభిప్రాయప్రకారం అంత ధర్మసంప్రదాయంలో పుట్టిపెరిగిన దేశం అంతబాహాటంగా అధికారంమీదనే ఆధారపడి శాంతి భద్రతారక్షణకు కేవలం అధికారమే ప్రాతిపదిక గాగల సామ్రాజ్యతత్వ విధానాన్ని అనుసరించడమెందుకో వివరించ గలరా?" అని నేనుప్రశ్నించాను. ఆ ప్రశ్నకు చిరునవ్వునవ్వి, దానికి ఉపస్కారకంగా తానేమీ చెప్పలేనని ఆయన ఒప్పుకున్నాడు. కాని, ఆజాతి మనస్తత్వాన్ని "ఇంగ్లీషువారూ", సూయజుకు తూర్పుననున్న ఇంగ్లీషువారూ, అని విభజించి బహుశా వివరింప గలుగుతానన్నాడు.

ఏ ప్రభుత్వానికైనా, అది ఇంగ్లీషుఅధికార వర్గం కానీ, భారతరాచరికం కానీ, ఆఖరుకు ప్రజాస్వామికం కానీ శాంతిభద్రతా రక్షణం ప్రధానమని తమ భారతవిధానాన్ని న్యాయమని నిరూపించ డానికి బ్రిటిషుప్రభుత్వమూ దాన్నిబట్టి భారతప్రభుత్వమూ నిర్ధారణ చేయడానికి ప్రయత్నిస్తాయి. కాబట్టి భారతప్రభుత్వం ఇంకా అధి కారంమీద ఆధారపడిందే. భారత ప్రజల పోరాటం అధికారం కోసమే. అధికారమంటే— భారతీయుల దృష్టిలో శాసబద్ధ ప్రభు త్వాన్ని స్థాపించడానికవసరమయిన అధికారమే.

మహాయుద్ధం తరువాత ఎడ్విన్ మాంటేగూ ఆనాటిప్రభుత్వ సంపూర్ణాధికారంతోనే తన ప్రసిద్ధప్రకటన చేశాడు. భారతవిష యంలో బ్రిటిషు విధానాదర్శాన్ని స్పష్టంగా చెప్పాడు. భారతదేశ స్వపరిపాలనగతి భారత వాంఛానుగుణ్యంగా శాస్త్ర త్వరగా సాగివుంటే ఇప్పుడు కోరేదానికన్న కొంచెంతోనే ప్రజలు తృప్తిపడివుందురు.

బ్రిటిషు విధానంలోవున్న లోపం ఏమిటంటే, అదిచేసిందలా చాల ఆలస్యంగానే చేస్తూవచ్చింది. అందుతో వతలివారి ఓరిమిపూర్తిగ అంతరించిపోయేది. ఐర్లాండువిషయంలోనూ అంతే, ఇండియావిషయంలోనూఅంతే, అదెప్పుడూ అలాగేఉంటుంది. "ఓ ఇయాగో! ఇయాగో! మా విచారకారణమంతేనయ్యా ఇయాగో!

ఇండియాలోని ప్రతి ధనికుని ఇంటిలోనూ బూజుపట్టిన విక్టోరియారాణి పటము వ్రేలాడుతూన్న రోజులను తలుచుకుంటే ఆ కుటుంబాల్లోఉన్న తృప్తి ఏలాంటిదో తెలుస్తుంది. మలబారు కొండపై మా ఇల్లు ప్రభుత్వ భవనానికి దగ్గరగా ఉండేది. భవనంలో ఉద్యానవవిందో, తేనీటివిందో జరిగినప్పుడల్లా అక్కడినుంచీ మా యింటివరకూ కారులు బారులుతీరేవి. సాయంత్రం నేను దగ్గరఉన్న హాంగింగు గార్డెన్సు (వేలాడే తోట) కు పోయినప్పుడు ఆ అతిథుల గొప్పతనాన్ని చూచి అసూయపడేవాణ్ణి. ఆ సుదూరవిషయాలకోసం నా హృదయంలో ఏదో విచిత్రవాంఛ పొడసూపేది. నీలి మఖ్మల్ షర్టు వేసుకుని, వెలగల లేసు కాలరుతో ఉన్న బ్లౌజు — నేను, ఆనాడెంత అయాయక హృదయుణ్ణో!

ఆ భావన ఎంతఅసహ్యామో దానివల్లవచ్చే సౌఖ్యమూ ఎంత వట్టిదో నాకిప్పుడు గ్రాహ్యమవుతూన్నది. బ్రిటిషుప్రభుత్వపు డాబూ, బడాయి కార్యప్రతంతూచూచి మురిసిపోయిన మావంటి వారిలో కూడా ఈ ఆశాభంగం కలగడానికి ఆ బ్రిటిషుపాలనమే కారణం. మొదటి సహాయనిరాకరణోద్యమములో సామాన్యంగా ఇంగ్లీషు దుస్తులు వేసుకుంటున్న మా డ్రైవరు కేవలం ఖద్దరుషర్టూ, గాంధీ టోపీ వేసుకొని పనికివచ్చాడు. అప్పటికి నేను చిన్నవాణ్ణే.

భారత జాతీయతకున్న అవకాశాలనూ బలాన్నీ అప్పుడే పసికట్టాను. అతను నాకు జ్ఞాపకమున్నప్పటినుంచి మా కుటుంబ సేవకుడు. మా నౌకరీవల్ల ప్రతి ప్రభుత్వ ప్రధానోద్యోగీ కారునూ, డ్రైవరునూ తెలుసుకోగలిగాడు. కాని అతనుకూడా గాంధీటోపీ పెట్టుకుంటేనే బొంబాయి వీథుల్లో తిరగడం సులభమని తెలుసుకున్నాడు. ఎందుకంటే, ప్రజాభిమానప్రవాహం ప్రభుత్వంనుంచి తిరుగుబాటుదారయిన గాంధీవెపు మరలిపోయింది. ఆ గాంధీ ఇప్పుడు వట్టి తిరుగుబాటు దారుడుమాత్రం కాదు, భారత స్వాతంత్ర సజీవ చిహ్నం. బ్రిటిషు వాలనా ఫలితానికి ఇది మరొక ఉదాహరణము.

ఎందుకలా ప్రతిపక్షంలో చేరావని మా డ్రైవర్ని అడిగాను. అప్పటికి నాకు పదేండ్లే. అంత వివాదగ్రస్తమయిన రాజకీయ సమస్యపై ఏమంత సమగ్రంగా మా సంభాషణ జరిగివుంటుందిగనక? కాని అతనేమో దృఢంగా ఈ సంగతి చెప్పాడు. భారతదేశ పాలనంలో భారతీయులమాటే జరగవలసినకాలం వచ్చిందనీ, పెద్ద అధికారులుకూడా, తనవంటి నల్లవాళ్ళే కావాలనీ—ఇంతకూ భారతదేశం భారతీయులదేకాదా అనీ, ఈ ఇంగ్లీషువాళ్ళు తనకు పనికిరారనీ అన్నాడు. ఈ దినము ఉంటారు, రేపు పోతారు. తన సంగతి, తన పిల్లలసంగతి వాళ్ళకేమికావాలి? ఏదో ఒకదినం తన దేశీయుల మీదనే ఆధారపడక తప్పదు. ఇప్పుడే వారిని బలపరచడం మంచిది కదా అన్నాడు. ఒక్క గాంధీటోపీ ఎక్కువయినా, భారత స్వాతంత్రానికి అంత నైతికబలమూ ఎక్కువవుతుందన్నాడు. అందులో ప్రతిపక్షుల నైతికశక్తి తగ్గుతుందన్నాడు.

ఇలాగ నిలకడలేని వచ్చిపోయేవారితో పరిపాలింపబడే విదేశ బ్రిటిషు ప్రభుత్వం ఫలితంగా నిరక్షరాస్యులయిన భారతదేశ ప్రజలు కూడా గాంధీపక్షానికీ, కాంగ్రెసుపక్షానికీ చేరారు. ఈ ఉద్యమం పెరగడమూ, ధనమూ అధికారమూ గొప్పదనమూ ఉన్న మహాపురుషులుకూడా అందులో చేరడమూ చూచి ఆ బీదప్రజలు బ్రిటిషు పాలనలోని లాభనష్టాలను లెక్కించుకున్నారు. ఆ లెక్కలనుబట్టి తమ జీవిత భవిష్యత్తునుదిద్ది తీర్చుకున్నారు. తమ గడ్డుకట్టిన జీవితంలో కొన్ని సంఘటనలను జ్ఞాపకంచేసుకొని యూరోపియన్ యజమానులూ, స్వదేశీయులూ తమ్మెట్లాచూచినదీ పోల్చిచూచుకొని ఇకమీదట తాము ఎవరిని సేవించాలో నిశ్చయించుకున్నారు.

తక్కువవారు పెద్దవారి జాడల ననుసరించినారు. మహా ధనవంతుడనీ, తమ దుస్తులను ఇస్త్రీకి పారిసుకు పంపిస్తాడని (ఇది అధికారయుతంగా అబద్ధమని ప్రకటించినా) అనుకునే పండిత మోతీలాల్ నెహురూ (జవహర్‌లాలు తండ్రి) జాతీయోద్యమానికి తన ఆనందభవన మిచ్చివేశాడనీ, తన యూరపియన్ దుస్తులన్నీ పెద్ద భోగిమంటలో పడేశాడనీ ప్రకటించేసరికి కాంగ్రెసు నాయకుల హృదయ నిశ్చయాని సందేహిస్తున్న వారందరూ సంతృప్తులయ్యారు. జీవిత సౌఖ్యాలనువారు త్యాగంచేయడం ఆశ్చర్యానికిరుజువై ప్రత్యక్షమైంది.

భారత ప్రభుత్వం అలాంటి తెలివయినపనేమీ చేయలేదు. పైగా, ఒకటి రెండు సంవత్సరాల క్రిందటే జలియన్వాలా బాగు ఖూనీలు చేశారు. అందులో అసువులుబాసిన వారికుటుంబాల హృదయ వ్రణాలింకా మానలేదు. బ్రిటిషు ప్రభుత్వశక్తి ఎంతదో

తెలిసినమాట వాస్తవమే. ఆ రాక్షసకృత్యాల భావమదేకదా? కాని, ప్రభుత్వానికీ భారత వాంఛలకూ భవిష్యత్తులో ఏ అభిప్రాయభేదం వచ్చినా తమ కేలాంటి బాధలురాలగవో ప్రజలు కనులువిచ్చి చూచారు.

నాలుగుగోడలమధ్య చిక్కుకొని ఏమీచేయలేని ఆ నిరాయుధ ప్రజలను నేనిపుడు ఊహించగలను. ఆడవాళ్ళూ పిల్లలూ కూడా చేరారు. వారికేంచేయాలో తెలీదు. కాని, మిగతావారి భుజాలపైన ఏమిటావని చూస్తున్నారు. ఇండియాలో మామూలుగా అంతేజరుగుతుంది, ఆ తరువాత జనరల్ డయర్ సైన్యంప్రవేశం— ఆ నిరక్షరాస్యులలో కలిగినభయం—కాల్పులు—ఒక క్షణంకిందటే సజీవంగాఉన్న మనుష్యుల మృతకళేబరాలూ—వానినుండి కారుతూన్న వేడిరక్తం—(క్రాలింగుఆర్డరు ప్రకటనా)–తమ పట్టణంలోనే నలుగురు నలుగురుగా కసాయి యింటికి పోతూన్న పసువులుగా పాకుతూ నడవవలసి పోవడం జరిగింది. ఇదంతా అణచివేసిన దౌర్భాగ్యులను గూర్చిన విషాదగాధగా కనిపించొచ్చు. కాని ఇటలీవిమానాలు అబిసీనియావారి గుడిసెల్పై బాంబులు కురిపించినప్పుడు, డ్యూచ్చిలాండ్ నౌకపై బాంబులవేసిన కసితీర్చుకోడానికై ఆల్మీరియాలో హిట్లరుజరిపించిన సేనాతాండవంవిని ఇంగ్లాండులోకలిగిన భీభత్సంచూస్తే ఈ కొన్నేండ్లలోనూ ఇంగ్లాడు ప్రజాభిప్రాయంలో ఇంతమానవత్వ మెలాకలిగిందా అనిమాకూ అనిపిస్తుంది.

ఈ మానవత్వమీలాగే వుంటుందా? భారత విషయంలోనూ ఈ మార్పు ప్రతిబింబిస్తుందా? అనిమాకు ఆలోచనలు కలుగుతాయి. బ్రిటిషు పాలనాఫలితం మాలో నిరాశా నిస్పృహాలను రేకెత్తించింది.

ప్రతిదాన్నీ అనుమానిస్తాం. ఒక విషపుసుడిగుండం తయారయింది. అనుమానమూ, భయమూ, ధిక్కారమూ, సేననుప్రయోగించడం, దానివెనకే ఇంకావాగ్దానాలూ, అందుతో మరీఅనుమానం, యథా ప్రకారం చక్రం తిరుగుతూనే ఉంటుంది. సద్వినియోగం కావలసిన మా శక్తులూ కాలమూ ఇలా దారుణంగా వ్యయంకావడం ఎన్నటి కైనా అంతమవుతుందా? తొలుత ఎవరు ప్రారంభించాలి? ప్రారంభిస్తే అవతలివారు ఆమోదిస్తారా?

భారతప్రజల నైతికబలాన్ని విచ్ఛిన్నంచేసేందుకు వాడిన పద్ధతులన్నీ– నేను చచ్చిన జనరల్ డైయర్ మాటలుపగియోస్తూన్నాను– విఫలమయ్యాయి. శరీరబాధ ననుభవించగలంగాని ఆత్మస్వాతంత్ర్యము ఆత్మగౌరపిపాస బాధనుభరించము చాలా కష్టం. శరీరత్యాగం చేసినవారూ, ఆత్మ మహత్త్వాన్నందుకొన్నారు. కాబట్టి భారతీయుల నైతికశక్తి విచ్ఛిన్నంకావడం కాకపోగా చనిపోయిన వారి త్యాగాలు బ్రతికినవారిని మరింత ప్రోత్సహిస్తున్నవి. శాంతి భద్రతారక్షణకై చేసిన లాఠీదెబ్బలూ, బ్రిటిష్ ప్రతిష్ఠయున్నూ మితవాదులనుకూడా అతివాదులుగా మార్చివేయగలిగినవి. మాట వినని పిల్లవానిని ఈనాటి తలిదండ్రులు పాతరకంగా దండించరన్న సంగతిని వైటుహాలూ, సిమ్లా మరచిపోయినవి. అందువల్ల పిల్లవానితో ద్వేషం బయలుదేరి ఎప్పుడో ఒకప్పుడు దాన్ని కసితీర్చుకో డానికి మార్గం కనిపెడుతాడు. అలాగే ప్రతి దేశచరిత్రలోనూ ఒక దశ వస్తుంది. సహనశక్తి పరాకాష్ఠచెంది విరిగిపోతుంది. హేతువాదమూ, తర్కమూపోయి తీవ్ర దేశభక్తికి దారితీస్తాయి. అది తీవ్ర, శుద్ధ, కార్యవ్యగ్రస్థితి పొందుతుంది. విదేశ పరిపాలనమూలకంగా

భారత దేశంలో ఆ దశ వచ్చింది. అల్లరులూ, ఇతరవిధాలైన కొట్లాటలూ, హింసాకాండా వచ్చాయంటే, భారతీయులు సలిపే ఉద్యమాన్ని ప్రభుత్వం ఎదురుకోవడంవల్లనే!

దేశభక్తి ఆవేశంతో యువకులంతా, ప్రతి జాతీ పవిత్రంగా ఎంచే నైతిక ధర్మశాసనాలలో అనేకం ధిక్కరించారు. తమ మాతృభూమికి నష్టం కలిగిస్తాయనుకున్న ఏ శాసనాలకో అసమ్మతి తెలిపే గుర్తుగా, ప్రాణాలొడ్డి బలిగొన్నారు. తమ చర్యలు భగవంతుడు ఆమోదిస్తాడని హృదయపూర్వకంగా నమ్మారు. అందుకు ప్రతిఫలం అనుభవించారు: ఉరికంబాలకు ప్రాణాలు ఆహుతి అయ్యేవరకు వ్రేలాడారు. ఈ హింసావాదంతో భారతప్రతిష్టకేమీ ప్రయోజనం కల్గలేదు. మహాత్ముడు జీవితమంతా బోధించిన అహింసకిది భయంకరమైన దెబ్బగా తయారయింది. ఏదో సాకుకోసం చూస్తున్న ప్రభుత్వం మరీ తీవ్ర ప్రతిక్రియలు ప్రారంభించింది. శుద్ధ దేశభక్తులైనా తప్పుదారినిపడిన ఏ కొందరు వ్యక్తులకోసమో భారత దేశమంతా బాధపడవలసివచ్చింది.

తాము నేర్చుకున్న చదువులో, ఇతర దేశాల పోరాటాలను గూర్చి యువకులు తెలుసుకోగలిగారు. ఆఖరు విప్లవం చెలరేగిన రష్యావిధానం వారి మనసుకు నచ్చింది. సోవియట్ ఉదాహరణం వారి హృదయాలను ఉద్రిక్తంచేసింది. జారిస్టు పాలనా రాక్షసతనెదిర్చి గెల్చిన రైతుఉద్యమం వారికి హుషారిచ్చింది. అదే వారు అనుసరిద్దామనుకున్నారు. గాంధీగారి సత్యాగ్రహంకన్నా, కమ్యూనిజం దగ్గఱతోవ వారికి నచ్చింది. తామింక దైన్యస్థితిలోఉండ నవసరంలేని

భారత స్వప్న చిత్రాలు తమ సాధారణ జడజీవితంలో నల్లమందులా పనిచేసినవి. అది నల్లమందే, ఊహాసౌధాలనూ అకాలమరణాలను సృష్టించింది. దాని ప్రభావం బెంగాలు హింసాకాండకు ప్రతిగా ప్రభుత్వ యంత్రం మరింత గట్టిగా బిగించినారు. శాంతిభద్రతారక్షణ వ్యాజం ఇతర జాతీయోద్యమ స్వరూపాలనుకూడా స్వేచ్ఛగా అణచి వేసేందుకు ప్రభుత్వాని కవకాశాలిచ్చింది. అరెస్టులు విపరీతంగా సాగినవి. జైళ్ళలో స్థలం పిక్కటిల్లేవరకూ రాజకీయ ఖైదీలను నింపి నారు. అందుతోనే సైనిక శాసనమూ, లాఠీచార్జీలూ, వీధులలో తుపాకులు పేల్చడం సరిహద్దురాష్ట్రంలో బాంబుల వేయడం జరిగి నది. ఇలా చక్రభ్రమణం సాగింది. ఎందరో అమాయకులు ఆ సుడి గాలిలో చేరిపోయి ఎన్నో బాధలను అనుభవించారు.

ఈ బాంబింగునుగూర్చి ఒకతూరి అప్పటి బ్రిటిష్ ప్రభుత్వ విదేశాంగ కార్యదర్శి సర్ జాన్ సైమన్ గారిని ప్రాచ్యంలోని ఒక వ్యక్తి జీవితంకన్నా, పశ్చిమంలోని ఒకని జీవితం అమూల్యమని ఏ మానవ-దైవ-శాసనంతో మీరూ మీ ప్రభుత్వమూ నమ్మకం గలుగుతున్నారు? అని అడిగాను. ఈసంగతి "ఆక్సుఫర్డు యూనియన్" జరిపిన అధ్యక్షపీఠంజరిపిన ఉపన్యాసపోటీలో ఈప్రశ్న వేశాను. ఆనాడు సర్ జాన్ సైమన్ ముఖ్యఅతిథి. ఉపన్యాసకుడూనూ తాను సభ్యుడైన తమ జాతీయ ప్రభుత్వంతరఫున ఆయన వాదిస్తున్నాడు. నేను సరే ప్రతిపక్షంలో ఉన్నాను. ఈఐక్యతాభావం వట్టి బూటకంలా కనిపించింది 1932 నవంబరు 17వ తేదీ ఈ పెద్దమనిషో లేక బాల్డ్విన్ మహా శయుడోగానీ, నానా జాతి సమితిలో "పౌరసముదాయాన్ని, విమాన దాడులనుండీ రక్షించడంకన్నా తగినరక్షణ ఏర్పాట్లు వెంటనే చేయడం

కన్నా, ఏ అంతర్జాతీయ నిరాయుధీకరణ విధానమూ అత్యంతావస రమూ కాదు " అని ప్రసంగించాడు. అయినప్పటికీ సర్ సైమన్‌తో పోయివచ్చిన లండను డెర్బీ ప్రభువు, ప్రభువుల సభలో మధ్య ప్రాచ్యము భారత దేశమువరకు సరిహద్దు ప్రాంతము మీాదనే ఆయా జనార్భాటాలవల్ల విమానాలతో బాంబులువేసే విధానం నిలపడం నా కెంతో కష్టమయింది." అని ప్రగల్భాలు పలికాడు.

"మీాదనే" అనే గుర్తు ఉంచుకోండి. "మీాదనే ఆ సరిహద్దు రాష్ట్రంలో నీవున్నాననుకో. అప్పుడు నీ వెలా బాధపడుతావో ఆలో చించుకో బహుశా మా దృక్పథం నీ కర్థం కావచ్చును.

ఆ నాటి వాద ప్రతివాదసభ సంగతికి వద్దాం. కొన్నాళ్ళనుంచి తయారుచేసిన ఉపన్యాస ప్రవాహాంచివర మానవ జీవితాన్ని గూర్చి ఈ జావకడి దయాపూర్ణపు ప్రశ్న వేశాను.

అది ప్రమాదకరమయిన మార్గమే. ఎందుకంటే ఇలాంటి జీవకారుణ్య దృష్టిని ఆక్సుఫర్డు యూనియన్ బహు తేలిగ్గా చూడ వచ్చును. ఊపిరి తిప్పుకునేందుకు కాస్త ఆగాను. ఆగాను సభ ఆవలి చివర నుంచి హర్షధ్వానాలు నిశ్శబ్దతను చీల్చుకొనివచ్చినవి. రాను రానూ మరింత హోరుగా నా వైపు హర్షధ్వానాలువస్తున్నవి. అం తటి ఉత్సాహాన్ని నేనెన్నడూ మరల అనుభవించి ఉండలేదు, అప్పటి ఆక్సుఫర్డు యూనియన్ సభ్యుల సర్ సైమన్‌కు వ్యతిరేకులు చాల మందిఉన్నారు. అందుకనో లేక నేను భారతీయుడనే ఆలా అవడం ఎరిగినవాడను!కావడంవల్లనో ఎలాగైనా సభ్యులునావైపున్నారు. అదే నాకు అతిసంతోషం కలిగించిన విషయం.

విదేశాంగ కార్యదర్శి చాలా తెలివిగానే సమాధానమిచ్చి నాడు. నే చెప్పిన మాటలపై అదో మాదిరి సానుభూతి కనబరచి "అయితే" లూ "కానీ" లూ దిక్కులేనన్ని వేసేసరికి నే చెప్పిన దానికీ ఆయన చెప్పే దానికీ ఏమీ సంబంధంలేకుండా పోయింది. ఆఖరున ఏమో పై ఇద్దరి సభ్యుల మాటలూ పరస్పర విరుద్ధం కావ నేమో నిర్ధారణకు తానే వచ్చి సమాధానం పెట్టుకున్నాడు. ఆ సమా ధానం తెలుసు. ఏలాగో దేవుడికే ఎరక!

అయినా ఆ కథ అప్పటితో ముగియలేదు. తానూ ఒకప్పుడీ యూనియనులో సభ్యుడుగా ఉండేవాడు గనుక ఎంతో అభిమానం ఉన్నది. చివరకు అధ్యక్షుడూ హాడిహెన్ వేతనంగల ఈతడూ బర్రెక్ హెూక్ ప్రభృతులు ఆ యూనియనులో సమకాలికులయిన సభ్యులు తనలో సంతోషించుకొన్నాడు. కొన్నాళ్ళు గడిచాయి. ఆయన జినీవా నుంచీ తిరిగివచ్చాడు. ప్రతి ఇంగ్లీషు పత్రికనూ విదేశాంగ విధా నం మొదటి పుటలో పడుతున్న రోజులవి. ఈయన నేడీ ఆస్టర్ విందులో అతిథి. అందరూ ఆయన వైపే చూస్తున్నారు. ఆయన ప్రసంగం ప్రారంభించాడు. జినీవాను గూర్చికాదు. ఆక్సుఫర్డు యూని యను వాద ప్రతివాదసభలో తన విజయాన్ని చెప్పాడు. ఓ భారతయువ కుని వాదం తానెలా ఖండించివేశాడో చెప్పాడు. ఈ ప్రముఖ సమావేశంలో నేను లేనని చెప్పనక్కరలేదు గదా. కానీ ఒకాయన నాకు జరిగినదంతా చెప్పాడు. నేడీ ఆస్టరంతటి మనిషి విందులో నా పేరు వచ్చిందని ఆయన చెప్పాడు. పెద్ద విజయమే అనుకున్నాను. ఇదే "స్టార్ ఆఫ్ ఇండియా" భారత నక్షత్ర పతకం కన్నా ఏమీ తక్కువయింది కాదు. కేవలం వినికిడిమీద ఆధారపడిన ఈ ప్రస్తావన

ఇక్కడ తెచ్చినందుకు సర్ జాన్‌గారికీ ఆస్టర్ ప్రభ్వికీ క్షమాపణ చెప్పుకొంటున్నాను.

ఇంగ్లండు "జాతీయ ప్రభుత్వం" తరఫున వాదించే ఈ న్యాయవాది, నా వాదంలోని ముఖ్యాంశా లన్నింటినీ సామీ దేతిప్పి ఆఖరుకు నేనే తప్పుచేసినట్టు భావింపజేయగలిగిన సంగతిని తలుచుకుంటే, ఇక వైస్రాయీ గవర్నరూ నియమించిన భారతీయసరదా రాజకీయజ్ఞులను ఏ సభలోనైనా, ఇలాంటి అతి చతుర రాజకీయనాయక ప్రాజ్ఞమైన ఇంగ్లీషు ప్రభుత్వం తోల్కిందులు చేయలేదాఏమిటి అనిపించింది. ప్రజాప్రతినిధులను ప్రభుత్వం నియమించడం విచిత్రమైన ఆభాసం కాదూ ?

ఒక్కోసారి, మన స్థితే మనకు తెలియదు. బ్రిటిష్ ప్రభుత్వం ఒక విధానం ప్రకటించి మనలో ఆశాంకురం లేపుతుంది. కాని ఆ వాగ్దానాన్ని అమలు జరపవలసిన సమయ మొచ్చేటప్పటికి, ఆ ప్రకటనకు ఏ అర్థంలో వాళ్లు ఒప్పుడు చెప్పారో, తమలో తాము సిద్ధాంత రాద్ధాంతాలమీద నిర్వచిస్తారు. అందులో మనం ఎక్కడ మొదలుపెట్టామో అక్కడే ఉండిపోతాము.

అలాగే ఈ అనేక సంవత్సరాల పోరాటం ప్రారంభమైంది. ప్రజా సముదాయశక్తి విధ్వంసమవుతున్నది. శాశ్వత సంఘర్షణ! భారత రాజకీయాలన్నీ ఆ సంఘర్షణచరిత్రే. ఆ పోరాటం ఏ రకమైనదైనాకానీ—బహిరంగంగా బ్రిటిష్‌వాలనపై తిరుగుబాటు కావచ్చు బెంగాలు వ్యక్తిహింసావాదం కావచ్చు, గుండ్రబల్ల సమావేశాలు కావచ్చు, శ్వేతపత్రాలు కావచ్చు, రాజ్యాంగ సంస్కరణలుకావచ్చు.

వీని చరిత్రే భారత రాజకీయ వాతావరణం. నేటి భారత రాజకీయా లన్నీ, ఇండియాలో ఇంగ్లీషువా రుండడంవల్ల వచ్చినవే! మా రాజకీయాలు రెన్లాండును హిట్లరు సేనలు ఆక్రమించుకోడంలాంటీ, ముస్సోలీనీ విమానాలు అబ్సీనియాపై ముసరడంలాంటీ ప్రపంచ వ్యవహారాలను మార్చేటంత ప్రముఖస్థానంలో మేము లేము. మావి వానితో పోలిస్తే ఎంతో ప్రారంభదశలో ఉన్నవి.

మా దేశ రాజకీయ సమీక్ష చేసేటప్పుడు, బ్రిటిష్ వారు భారతదేశానికి కేవలం వ్యాపారంకోసం వచ్చారనేది జ్ఞాపకం చేసుకోకుండా ఉండలేను. తర్వాత వారి స్వంతవ్యాపార రక్షణకు పూనుకున్నారు. ఆ మర్నాడు మమ్మల్ని మానుండే కాపాడడానికి పూనుకున్నారు. నేడు మా పాలకులు ఎంతబ్రిటిషో మేము అంతే? వారి గుంపులోకి మమ్మల్ని చేర్చుకున్నారు. మహాసామ్రాజ్యంలోని నాటుపౌరులం!

నేను బ్రిటిష్ పౌరునిగా పుట్టాను. నా పాసుపోర్టు పుట్టుకతో బ్రిటిషుపౌరునిగా నన్ను నా జాతీయతని నిర్ణయించింది. దాన్ని రాజప్రతినిధియైన గవర్నర్ జనరల్ పేర ఇచ్చారు. ఏ ఆటంకం లేకుండా తిరిగేందుకూ, అవసరమైన సహాయం రక్షణా పొందేందుకూ దాన్నిచ్చారు. ఎంతవిచిత్రం అంటే! అందులో ఇలాఉంది. "బొంబాయిలో దిగడానికి అనుమతించాము" అని! ఎంతవిచిత్ర వక్రోక్తి ఇది!– నా జన్మభూమిలో దిగడానికి నా కనుమతి కావాలట! ఇలాంటి చిన్నచిన్న దయలకే భగవంతునికి మా వందనాలు అర్పిస్తున్నాము.

జన్మతః "బ్రిటిషు ప్రజలు" మట! మా ప్యాసుపోర్టులలో లాగే మామీదా ఆ ముద్ర పడిఉంది. కాని. మా విషయంలో మాత్రమే "ప్రజలు" అన్నమాటకో ప్రత్యేకార్థం — [illegible]వ హోదా ఉన్నట్టుగా ఉంది. అదే "మా విచారం"

—★—

౮

# "భాగ్య విధాతలు"

పాతపద్ధతిపోతుంది కొత్తపద్ధతివస్తుంది. భారతజాతీయోద్యమం వివిధ విధాలుగా సమగ్రతనందుతూ ఉంటుంది. మా కాలంలో ఇద్దరుమనుష్యులు– సమకాలీనులు, ఇద్దరూ స్వతంత్రవీరులే– అందరి కన్నా ఉన్నతస్థానంలో భారత జాతీయోద్యమ నాయకులై నిలచి ఉన్నారు. చరిత్రకారులు వారిని సమకాలీనులుగా లెక్కించవచ్చును. ఐనా వారిద్దరిమధ్యకాలం కొంచెమేఅయినా గాంధిజీ నెహ్రూలమధ్య వంతెనకట్టలేని పెద్ద అఘాతమున్నది. నెహ్రూ నవయుగానికి చిహ్నం. దానికి ముందేమీ లేదు. ఆ యుగం తలిదండ్రులు లేనిబిడ్డ.

ప్రపంచంలో ఎన్నితూరులో మార్పులువచ్చినవి. విక్టోరియా ఇంగ్లాండు కొత్త జార్జియుగంలోనికిమారింది. లూయీరాజుగారిఫ్రెంచి ప్రజల ఫ్రాన్సయినది. జారులరష్యా సోవియట్ ప్రజారాజ్యమయింది కైజర్ జర్మనీ అడాల్ఫ హిట్లర్ గారి "డూచ్‌లాండ్ ఉబర్ ఎల్లెస్" అయినది.

మార్పులు, పరిణతులుగా విప్లవాలుగా వస్తూఉంటాయి కాని అన్నిటా ఒకఅంశం స్పష్టంగా కనబడుతుంది. ఈ ప్రపంచంమంచికో చెడ్డకో మారిపోయింది. ఈలాగే ఇండియాలో జరుగవలసివస్తే అధికారవర్గపాలన స్వపరిపాలనగానూ, సామ్రాజ్యతత్వం స్వరాజ్యంగానూ, నిరంకుశత్వం ప్రజారాజ్యంగానూ మారవలసిఉన్నది. అది కేవలం ప్రభుత్వవిధానంలో మార్పేఅయివుండేది. కాని భారతభూమిలోని గాంధీనుండి నెహ్రూకు మార్పు భారత భావంపై వారిద్దరి ప్రాభవమూ ప్రతిఫలించిన దృక్పథంలోనిమార్పు. ప్రభుత్వవిధానం మాత్రం యథారీతిగా నేఉంది.

ఆక్స్‌ఫర్డులోని గాంధీచిత్రం నా మనస్సులో ఇంకా స్పష్టంగా ఉంది. ఆ ఆందోళిత జనసముదాయమూ, ఆ ఆసక్త నిరీక్షణా! ఆయన వచ్చాడేమోనని ఆవైపే చూస్తూన్నాము. కాల మెంతో భారంగా కనుపించింది. ఉత్సుకులమై ఉన్నాము. ఏదో ఉన్నతభావంతో సంచలించిపోతున్నాము. సమయమయింది. తెల్లటి ఖద్దరు కట్టుకున్న ఈ చిన్న మూర్తి వాకిట కనుపించింది. ఈయన గేస్తుఅయిన మాష్టర్ ఆఫ్ బాలియెల్ ప్రక్కనఉన్నాడు. ఒక్కసారి సభంతా గౌరవసూచకంగా లేచింది. అంత ఔదాసీన్యమూ, అవిచక్షణా, వయోన్మాదమూకల యువజనం అలా చేయడం నిజంగా నమ్మలేనివిషయమే. అయినా అలాగే జరిగింది. దాన్ని ఇప్పుడు వ్రాస్తూ ఉండగా అదే భావావేశం అదే భయపూర్ణమైన భక్తి నాలో పొంగిపొరలుతూంది.

గాంధీ అంటే ఆతడే. ఆయనే ఋషి. వేదాంతి, సన్యాసి, అన్నీ కరిగిపోసిన విగ్రహం. ఆ మనిషే భారతదేశ ప్రజలను నిద్రలేపి సముద్రతీరానికి ఉప్పు చేయడానికి నడిపించినవాడు. ఆయన పలుకుబడినే ప్రభుత్వోద్యోగము భయభ్రాంతితో చూస్తుంటారు. ఆయన జీవితం ఒకే ఒక ప్రధాన సిద్ధాంతం "సత్యాగ్రహం" మీద ఆధారపడింది; "సెర్మన్ ఆన్ ది మౌంట్" (గిరిమీద బోధ) ను క్రీస్తు బోధించడానికి తిరిగి వచ్చినాడా అనిపించుతాడు. అహింసావాదాన్ని ప్రతి జీవితస్పందనంలోనూ బోధిస్తూంటాడు. ఇతరులహృదయపరివర్తనానికి ఆయన బోధించే విధానమే ఉపకరణము. ఆయన ప్రజలదగ్గరికిపోయి సామ్రాజ్యతత్త్వం చెడ్డదనికానీ అధికారవర్గాన్ని మార్చ

వేయాలనికానీ చెప్పలేదు. అదంతా వారి కర్ధమయివుండదు. ఆయన చేసిందేమంటే తన అభిప్రాయంతానే నిర్ణయించుకొని ప్రజలను తన వాదానికిశక్తిగా ఉపపయోగించుకున్నాడు. ఈ వాదంఒక్కటే ప్రభుత్వమెప్పుడైనా వినేది. ఆయన సలిపినకార్యక్రమం ఉన్నతాధికారులును చీకాకుపరచలేదు. ఆయన ఏంచేస్తాడో అనే వారిఆందోళన. దినదినమూ కుల, మత, తంతువులన్నీ పెనవేసుకొని ఏకైక భారత జాతీయతగా పరిణమించడం విస్పష్టంకావచ్చింది. అది విశాలమై దృఢమై కన్యాకుమారినుండి హిమాలయ కాంచనగంగ వరకూ ప్రాచ్య దిగంతంనుంచి పశ్చిమాశావలయం వరకూ వ్యాప్తమైంది. ఆ మహత్తరమైన త్రాటిపై ప్రతిఅంగుళంమీదా గాంధీపేరు వ్రాసి ఉన్నది. ఆయన తన ఆ శ్రమంలో కాళ్ళు పద్మాసనం వేసుకొని కూర్చుండి ఎప్పుడూ వడుకుటుంటూ ఎప్పుడూ భారతభవిష్యత్తునకై ఆలోచన సలుపుతూ ఉంటాడు.

వీటన్నిటిలోనుండీ మహాత్మాగాంధీ భారత దేశం ఉద్భవించింది. అదే అసహాకారోద్యమ భారతం. ఆ ఉద్యమం భారతప్రజావిముక్తికై చేసిన ప్రథమ మహాసంగ్రామం. ఆ 1921 కొంచకొంచెం స్పష్టాస్పష్టంగా నాకుజ్ఞాపకముంది. భారతంలోని ప్రతిప్రాంతంలోనూ పోరాటం బయలుదేరింది... ప్రభుత్వం భారతసమస్యా పరిష్కారానికై తన్నుకుంటూన్నారు. ఆఖరుకు ఎన్నో తంతిఆలోచనలు అటూఇటూ నడిచినతర్వాత సైన్యాన్ని పిలవడానికి నిశ్చయించుకున్నారు. ఈ పద్ధతినే ఇనపముష్టి పద్ధతంటూరు. ఏ నిమిషంలోనయినా ఆంధ్రసైన్యాధికార పంక్తిలోనుండీ ఏ "జనరల్ డయర్" నో ప్రయోగించి భారత ప్రజానైతిక బలాన్ని శాశ్వతంగాంఅణిచివేస్తారా అనిపించింది. కాని

అమృతసర్ సంఘటన తర్వాత దేశంచాలామారింది, నేలపై పాకుతూ నడవడంవంటి అవమానమే ఇంకోటి సంభవిస్తే దేశంలో నిప్పంటుకొని మహాగ్ని, ఎవరూ ఆర్పలేనిదావానలం చెలరేగిపోయేది. ఖిలాఫత్ ఉద్యమబలంతో గాంధీనిశ్చలంగా ఉన్నాడు. తన చేతనున్న వన్నీ తురుపుముక్కలే. కానీ తానిచ్చిన మాటప్రకారం అన్నిటినీ ఒకేతూరి ఆడలేదు. పెగా 22 ఫిబ్రవరిలో ఒక గ్రామప్రజలు (చౌరీ చౌరా) పోలీసుసేవనుకు అగ్గిపెట్టి అందులో కొందరు పోలీసు వారిని కాల్చినారని విన ానే శత్యాగ్రహాన్ని ఆపివేశాడు. అందరూ దిగ్భ్రాంతులయినారు. అదెలాంటిదంటే ప్రతిపక్షులికా తమచేతిలోని పేకముక్కల మీద పందెం పెంచుతుండగానే మనచేతిలోని నమానం లేకుండావచ్చిన చక్కిఆటను చేతులారా క్రిందపార వేయడంవంటిది. గాంధీ ఆలాచేస్తానన్నాడు, చేశాడు.

ఇప్పుడా నిర్ణయాన్ని సింహావలోకనంచేసే చాలామందికి ఆయన ఆలాగే సాగించివుంటే బ్రిటిషు ప్రభుత్వానికి సంధిషరతులు ఒప్పించివుండవచ్చునని నమ్మకం! భారతచరిత్ర పుటలే మరొక విధంగా వ్రాసివుండేవారు. కాని, తన నిర్ణయాన్ని గురించి గాంధీ విచారపడలేదు. ఆయనను ప్రపంచ మహాపురుషునిగా లెనిన్, క్రీస్తులతో సమానంగాచేసినది ఆలాంటి నైతికబలమే కాబోలు!

ఆయనలో ఏదో మనకు తెలియరానిది ఉంది. ఒకోతూరి ఆయన అనుచరులకే అర్థంకాదు. ఆయన తన స్వంతమైన ఒకవిధమైన భాషలో మాట్లాడుతాడు. ఆయన చర్యలు మహాచ్ఛక్తి సంబంధితమైనవి అని అనుకుంటేగానీ లేకపోతే అర్థంకావు. "ఫ్రాంకు బుఖ్మాన్" గారి శిష్యులు "పైనుంచి దారి తెలపడం" అని దీన్ని పిలుస్తారు.

"బుఖ్మాన్" విధానాన్ని పాశ్చాత్య తర్కం పరిహసించింది గాని, గాంధీజీవిధానం ప్రాచ్యమైన అధ్యాత్మికత్వానికి సరిగ్గా సరిపోయింది. ఇది అర్పించేధూపం కళ్ళుమూసుకొని సౌరభాలు అనుభవించాలి లేదా కిటికీలు తెరిచి నిడుపిరి తిత్తులలోచేరిన దీన్ని చెడుగాలిగాబయటికి పంపన్నా పంపాలి. గాలికోసం ఇల్లుకట్టే పద్ధతులతో దీనికేదో సంబంధముంది. లేదా, బహుశా ఈ ప్రత్యేక పరిమళం, లండన్ మంచుపొగలో చిమ్నీలనుండీవచ్చే నల్లటి మసిపొగతో కలవలేదేమో ? ఇది ప్రజలరుచికి నుగాలనేకావచ్చు. కాని ఒకొకరికి ఒకొకరకంగా ఇది జీవితాన్ని మార్పు చేయగలదు.

అనేకం పేరుపొందిన వచనలలో చదవడానికెంతో బాగున్న 'దిగంబరసన్యాసి' (నేకెడ్ ఫకీర్) వ్రాశిన రాబర్టుబెర్నీస్ ఒకతూరి భారత సమస్య వివిధముఖాలలో వేర్గాంచినవారితో కాంగ్రెస్ రాయబారాన్ని తీసుకొని గాంధీ తానుమాత్రం వట్టి లండనుకువచ్చిఉంటే, గుండ్రబల్ల సమావేశంలో నాయకుడుగా తానుపొందగలిగిన దానికన్న ఎక్కువవిజయం పొందిఉండేవాడని "నాతో" అన్నాడు. ఆయన తనకు క్షమించినపనికి పూనుకున్నాడుగనకనే తమవాదన అధ్యాయ ,పద్యం ఉటంకించగల సర్వప్రజయకర్లు, గాంధీజీని బోల్తా కొట్టించగలిగారు. "అనిన్నీ బెర్నీ అన్నాడు. బెర్నీవిమర్శలో సత్యం లేకపోలేదు. కాని భారతదేశమేధావిగణం మిల్లాఆలోచించదు. ఆసభలో గాంధీకన్న కాంగ్రెసు ఇంకొక ప్రతినిధిని ఊహించదు. ఇంకొకతూరి కాంగ్రెసు ప్రాతినిధ్యం పంపించవలసిఉంటే ఒక్క ఏకైక ప్రతినిధి గాంధీజీనే పంపుతారని నా నమ్మకం.

కానీ "ఎందుకు?" అనడుగుతారా? ఔను, ఎందుకు? సూర్యుడెందుకు వెలగాలి? చంద్రుడెందుకు? ఎందుకు వేలకొలది విషయాలు జరుగుతున్నాయి? గాంధీఎందుకు? ఇవిఎవ్వరూ చెప్పలేరు.

తొలితూరి గాంధి నిరశనవ్రతం పూనినప్పుడు, రాజకీయాల్లో ఈ నూతనపద్ధతి మాలో చాలామందికి ఏమిటో! అనిపించింది. ఈ ప్రపంచంలో ఈ "నేను చెయ్యను" విధానం పనికిరాలేదెప్పుడూ. అది న్యాయమూ కాదు. కాని ఆయన నిరశనం రోజులుగడచినవి. తానుకోరినది ఆయన విజయంపొందగలిగాడు. భారత దేశంఅమ్మయ్య అని నిట్టూర్పువిడిచింది. ఇది భౌతికం కాదు. ఇందులో భయంకరత ఏదో ఉంది. పూర్తిగా సంశయాత్మలైన మావంటివారుకూడా ఒక్క క్షణం దేవుడు ఈయన పక్షంలో ఉన్నాడా అనుకున్నాం. తర్కయించుకున్నాం, ఆలోచించాం, దైవం ప్రపంచ రాజకీయాల్లో పాల్గొంటాడని నమ్మడం కష్టమై ఆ మాట వదిలివేసుకున్నాం. కానీ అవి కేవలం రాజకీయాలా లేక సర్వమానవ వ్యాప్త విషయాలా? ఆత్మస్వాతంత్ర్యమా? ఆత్మగౌరవమా? ఆలోచిస్తే ఈ ప్రపంచానికో నూతన ప్రవక్త తెచ్చిన సందేశం కావాలి. మా దేశీయులు ఆయనను దర్శించి పూజించుకొనే సమయా లెన్నింటిలోనో ఆయన కళ్ళల్లోకి చూచేవాడిని. అవో లక్షల లక్షల ఏండ్ల భవిష్యత్తులోనికి చూస్తుంటాయి: శాశ్వత దూరాంతాల్లోనికి చొచ్చుకొనిపోతుంటాయి; ఏదో యాదాలాభంగా ఇప్పుడు మనలను చూస్తూఉన్న కళ్ళు!

ఓ నాస్తికుడు దేవాలయంలోకి పోవడం చూచావు. ఆ పెదవి విరుపూ, నమ్మకం లేకపోవడమూ, సంపూర్ణ విశ్వాసరాహిత్యమూ చూస్తావు. తోడివారు క్రైస్తవాలయంలో భగవత్పీఠంముందు మోకరిల్లడంచూచి ఆ మనిషే నవ్వడమూ చూస్తావు. క్రమంగా ఆ నవ్వు నశించి చిరుమందహాసంగా మారుతుంది ఆఖరుకు ఆ మందహాసమూ మాయమౌతుంది. తర్వాత జరిగేదే అద్భుతము. తానూ కారణం తెలియకనే మిగతవారితోపాటూ ఆతడూ మోకరిల్లుతాడు. అతను బయటికి వెడుతుండగా టోపీ ఇంకా చేతులోనే ఉంటుంది. ఈ క్షణికకాలంలో ఏమి జరిగింది, తనలోని అపనమ్మకం మాయమైపోవడానికి అని అనుకుంటాడు. అతడికేం తెలుసును. అనుభవించినవానికే అది ఎలాఉంటుందో తెలుస్తుంది. అలాగే గాంధీముందు కూర్చున్న నాకూ జరిగింది — దూరంగా ఉన్నప్పుడు ఏవేవో విమర్శించడానికి నాకు చాలా సంగతాలు దొరికినా ఇది రాస్తూ ఆయన ఎవరు? అని ఆలోచిస్తుంటాను. లండన్ తూర్పు వీధుల్లో ఆయనతో ఆడుకొన్న పిల్లలు మాకన్న బాగా ఆయన్ను అర్థంచేసుకొన్నారేమో!

నేడు దిశాంతాలలోనికి పరికిస్తే మనకు మనో[illegible] మూర్తి ఆ ధూసరిత వర్ణాకాశచ్ఛాయలో ప్రత్యక్షమవుతుంది. మృదులత్వమూ జాగృతీ, పురుషతాగలమూర్తి. నిర్భయంగా, నిర్విచారంగా, నిశ్చలంగా ప్రతిబంధ మధ్యను సంచరిస్తున్నాడు. ఆయన పేరుజవహర్‌లాలు నెహ్రూ! ధనికుడైన ఒక న్యాయవాది కొమరుడూ, తనమటుకు తాను హారో కేంబ్రిడ్జిలలో చదివినవాడూ అయిన ఈతడు ప్రజాసామాన్యంలోనుంచి వచ్చినాడనలేము. అది కాదు సరికదా ధనం

కర్చుపెట్టితే వచ్చే అత్యుత్తమ పరిసరాల్లో జన్మించాడు, పెరిగినాడు. ఆయన భారతదేశ సేవలోనికి దిగడం అవసరమైకాదు. కోరుకొని చేసినదే! జీవిత మూలమంతటా వ్యాపించిన అతని భావాలు ట్రినిటీ కాలేజీలో చదువుతూ తన గదిలో కూర్చుండీ తన తండ్రిగారి మహాప్రసాదంలో ఉండీ ఆలోచించుకొని నిశ్చయించుకొన్నవే! ఆయన జీవితదృక్పథం ముఖ్యంగా పాశ్చాత్యం. ఆతనిపాశ్చ్యంభావో ద్వేగస్థితికి పునాది. ఆయన మేధావి, తాత్త్వికుడు, లెనిన్ మార్క్సు అనుచరుడు, ఆధునికుడు, నిరాటంక దృఢదీక్షానిరంతుడు. ఆయన రక్తంలో అసంతృప్తి పసుపులెత్తుతూ ఉంటుంది.

ప్రజాదృష్టిలో ఈయన పైనుంచి వచ్చినవాడు. వారిని రణ రంగంలోనికి ఎప్పుడూ మొనకు శిరస్సై నడుపుతూ, తన అను యాయులను ఎప్పుడూ ముందుగాపోక, తనకాలానికి మాత్రం ముందు వాడై, సాగిపోతూ, సాగిపోతూ తన గుండెమోత కే శుత్రికలిపి కదంతొక్కుతూ సాగిపోతూ ఉంటాడు. తన ఆదర్శమైన సాంఘిక ప్రభుత్వవిధానానికి వ్యతిరిక్తమైన' రాజ్యవిధానం ఒప్పుకొన నిరాక రిస్తాడు. తన చేతుల్లోనే రాజ్యాధికారం ఉంటే "క్రిమ్లిన్" (రష్యా ప్రభుత్వ కేంద్రస్థానం) "విల్హెలమ్‌స్ట్రాస్" (హిట్లర్ ప్రభుత్వ కేంద్ర స్థానం) విధానాలన్నీ అవలంభించగలవాడు. నియంతలమన్న ఆత్మ విశ్వాసంకలవాడు. అతను హిట్లరు ముసోలినీల దరిదాపులకు తీసుకు పోయే చినచిన్న పనులు చేస్తూ ఉంటాడు. అందుతో తననియంతృ వద్ధతితోనే నమస్కారగౌరవం అందుకుంటాడు- వారి దుస్తుల చొక్కాలనుమాత్రం తాను ఉపయోగించటంలేదు. అతడు మహాగ్ని రేఖ! తనపరిచయంలోకి వచ్చేవారిలో అశాంతి వాతావరణం ఉద్భ

వింపచేస్తాడు. ఆయన శాంతిసమయంలో పనిలేనితనంలో ఉక్కిరిబిక్కిరయ్యే మనిషి నెపోలియన్‌లా ఎప్పుడూ అఖండసేనలను నడుపుతూపోవ వాంఛిస్తాడు. యువ లకతడు మానసికోత్సాహజ్వాల! అది పిచ్చెత్తిస్తుంతి. అది "గిలియడ్" శాంతాంజనమైన గాంధీ వాదానికి పరిపూర్ణంగా విభిన్నం.

తన భావాలతోనే తానో ఆవాసం నిర్మించుకుంటాడు. నెహ్రూ! రేపేమొస్తుందా అని ఆశ్చర్యం పడుతూఉంటాడు. తనలో తాను జైలు విడిపించుకోవాలన్నట్టు పోరాడుకుంటూ తన స్వేచ్ఛకు అటకంగా ఉండే శృంఖలాలను విచ్ఛిన్నం చేసేందుకై పోరాడుతూ ఉంటాడు. రణరంగంలో యుద్ధంచేస్తూ చనిపోయేజాతి తడు. వేరే మరణమాయనకు ఆనందం ఇవ్వదు. అదీ అతడు ప్రత్యేకత. హీన్ ఒకమారి అన్నమాటనే నెహ్రూ మానవ విమోచన మహాసంగ్రామంలో నేను సైనికుణ్ణిగనక నా సమాధిపై ఒక ఖడ్గముంచండి" అని అంటాడు. అతడు అనే ప్రతిదానిలోనూ చేసే ప్రతి పనిలోనూ ఏదో ప్రాభవముంది. "తైమూర్" "మార్లో" కవి మహాకావ్యంగా చెప్పినట్లు తనికథ చెప్పవలసి ఉంది.

నేను లండనులోఉండగా ఒకదినం నెహ్రూ యూరోపుపోతూ అక్కడికివస్తాడని విన్నాను. ఆయనరాకకై నిరీక్షించాను. వెస్టెండు హోటలులో ఆయన దిగినాడు. టెలిఫోనులో అతనినంబరుకలిపాను. అతడున్నాడేమో తెలుసుకొని ఏమో పరిముఖుడయినట్లుగా నాపేరు చెప్పాను. అతడు ఫోనునందుకున్నాడు. ముఖ్యమయిన విషయమేమీ చర్చించడానికి కాదనీ అతడు కొంతసేపు కాలవ్యవధిఇస్తే వచ్చి దర్శించుకుంటాననీ స్పష్టంగా చెప్పాను. ఆస్పష్టతతో అతనియందు

చూపించవలసిన గౌరవం చూపించేటట్టు ఆరీతిగా ఆయన సందర్శనం కోరడం నెహ్రూకు నచ్చింది. సమయం ఆయన సూచించారు, నేను సరిగా వేళకు వచ్చాను. వసారాలో తచ్చాడుతున్నాను, లోపల ఎవరో వారితో మాట్లాడుతున్నారు. ఏరోజైనా ఆ సమయం మా ఇద్దరికీ చక్కని సంభాషణ జరగడానికి వీలయినది కాదు ఎందుకంటే అప్పుడే పొద్దున్నే తొమ్మిదిగంట లయింది నేనా ఇష్టంలేకపోయినా కాస్త శుభ్రంగా కనబడడానికి చలినీళ్ళ ధారలో తల పెట్టి స్నానం చేసి వచ్చాను. కాని, ఆయన నాకంటే హుషారుగా ఉన్నారు. ఆయన ఉదయోపహార బల్లవైపు చూస్తే ఆ రోజల్లా దిట్టంగా పని చేయడానికి సిద్ధపడినట్టే కనబడింది.

కొంచెం గాఢమైన గోధుమరంగుగల ముద్దుఉన్ని బట్టలు ధరించి ఉన్నారు. అవి చాలా అందంగా మాత్రం కుట్టిఉన్నాయి. బహుశా అవి తప్పక భరత దేశం ఖద్దరుబట్టలయి ఉండాలి. కాని అంతపొట్టిగా ఉంటాడని మాత్రం నేననుకోలేదు. పల్చని చిన్నటిమనిషి. నేను ఊహించుకొన్న ఆజానుబాహుడు కానేకాదు. ఎత్తైన వేదికలమీద ఉండగా తీసిన ఛాయాపటాలవడంవల్ల కాబోలు అతడు పొడగురి అనీ, అందరికన్నా ఎత్తైనవాడనీ భావం కలిగించాయి.

వారినిగూర్చి నన్నో వ్యాసం రాయనివ్వండని అనుమతికోరాను, కాని అది వారికి బొత్తిగా ఇష్టంలేకపోయింది. అందుచేత సంభాషణ వారి మీదనుండి నామీదకు తిప్పుకున్నాను. ఈ సంభాషణ ఆయన మామూలుగా ఎరిగిఉన్న రకం వంటిదికాదు. భారతీయ సమస్యలకు విడుపువది అని అడగలేదు, అస్పృశ్యతను గూర్చి వారిభావం ఏమిటి

అని అడగలేదు. ఇవి అడిగితే నేననుకున్నదానికంటె ముందుగానే నన్ను నెట్టివేస్తారని నాకు తెలుసును. ఈ వంకఅంతా అసలు మనిషి నిజతత్వం ఏమిటో గ్రహించాలని నా ఎత్తు.

సరసుడూ, బాగా చదువుకున్నవాడూ, భారతవిద్యావంతులకు సాంకేతికస్వరూపుడు అతడు. ప్రతి జీవితవైఖరిమీదా ఆయన కొన్ని దృఢాభిప్రాయాలున్నాయి. వానిని సాధికారంగా ప్రకటిస్తాడు. ఐదడుగుల చిల్లరేఉన్నా ఆత్మప్రత్యయం కావలసినంతఉంది. తన్నుతాను ఒప్పించుకోవడమే కాదు ఇతరులనుకూడా ఒప్పించగలడు. సూక్ష్మబుద్ధీ, నిర్భయతా, హేతువాదమూకల మనిషి. ఆయన అంశాలూ, సంఖ్యలూమీద ఆధారపడి చేయితిరిగిన వకీలులాగా వాదించాడు. మర్యాదా, మట్టూకలవాడు. ఆయనమాటల్లో తీక్ష్ణతవుంది. ఒకొక తూరి మహామేధావిగా కనపడతాడు. కాని ఆయనకు ఒక కీష్టనె జ గుణంఉంది. తనకన్నా మేధాసంపత్తి తక్కువగలవారిపై తన భావాలను బలవంతంగారుద్ది వారిని సమాధానం చెప్పనీకుండా, నిరోధించకుండా వుండేట్టు చేయాలనుకున్నాడా అనిపిస్తుంది. ఆ విగ్రహమే పరిపూర్ణమయిన నెహ్రూ. కాని కాస్త సంశయాన్ని వెలిపుచ్చాను. ఒక ప్రశ్న వేశామాఅంటే, అనవసరంగా పైనబడుతాడు. ఇది అప్పటికి నాకుకలిగిన అభిప్రాయం ఇంకోసారి ఇండియాలో చూచినప్పుడు ఇదే సిద్ధారణమయినది.

మద్రాసులో నెహ్రూతో ఇష్టాగోష్ఠిలో నేనుపాల్గొనవలసివచ్చింది. ఆయనతో మంచి సమాధానాలు రాబట్టగలిగే ప్రశ్నలు వేయమని చెప్పారు. కాని, అవకాశం దొరకలేదు. ఆ నలభై ఐదు నిమిషాలూ, ఓ భారత మితవాది ఆక్రమించివేశాడు. అనాదిగా భారతదేశంలో

అడుగుతున్న ప్రశ్నలే అడుగుతూ వచ్చాడు. వాని సమాధానాలు కూడా అనాదిగా ఒకటిగానే ఉన్నాయి. నెహ్రూ సమాధానమిచ్చాడు. ప్రతిసారీ గెల్చాడు. ఆ లక్ష్యంమీద గురి పారడం చూచాడు. సులభంగా ఉదయ కార్యక్రమంతో ఆనందిస్తున్నాడా అనిపించింది. ఆ మితవాదినే పట్టుకు కూచున్నాడు. ప్రతి సమాధానం తర్వాతా అందరినీ కలయజూచేవాడు. అప్పటికాజనం ఆ వాద మంతా మరచిపోయి ఔనన్నట్లు తల ఊపేవారు. పాపమా మితవాదికి మహా చికాకు వేసేది. మనుష్యబలమంతా ఎదిరిపక్కే ఉన్నా, న్యాయమయినా నా పక్క వుందిగదా అని ఆ మితవాది విశ్వాసం.

వివిధ ముఖాలూ ఆ ఒక్క వ్యక్తిపై కేంద్రీకరించడం చూడ్డానికెంతో ముచ్చటగావుంది. నేనొక్కణ్ణే, మరొకరిద్దరూ తప్పితే అంతా అర్ధదిగంబరులే. దక్షిణ భారతదేశంలో దానిని జాతీయవేషంగా భావిస్తారు. భారతదేశంలో భారత వస్త్రాలు ధరించడంలో గొప్పదనమేమీలేదు. అదలాగేఉండాలి. భరతదేశంలోనే నేను చాలకాలంనుంచీ ఉండి మా జాతీయదుస్తులు సంపాదించుకో గలిగిఉంటే నేను అలాగేచేసేవాణ్ణి. కాని. ఇందులో చాలామంది ఆ సమయానికి వానిని ధరించుకున్నవారే! భారతీయ స్వభావంలోని చంచలత నా కందులో కనిపించింది. నెహ్రూ దర్శనానికి ఏదుస్తుల్లో రావాలనేదేముంది? తాము ఆయనకోసం దుస్తులు మార్చుకుంటే ఆయనకు చేసిందేమిటి? తాము ఏ ఎండకాగొడుగు పట్టేవారనీ, డబ్బిస్తే ఏవాలనకిందయినా పనిచేయడానికి సిద్ధమనే అర్థమా? భవిష్యద్భారతంపై నాకు నిరాశకలిగిందప్పుడు.

నెహ్రూ కూడ మా గాంధీకాడు. మహాత్ముని అనంతరం ఆయనస్థాన మాక్రమించేవా రెవరూలేరు. ఈ తలంపుతో నాకువిచారం కలిగింది. ఉన్నవారిలో నెహ్రూ ఉత్తముడు. వినయస్వరూపుడూ, అతిశయంలేనివాడూ. తన పరిశుద్ధతతో ప్రజాహృదయాలను వారే రకంవారైనా, వారేమతంవారైనాసరే ఆకర్షించగలిగిన మహాత్ముని స్థానాన్ని నియంతృత్వ కోరణిగల ఏ రాజకీయ వేత్తా ఆక్రమించలేడు.

గాంధీతర్వాత ఏమిగతిఅని నేనెప్పుడూ అనుకుంటూఉంటాను. తమ జీవితభారాన్ని సునాయాసంచేసే నూతన సందేశం తెచ్చిన ప్రవక్తగా జనం భావించేటి గాంధీ పోతే వారి కేంగతి? అసహకారోద్యమాన్ని ఆయన ఆపినప్పటిలాగే ఆయనమాటను వారు గౌరవిస్తారు. ఇంకెవరిమాటయినా వింటారా? అంత విధేయతగా నెహ్రూ ననుసరిస్తారా?

అనుసరించరనే అనుకుంటాను. ఆర్థిక స్వాతంత్ర్యం, విప్లవం, ఉన్నత జీవనప్రమాణం అనే భాషలో నెహ్రూ మాట్లాడుతాడు. ఆ దూరపుసంగతులు వారి కర్థంకావు. సంకేతాంకమగు సంభాషణ కళ నెహ్రూకు లేదు.

మత కర్మకాండపై నెహ్రూకు విశ్వాసంలేదు. భారతదేశం ఎంతకాలం ఇలాగే ఉంటుందో అంతకాలం ఏదో స్పష్టంగా, పవిత్రంగా భావించుకోగల వస్తువుకావాలి అటువంటివారికి నెహ్రూ భారతదేశంలో స్థానంలేదు జీవితమంతా దీనినే కాపాడుకొనివస్తున్న జనం తమకర్థంకాని దేనికోసమో వదలివేయలేరు. నెహ్రూకే ఈ సంగతి తెలుసు. 1923 మే నెల గాంధీ 21 దినాల ఉపవాసం ప్రారంభించినప్పటి ఆ విషయాన్ని గూర్చిన భావాలను నెహ్రూ తన

ఆత్మకథలో వ్రాశాడు. అందులో ఆయన అంతర్యం తెలుస్తుంది. అది హరిజనోద్యమంకోసం చేసిన ఉపవాసం. అది గాంధీ జీవితా దర్శం. ఎంత పెద్ద త్యాగమయినా ఆ ఆదర్శాని కధికంకాదు. నెహ్రూకు ఉపవాసవ్రతమేమిటో అగ్రాహ్యమయిన సంగతి. నెహ్రూ "..........ఆ నిర్ణయానికి ముందే నన్నడిగిఉంటే తప్పకుండా వద్దని దృఢంగా చెప్పేవాణ్ణి" అని అన్నాడు. అయినా గాంధీగారి ఉత్తరం ఈయన్ను కదిపివేసింది. దానికి నెహ్రూ ఈలా బదులు రాశాడు. "......నా కర్థంకాని సంగతినిగూర్చి నేను చెప్పవలసినదేముంది? నా కెవరూ తెలియని దేశంలో తప్పిపోయినట్లుగా భావి చుకొంటాను. అక్కడ నీ వొక్కడవే నాకు తెలిసినగుర్తు. చీకటిలో దారికై తడుములాడుకుంటూ తడబడుతాను. ఏమైనాకాని నా ప్రేమా, ఆలోచనా మీతోనే ఉంటాయి."

అదీ నెహ్రూగారి ప్రత్యేకత్వం. తన సిద్ధాంతాలకూ, మహాత్మునిపై ఉన్న గౌరవానికీ ఆయన హృదయంలో జరిగే పోరాటం ఇందులో కనబడుతు ది. ఆఖరుకు రెండవదే నెగ్గుతుంది. మహాత్ముని కిలా తంతినిచ్చాడు: "...ఇప్పుడు నాకు స్పష్టమవుతున్నది. ఏమైనా కాని మీదే విజయం."

అట్టే అంతా చెప్పకుండా మతంపై ఆయన వ్రాసినదాన్ని మాత్రం ఉటంకిస్తే మనుష్యుడైన గాంధీకీ, రాజకీయవాది నెహ్రూకూ ఉన్న ముఖ్యభేదాన్ని సులభంగా వివరించగలుగుతాను.

"....ఉపవాస సమయంలో దేశంలోవచ్చిన భావోద్వేగాన్ని గమనించాను. రాజకీయాల్లో ఇది సరిఅయిన మార్గమా అని మరీ మరీ

అనుకున్నాను. ఇది అనుమానంలేకుండా పురాతనభావాలు తిరిగి ఉద్భవింప చేయడంలా కనిపించింది. ఈలాంటివానివల్ల విచారణచేసు కొని నిశ్చయానికివచ్చే అవకాశం కనిపించలేదు. భారతదేశమంతా కాకున్నా ఎక్కువభాగం మహాత్ముణ్ణి భక్తితో ప్రతీక్షిస్తూ అద్భు తంమీద అద్భుతాన్ని ప్రదర్శించి అస్పృశ్యతను నిర్మూలించాలని, స్వరాజ్యం తేవాలనీ ఆశించింది. తాను మాత్రం ఏమీ చేయకుండా కూచుంది. ఇతరుల ఆలోచనాశక్తిని గాంధీజీ ప్రోత్సహించలేదు. పరిశుద్ధతనూ, త్యాగాన్నిమాత్రమే ఆయన నొక్కిబోధిస్తాడు. ఆయనపై నాకెంతి దృఢానుబంధమున్నా మానసిక గా మరీ మరీ దూరంపోతూన్నానా అనిపించింది. ఎన్నోతూర్లాయన రాజకీయ కార్యకలాపంలో అంతర్వాణి నాయకత్వాన్ని అంగీకరించాము. కార్య నిర్వహణ విధానసమయజ్ఞత ఆయనకు బాగాఉంది. కానీ నమ్మక ప్రత్యయాలమీద ఆధారపడే కార్యక్రమ విధానంలో ఒక దేశాన్ని నడిచేటట్లు తయారుచేయడం ధర్మమా? కొద్దిరోజులు ఆ విధానం పని చేయువచ్చును, కాని దీర్ఘకాలానికి?

"హింసా, పోరాటాలమీద ఆధారపడిన ప్రస్తుత సామాన్య సమాజవ్యవస్థను ఆయనెలా అంగీకరిస్తాడో? అంగీకరించినట్లేఉంది. అది నా కర్థంకాకుండాఉంది. నాకో సందేహము బయలుదేరింది. విరుద్ధ భక్తిద్వంద్వంతో కొట్టుకొంటూఉన్నాను బలవంతంగా నెత్తిపై పడిన ఈ జైలురక్షణ పోతూనే విషమస్థితి నన్నెదుర్కొనగలదని ఎరుగుదును. నేను ఏకాకినీ, స్థానవిహీనుణ్ణేఅని తోస్తోంది. దేనినై తే నేను ప్రేమిస్తూన్నానో, దేనికోసం నేను శ్రమించానో ఆ భారతదేశం నాకో విదేశంగా బీభత్సంగా కనిపించింది. నా దేశీయుల హృద

యూన్నీ పద్ధతినీ గ్రహించలేకపోవడం నా తప్పా? నా కత్యంత సన్నిహితులతోకూడా మా మధ్య ఏదో అగోచరకుడ్యం ఉన్నట్టనిపించింది. దాన్ని దాటలేక నాలోనికి నేను ముడుచుకుపోయాను. పాత ప్రపంచం వారి నాచ్ఛాదించినట్టున్నది. గత సిద్ధాంతాల, ఆశల, వాంఛల ప్రాత ప్రపంచమది. నూతన ప్రపంచం ఇంకా చాలాదూరంలో ఉంది."

ఆ దృశ్యమే సర్వకాలం నెహ్రూ ముందున్నది—దూరంలో ఉన్న నూతన ప్రపంచం, అయినా అందుకోవీలయినదే! ఏ మార్గంతో సాధించినా సోషలిజం మన జీవితకాలంలో ఆచరణ సాధ్యమయినది. పరిపూర్ణంగా ఉత్పత్తి, పంపకమూ, వినిమయసాధనాలను జాతీయం చేసేది! అదేకాదు ప్రపంచ జాతీయంచేసిన ప్రపంచాన్ని నెహ్రూ ప్రత్యక్షంగా చూడగలడు అస్పృశ్యత జీవితంలో మరీ చిన్న విషయం. ఏ కొందరి దీనులసమస్య తీర్చడానికో ఆగడాలంటే జీ తం మరీచిన్నది. బార్డోలీరైతులు పన్ను తగ్గించాలనికూర్చోడంకన్న మహదాశయంకల వారవ్వాలి. భారతదేశం మహాసంగ్రామాలు నడపాలి. ఆయన మనో నేత్రముందు సేనావాహినులు (తొ)లుత నలభై కోట్ల భారతీయులు, తర్వాత చైనాదేశం భూభాగంమీద ఈ మూలనుండి ఆ మూలవరకూ "మహాస్వర్గధామమైన భూమి" అని పాడుతూ ప్రత్యక్షం అవుతాయి. లేదా "అంతర్జాతీయగీతం" పాడుకొంటూనేమో కూడా! నెహ్రూ మనస్సులో వాస్తవంగా ఏమున్నదో ఎవరికి తెలుసును?

దీనంతటినీ మహాత్ముడు చెప్పిన ఒక్క వాక్యంతో పోలిస్తే ఈ నెహ్రూలనూ, ఇంకా రాజకీయవేత్త లందరినీ ముంచివేసేదేదో

నాకు కనిపిస్తున్నది. గాంధీ “ . . దైవంకూడా పేదలయింటికి రొట్టె రూపంతోనే వస్తాడు” అని అన్నాడు. ఆర్థిక సిద్ధాంతాలన్నీ ఈ వాక్యంలో సంపుటీకరించినట్టుగా నాకు కనిపిస్తుంది. మాలో పూర్తిగా చదువురాని వాడికీకూడ అర్థమయ్యేంత సులభంగా ఉందీమాట. ఒక మనుగడలో లేదా ఒక తరంలో నీవుకోరే సోషలిజమంతా అందులో ఉంది. ఆ సున్నితమయిన పదరచన చెకోవ్ రచనతో సమానమయింది. ఆ పరిపూర్ణత క్రీస్తుతో పోలగలది.

కాని, గాంధీ పోయినతర్వాత భావి భారత దేశమది కాదు. అజ్ఞానాతీతమైన శాంతి అంతా పోయి, నెహూ్రు మూర్తిత్వమైన శాశ్వత సంగ్రామంలోనికి ప్రవేశిస్తుంది. ఈ నెహ్రు ఇండియాలో మాలో కొందరికి చోటులేదు మరికొందరికి అణగిఉన్న ఆవేశం కట్టలు తెంచుకొని పొర్లిపోతుంది. ప్పుడే వారిఆశయాలు ప్రతిబింబించినట్లు ఎంచుకుంటారు. ఎందుకంటే గాంధీనుండి నెహ్రూకు పోతున్నాము.

— )o( —

# ౮

# "తిరుగుబాటు"

ఇలా మా విప్లవయుగం ప్రారంభమయింది. దానిలో భారత జాతీయోద్యమం బహుశా మహోత్సవానం. కాని, తిలక్ మన జీవితంలోనికి తెచ్చిన ఉద్యమమే కాదిది. గాంధీ పెంచినదీ కాదు. ఇది నూతనంగా ఉద్భవించింది. ఆరిపోతూన్న అగ్నిని పునరుద్దీపితం చేయడం కాదు. ఆ బూడిదలోనుంచి "ఫోనిక్స్" పక్షిలాగా బయలు దేరిన నవజీవజ్వాల. ఈ ఉద్యమానికి సజీవసంకేతం జవహార్లాల్ నెహ్రూ. ఆయన శక్తి అణచరానిది. గాంధీగారికి దొరికిన శాంతిని కూడా ఈయన వాంఛించడు. భూమిని దున్నడం నెహ్రూకు ఇష్టం లేదు. తృప్తిచే ఆయన ఆత్మ బాధపడుతుంది. బాధపడే జీవుల గమ్యంలేని యాత్రకు ఆయన నాయకుడు. మానవత్వం లంగరు తెగింది. శరీరం తిరుగుబాటు చేసింది, మనస్సు తిరుగుబాటు చేసినది, యువకుల తిరుగుబాటు: తిరుగుబాటు!

ఒక కాంగ్రెసధ్యక్షోపన్యాసంలో విప్లవ వాతావరణం కల్పించడం తన ఆశయము అని చెప్పడంలో నెహ్రూ తన్ను ప్రకటించుకొన్నాడు. ఇంగ్లీషువారి చేతుల్లో ఉన్న పత్రికలు ఈ మాటను అంకించుకొని ఇవి సోవియట్ సిద్ధాంతాన్ని బహిరంగంగా అంగీకరించడమనీ హింస ఆమోదించడమనీ, విప్లవం తేవడానికి కుట్రచేస్తున్న దానికి సూచన అనీ, శాసనబద్ధమయిన ప్రభుత్వాన్ని తలక్రిందులు చేస్తామని సూచించడమనీ, బహిరంగ రాజద్రోహమనీ, కమ్యూనిష్టుల కాహ్వానమనీ,

ఎట్టరాక్షసి విజృంభణ కారంభమనీ, వ్యాఖ్యానిస్తూ ఏమేమో అన్నారు. మా గొప్ప సంపాదకులందరికీ నెహ్రూగారి ఆ ఒక్క మాటలో ఇవన్నీ కనిపించాయి. ఇవేనా నెహ్రూగారి ఉద్దేశాలు? అంతకన్నా ముందుకుపోవాలని ఆశిస్తున్నాడని, ఎందుకో నాకు తోస్తుంది. సోవియట్లునుదాటి, కమ్యూనిస్టులనుదాటి, యూరోపు విప్లవాలనుదాటి, చొచ్చుకుపోయేది. ఆతని గమ్యం!

తన దేశీయుల హృదయాల్లోనే విప్లవం రావాలనీ, ఎన్నో సంవత్సరాల విదేశపాలనవల్ల ఆవహించిన నిద్రామాంద్యం వదలాలనీ ఆతనికాంక్ష. మేము మా ఆస్తిపాస్తులు బ్రిటిషు ధర్మకర్తలే మా తరఫున చూచుకోవాలని వదలివేశేటంత బాధ్యత లేనివారమైపోయాము. సామ్రాజ్యకిరీటంనుండి ఈ అమూల్య రత్నాన్ని ఇంగ్లాండు వదలదనే భావంతో బాధ్యతనంతనూ విసర్జించాము. ఇంతకూ ఆ బ్రిటిషు స్వర్ణకారులు ఎప్పటికప్పుడు ఆ రత్నాన్ని మరింతగట్టిగా కదలకుండా నిలువడానికి అతుకుతున్నారన్న విషయం మరచిపోయాము గట్టికై కొత్త కొత్త తాపడాలు చేస్తున్నారు. కాని ఈ తాపడాలవల్ల రత్న కాంతే తగ్గిపోయింది.

అయితే, విప్లవానికి ఇది ఒకవైపు. ఆయన గురిపెట్టినది కేవలం బ్రిటిష్ సంప్రదాయంమీదనే కాదు; పూర్వాచారంమీద, మతంమీద. ప్రజాసామాన్య ఆర్థికస్థితిమీద దాడిచేసి నిర్మూలింప దలచినాడు. అవన్నీ పోవాలి, యువజన హృదయంలో విప్లవం రావాలి. ఏ అడ్డుతగిలినా నిలవనీ, ఎందుకైనా వెరవనీ భావవిప్లవం తొలుత రావాలి. ఈ విప్లవానికి ఎల్లల్లేవు. లక్ష్యంమాత్రమే ఎల్ల! ఇది కేవలం ఐదేండ్ల ప్రణాళికమాత్రమే కాదు. ఎన్నో పంక్తుల

సంబంధించింది. పరిమితి లేదు. నిర్ణయం లేదు. దానికి మొదలు పెట్టాలని మాత్రమే నెహ్రూ కోరాడు. క్రీస్తే తన పుట్టుకతో క్రీస్తుశకారంభం చేయడంవంటిదది. అంతకుపూర్వాం నాగరికతకూ ఈ క్రీస్తుశకం తేదీకి సంబంధం లేకపోవచ్చు, ప్రపంచ ప్రాదుర్భావానికి కానీ మానవ జననానికిగానీ ఇది కారణం కాకనూపోవచ్చు. అలాగే నెహ్రూతో మా రాజకీయ సాంఘికార్థిక పంచాంగానికి తొలి సంవత్సర ప్రారంభం గాంధీయుగం అంతకు ముందటిది.

ఈ తిరుగుబాటుశక్తిని సింధు లా కాలేజీలో నేను పసికట్టాను. నేను అక్కడ ఫర్గుసన్ పోబోనిరీక్షిస్తూ అక్కడ చేరాను. నేను బొంబాయి విశ్వవిద్యాలయంలో పట్టంపుచ్చుకున్నాను. సింధు కాలేజీలు ఆ విశ్వవిద్యాలయానివే. అంతకుముందు ఉపన్యాసపు పోటీలో పాల్గొని మూడవ బహుమతిగా వెండిపతకం పొందాను. ఆ తొలివిజయంలో ఉత్సాహం కలిగి మరొక పోటీలో ఒక చిన్న కప్పు సంపాదించాను. మూడో ఏడు బిసెంట్ కప్పు సంపాదించడానికి చాలా అవకాశం కనిపించింది. ఆ కప్పుకోసం నేను ఎంతో ఉబలాటపడినాను. చర్చావిషయం తిన్ననిది. అధినివేశమూ, స్వాతంత్రియమునకు ఉన్న తేడా, రెండింటితత్వమూ తెలియదుగాని ప్రభుత్వోద్యోగికొడుకునుగనక అధినివేశంపై పేమొగ్గాను. స్వాతంత్ర్యవిషయం తీసుకుంటే మా తండ్రి సహాయం కాని, ఏ ఇతర బంధు సహాయంగానీ ఉండదని నాకు తెలుసు. అలాంటి విప్లవవాదాన్ని చర్చలోకూడ ఒప్పుకోని ప్రభుత్వభక్తులు వారు. అదీగాక ఆ చర్చా న్యాయధిపతుల్లో ఇద్దరు హైకోర్టుజడ్జీలు, ఒక కాలేజిప్రిన్సిపాలూ ఉన్నారు. వారు ప్రభుత్వపుసొమ్ము తినేవారు. కాబట్టి, అధినివేశం కావాలనే వానిపైనే అభిమానం చూపవచ్చు. ఆఖరుకు నా ఊహ

నిశ్చయమయింది. నావంతు వచ్చేసరికి సామ్రాజ్య బాంధవ్యముతో మనకువచ్చే గౌరవ ప్రాభవాలను గురించి మాట్లాడాను. అందుకు న్యాయాధిపతులెంతో మెచ్చుకున్నారు.

నా తర్వాత ఓ యువకుడు స్వతంత్రవాది వచ్చాడు. కొన్ని జ్వాలాశిఖలు తొలుత లేచాయి. ఆ తర్వాత అగ్నిప్రవాహం. ఆయన సరిహద్దురాష్ట్రంలో బాంబులు వేయడాన్ని ప్రస్తావించాడు. దానికి అధ్యక్షుడు ఆక్షేపణ తెలిపాడు. తాను ప్రభుత్వోద్యోగిననీ, తన ఎదుట ఇలాంటి ఆరోపణలు చేయడం సహించననీ, ఇలాంటి వాటిని గూర్చి ప్రస్తావించరాదని తెలిపాడు. ఈయనపై నాకెక్కువ గౌరవముండేది. సమర్థుడయిన న్యాయాధిపతి అనిపించుకున్నాడు. పైగా ఇదినాకనుకూలమే అయినప్పటికీ చర్చలో ఆయన కలిగించుకోవడం వల్ల ప్రతిపక్షంలోని ఉపన్యాసకుని ప్రధానవాదాన్ని రానీకుండా చేశాడు. సభలోనివారందరూ ఆ ఉపన్యాసకునివైపే ఉన్నారు. న్యాయాధిపతికానీ, ఎవరైనాగానీ సభ్యులందరూ అల్లరిచేసి పారేశారు. ఆఖరుకు చర్చంతా భగ్నమయిపోయింది ఆ సంవత్సరం ఎవరికీ గిన్నె ఇవ్వలేదు. అయినా నాకో విచిత్రమయిన ఆనందంకలిగింది. కేవలం పెద్ద రాజకీయవేత్తలకే చెందిందనుకున్న విషయంలో మా యువకులు తమ అభిప్రాయాన్ని వెల్లడించడం చూచాను. వేదికపై కూర్చున్న సనాతనాచారం ముందు ఆ యువకునిలోనుంచి ఓ విప్లవ శక్తి బయలుదేరింది అది కళ్ళకు పండువైన యువజనం తమ హక్కులకై పోరాటం ప్రారంభించిన మహదృశ్యం.

తర్వాత ఆక్స్‌ఫర్డులో మరింత సున్నితమయిన సమస్య బయలుదేరింది. విద్యార్థిసంఘ వార్షికోత్సవంలో రాజుగారి ఆరోగ్య ప్రతి

పాదనకు వ్యతిరేకం కనిపించింది. వ్యక్తిగతంగా ఆ విషయంలో నా కంత పట్టుదల లేదు. అంతస్పష్టమయిన సంప్రదాయ భంగానికి ఓటివ్వకపోవడానికే నేను నిశ్చయించాను. కాని, ఇతరులా విషయంలో చాలా పట్టుదల చూపారు. అది వారి హృదయపూర్వక భావన, అత్యధిక సంఖ్యాకులు ఆ ఆచారానికి విరుద్ధంగా ఉన్నందువల్ల ఆ ప్రతిపాదన వదలివేయక తప్పిందికాదు.

కాక ఇంకా కొన్ని క్లిష్టపరిస్థితులు సంభవించినవి. ఆవిందులో ముఖ్య అతిథి మాజీ భారతప్రతినిధి ఇర్విన్ ప్రభువు (అప్పటికి). అప్పుడప్పుడే ఆయన పదవీవిసర్జన చేశాడు. అందువల్ల పరిస్థితి మరికొంత క్లిష్టమయింది. ఆయన ఉపన్యాసంలో ఆ ఆరోగ్య ప్రతిపాదన లేకపోవడాన్ని ప్రస్తావించి తానిక్కడికిరావడం మాజీ రాజప్రతినిధి తాహాతులో నేననీ, ఇది తనకుగొప్ప అవమానమనీ చెప్పాడు. ఆ అతిథిప్రక్కనే కూర్చున్న అధ్యక్షుడు చాలా విచారవదనుడయినాడు. ఆ యువకునకు రాజకీయాలు చాల తక్కువ తెలుసు. రాజకీయంగా విద్యార్థులలోని ఏవర్గంవారు ఆక్షేపింపదగిన ముఖ్యవ్యక్తి కాదు. కాబట్టే అధ్యక్షపదవిలోనికి వచ్చాడు. కాని, మా వెనకాలనున్న బలమంతా హుమాయూన్ కబీర్. ఆయన ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులలో గొప్పవాడు. ఏదో దురదృష్టంవల్ల నాలుగు వోట్లల్లో అధ్యక్షత పోయింది. ఆ తర్వాతవచ్చిన మాలో చాలామందికన్నా అతనా పదవి కర్హుడు. కాని, అతనిఉచ్చారణ ముఖ్యంగా భారతీయోచ్చారణ అదే వ్యతిరేకంగా పనిచేసింది. సమాజ సాధారణసభ్యులు అంతకన్నా ఎక్కువలోతుగా ఆలోచింపరు.

ఆరాత్రి విందులో కబీరు అంత హృదయపూర్వకంగా మాట్లాడడం ఎప్పుడూ నేనుచూడలేదు. నాకుబాగా జ్ఞాపకముంది, అంతాలాగ్ ఇర్విన్ కూడా మాజీ భారత ప్రతినిధి కావడం విచారకరమన్నాడు. కాకతాళీయమయిన కలయిక దురదృష్టవశాత్తు జరిగిందన్నాడు. బా.గా. శాంతంగా చర్చించినతర్వాతనే తాము ఆ ఆచారాన్ని వదలివేశామనీ. తానుమాత్రం ఆ నిర్ణయప్రకారమే ఎప్పటికీ నిలబడి ఉంటాననీ, ఏ కారణాలమీద ఆ నిర్ణయానికి వచ్చామో ఆ నిర్ణయాన్ని ఆ కారణాలతోనే నిలపగలమనీ అన్నాడు. ఆయనకు ముందుమాట్లాడిన మిగతావారు ఏవేవో కుంటిసాకులు చెప్పారు.

ఆ హుమాయూన్ కబీరునోటినుండి భారత ఆత్మమహావాగ్ధారగా బయటికివచ్చింది నూతనభారతహృదయం, నాభారతాత్మ అతని భారతాత్మ, మాలాంటిఇతర నిర్భయయువకుల భారతాత్మ ప్రతిబింబించింది. "తిరుగుబాటు" అనేమాట మా అందరినీ చుట్టివేసింది. తిరుగుబాటు!

ఈ తిరుగుబాటు కేవలం బాగా చదువుకున్నవారిలో మాత్రమే కాదు కలిగింది. మదరాసులో తంతిఆఫీసువద్ద వరుసలో నిల్చున్నాను. కోటీ చొక్కా వారికన్నా సూటు వేసుకున్నవారు ముందుపోవచ్చునన్న ఆచారముఅప్పటికీఉంది. అదో విచిత్రమైన ఆచారం. ఇప్పుడిప్పుడిది అంతర్హితమవుతున్నది. నా వెనక చాలామందున్నారు. అందులో ఓ యువకుడు– ఏకాస్తో చదువు పైపైన చదువుకున్నవాడు, నాకన్నా ముందుపోవాలని చూస్తున్నాడు. నేను తొలుతవచ్చానని సంజ్ఞచేసినా అతను లెక్కపెట్టకుండా తోసుకొనివచ్చాడు. తని కాలరుపట్టుకొని వెనక్కిలాగాను. అతనికో పమొచ్చింది. మొగ

మంతా చిట్లించుకొని, నావైపు తిరిగి "పెద్దమనిషిలాగా దుస్తులు వేసుకున్నాక అలాగే ఎందుకు ప్రవర్తించకూడదు?" అని అన్నాడు. బదులు చెప్పవలసిందేమీ లేనట్లుతోచింది. నాలో లోటయిన ఒక్క-తప్పునే ఆతడు దొరకపుచ్చుకున్నాడు. యూరోపుదుస్తులు వేసుకున్నందుకు భరించవలసి వచ్చిందనుకున్నాను. ఇంక నేను పాశ్చాత్య దేశాలనుండి వచ్చానన్నగుర్తు ఇంకోటి నా వేషంలో లేదు. ఆతనికి దారిఇచ్చాను. కానీ, ఆతనికిఎందుకో అర్థమే అయిఉండదు. ఈ చిట్లెడుమనిషీ నాలో సగం లేకన్నా తగాదాకు సిద్ధమవడం నాకుకాస్త తృప్తి కలిగించింది. అతని దేహబలాన్ని ఆతనిలోని ఏదోఒక శక్తి భర్తీ చేసింది. యువభారత నూతనశక్తి. దాన్ని విచ్ఛిన్నంచేయడానికెన్నాళ్లైనా ఆలోచింపగలరా?

అయినా దానిప్రభావం చాలా ప్రమాదకరమైనది. అది ఒక రోజున చేతులు దాటిపోవచ్చు. మనం శృంఖలా విచ్ఛేదంగలిగినా కానీ మరోకొత్త గొలుసులు మనచుట్టూ బిగుసుకుంటున్నాయని మనం గ్రహించవలసి వస్తుంది. మనం వాంఛిస్తున్న స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోవాలంటే, ఇలాంటి కష్టనష్టాల కోర్చుకోవాలిమరి.

ఏ ప్రభుత్వచర్యకో అసమ్మతి తెలుపుతూ భారత వీధుల్లో యువజనకోటి "విప్లవం వర్ధిల్లాలి" అంటూ ఊరేగింపులు జరుపుతున్నారని విన్నప్పుడు, అది సోవియట్ పలుకుబడిగా కాక, నిర్భయయుక్తభావ స్ఫోటనమని నేను వ్యాఖ్యానించాను. అది సరైనదారి కాదు. కానీ భయంమాత్రం ఏమీలేదు. వారిలోవారు కావాలంటున్న విప్లవం, మతాన్ని సనాతనాచారాన్ని, ధనతత్వాన్ని, ఇప్పటి వ్యవస్థనూ దుమ్ముపట్టిన సంస్థలనూ, ఒకటేమిటి "దరిద్రమే జన

సామాన్యపు హక్కు" అనేటటువంటి లక్షల విషయాలన్నింటినీ నిర్మూలంచేసే విప్లవం అది! అదెలా తేవాలో వారెఱుగరు, కాని మార్పులు కావాలనే గొంతెత్తి అరుస్తున్నారు వారు! సులువుగా వదిలివేయవలసిన అంశంకాదిది. వారు కేకలువేస్తున్నారు—ఆ యువోచ్ఛస్వర ప్రతిధ్వానంలో నెహ్రూవంటివారు. ప్రభుత్వాన్ని లొంగివచ్చేట్టు చేయవచ్చును. నిశ్చలంగాఉన్న భారతదేశంలో ఆయన మాటను ఏ అధికారీ చెవియొగ్గడు.

ఈ వీదుల ఊరేగింపుటల్లరులవల్ల భారతదేశానికెంతోలాభం. కలిగిందంటే కొందరు నాతో ఏకీభవించరు. తన శ్వేతపత్రాన్ని విమర్శించేవారిని గూర్చి, సర్ శామ్యూల్ హోర్ ఒకప్పుడు మోటుగా వ్యాఖ్యానించాడు. "కుక్కలఱుచుకుంటూ ఉండనీయండి బిడారాలు! కాలిపోతూనే ఉంటాయి" అన్నాడాతను. బ్రిటిషు మంత్రివంటివాడు, ఇంతైనా పదోపయోగంలో కాస్త జాగర్తవహించాలనే భావముండగా, ఈ 'కుక్క' ఉపమానాన్నింకాస్త ముందుకుసాగించవచ్చును. కుక్కలూ ఒకోతూరి కరుస్తాయి. అందులో ఒకటికి పిచ్చిపట్టినప్పుడు మరీ ప్రమాదం. అప్పుడు దాన్ని "నీటిభయం జబ్బు (హైడ్రో ఫోబియా)" అంటారు. అదే జాతీయతోన్మాద మంటాము. కరచిన మనిషి బతకాలంటే కుక్కను గుండుతో కాల్చివేయాలని కొందరి నమ్మకం. మరి కొందరు కుక్కను కాపాడేందుకు మనిషిని కాల్చివేయాలంటారు. అవన్నీ నీవు ఈయాలనుకున్న చికిత్సనుబట్టీ ఏ రాజకీయాలకు చెందినవాడవనే దానినిబట్టీ ఆధారపడిఉంటుంది. దినదినమూ "బేస్ వాటర్‌లో" పొద్దున్నే మంచుమీద జాఱుటాటలాడుకొనే సర్ శామ్యూల్ హోర్ గారికెలా తెలుస్తుంది? ఎప్పుడో

ఒకనాడు ఆయనకూ ఈ కుర్రాల అభిరుచుల్లో అర్థం గ్రాహ్యం అయి తీరుతుంది. ఏదో ఒకదినం—తప్పకుండా!

ఈ తిరుగుబాటు ఇతర పథాలలోనికీ ప్రవేశించింది. "కుటుంబ పెద్ద"గారి అధికారిని కృతఘ్నుడైన కొడుకు లెక్కచేయడంలేదు. తన ఉద్యోగం. జీవనవిధానం. తన అర్ధాంగిని ఎన్నుకోవడంలో తానే నిశ్చయించుకోవాలన్న హక్కును ప్రతి యువకుడూ స్థాపించుకొన్నాడు. మర్యాదకోసం తలిదండ్రులతో ఆలోచిస్తాడంతే. పెద్దవాళ్లు అడ్డంపెట్టితే, చిన్నవారు, బండబారి, గట్టిగా పట్టుబట్టుతున్నారు. పెద్దవారు ఒప్పుకున్నారా తండ్రికీ కొడుకూ చిరకాలం ఉండే ప్రేమానుబంధం ఏర్పడుతున్నది.

భారత దేశీయపుత్రులు తండ్రులంటే చూపే గౌరవం ప్రపంచ విఖ్యాతిపొందింది. ఈ విషయసందర్భం గ్రహించి పూర్వకాలంలో తండ్రులు మరీ నిరంకుశంగా కొడుకుపైన తమ అధికారం చెలాయించేవారు. నా విషయంలో మా తండ్రిగారిపైన నేనేమీ నిందమోపనవసరంలేక పోయింది. నాకు ఆత్మస్పర్థ వీలుకలిగించీ తర్వాత నా వాంఛలు ప్రేమతో ఆలకించిన మా తండ్రిగారి త్యాగం తలచుకొని, నా స్వకీయవ్యక్తిత్వము నిలబెట్టుకోడానికి అప్పుడప్పుడు హద్దుమీరుతున్నానేమోనని భయపడేవాడిని. ఆయన బాధపడడం గుర్తించాను. కాని ఏమీ పైకి తెలియజేసేవారుకారు. చుట్టాలూ, స్నేహితులూ, నేనుకోరినట్లు ఒప్పుకున్నందుకు హేళనచేసినా, ఆలా నా కోరిక ప్రకారం నేను నడవడానికి. ఏమీ నామీద కోపంగాని, విసుగుగాని చూపించేవారు కాదు.

"మీ అబ్బాయి చాలా పెడ్డవాడయిపోతున్నాడు" అని ఒక స్నేహితుడాయనకు వ్రాసినాడు. ఆ మాటలు, ఆలాంటి స్నేహితుని దగ్గిరనుంచి రావడం ఆయనకు మరీ కష్టంవేసింది. నన్నుగురించి విన్న చెడ్డ అభిప్రాయాలలో అది అంతపెద్దది కానేకాదు. అయినా ఆయనకు నామీద నమ్మకం ఏమాత్రం తగ్గిపోలేదు. ఎందుకంటే! ప్రపంచంలో యువకులంతా ఆలోకంగానే నడుస్తున్నారనీ, ప్రపంచంలో యువకులు గట్టిగా వాంఛించే ఆ హక్కును తన కొడుకునకు మాత్రం తాను ఎందుకు పాలింపకూడదూ అని ఆయన ఉద్దేశం. ఈ యువకుల తిరుగుబాటు భారత జాతీయోద్యమంలో పాల్గొనేవారికి మాత్రమేకాదు. ఈ తిరుగుబాటుకు సరిహద్దులు లేవు. ఆక్స్‌ఫర్డులో శాంతివాద తీర్మానానికి వోటుచేసిన యువకుల్లో, అది వ్యక్తమవుతున్నది. ఈ తీర్మానం అనుసరించిన అసంఖ్యాక విశ్వవిద్యాలయాల్లోనూ కనుపిస్తుంది. బాల్డ్విన్ ప్రధాని కొడుకు ఆలివర్ లాగ తండ్రీ కొడుకులు ఎదురెదురుగా కూర్చున్న పార్లమెంటులోనూ అది ప్రత్యక్షమవుతుంది. ఎనిమిదవ ఎడ్వర్డు తన తండ్రి ననుసరించక ఇంగ్లీషు సభామర్యాదలను కొన్నిటిని తీసివేసిన విండ్సర్ రాజభవనంలోనూ కనబడుతుంది. ప్రపంచంలోని ప్రతి మధ్యతరగతి కుటుంబంలోనూ కనుపిస్తుంది. కొడుకు తన హృదయానికి తానే సమాధానంచెబుతూ ముందుగానే తండ్రి తయారుచేసిచ్చిన జీవితప్రణాళికను కేవలం అమలుజరుపడానికి ఒప్పుకోలేదు. ఈ యువకుల జీవితకథలన్నీ తిరుగుబాటును గూర్చిన సంపుటంలోకి వ్యాసావళిగా అయిపోగలవు. మిగతా ప్రపంచభాగంలోకన్నా మాలో హఠాత్తుగా రావడంవల్ల

పెద్దగా కనుపిస్తుంది. మేమొక్కటూరిగా ఎన్నో సంగతులపై తిరుగు బాటు చేయవలసివస్తూన్నది.

కొన్నేండ్లకింద టఇరవయ్యోపడి దాటని ఒక పార్శీయువకుడు ఇండియానుండి ఇంగ్లాండుకు విమానపుపోటీలో అందరూకోరిన పెద్ద బహుమతినిపొంది అత్యంతవిభ్రాంతిని పుట్టించాడు. కరాచీ కళా శాలలో అప్పుడప్పుడేవచ్చి అందరితోపాటు సామాన్యంగాఉన్న ఆయననాకు కొంచం కొంచం జ్ఞాపకమున్నాడు. మా తండ్రుల కాలంలో ఇలాంటివి జరిగివుండేవి కావు. అప్పటికి "భద్రతా" ఆత్మ తృప్తి, నిదానమూ జాగ్రత్తాగల విక్టోరియా యుగపు జీవికాదృక్ప థము కలిగినకాలం. తండ్రికొడుకుల సంబంధం దాదాపు రోమక బాంధవ్యము వంటిది. అనంత దిగంతాలకు విమానయాత్రలు లేవు. సుదూరభూములకు ప్రయాణాలులేవు. ఆదర్శాలు సాధించడంలేదు. కలలు నిజంకావడంలేదు. తిరుగుబాటులేదు. ఇప్పటి యువజనం ఎక్కడెక్కడికో పోయి ఏమేమో చేయాలనుకుంటారు. తన జీవితానికి ఆటంకాలుగా వచ్చినవేనినైనా- అది సనాతనాచారం కానీ, ప్రేమించిన తండ్రికాని- అధిగమించడానికేమాత్రం సంకోచించరు. ఈనాటియువకునకు ఒకొకప్పుడు నేనెక్కడికి పోవాలనుకుంటామో, ఏదిలక్ష్యమో తెలియదనిపిస్తుంది. సత్యమా? సౌందర్యమా? ప్రపం చంలోని ప్రతి పుస్తకశాలలోనూ అమ్మకంకాగల పుస్తకాలు వ్రాయ డమా? ఈ చిన్నగ్రహంచుట్టూ పెట్రోలుకుకూడ ఆగకుండా రమా నాల్లో ప్రదక్షిణం చేయడమా? "కలకత్తాలోని సామ్రాజ్య భవ నాలనూ తాజమహలును కట్టడమ? స్వపరిపాలనను స్వతంత్రాన్ని సాధించడమా? ఏమిటిలక్ష్యం? నాకు తెలియదు. బహుశాఅది వీననిలె

టినీ సత్యాన్నీ, సౌందర్యాన్నీ పరిఖ్యాతినీ, స్వాతంత్ర్యాన్నీ దాటి ఆవల నున్న దేమో? ఆ దిక్కులకావల ఏమున్నది? నాకు తెలియదు కాని. ఆ అగోచర లక్ష్యంకోసం యువయాత్ర ఆరంభమయింది భారత దేశం నుండి ఓ యుద్ధసామగ్రినౌక భయంకర ప్రయాణాన్నారంభించింది. అదెక్కడదిగాలో ఎందుకో ఎవరికీ తెలియదు అదిప్పుడే ప్రేలిపోదని మాత్రమే మేమాశిస్తున్నాము... పశ్చిమాంధ కారంలో. నిర్మానుష్య ప్రదేశంలో, అజ్ఞాతభూముల్లో! అలా అయితే మా శత్రువులెంతో ఉబ్బితబ్బిబ్బవుతారు.

తిరుగుబాటునుగురించి మూట్లాడేటప్పుడు దానిని ప్రోత్సహించిన కాంగ్రెసును గురించి చెప్పకుండా ఉండలేను. కొన్నేళ్ళక్రితం ఇండియా లోని ఏ ఇంగ్లీషువారితో కాంగ్రెసు బలాన్నిగురించి చెప్పినా యమలో కంలో కూలవలసిన అల్లరిమూకనేవాడు. ప్రభుత్వదృష్టిలో అది కూల వలసిందే, ఆచారదృష్టిలోను కూలవలసిందే. ధనతత్వదృష్టిలోనూ కూలవలసిందే, కులతత్వదృష్టిలోనూ కూలిపోవలసిందే! కాని అదే ఎన్నికలలో అతిపైగావచ్చింది. ప్రజాభిప్రాయం ఏమిటో తెలుసుకో డానికి బ్రిటిషు ప్రభుత్వం నిశ్చయించింది. ప్రజలు తమ అభిప్రా యాన్ని వెల్లడించారు. ఆ విజయాన్నికూడా వారు ద్వేషించారు. "ఈవెనింగ్ స్టాండర్డ్" పత్రికలో భారత రాజకీయులమీద ముఖ్య వ్యాసంవ్రాసే "మాల్కామ్ మగరిడ్జ్" ఈ ఎన్నికల వోటర్లు తాపిరకు రాస్కెలనీ గుర్తులతో వోటువేశారనీ అన్నాడు, తూర్పార పట్టాడు.

ఇంగ్లీషు వానికి అపజయం ఎప్పుడు సంభవించినదీ తెలియదం టారు. దేశమంతటా కాంగ్రెసు పార్టీగుర్తుకే ప్రజలు ప్రాధాన్యమిచ్చా రంటే అది కేవలం కాకతాళీయమా? ఎదురుగా నిలబడిన అభ్యర్థులను

మరింత ఆకర్షవంతములయిన చిహ్నాలను ఎన్నుకొమ్మని భారత ప్రభుత్వంగాని, బ్రిటిషు అతి మితవాదిపక్షంగాని, ఆఖరుకు మగరిడ్జి గారుగాని సూచించి సాయపడి వుండలేకపోయారా? భారతాన్ని గూర్చి తన పత్రికల్లో వ్రాసే కొన్ని సంగతులు లార్డ్ బేవర్‌బ్రూక్ చదవడమే సంభవిస్తే, ఇండియానుగూర్చి భారతీయునితోనే వ్రాయించాలని అనుకొనిఉండవచ్చును: ఓ పత్రికా సామ్రాట్టును ఆమాత్రం అడగడానికి వల్లకాదా? సామ్రాజ్య సౌభాగ్యం ఆయన హృదయానికి ప్రీతిగదా?

ప్రపంచమంతటా ఎన్నికలు సంకేతధ్వానాలుగానే నడుస్తాయి. పాత సంకేతాలు మీకు జ్ఞాపకమున్నాయి. "కింగ్ అండు కంట్రీ" (రాజూ దేశమూ) "యూనియన్ జాక్" (సంయుక్త పతాక) హాంగు ది కైజర్" (కైజరును ఉరితీయి) "దిలాండ్ ఫిట్ ఫర్ హీరోస్ టు లీవ్ ఇన్" (వీరులు నివసించదగిన దేశం) మొదలయినవి. మొన్న మొన్ననే "కంట్రీ బిఫోర్ పార్టీ" (పక్షంకన్న దేశం ముందు) అనే చిహ్నంతో "కన్సర్వేటివ్" (అతి మితపక్షవాద) పక్షంవారు అధికారానికి వచ్చారు. భారతదేశంలో చిహ్నాలుగా ఉపయోగించే ఏనుగులు, కోతులు, ఎంత చిహ్నాలో పైవికూడా అంతే. ఉన్న భేదమల్లా ఇంగ్లీషుప్రజలు ఈ దేశభక్తి చిహ్నాల పలుకుబడిమీద తమ సమ్మతిని తెలియజేశారు. ఇంక ఏనుగో, ఆవో పిల్లో, కుక్కో — జాతీయ భావాన్నికూడ ఉద్రేకింపజేస్తున్నాయని నేరారోపణం ఏలా చేయగలరు?

కాంగ్రెసు ప్రారంభాన్ని గురించి మాలో చాలా తక్కువమందికి తెలుసు. పూర్వ మెక్కడో ఉండినది ఒక్కసారిగా తొలి పుటలోనికి వచ్చింది. అది చూస్తే మూలమేమీ లేకుండా, పూర్వచరిత్రేమీ లేకుండా, ఒక్కసారి బయటికి వచ్చిందా అనిపించింది. ఈ ఉద్యమ ప్రారంభచరిత్ర తెలుసుకోవలసిన అగత్యమూ లేదు. 1921 లో గాంధీజీ అసహకారోద్యమాన్ని ప్రారంభించినప్పుడే భవిష్యత్తు కలిగిన ఈ పక్షం బలమూ, అవకాశాలూ మా తరమువారికి తెలిసినవి.

దీనిని తొలుత హ్యూమ్ అనే ఇంగ్లీషువాడు ఆరంభించాడన్న సంగతి అంత తెలుసుకోవడంలో అట్టే ప్రయోజనం లేకున్నా చరిత్ర కోసం తెలుసుకోవాలి. భారతీయులకు తమ స్వదేశంలో కాస్త ప్రాతినిధ్యం వచ్చేటట్లు చేయడమే దాని ఆశయం. ఇది గతశతాబ్దాంతం సంగతి, కాని శతాబ్దారంభంలోనే ముఖ్యమైన సంఘటనలు ఉద్భవించాయి. "బెంగాలు విభజన", తర్వాత తిలకూ, స్వదేశీ" బహిష్కారత్రయమూ వచ్చాయి 1905 తర్వాతనే ఎక్కువ సంఘటనలుగల రోజులు. తర్వాత మహాయుద్ధం వచ్చింది. గాంధీ దాన్ని ప్రజాసామ్య యుద్ధమన్నాడు గనుకనే కాంగ్రెస్ సహాయం చేసిం . 1917 కు బ్రిటిష్ ప్రభుత్వం మహోదారంగా మాంటేగ్ ప్రకటన చేసినది. 1919 లో యుద్ధమయిపోయింది. మా శ్రమకూ త్యాగానికీ బహుమానంగా ప్రథమ ఫలితాలు జనరల్ డైయరూ, జలియన్వాలా బాగూ, క్రాలింగార్డరూ (నేలమీద ప్రాకుతూ వెళ్ళమనే ఆజ్ఞ) వచ్చినవి. తర్వాత కాంగ్రెసు సత్యాగ్రహోద్యమం నడిపింది. ప్రపంచంలో ఎక్కడా అంతగొప్ప అహింసా ప్రజోద్యమం నడవలేదు. అలాగా నేటి కాంగ్రెసు బయలుదేరింది. పదహారు, పదిహే

డేండ్లు విషమ పరీక్షలకు గురిఅయింది. 1937 లో ప్రథమ కాంగ్రెస్ మంత్రివర్గాలు అధికారానికి వచ్చినవి.

కొన్నేళ్ళక్రితమే ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న గుమాస్తాలు బర్తరఫ్ చేస్తారేమోనన్న భయంతో గాంధీటోపి పెట్టేవారుకారు. ఇపుడు ప్రభుత్వ కార్యదర్శి, ఇంగ్లీషు ఐ. సి. ఎస్ వ్యక్తి ఖద్దరుసూటును మంత్రిపర్గ గౌరవార్థం ధరిస్తూన్నాడు. మా దేశంలో విప్లవం వచ్చినట్టుగా అయింది. భారతీయ దృక్పథాన్నేగాక ఇండియాలోని ఇంగ్లీషు వారి దృక్పథాన్ని మార్చివేసినది. ఈ విప్లవానికి సమకాలికుడు కావడం అనేభావము మహోత్సాహం కలిగిస్తుంది. ఒక మహాప్రజ పోరాటాలూ, జయాపజయాలనూ చూడ గలుగుతున్నాము. వారి దుఃఖం నీదుఃఖంగా, వారి ఆనందం నీఆనందంగా అనుభవిస్తావు. ఆఉద్యమంలో నీవు ఏకాస్త వాలుగొన్నా ఆ ఆనందం మరింత అనుభవిస్తావు. నా చిన్నప్పటి శిక్షణా నేను పెరిగిన వాతావరణము వేరుగావుంటే ఎంతబాగుండేది? కానీ ఒకొకప్పుడు కాంగ్రెసుకూడా ప్రజల కవసరమయిన నాయకత్వం ఇవ్వలేకపోయిందని అనుకుంటాను. కేవలం ప్రాణరక్షణే కష్టంగా ఉన్నవారినుంచి మహాత్యాగాలు చేయాలంది. భారతస్వరాజ్య సంగ్రామచరిత్ర గొప్ప కాంగ్రెసునాయకుల పేర్లశీర్షి కలకింద వ్రాయబడినా సామ్రాజ్య ప్రజాత్యాగాలమీదనే ఆధార పడివుంది. తిలక్. గాంధీ. నెహ్రూ ఇవి శీర్షికలు. కాని. సంగ్రామ కథాపుటలను నింపినదంతా ప్రజలే—కార్మికులు, కర్షకులు, బార్డోలీ రైతులు, బొంబాయి, అహమదాబాదు మిల్లుపనివారు. రష్యాలోనూ సోషలిస్టు ఇంగ్లాండులోనూ వలెనే వాదానికిబలం వారు చేకూర్చారు. దెబ్బతిన్నవారంతా వారే. లాఠీచార్జీలు, బాయనెట్టుఛార్జీలూ, శాంతి

భద్రతా రక్షణంపేర కాల్చిన తుపాకీకాల్పులూ వారిపైననే. కాంగ్రెస్ సిద్ధాంతస్థాపనకు ఈ జన త్యాగాన్ని పేక్షించడం, తిండికే లేనప్పుడు సమ్మె చేయుమనడం, రాజకీయంగా మంచిఎత్తే కావచ్చుకానీ నాకేమో ప్రభుత్వం గెల్చినాసరే సిద్ధాంతం కోల్పోయినాసరే. జనసామాన్యత్యాగం స్వతంత్ర వేదికను సిద్ధపరచి అందుపై కాంగ్రెసు నాయకులు ప్రభుత్వ ప్రతినిధిపాత్రను నిర్వహించడానికి పనికిరావలసిన పని లేదని తోస్తుంది. బహుశా నాకు త్యాగంచేసే ధైర్యంలేదు కాబట్టి నేనిలా కాంగ్రెసును విమర్శించ సాహసించానేమో! కాంగ్రెసులాగే స్వతంత్రమే జీవిత మహాదాదర్శంగా ఎవరైనా చేకొన్నప్పుడెక్కడ దీనికి సరిహద్దు ఏర్పరచగలమో చెప్పలేము. అయినా భారతంలోని కోటానుకోట్ల ప్రజలూ స్వతంత్రమే జీవితంగా చేసుకున్నారా? ఒకోతూరి తమ పేడరాసిన మట్టిగుడిసెలను చేరబడి స్వతంత్రం, అతిగౌరవం స్వపరిపాలనం, స్వరాజ్యం ఏ గంగలో పడితే ఏమి అనుకోరా? ఈ అభ్యుదయంకోసం పోరాడడం అనవసరమని, ఒక వేళ మనమింత సాధించిన దానికి విరుద్ధంగా మన బాల బాలికలు పనిచేస్తారేమోనని వారు భావించరా? ఒకోతూరి నాకలా కనిపిస్తుంది.— తాత్కాలికంగా, నా దేశం పిలుపునూ, నా జనాల ఆహ్వానాన్ని ఉదాసీనతతో చూస్తాను. కానీ ఎప్పుడోఒకప్పుడు నేనూ ఆ శ్రేణిలో చేర్తాను— ఆ విప్లవపుబాడులో కలుస్తాను. నా తరంవారికి జీవశక్తినిచ్చే దదొక్క మార్గమే. నేనందులోనే జన్మించాను గనక. నేనందులోనే ఉన్నాను గనక. నా దేశీయులవలనే నేనూ నల్లరంగువాణ్ణిగనక నన్నది గాఢంగా కౌగిలిసుంది.

—:::—

## ౯

# “రంగు”

రంగు సమస్య నన్నలిమివేసినది పిచ్చిలాతయారయింది. పైకి తృప్తితో ఆత్మవిశ్వాసంతో కనిపించినా, నేను తక్కువవాణ్ణి అన్న భావంతో బాధపడుతున్నానని నా మిత్రులు చెప్పారు. నాకు ప్రదర్శనాపరత ఉందని కొందరు నిందించారు—“నా బాధలు” అనే వ్యాసాలద్వారా దగ్గిరదారిని తొలి పుటలలోనికి రావడంవంటిదది. నా జీవితంలో ఎప్పుడో ఓ తెల్లమ్మాయి ప్రవేశించిందనీ. ప్రేమ భంగమయిందనీ, అందుకు నా రంగే కారణమనీన్నీ ఇంకా మరి కొందరంటారు. ఇవన్నీ అతి తెలివిగలవీ, ఒకోతూరి నవ్వు తెప్పించేవి కాని ఈ అనవసరపు విమర్శ అంతటిలో నా కటుత్వానికి కారణ మెక్కడా కనిపించదు.

ఆక్సుఫర్డు యూనియన్ వీడ్కోలు ఉపన్యాసాన్ని నే నెన్నడూ మరచిపోను. భారత దేశంనుండీ వచ్చిన పెద్దవారు, ఆ యూనియనుకు చెందిన ఎన్నో మధురస్మృతు లుండగా, ఆదినం నేను రంగు విభేదాన్ని గూర్చి మాట్లాడడం పెద్దమనిషితనం కాదని, ఆ సమయం అందుకు అనువైనదికాదనీ తమ అభిప్రాయం తెలిపారు. భావావేశంతో తొందరపడ్డాననీ, వాద ప్రతివాద సంఘాధ్యక్షతపదవి వదలి వేస్తున్నాననే ఆలోచనవల్ల అంత అనాలోచితంగా మాట్లాడననీ నా తరఫున కొందరు క్షమాపణలు చెప్పారు.

తొందరపడీ కాదు; అప్పటికలా తోచీ కాదు నే ప్రసంగించిన దంటే ఇప్పుడెక్కువమంది నమ్మరు. ఇంగ్లాండులో నేను అడుగుపెట్టి నది మొదలు ఆ అవకాశంకోసం ప్రతీక్షిస్తూనే ఉన్నాను. నావంటి పరిశుద్ధ శ్వేతజాతికి చెందని వారందరి విషయంలో ఆ తెల్లవారు చూపించిన సంభ్రాన్త నిరాదరణా, మధ్య మధ్య పానీయంలా "ఓహో" అని పీప్రత్యేకతయమూ అనుభవిస్తూ ఉండేవాణ్ణి. ఒకొక్కప్పుడు అది వట్టి నిరాదరణతో ఆగేదికాదు. ఆ నిరాదరణ అతి తీవ్రమై మమ్మల్ని మనుష్యులు భరింపలేని అమానుష దూషణకూ, అతి అవమానానికీ పాలుచేసేది. బాధపెట్టే జాతులకూ, బాధపడే జాతులకూ, మధ్యఉన్న బాకీలో నా శక్తికి తగినట్లు నేనూ నా వంతు బాకీ తీర్చకుండా, మా "టవర్ అఫ్ సైలెన్సు" (మౌనశిఖరం) పై నా జన్మను పరిపూర్తి చేయనని నేను చాలానాళ్లు నిశ్చయించుకొనే వాడిని. అల్లాగే జర్మనీలో యూధులు హిట్లరుగారికీ, వారి "ఆర్య" మహాశ్యాలకూ తీర్చవలసిన బాకీఉంది. చిన్న సీజరు "ముసోలినీకి" అడిస్ అబాబా" లోని అబ్సీనియను జాతివారు తీర్చవలసిన బాకీఉంది. ఆలాగే ప్రపంచమంతటా ఉన్న కోట్లమంది రంగుజాతులవారు తమ్ము బాధపెట్టే తెల్లజాతులవారికి ఒకటో రెండో ముక్కలు చెప్పవలసి ఉంది. నేనూ ఆరంగు వారిలో ఒకడినే!

ఈ ఆలోచన మనసులో పెట్టుకొని సమయంకోసం వేచి వేచి ఆక్సుఫర్డు వీధుల్లో తిరిగాను. నాలో ఎల్లప్పుడూ ఆ నిప్పు రగులుతూనే ఉండేది. దాన్ని దాచడం కష్టమనిపించింది. నా పదవీకాలం పూర్తి అయేవరకూ కాచుకొనవున్నాను. నా విధులను ఏమాత్రం అసూయా దూషితం కాకుండా నిర్వర్తింపదలచాను. అక్కడికీ ఒకటి రెండు

లండను పత్రికలు నన్ను రెచ్చగొట్టినవి. ఆచారమేమంటే పదవీ కాలంలోని ఆఖరు చర్చాసభలో అధ్యక్షుడు తన పదవిని వదలిపెడుతూ తనకు తోచిన అంశాలను చెప్పవచ్చు. రాత్రి మొదటి గంటలో ఆ వీడుకోలు జరగడమూ, అది కొంతసేపటిలోనే ముగిసి పోవడమూ మామూలు. ఎందుకంటే, ఆతర్వాత హాయిగా పోర్టు సారాయి కాస్త తాగి అర్ధరాత్రిలోగా కాలేజీ చేరుకోవచ్చు బారులు ఈ చర్చకు ఎక్కువమంది రారు. దాన్నంత పెద్దగానూ ఎవరూ భావించరు. ఇదో మిత్రుల విందులాగా గడచిపోతుంది. ఏ రాజకీయ వ్యక్తిగత భేదాలున్నా మరచిపోతారు. సహచర పద్ధతిలో హాయిగా స్నేహపూర్వకంగా జరిగే సంఘటన. యూనియన్ చుట్టూ తిరిగేవారు మాత్రమే దీనికి వస్తారు.

కాని, ఎక్కువమంది రావాలని నా కోరిక. క్రిక్కిరిసివున్న భవనంలో నా ప్రసంగం ప్రతిధ్వనించాలని నా వాంఛ. నా ఆంతర్గత భావాలు నాలుగు గోడలనూ చీల్చుకొని బయటి ప్రపంచానికి వినబడే వరకూ, గొంతురాసే వరకూ, అరవాలని నా తలంపు. ఎందరినీ ఆనాటి యూనియనుకి వచ్చేటటు చేయడానికి కొన్ని వారాలాలోచించాను. ఏదో గాలిదుమారం లేపే చర్చావిషయమైతే వారు తప్పక వస్తారు. ఆలోచించి ఆలోచించి ఆఖరుకు "విన్స్టన్ చర్చిల్" ను విచారణ అనే మాయవిచారణ చేయాలని తోచింది. "చర్చిల్" అంటే వ్యక్తిగతంగా నాకు మహాద్వేషం. అతనిని యూనియన్లో అందరూ అసహ్యించుకొనే మనిషి. కాబట్టి నే ననుకున్న వాతావరణాన్ని సులభంగా తయారు చేయవచ్చు.

మా ఉపన్యాసములను చాల జాగ్రత్తగా ఏర్పరుకున్నాను. ఒకరు డిఫెన్సు వకీలు, మరొకరు ముద్దాయి తరఫు వకీలు. సభంతా జ్యూరీ. నేను న్యాయాధిపతిని. అతనిమీద నేరారోపణ ఇది అని నిర్ధిష్టంగాక సర్వసంపూర్ణమయింది. దానిలో ఒక టే ఒక ఆరోపణ. "ఈయన ప్రపంచానికి ప్రమాద కరమయిన వాడు. ఇవ్వాళా అంతే' ప్రాసిక్యూటర్ మంచి తెలివైన వాడుగానూ, డిఫెన్సు పక్షంగా మాట్లాడే వారు అతన్నంత బలపరచేవారు కాకుండానూ చూచుకున్నాను. ఇది మహా అన్యాయమయిన విచారణే కావచ్చు. కాని ఇటీవల యూరోపు న్యాయస్థానాల్లో జరిగే విచారణలను చూచినప్పుడు, అసలు విచారణ లేకనే ఇండియాలో వేలమంది జైళ్ళకు పోతూండడం గమనించినప్పుడు నా పద్ధతిలో పెద్ద అన్యాయ మేముంది?

సభ చాల జయప్రదంగా జరిగింది. సభ చర్చిలును ఒకటికి నాలుగు వోట్లతో నేరస్థునిగా నిర్ణయించింది. నేను వేసినశిక్ష చాల తక్కువ. అతన్ని "ప్రభువు" చేయడానికి శిఫార్సు చేశాను. అంతా చాలా వినోదంగా గడిచింది. ఆ "ఘనత వహించిన పెద్దమనిషి (చర్చిల్)వచ్చి" వుండినా దానిలో దేనికీ ఆక్షేపణ తెలిపివుండ లేడు. అప్పటికి సభ్యుల మనసును తయారు చేశాను సరిగా. ఆ అవకాశం తీసుకుని ఎవరూ వెళ్ళిపోకముందే చర్చను ముగించి నే చెప్పదలచు కున్నది చెప్పాను. నా దేశీయు లెవరైనా వుండినా నా అభిప్రాయాలతో ఏకీభవించి తీరిఉందురు.

ఆక్స్‌ఫర్డ్ ప్రత్యేకంగా ఆదరంచూపిన నేను రంగు సమస్యను గూర్చి మాట్లాడడం ఎలా సంభవించిందని కొందరన్నారు. కాబట్టే నేను బహుశ అలా చేసి ఉండకూడదా! అధ్యక్షపదవికి నా ఆత్మను అమ్ముకోవాలా?

పాక్షికనక నా జాతి శుద్ధమైనదనీ నా రంగు కేవలం వాతావరణంవల్ల వచ్చిందేననీ కొందరు నాకు చెప్పేవారు. కాని, రంగనేదైనా వాతావరణంవల్ల వచ్చిందేగదా? బైబిలులో ఎక్కడైనా భగవంతుడు రెండురంగుల మనుష్యులను సృష్టిచేశాడని ఉన్నదా? ఏ సున్నితమయిన భేదాలు చేసినప్పటికీ నన్ను మనిషిగా పరిగణిస్తారనే అంశమేమో నిజం. నాకు వ్యతిరేకంగా కొందరు రంగుద్వేషం పురికొల్పడం నాకు తెలుసు. లోపలి తెల్లపొరలను చూపించడానికి నా చర్మాన్ని కోసివేయలేను. రంగుజాతుల సమస్య నేనూ ఆ రంగువాణ్ణిగనుక నాకూ సమస్యే అయింది. శ్వేతమానవుడు మహోత్తముడని నాకు ఎప్పుడూ అనిపించలేదుగనుక నా రంగుకు విచారాన్ని వెలిబుచ్చ నవసరమూ లేదు.

అయినా మా దేశీయులు కొందరు శ్వేతజాతులు ఇతరజాతులకంటె ఉత్తములని లండన్లో ఏ న్యాయ ఉపన్యాసంనుండో, లేక ఆర్థిక కళాశాలలనుండి వీధిలో వస్తున్నప్పుడో ఓవరుకోటు జేబులో చేతులను దూర్చుకొని తాము రంగువారని కనుక్కుంటారేమో అన్నట్లుగా టోపీని క్రిందికి దిగలాగి పోతూండడం నేను చూశాను. వారిని ఎక్కడచూచినా నాకు వారు ఏకాకులుగా వరరూ దగ్గిరకు చేర్చనివారుగా కనుపిస్తారు. ఆ నల్లటివాళ్ళ ముఖాలల్లో ఈమధ్యనే ముద్రింపబడిన రోషం వ్యక్తం అవుతూఉంటుంది. లోపల కుమిలే రంగు భేదబాధ. ఎక్కడ అవమానం పడవలసివస్తుందో అని అప్రయత్నంగా తమలో తాము ముడుచుకుపోవడంవల్లనే ఆ పరిణామం. అవమానదగ్ధులకూ, పేదలకూ, బాధితజనులకూ జీవితంలో ఏదో కొరత

గలవారి అందరికీ శరణ్యమయిన ఆత్మగౌరవ రక్షణవాంఛనుండి పొడమిన పరిణామం అది. శీతోష్ణస్థితి కాస్త దయచూపించినట్టి తమ తోడిమానవులవల్ల అవమానితులు కావడానికే ఈ ప్రపంచంలోకి రావడం అనే విచార సంఘటనవల్ల బాధపడతారు వారు. చాలా వస్తువుల్లో ఆనందం సమకూరే రంగు, మనిషిలో రోషానికీ విచారానికీ కారణమవుతున్నది.

ఈలాంటి భరింపరాని అనుభవం ఇంగ్లాండులో నాకు కలిగిన తొలిసారి బాగా జ్ఞాపకముంది. ఆక్స్‌ఫర్డులో నా తొలి టరమ్ ఆఖరు దినాలలో నా తొలి సెలవులు గడిపేటందుకు తగినతావు ఏదా అని ఆలోచిస్తున్నాను. ఒక పత్రికలో స్విట్జర్‌లాండు ప్రయాణ ప్రకటన కనబడింది. నాకూ, నా స్నేహితునికోసం వ్రాసి స్థలం సంపాదించాను. డిపాజిట్టునూ, ప్యాస్‌పోర్టునూ పంపవలసినదని కోరారు, అంతా సరిగావుందో తెలుసుకోడానికి. సోవియట్ రష్యాకుతప్ప ఇంకెక్కడయినా తిరగడానికి నాకు ప్యాసుపోర్టున్నదని తెలుసునుగనక డిపాజిట్టు మాత్రం పంపాను. రెండు వారాలతరువాత టికట్లకోసం ప్రయాణ కార్యాలయానికి వెళ్ళాను. అప్పటికే సాయంత్రమయిపోయి కార్యాలయాలు మూసివేశారుగనుక ఎవరయినా కనబడతారేమో అని చూస్తున్నాను. ఆఖరుకు ఓ లావాటిఆమె వచ్చి ఏంకావాలని అడిగింది. నే చెప్పగా ఏదో పొరపాటు అయివుండాలన్నదామె. వారి జాబునూ, రసీదునూ చూపించాను. తర్వాత కాస్త విచారణకు దిగింది. నా ప్యాస్‌పోర్టడిగి తీసుకొని దానిమీద భారత ప్రభుత్వ ముద్ర చూచేప్పటికి ఆమె ముఖం వెలవెలబోయింది. కాసేపు కించపడి ఊరుకున్నది. నన్ను ఎగాదిగా పరికించి గడ్డంమీద వేలుంచు

కాని. ఆమె "నీవు స్పెయిన్ దేశస్థుడవుగా తప్పుకోవచ్చుగాని నీ మిత్రుడో మరి?" అని అన్నమాటలు నాకు బాణాల్లాగ గుచ్చుకున్నవి.

అప్పటికి నాకు 19 ఏండ్లు. ఆ 19 ఏండ్లూ ఇంటిలోనే గడిపి తొలిసారి ఈ విశాల ప్రపంచంలో పడ్డాను. ఆక్స్‌ఫర్డ్, ఇంగ్లాండూ, యూరోపూ నా స్వప్నంలో భాగమయి అప్పుడప్పుడే వాస్తవంగా పరిణమించాయి. అంత అనుకున్న ఆ ఆశయం లోకదరిశనమై ఇంత దారుణంగా పటాపంచలయిపోయింది. ప్రపంచప్రళయం వచ్చినట్టయి గొంతు మూసిపడిపోయింది. నా ఎదుటి తల్లిలాంటి ఆ లావుపాటిఆమె రూపం వర్షపాతానికి ముందు నా కనులను క్రమ్మిన మసక మబ్బుల్లో అస్పష్టమైపోయింది. వాదంవల్ల ప్రయోజనంలేదక్కడ. వారి షరతులు స్పష్టంగా ఉన్నవి. తెల్లవారు కానివారికి టికెట్లను కారణాలు తెలుపకనే రద్దుపరచడానికి వారికధికారముంది. నా డిపాజిట్టు వెనక్కిచ్చారు. అదికూడ ఏదో ప్రత్యేకం దయచూపినట్టుగానే ఇది న్యాయవంతమూ, ఉదారమూ అయిన ఇంగ్లండు. ఆమహా బ్రిటిష్ సామ్రాజ్యంలో నేనొక సభ్యుణ్ణి. జన్మతః బ్రిటిషు పౌరుణ్ణి. ఇండియాలో నా స్కూలుదినాలు తలచుకుంటే విచిత్ర విరోధాభాసం కనుపిస్తుంది. నావికుని దుస్తుల్లో నేను "రూల్ బ్రిటానియా" (బ్రిటానియారాజ్యం చేయి) పాడేవాణ్ణి. ఇంకోపాట ఆఖరుకు చరణమిలా ఉండేది. "అరుణ, శ్వేత, నీలాలకు జయము" అని.

మరింత విచిత్రంగా కనబడేదేమంటే ఇదే సమయంలోనే ఆ ప్రయాణకార్యాలయానికి దగ్గరలోనే రౌండుటేబిల్ కాన్ఫరెన్సు జరుగుతున్నది. రెండు దేశాలమధ్య సద్భావాన్ని సృష్టించడానికా

సభ. సమతాచిహ్నమయిన గుండ్రని బల్లపై వివాద పరిష్కారం చేయడం ఆ సభోద్దేశం.

అది చాలా చిన్న సంఘటన, పైగా ఏడేండ్లనాటి సంగతి! అయినా నాకిది నిన్న జరిగిన సంగతివంటిదే. నా ముందు నిలుచొని నా ప్యాస్‌పోర్టును చేతితో పట్టుకొనిఉన్న ఆమె ముఖం ఇంకా నన్ను వెన్నాడుతూంది. "నీవు స్పేయిన్ దేశస్థుడుగా పరిగణింపబడవచ్చు" నని ఏడేండ్లక్రిందట ఆమె అన్నదీమాట.

హిట్లర్ గారంటే భయంతో పరుగెత్తివచ్చిన ఒకజర్మన్ యూదుడు రంగు సమస్యమీద నన్నొక ప్రశ్న వేశాడు. రంగుజనం తమ రంగే మంచిదనుకుంటారా, లేక శ్వేతజాతులు భగవంతుని బిడ్డలనీ తాము అస్పృశ్యులనీ భావిస్తారా? దీనికి బదులుచెప్పడం చాల కష్టం. సమాధానం ఆయా వ్యక్తులమీద ఆధారపడివుంటుంది. అధిక సంఖ్యాకులేమో తమ హృదయాంతరాళాల్లో రంగును ప్రపంచంలోని దురదృష్టసంఘటనగానే భావిస్తారు. కారణమేమంటే, నేటి నాగరకత మొత్తంమీదచూస్తే, ముఖ్యంగా శ్వేత నాగరకతే! ఈ ప్రపంచ భాగధేయవిధాతలయిన పాలకుల్లో చాలమంది తెల్లజాతివారు. రంగు జాతులవారు చాల ఏండ్లుగా పాలిత దీనస్థితిలో వున్నారు. ఇలాగే యూరోపులోనూ, అమెరికాలోనూ, ఇండియాలోనూ, ఆఫ్రికాలోనూ రంగుసమస్యఉన్న ప్రతి ప్రపంచభాగంలోనూ ఇంతే.

ప్రపంచంలోని రంగు జాతులందరూ విప్లవం తెచ్చి ప్రపంచం నుంచీ శ్వేతజాతులన్నిటినీ తుడిచిపారవేస్తే ఏమవుతుందా అనిపిస్తుంది ఒకొక్కప్పుడు. అప్పుడు మాదే సరయిన రంగనుకోమూ, ఆ రంగులేనివారిని చూస్తే మన మనసహ్యపడమూ? కాబట్టి నీ రంగు

, సరయినదా, కాదా, అని నిర్ణయించ వలసిఉంది అధికారంలో ఉన్న వారు. రంగు జాతులను పీడించే అవకాశం శ్వేతజాతులకు దొరికింది కనుకనే రంగు సమస్య ఉదయించింది. ఎంతకాలం శ్వేతజాతులు అధికారంలో ఉంటారో అంతకాలం వారి అధికారం గొప్పగల ప్రాంతాల్లో రంగు విద్వేషం వుండనే వుంటుంది.

ఇంతకూ రాజకీయదృష్ట్యా చూస్తే రంగుభేదం స్వరాజ్య స్థాపన కాగానే ఇండియాలో నశిస్తుంది. అది పూర్ణ స్వరాజ్యమయి వుండాలి. "వైట్ హాల్" కు గాని ఇంగ్లీషు పార్లమెంటు చేతులలో గాని చివరి అధికారం ఉండే ఏ నిబంధనా ఉండకూడదు,

కాని, ఈ సమస్యలో మనం మరచిపోరాని ఇంకొక దృష్టిఉంది. రంగులో కొంత అసూయా కారణంతా ఉన్నదగనక దీనికి ఒకే పరిష్కారాన్ని మనం కనుక్కోవలసి వస్తుంది. అదే మిశ్రవివాహాలు.

సంకరపితరులుగల వారినిగూర్చి జనంఅసహ్యంగ మాట్లాడడం మనం వింటాము. ఆ వివాహమెంత శాసన బద్ధమయినా వారి పిల్లలను ఉంపుడుకత్తెలకు పుట్టినవారికన్నా అధ్వాన్నంగా చూస్తారు. వారు సనాతనాచారాన్ని ధిక్కరించినారు గనుకా, సమాజ వాంఛలను తిరస్కరించినారు గనకా ఈ అవస్థ! ఈ ఆచార సంకుచితత్వం ఈ విషయంలో నీతిశాస్త్రంగా తయారయింది. ఆచార విరుద్ధంగా నడవడమంటే నీతివిరుద్ధంగా నడవడ మన్నమాట.

ఈ సంకరంపై ద్వేషం రంగు ద్వేషంతోనే వచ్చిందో ఏమో నిర్ణయించలేము. అసలు మనుష్యుల్లాగే పిల్లల్లోని ఆ రంగుజాడా

అసహ్యాకరమేనని తలచి శ్వేతస్త్రీలు సంకరపుత్రులను కనకూండా, ఈ రంగు నిషేధంపెట్టారేమో !

నేను సంకరుణ్ణికాదు. అయినా వట్టి అభిప్రాయంకాని వాస్తవమయిన సంగతి ఒకటి చెప్పుతున్నాను. నాకన్నా నల్లటివాని ఆకారరేఖలు వుండడంవల్ల ఒకొక్కసమయంలో నన్ను సంకరుని అనుకునేవారు. కాబట్టి, సంకరుడుగా తలపబడడంలో ఉన్న బాధ నాకు తెలుసు.

భారత పత్రిక కొకదానికి ఇంగ్లీషు రాజపట్టాభిషేకాన్నిగూర్చి వ్రాయవలసివచ్చి ది. ఊరేగింపు నాకు ప్రాచీనాచారంగా కనపడ్డం వల్లా ఎక్కువ ఖర్చవుతుందనుకోడంవల్ల సాయంత్రంవరకూ ఆ ఊరేగింపు చూసేందుకు టిక్కెట్టుకై ప్రయత్నించలేదు. నా ఆదర్శానికది సరిపడనిది. ఈ అభ్యుదయ యుగంలో అది తిరోగమనం. ఆకాలపు దుస్తులతో ఉన్న చిత్రాన్నిగానీ, నాటకాన్ని గాని చూచినప్పుడేభావం కలిగేదో అదే దీనిపైనా కలిగింది. దానిలో ఏదో అవాస్తవికత ఉంది, అది నా వాస్తవిక దృష్టికి సరిపడలేదు. నా అయిష్టానికింకా కొన్ని కారణాలూఉన్నవి. ఆ కర్మకాండ, ఆ సాయుధసేనా ప్రదర్శనమూ, ఆ అధికార ప్రధానతా ప్రకటనమూ. ఆ ప్రదర్శిత సేనానాదమూ, బ్రిటిషు సామ్రాజ్యంలో ఎంత బలముందో ఇతర ప్రపంచానికి చూపే వైఖరి, ఆ సామ్రాజ్య తత్వమూ, ఆ మిథ్యా సామ్రాజ్యైకమత్యమూ, ప్రజల ఉద్రేకమూ, గుంపులూ, చిన్న పిల్లలు పతాకా లెగురవేస్తూ సైనికులను అభినందించడం, విక్టోరియూరాణి రోజులు తలచుకుంటున్న ముసలమ్మలూ, ఇవన్నీ నాకసహ్యంగా తోచినవి.

అయినా విలేకరినిగనుక, మానవ హృదయవేదికముందు మోకరిల్లి ఆ దద్దమ్మ దైవానికి నమస్కారం చేయకతప్పదు. నీలో ఉన్న ఏ శాస్త్ర సత్ప్రవర్తన రేఖనో చంపేవృత్తి ఇది. రాతినుండి రక్తాన్ని తీయాలనే గూడుపుఠానీ ఇది. మానవ దుఃఖాలను ఉదాసీనంగా తొక్కుకుచుకొనిపోయే వత్తి ఇది. నేను ఇండియాకు కేబిల్ చేసిన పదిహేనువందల పదాలకూ పదిహేను పౌనులు ఆ పత్రికవారిచ్చుకోవాలనీ, అయినా సంపాదకుడు ఆ వార్త వెలను ఒక పౌను అయిదు షిల్లింగులుగా భావిస్తాడని నాకు తెలిసినా ఆదినం సాయంత్రమే ప్రసిద్ధ లండను పత్రికా వార్తాహరులు వ్రాసిన పత్రికా వ్రాతలు చదివి, ఇండియాలోని సంపాదకుని కే అతని ఇష్టంవచ్చినట్లు రాసుకోమని వదలివేసి వుండవచ్చును, కాని కేవలం విసుగు కలిగిస్తుందనే కారణం మీద విలేకరిత్వాన్ని విసర్జించడం కుమార్గం కాదు.

ఎలాగూ పట్టాభిషేకానికి నేను వెళ్ళాను. కాకున్నా, నేనెంత దగ్గరకు పోగలనో అంత దగ్గరకు పోయాను. నా స్థానం రాజ ప్రాసాదాని కెదురుగా ఉన్న ఒక చోటు. ఆ చోటూ ఇండియా ఆఫీసు. ఇండియా హైకమిషనరు ఔదార్యం క్రింద చిక్కింది. ఇదంతా చాలా గొప్పగా కనపడినా, చవకగా స్థానం సంపాదించడ మన్న మాటే. పెద పెద్ద స్థాన శ్రేణులను ఏ ఏజన్సీ దగ్గరకో వెళ్ళి కొనుక్కొని బుద్ధిలేనివారికి అత్యధిక లాభాలతో అమ్ముకోవచ్చును. లండను నిండా ఆలాంటి తెలివితక్కువ వారూ, డబ్బు తమ తెలివితక్కువకై ఖర్చుపెట్టుకొనేవారు చాలా మంది ఉన్నారు.

పట్టాభిషేకం మహా ప్రాభవంగా, మహోన్నతంగా, మహోత్సాహకరంగా, మహాద్భుతంగా, జరిగిందని కనిపెట్టడం నా పని.

విలేఖరి పనిచేసే ప్రతి విలేఖరి ఉద్యోగమూ అసలు అదే. నేనా విషయంలో అంతా సక్రమంగా నడిపాను గనుక సాయంత్రమయ్యేటప్పటికి వానలో బాగా నానిపోయి తిరిగివస్తూ దాగిపోడుగునా నిలుచున్న లక్షలాది ప్రజల భావాల నర్థం చేసుకోగల ప్రయత్నించా. ఆ భావాలకు నేనుగుర్రై నమ్మకంగా బ్రిటిషు సామ్రాజ్యం మూలమూలల నుండీ తమ రాజభక్తి మా అందరిపైనా రాజ్యంచేసే భూపతికి తెలపాలని వచ్చినవారి హృదయాలు వ్యాఖ్యానించాను.

ఎక్కడి వారక్కడ నిలబడి పోయారు. టాక్సీ దొరకడం గండంగా ఉంది. అలసిపోయి, చాలిపోయి రాజభవనం నుండి వెస్టుమినిష్టర్ అండర్‌గ్రౌండు వరకూ వచ్చి రైల్లో సాధ్యమైనంత ఇంటికి దగ్గరలో దిగాను. నూరు గజాలవతల ఓకారు కనిపించింది. యూస్టన్ స్టేషనులో ఉన్న దదొక్కటే. పిలిచానుగాని వచ్చే ప్రయత్నమేమీ జరగలేదు. అక్కడికివెళ్ళి విచారిస్తే కటువుగా తలవూపాడు. లోపల కూర్చుని ఎక్కడికి వెళ్ళాలో నా విలాసం చేతికిచ్చాను. దాతో మరింత రేగి పోయాడు. ఇంత చిన్నబాడుగకు తన్ను పిలచానని.

నేనొక్కణ్ణేకాదు. నాతో ఒకామెఉంది. అతని కటుత్వాన్ని చూచి కాస్త డబ్బెక్కువ ఇమ్మని సూచించింది. హటాత్తుగా మాకూ డ్రైవరుకూ మధ్యవున్న కిటికీతలుపు మూసేశాడు. బాడుగ చెల్లిస్తూ ఇలా ప్రవర్తించడమంత మర్యాదకాదన్నాను. నేనన్నల్లదంతా అంతే. ఆ పరిస్థితుల్లో నాకు అదన్యాయమనీ తోచింది. అతనిముఖం ఎఱ్ఱబడిపోయింది. "మర్యాద, మర్యాద? సంకరజాతి వాడినుంచి నేను మర్యాద నేర్చుకోవాలా?" అన్నాడు. అతను యువకుడు కాదు. లేకుంటేనా

ఫిడికిలి రుచిచూపించి వుందును. అతను దాదాపు పెంటు్రకలన్నీ నర సిన వాడు. టాక్సీడై్రవరు కన్నా కాస్త నాగరకుడుగా కనిపించాడు. నేనే మనకుండా ఆతనినంబరు తీసుకున్నాను. దానికతను పకపకా నవ్వాడు. 'అతనుమరి "యూబ్లడీహాఫ్ కాస్ట్" (ఓయి వెధవసంకరవాడా!) అని పునరుచ్చరించాడు.

అప్పుడు సంకరుడు కాని నేను సంకరుడనయితే ఎలాగుంటుందో తెలుసుకున్నాను. రేడియోనుండి, సామా్రజ్య వివిధపా్రంతాల నుండి సందేశాలు వినబడుతూన్నాయి. రాజప్రసంగంలో మనమో పెద్దకుటుంబంగా నిర్వచించారు. అలాంటి పట్టాభిషేక సమయంలో కూడా సామాన్య శ్వేత మానుష్య హృదయంలో రంగువాళ్ళ మీదా. ఆ జాడగలవారి మీదా, అసహ్యాభావమింకా వుంది. హృదయవిదారకమై పోతుంది. ఈసంగతి తెలియగానే. గంటలకొరదీ స్వప్న సంచారం చేసినతరువాత వాస్తవస్థితిలోకి రావడంవంటిది. ఈ పోరాటం సాగవలసిందే— శ్వేతపీడనపై రంగుజాతుల పోరాటం, పట్టాభిషేకమో, కాదో! మేమేమో సామా్రజ్యంలోని రంగువాళ్ళమే, ఎన్నటికీ ఒక కుటుంబంవారం కాలేము!

ఈ విషయం ఆలోచిస్తూనే నిద్రపోయాను. కానీ, రెన్నాళ్ళ తర్వాత ఆ డై్రవరుమాట చెవులో గింగురుమంటూనే ఉన్నది. "యూబ్లడీ హాఫ్ కాస్టు" ఈ విషయాన్ని పోలీసు కమిషనరుకో, ఎవరికో— అందుకుచెందిన అధికారికి ఫిర్యాదుచేశాను, రోజులు గడచిన తర్వాత, ఓ ఉదయమొక పోలీసువాడు విచారణకు వచ్చాడు. డై వరునడిగితే అతడు అలాంటిమాటలు తానెప్పుడూ అనలేదనీ.

పైగా, అతనలా అన్నాడన్నందుకు అతనిదే తప్పనికూడా వాఙ్మూలం ఇచ్చాడు. కావలసినంత కారణంలేనిది, ఇలాంటి ఫిర్యాదుచేసే రకం నేను కాదని చూపేందుకు నాజాబులో వ్యక్తిగతంగా ఇండియా హైకమిషనరు గుడునని తెలియజేశాను. అంత పెద్ద ఉద్యోగికి పరమ మిత్రుణ్ణని చెప్పుకోడంలేదు కానీ, హైకమిషనర్ — అప్పుడున్నాయన మా కుటుంబం వారందరినీ, ఎరుగున్నాడు. ఒక దినం సాయంత్రి మాయన్ను స్వయంగా కలుసుకున్నాను. నా కుటుంబంతో తనకున్న సంబంధాన్ని పురస్కరించుకొని, ఆయన నాపైచాలా ఆదరణ కనబరచాడు. ఈ బలాన్ని బట్టి. నా దర్జావిషయంలో ఏమాత్రం సందేహముండదని అనుకున్నాను. దురదృష్టవశాత్తూ అప్పుడాయన అమెరికాకు వెళ్ళిఉన్నాడు. అసలాఫిర్యాదు విషయమేమైందో లండను రాజధానీనగరం పోలీసులనుండి జవాబుకోసమింకా నేను కాచుకొనే ఉన్నాను. బహుశా నిర్ణయాన్ని అనిర్ణీతంగా వాయిదా వేశారేమో. ఇసువాగులవారు తమదే న్యాయమని అనుకుంటారు. కాబట్టి అద్భుతమైన బ్రిటిషున్యాయ సంప్రదాయం ప్రకారం విచారణ అనంత కాలానికి వాయిదా వేసేఉంటారు!

ఈరంగు నిషేధంలోఉన్న మాహా విచిత్రమంతా మేముంటే. ప్రతివాడూ రంగుభేదాన్ని ఆక్షేపిస్తూనే ఉంటాడు. ఇది సర్వ వ్యాప్తం గనక నీకెక్కడా ఎవరయ్యూ దీన్ని పాటించేది. అంటే ఏమీ దొరకదు. ప్రతిమనిషీ తనకలాంటివేమీ లేవనీ, దురదృష్టవశాత్తూ ప్రతివారూ అలాఉండరనీ, ఇంతకూ మనం ప్రపంచాన్ని మార్చలేము కదా అనీ. వేదాంతం చెబుతారు. ఎన్నిసార్లు నేనీ మాటలు వినలేదు?

నాతోటివారు వినలేదూ? మనలనెప్పటికీ కలపనీయని అఖాతం మన మధ్య లేదామరి?

పట్టాభిషేకానికి కొన్ని వారాలముందొక సంగతి జరిగింది. ఓ రంగు బ్రిటిష్ పౌరుడు, వెస్టెండు హోటలుకు వెడితే, ఆవరణంలో అతని కేపానీయమూ ఇవ్వమన్నారు. ఎందుకంటే, పట్టాభిషేకానికి వచ్చిన అమెరికన్లు, అతనిరంగుకు ఆక్షేపణ తెలుపుతారేమో అన్నారు. ఈ పట్టాభిషేకం, సామ్రాజ్య ప్రజలకోసమూ, లేక అమెరికన్ అతిథుల వినోదార్థమూ, అనివిస్తు పోయానప్పుడు. దక్షిణ ఫ్రాన్సులోనూ ఇలాంటి సంఘటనే ఒకటి జరిగింది. ఓమంచి హోటేలు మానేజరు. అక్కడికి వచ్చినఇద్దరు రంగు కళాజీవులకు, ప్రవేశమివం మన్నాడు. అతనో తెల్పిన కారణమూ సరిగాఇదే. ఈసంగతి తెలియగానే ఫ్రెంచి అధికారులు పక్షపాతాన్ని సహించేవారు కారు గనక. ఫ్రెంచి ధర్మ శాసనంలో 'రంగు' అనే పదం లేదన్నారు. ఆ ఇద్దరు పెద్దమనుష్యులూ సాయంత్రమూ హోటేలుకు వస్తాన్నారనీ, వారికి మర్యాదచూపించక పోతే తక్షణమే హోటలు సంస్థను కటివేస్తామనీ, ఆ హోటెలు మానే జరుకు తెలియజేశారు. తమ స్వతంత్రానికై ఎంతో త్యాగంచేసిన స్వతంత్ర ప్రజలవాణి ఆమాట్లాడినది. అమెరికన్లో గిమెరికన్లో ఫ్రాన్సు శాసనం ఫ్రాన్సుదే. అక్కడికి వచ్చినవారు విధిగాదాన్ని పాలించాలి. ఈకథ విన్నప్పుడు నాగుండె కొట్టుకున్నది. వెస్టెండు హోటేలు సంగతివిన్నాక కొన్నాళ్ళకే ఒక రాత్రి నాకీసంగతి చెప్పారు.

రంగు నిషేధంగూర్చి నేనేమీ కొత్తగా చెప్పవలసినది లేక పోవచ్చును. కానీ ఎన్నిసారులో దాన్ని గురించి చెప్పవలసి వచ్చినం దున నీ స్వంతమైన ఈ నాగరికతను నామీదా మా ప్రజలమీదా

రుద్దిన ఈ నాగరికతను సంపూర్ణంగా నిరసించవలసిఉన్నది. ఎందు కంటే మానవచరిత్రలోని ఉత్తమతకూ ప్రకాశవంతమైనదానికీ పేరు పొందిన ఈ సామ్రాజ్యంలో, తమ ఈ సామ్రాజ్యంలోనే రంగునుబట్టి తమలో పక్షపాతం చూపించబడుతున్నదని, బ్రిటిషు రాజ్యప్రజలు మీగతా ప్రపంచానికి చెప్పవలసిరావడం నిజంగా విచారకరమైన విషయం.

రంగు సమస్యనుగూర్చిన నా వ్యాసమొకదానిలో ఈ సంఘటనలను ప్రస్తావించగా, కోపంవచ్చి ఇంగ్లీషు దేశభక్తులు, ఇలాంటివాని నాపత్రి కల్లో వేయకూడదని తెలియజేశారు. ప్రతిసారీ మీారిలామమ్మి పరాభ విస్తూంటే, మా భావాలు ప్రకటించుకొనే హక్కు కూడా మాకు లేదా ? సెయింటుజేమ్సు వీధిలో కార్యాలయంగల ఒక ప్రముఖసంస్థకు కార్యదర్శి, ఆ వ్యాసం చదివి అచ్చెరువందినానని నాకు రాశాడు. అలాంటి సంఘటనలను మాన్పించడానికి దేశంలో ఏమీా చేయలేదని తెలిపితే మరికొంతమంది కాస్త కష్టంతో—అచ్చెరువందారు. అధి కారు లేమీాచేయలేదు. వెస్టెండు హోటలు సంఘటనలో, అధికా రులు లైసెన్సు తీసివేస్తామని బెదిరించిఉంటే, యజమానులకు కాస్త బుద్ధివచ్చిఉండేది.

ఇగ్లండు దేశ ప్రజబలం వెనకుంటేనే అధికారులాపని చేస్తారు. ప్రజలేతి విచక్షణను, కావాడాలను కున్నప్పుడు. రంగుభేదానికి పరిష్కా రము వేరొకచోటనే జరగాలి. యూరోపు దేశాల్లో, ప్రాచ్య దేశాల రంగువారికి స్థానంలేకుంటే ఆసియా ఆఫ్రికాలలోనూ, అక్కడికివచ్చి కూచున్న శ్వేతజాతులకు స్థానముండ కూడదు. ఎప్పుడో ఒక దినమీా

సమస్య ఆస్థితికివస్తుంది. ఆ ప్పు డు మరికొంతమంది విస్తుపోతారు. ఆదెబ్బ పూర్ణంగా ఘాటుగానే తగలాలి !

ఇంతున్నా ఇంగ్లాండులో రంగునిషేధం లేదంటారు. బస్సులోగానీ, రైల్లోగానీ, ఓ రంగువా డున్నాడంటే, అతనిపక్కసీటు ఆఖరుకుగాని పూర్తి కాదనేది విచిత్రంకాదూ ? గదులున్నాయని ప్రకటిస్తూన్న ఏహోటలుకో భోజనశాలకో నీవు వ్రాశావంటే, అప్పుడే ఎవరికో ఇచ్చాను అని తెలపడమూ, మరీ మరుసటిరోజేమో ప్రకటన యధాప్రకారం పడుతూండడమూ విచిత్రంకాదూ ? ఏరంగు యువకుడో సముద్రతీర నివాసాలలోని ఏ నాట్యశాలకో వెళ్ళితే అతిథులతో నృత్యంచేసే స్త్రీలందరూ ఇదివరకే ఇతరులతో నాట్యానికి కుదిరినట్లు కనిపించడం ఆ ఆడవారే ఆరుపెన్నీలకు (అణాలకు) మీ పక్కలోకి సిద్ధంకావడం విచిత్రంకాదూ ?

ఈ విచార సంఘటనల నేదోవిధంగా తెల్లిషంటి ఈ దేశం సరిచేసి వ్యవహరించి ఉండవలసిందని నీవు భావించ వచ్చును. ఈ ఏక "కుటుంబ" భావాన్ని వాస్తవం చేయగలదేదో జరుపుతారని నువ్వు భావించవచ్చును. ఏ హోటెలయినా రంగునుబట్టి ఒక బ్రిటిష్ పౌరునికి ప్రవేశం తిరస్కరిస్తే ఇండియా ఆఫీసు చర్య తీసుకుంటుందని నీవు భావించవచ్చును. ఆ హోటేలు లైసెన్సు (అనుమతి) ను రద్దు పరచమని, యస్. సి. సి. (హోటలు వర్తకాలకు అనుమతియిచ్చే ప్రభుత్వసంస్థ) పై భారతరాజ్యాంగ కార్యదర్శి 'హోమ్' కార్యాలయమో ఒత్తిడితేగలదని నీవు భావించవచ్చును. ముప్పదిఅయిదు కోట్ల రంగుప్రజలకు ధర్మకర్తగా తన్ను నియమించుకున్న ఇంగ్లాండు,

తమ ధర్మకర్తృత్వ విధిని నిర్వర్తించు కొనేందుకేదో చేసిఉండునని, నీవనుకొని ఉండవచ్చును. మేము తుక్కు లం మొరుగుతుంటాము, కానీ వర్తకబిడారం పోతూనే ఉంటుంది.

ఇంగ్లాండులో ఇంగ్లీషుప్రజలు నీ మొహాన్నే తలుపు మూసి వెయ్యడమూ, టాక్సీ డ్రైవర్ల చేతా, పూటకూళ్ళ ముసలమ్మల చేతా పరాభూతులు కావడమూ దుర్భరం. పైగా ఇదే నీ స్వదేశంలో జరిగితే మా ఓపిక భరించలేనంత వరకూ పరీక్షించడమే అవుతుంది.

హెర్బర్టు విల్ కాక్సు చెప్పినదే నిజమయితే, విక్టోరియారాణి భారత చక్రవర్తిని అయిన సమయంలో రంగు విద్వేషముండదు అనే ఏవో మాటలు అన్నదట. ఏదైతేనేమి ఆమెమాటల సారాంశం తన ప్రజల్లో పక్షపాతం చూపజడదనే అలాగే తర్వాత సార్వ భౌములూ పలికారు. మమ్ముల్ని ఒకే కుటుంబంలోనివారుగానే ప్రస్తావిస్తారు. అందుకే మరీ విచిత్రం ఏమిటంటే తమ రాజుకోసం ప్రాణత్యాగంచేసే ఇంగ్లీషుపౌరులు, ఈ అతి ముఖ్యవిషయంలో రాజాభిలాష నెందుకు పాటించరో? ఆ రాజుగారి సేవనార్థమే, ఇండియాకు వచ్చేవారు రంగు పాటించకుండా ఆ మానవసమత భావాన్నెందుకు అనుసరించరు? ఈ ప్రశ్న కారణరహితంగా అడిగేది కాదుగదా!

విండ్సరు ప్రభువునుగురించి ఇంతవరకూ ప్రచురితంకాని కథ ఒకటిఉన్నది. ఆయన వేల్సు యువరాజుగాఉన్న రోజులలో బీరిటులో ఉన్నప్పుడు, "కాసినో బెల్లెవ్యూ" లో మెర్రీబాక్సనే గానమేళం ఉంది. అక్కడకొందప రంగుజాతుల కళాగాయకులు పనిచేసేవారు. వేల్సు యువరాజుగారు ఆ జంత్రిమేళనను వినడానికి వెళ్ళేవాడు. గాయకుల గాన ప్రదర్శనాలనూ చూచేవాడు.

ఒకనాటి ప్రదర్శనా నంతరం, అందులో ఇద్దరు కళాకారులను. అమెరికన్లు కొందరు ఫలహారానికిపిల్చి, తాగుతూ మాట్లాడుకుంటూ హాయిగా సాయంతనం గడిపారు. మరుసటిరోజు, ప్రదర్శనానికి ముందే ఈ కళాకారులు. "బార్ బాస్ట్యూ" (తాగుడుస్థలం) కు పానీయంకోసం వచ్చారు. అన్నిస్థానాల్లో ఒక్కటీ ఖాళీగా లేదు. జనం క్రిక్కిరిసి ఉన్నారు. వారలా కలయజూడగా, ముందటి సాయంత్రం తమ కతిథులైన అమెరికన్లు కన్పించారు. మామూలుగా పలకరించడానికి వారిదగ్గరకు వెళ్ళారు. అమెరికన్లు మొగం మలుపుకొని వీరినెప్పుడూ కలుసుకోనట్టుగా నటించేటప్పటికి వీరిప్రాణా లెగిరిపోయాయి. ఆసంఘటనవారికి చచ్చేవరకూ మరపురానిది ఇద్దరునల్లవారూ నిశ్చేష్టులై నిల్చిపోయారు. జరిగినసంగతిని ప్రతివారూ గమనించారు. హఠాత్తుగా దగ్గరేఉన్న ఓ బల్లదగ్గరినుంచి "హలో నాతోకలిసి పానీయం పుచ్చుకుందురు రండి" అని మాటలు వినిపించాయి. వారు తిరిగిచూస్తే వేల్సుయువరాజు. ఆయన్ను వారింతకు ముందెన్నడూ కలుసుకొని ఉండలేదు. వారికితాము మనుష్యులమన్న భావం ఆయన కల్గించాడు.

ఈ సంగతిని, ఆ కళాకారులలో ఒకాయన స్వయంగా నాకు చెప్పాడు. ఆగాయకుణ్ణి ఒకసారి పారిసులో చూచాను. తర్వాత లండనులో, మిగతావానితోబాటు చూచాను. రంగు నిషేధాన్ని గూర్చి మేం మాట్లాడుకున్నాము. నాకుఅతడు రచించిన నీగ్రోను గూర్చిన గీతాసంగ్రహణ సంపుటినిచదవమనీ. తన పుస్తకం ఇస్తానని చెప్పాడు. ఈ ఉద్గ్రంథాన్ని తీసుకొనేందుకు నేను వెళ్ళినప్పుడు ఆయన చిత్రపీఠంపై విండ్సరుప్రభువు బొమ్మను చూచాను. అదేదో

సామాన్యపత్రికలో కత్తిరించి అంటించాడు. ఈ బొమ్మెందు కుంచు కున్నారని అడిగాను. అప్పుడాయన కథంతా చెప్పుకొచ్చి "ఇదో చిన్న సంఘటనే, అయినా ఆసమయంలో ఇదెంతో మహత్తరమైనది. నేనందుకెప్పుడూ కృతజ్ఞునిగా ఉంటాను. ఆయన్నెప్పుడూ జ్ఞప్తి ఉంచుకుంటాను. అంతే" అని ముగించాడు.

రంగునుబట్టి భారతీయుల తక్కువగాచూచే ఇండియాలోని మూడోరకం నీచులైన ఇంగ్లీషువారిని తల్చుకున్నప్పుడంతా. ఈ 'బాక్సవాలా' లూ 'పక్కా సాహెబులూ' ఆ దేశపు తొలిపెద్ద మనిషి దగ్గఱ ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అనిపిస్తుంది. కానీ దుర దృష్టవశాత్తూ, మర్యాదస్తులైన ఇంగ్లీషువారు మనవారిని కన్పడరు. కనిపించినా వారా కొంచెంసేపూ తమమర్యాదజీవితం మరచిపోతారు. రంగువారిని అవమానించడానికి వారేమీ జంకరు. భారతదేశంలో బ్రిటిషుసైన్యం ఉన్నంతవరకూ, బయనట్లతో సైనికులుతమ్ము రక్షిస్తున్నవరకూ. ఈ తక్కువవారు తిరుగబడినా ఏమీ పరవాలేదని వారెరుగుదురు.

రంగు సమస్యపై ఎన్నో అపూర్వ విషయాలు నాన్సీకూనార్డుగారి పుస్తకంలో కనిపిస్తాయి ఇది ముఖ్యంగా "నీగ్రో" దృష్టితో వ్రాయబడినప్పటికీ, అందులోచెప్పిన చాలాభాగం మనకూ సరిపోతుంది. రంగు నిషేధంపై ఆమె విస్తారంగా వస్తుసంకలనం చేసింది. ఇందులో ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాలెన్నో ఉన్నవి. మిడిల్ టెంపుల్ రంగు విద్యార్థిఒకడు టీకోసం తనతో ఒక తెల్లామెను పిల్చుకొని ఒక హోటేలుకు వెడితే వాడు టీ ఇవ్వ నిరాకరిం

రంగుసమస్యపై ఎన్నో అపూర్వ విషయాలు నాన్సీ కూనార్డు గారి పుస్తకంలో కనిపిస్తాయి. ఇది ముఖ్యంగా "నీగ్రో" దృష్టితో వ్రాయబడినప్పటికీ, అందులో చెప్పిన చాలాభాగం మాకూ సరి పోతుంది. రంగునిషేధంపై ఆమె విస్తారంగా వస్తుసంకలనం చేసింది. ఇందులో ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరా లెన్నో ఉన్నవి. మిడిల్ టెంపుల్ రంగు విద్యార్థి ఒకడు టీకోసం తనతో ఒక తెల్లామెను పిల్చుకొని ఒక హోటలుకు వెడితే వారు ఇవ్వ నిరాకరించారు. ఆతని ఫిర్యాదుకు ప్రభుత్వ సమాధానం రెండు పంక్తుల్లో ఉంది. దానిపాఠ మిది: అయ్యా, స్ట్రాండులో "ఎక్స్‌ప్రెయిర్స టీ రూమ్సు" ను గూర్చి ఫిబ్రవరి 9 వ తేదీ మీరు వ్రాసినజాబు చేరినట్టు తెలపమని రాజ్యాంగ కార్యదర్శి నాకాజ్ఞఇచ్చారు. రంగుపురుషునికీ శ్వేతస్త్రీకీ వడ్డించేం దుకు నిరాకరణ. మీ వగైరా వగైరా" అంతే!

నాన్సీకూనార్డుగారు "సమాధానధోరణి ప్రత్యేక గమనార్హం రంగువానికీ తెల్లఆమెకూ—రెండు పదార్థాలు కాబోలు ఈలాంటి సమాధానమిచ్చే ప్రభుత్వం అది జవాబే కాదు, కేవలం చేరిందన్న చీటీ - రంగువారికి జరిగే అసంఖ్యాతి పరాభవాల విషయంలో ఏమాత్రమైన ప్రభుత్వం పట్టించుకొంటుందని ఎవ్వరూ అనుకోరు" అని వ్రాసింది. ఈ నిగ్గరులకు బుద్ధిచెప్పవలసిందే అని ప్రభుత్వంవారి ఉద్దే శమూ. ఇలాకాకపోతే, అలాంటి గాయాలను మాన్పేందుకు ప్రభుత్వ మేదో చేసేఉండేది. అనికూడా ఆమె వ్రాసింది.

"అయినా ఇది ప్రభుత్వ విషయం కాదని ఎవరైనా అనొచ్చు. ఇది హోటలువారికీ ఆ వ్యక్తికీచెందిన సంగతనుకోవచ్చు. ఇష్ట

మైతే డబ్బిచ్చి తాగుళ్ళుతాగి రేయల్లా తందనా లాడవచ్చును. అనీ అనుకోవచ్చు. నిజమే ఇవి వ్యక్తిగత విషయాలే. అయినా మనకు కొన్ని పాననిషేధాలూ, ఆహార విహారాదులలో విధినిషేధాలూ ఉన్నవి. అవీ వ్యక్తిగతమైనవే. అంత మహత్తరమైన వర్ణ నిషేధమనే సమస్యలో ప్రభుత్వం చేయి చేసుకోకపోతే అది నిర్వీర్య ప్రభుత్వము. అంటే అదికొందరి పూటకూళ్ళ వాళ్ళూ తాగుడు దుకాణాలవాళ్ళూ దయమీద ఆధారపడిందన్న మాట.

“కొందరు అమెరికనులు తమ ద్వేషాన్ని ఫ్రెన్సు హోటళ్ళలోనూ, నాట్యస్థలాలలోను రుద్దచూచేటప్పటికి, ఈ అయిదారేళ్ళకో ఎంతమందో నీగ్రోలకు అవమానాలు జరిగాయి. ఫ్రెంచి ప్రభుత్వం చర్యతీసుకుంది. వానిని మూసివేసింది. ఒక హోటలును రెండు వారాలు మూసివేయించింది. ఏన్నాళ్ళో న్యాయస్థానాల్లో విచారణ జరిపికాదు. ఒక్కదినంలోనే! పదిహేనురోజుల్లో ఒక నాటకశాలకు ఎంతోడబ్బు నష్టం! డబ్బునష్టంతో దిమ్మతిరుగు తుందని ఫ్రెంచివారెరుగుదురు. ఇంగ్లాండులో అపనేచేస్తే సంగతి తెలుసివచ్చేది.

కానీ, వాస్తవజీవితంలో ఎలాఉన్నా, ఇంగ్లండులో జాతిసమత్వాన్నిగూర్చి దీర్ఘోపన్యాసాలుచేసే దేశంలోనే మనమింకా ఉన్నాము. “నీగ్రోవర్కర్” అనేపత్రిక 1932 మార్చిలో ఈలా ఘాటుగా” వాస్తవస్థితిలో వేరుగాఉన్నా, ముఖ్యంగా ఇంగ్లాండు చర్చి మిషనరీలు కలిగించాలని ప్రయత్నించే భావమేమంటే, వలసల్లో ఎలాగున్నా కాలనీలరంగు దేశస్థులు ఇంగ్లాడువస్తే సుస్వాగతం దొరుకుతుందని, ఇంగ్లాండు ప్రపంచంలోకల్లా ప్రజాస్వామ్య రాజ్యమనీ, ఇక్కడ రంగుజాతి విభేదమేమాత్రం పాటించక సమానంగా

చూస్తారనే ఈ సామ్రాజ్య తత్త్వబానిసలు ఇంగ్లాండును చిత్రించ డానికి నాయశక్తులా ప్రయత్నిస్తారు. ఎలాగైనా, ఎప్పుడైనా ఇంగ్లాండులో నివసించిన నీగ్రోగానీ, ఇండియన్‌గానీ, అరబ్బుగానీ, ఏ ఇతర రంగుజాతి వాడుకానీ స్వానుభవంతో, ఈ మిషనరీల వాగుడంతా పచ్చి అబద్ధమని ఎఱుగును. “నివ్రాసింది”

కాబట్టే ఈ రంగునిషేధం వాస్తవంగా మాకు బాధకలిగించినది. మాకుజబ్బై బడూరికే దీన్నిగురించి మేము చెప్పుకోడంకాదు– ఎప్పుడో పురుగుకూడా తిరుగుబాటు చేస్తుంది. తలవంచుకొని నడవవలసిఉన్న పీడిత జనులందరూ తిరిగీమర్యాదనూ, శాంతినీ, మహత్త్వాన్నీ పొంది తీరుతారు. అందుకే మా జీవితాలను మీాదు కట్టిఉంచాము.

౯

# "ప్రేమ, కామము, నీతి"

నేను తొలుత యూరోపునకు వచ్చినపుడు జాగర్తగా పి. అండ్. ఒ. స్పెషలులో కాంటినెంటును దాటుకొని భద్రంగా ఇంగ్లీషు భూమిలో చేరుకున్నాను. అంత త్వరగా లండనుకు రావలసినంత అవసరమేమీ లేదు. పారిస్‌లో ఫాలీస్ బర్జరీలో దిగంబర స్త్రీలను ప్రదర్శిస్తారని చెప్పినారు. అలాంటి పారిస్‌ను ఒక్కమారైనా చూపకుండా మోసం చేశారని బాధపడ్డాను. ఫ్రెంచి పోస్టుకార్డులని చెప్పుకొనే బొమ్మలు కొన్ని చూచాను. వానిని బొంబాయిలో ఉన్న ఒక పుస్తక విక్రయశాలవారు ఆ బొమ్మలు ఎలాగో సంపాదించి పెద్దఖరీదులకు అమ్ముతూ ఉండేవారు. స్త్రీ అంగాంగ పరిశీలనావాంఛ మన కామశాస్త్ర పరిజ్ఞాన లోపంవల్లా "జన్మవగైరాల" జ్ఞానంలోతులు మనకు తెలియనందువల్లా కలిగినదే. స్త్రీలలో సామాన్యంగా రెండు రకాలు. ఒకరు వ్యభిచారులు, ఒకరు పతివ్రతలూ ఉంటారనీ. వీరిలో రెండో రకమే అత్యధికంగా ఉన్నారనీ నాకప్పటికి తెలిసిన సంగతి. మర్యాదస్థులైన స్త్రీలు పెండ్లయ్యేవరకూ బ్రహ్మచారిణులుగా వుండాలి, తర్వాత జీవితాంతం పతివ్రతలుగా ఉండాలి. మధ్యమార్గం లేదు. తాత్కాలిక స్త్రీపురుష సంబంధం అనేది ఇండియాలో చాలతక్కువ. నిషేధిత వృక్షఫలాన్ని కోరికి చూడడమనేది లేదు. పరస్త్రీలను వాంఛిస్తూ వారితో సంబంధాలు కలుపుకొనే సరదాపరులు మాలో కనుపించరు, ఏ కొందరు వైద్యకళాశాల పిల్లల్లో, నర్సులలో, ఆంగ్లో ఇండియన్ టైపిస్టులలో, షాపులలో బాలికలలో తప్పితే!

భారతంలో కామవాంఛ నీచమైన మానవప్రకృతిగా పరిగణిస్తారు. దంపతులు దానికి లోనయితే సంతానోత్పత్తి తప్పనిసరిఅయిన మూలంకనుక అది గౌరవప్రదమే! ఇంతకుతప్ప కామం ధర్మబద్ధంకాదు. సంపూర్ణ సర్వాంగసౌష్ఠవంగల స్త్రీ పురుషుల పరస్పరాకర్షణ ఆఖరుకు పరస్పరవాంఛగా వ్యక్తమయితే దానిని పెద్ద అవినీతిగా భావిస్తారు. పరస్పరాకర్షణశక్తిగల ఆరోగ్యవంతమయిన శరీరద్వితయంలో సహజమయిన కామానికి శాస్త్రం ఒప్పుకోదు. దానిపై ఒకమాట వ్రాశారు, "నిషేధం" అని.

భారతంలో వివాహాలు ఎప్పుడూ ఏర్పాటుచేయబడినవే. ఇరువాగుల వంశాలనూ నిశితంగా పరీక్షిస్తారు. ప్రవర్తననుగురించీ, ధనసంపత్తిని గూర్చి. ఆరోగ్యాన్ని గూర్చి, విచారించుకొంటారు. జాతకాలసలహా తీసుకొంటారు. ఈ నివేదికలన్నీ సంతృప్తికరంగా వస్తే సంప్రదాయానుబద్ధంగా, మంత్రపూర్వకంగా వివాహం జరుగుతుంది. దీనిలో అత్తగారే ప్రధానపాత్ర, ఆ తంతులోఅంతా వధూవరుల పాత్రలు చాల అప్రధానమయినవి.

ఇలా ఆదర్శవివాహాలనూ, ఆరోగ్యసంతానాన్నీ సృజించవలెననే వెర్రిఆవేశంలో ఒక్క అంశాన్ని బొత్తిగా మరచిపోతున్నారు. ఈపవిత్రవివాహంలో ఏకంకావలసిన వధూవరులు పరస్పర శారీరకాకాంక్ష నేమైనా కలిగిఉన్నారా లేదా అనేఅంశం. పరస్పర కామవాంఛలేని ఇద్దరినిఎవ్వరూ సుఖవంతులుగా చేయలేరు.

అవీ ఇండియా! వివాహంమీాద విశ్వాసంతో ఉచితంగా శాంపిల్లివ్వడం (మాదిరిలు) మానివేసిందీ. ఈఉన్నతదినైతిక వాతావరణం

నుండి యువకులమైన మేము ఇంగ్లాండుకు వస్తాము. మా తలిదండ్రుల ఒద్దికలోనుంచి భిన్నమయిన కామ నీతి భావాలుగల సహవాసంలో ఒక సంవత్సరం గడిపినతర్వాత చుట్టూ కలియజూస్తాము. మాకంటే ముందటివారు వదలివేసిన దగ్గరినుంచీ మొదలుపెడతాము. ఆ తావులకే వెడతాము. చుట్టుపక్కల చూస్తాము.

మేము పశ్చిమానికి వచ్చింతరువాత ఏరడం నేర్చుకుంటాము. ఎంతో అభ్యాసమయింతర్వాతనే ఆవిద్య అలవడుతుంది. మోటుతనం లేకపోవాలంటే కొంత చాకచక్యమూ, నేర్పూ కావాలి. ఈఆట సామాన్యంగా ఉండాలి, ఓపికపట్టాలి, మొటమొదట "కాదు" అని అన్నా అంతటితో ఊరుకోకూడదు. ఇంతకన్నా ప్రత్యేకమయిన నియమాలులేవు ఈఆటలో! ఇదంతా భారతదేశంలో తెలియనిసంగతి. పశుప్రవృత్తుల యిండ్లకుపోవాలి, లేదా ఊరకుండాలి. సామాన్యంగా ఊరికే ఉండడమే జరుగుతుంది. కాని కాలం చాలమార్పులను తెచ్చింది. పాశ్చాత్యుల పలుకుబడి మనపెద్ద పట్టణాల్లోనూ కనుపిస్తుంది. అక్కడి సమాజం పశ్చిమ నాగరికతను అనుసరించడానికి ప్రయత్నిస్తూంది. కాని, స్త్రీవేట నాటకంమాత్రం ఇంకాచాలా కొద్దిమందే ఆడుతున్నారు, ఇంగ్లాండులో ఇంకా జాతీయక్రీడకాని బేసుబాలు ఆటవంటిదిది—

మొన్న మొన్నటి వఱకూ, బొంబాయిలో పశుపుటిళ్ళు లక్షలు ఉండేవి. కారుపైకప్పుతీసి పోతుంటే సాయంత్రం, ఆడవాళ్ళ కిటికీల నుండీ పిలుస్తూఉంటారు. వారిఅసహ్యమైన గదులు డాబుగా అలంకరిస్తారు. గోడలమీద చిన్నదీపాలు అల్లలలాడూ వెలుగునీడల తమాషాలు చేస్తుంటాయి కొందరందులో యువతులు; వారి నల్లమొగాలపై.

వీధిదీపాలు ప్రతిబింబించి తళ తళ లాడుతూంటవి. వారి నీలకుంతలాల్పై పరిమళ తైలం, చేతులలో బంగారుగాజులూ ఉంటాయి. కాదు వీధిలో నడుస్తుంటేనే ఇవన్నీనీకు కనబడతాయి. అదీ భారతంలో వ్యభిచారం, నిన్నటిచల్లబడిన మాంసంవంట మసాలా లేకుండాచేసి వడ్డించి నట్టుంటుంది. చల్లటి పచ్చిమాంసమే !

లండను పికాడిల్లి వీధిలో అటూ ఇటూ తిరుగుతూ బాండు వీధి మళుపులో నిలుచుండి సాయంకాలపు దుస్తులు అలంకరించుకొన్న పెద్దమనుష్యుల్ని పిలిచే బాలికలు మన పడుపుపిల్లలకన్న చాలా నాగరికతకలవారు. పారిస్‌లో బాలికలు ఇంకా ఎక్కువ నాగరికతకలవారు. జ్ఞాపకం వస్తున్నది. ఎటోయలీ పేటదాపున రూడిబ్రే వీధిలోఉన్న ఒక సంకేతగృహం సంగతి జ్ఞాపకం తెచ్చుకుంటే, అది ఆరకమయిన వాటిలోమరీ హుషారయినది. గంట మోగించాం ఒక లావాటిమనిషి వాకిలితీసింది. మా ఇద్దరినీ ఒకచిన్న వెయిటింగురూములోనికి తీసికుపోయారు. రేడియో మెల్లగా మృదువుగా పాడుతూన్నది. మేముకూర్చొని బల్లమీద బొత్తుగావున్న పత్రికలలో ఒకటితీసుకున్నాము. కొన్నినిముషాలు గడచిన తరువాత చక్కనిదుస్తులు వేసుకున్న లావాటి కుటుంబిని వచ్చి నమస్కరించింది. ఇంకో గదిలోనికి అంటే బాగా అలంకరించిఉన్న పెద్దగదిలోనికి తీసుకొనిపోయింది. ఇక్కడ సంగీతంలేదు. దీపాలు బాగావెలుగుతున్నవి. గదికి మధ్యలో వ్రేలాడుతున్న శాండిలీయర్ (వేలాడు దీపాలచెట్టు) గదిలోని లూయీ కాలంనాటి కుర్చీలకు బెంచీలకు తగినట్లుగానే ఉంది. మాకు ద్రాక్ష సారాయాలు ఇచ్చినారు, కర్చు వాళ్ళదే. మాకు కావలసినరకం పిల్లల్ని గురించి అడిగింది. దంతంరంగా, మంచు తెలు

పుగా వుండాలా? పొడుపుగానా? పొట్టిగానా? బొద్దుగానా? పల్చగానా? అదెలావున్నదంటే మాంసంపిండివంటను బేరం చేసినట్లుగా వుంది. సన్నదా, పెద్దదా, మంచిరకమా అని. మాకు కావలసినవి చెప్పాము. కాసేపు మమ్మల్ని వదలిపోయి తిరిగీ వచ్చింది. ఒకరొకరుగా బాలికలు లోపలికి వచ్చారు. మమ్మల్ని పరిచయం చేసింది. ఒక్కతూరి ఆ గదిలో ఒకాకొకంటే ఎక్కువలేరు. అలా క్రమంగా, పరిశుద్ధంగా, చక్కంగా, ఆరోగ్యంగాఉన్న నలుగురయిదుగురు యువతులను ఆమె పరిచయంచేసింది. వారందరూ మేమడిగిన రకానికి సంబంధించినవారే.

ఆఖరామె వెళ్ళినతర్వాత ఆయింటామె మాపక్క తిరిగి ఎన్నికనుగూర్చి ప్రశ్నించింది. ఏరుకోడం చాలాకష్టం. అప్పుడామె ఒకోకర్నే తీసివేస్తూ, మాకు నచ్చినబాలిక వచ్చేవరకు మమ్మల్నడిగింది. తర్వాత మంచిదిఅని ఒకమాటలో బేరంపయిసలు చేసింది. వ్యాపారంలోని చిన్నవివరాలన్నీ ఆమెచాలా సున్నితంగా చర్చించింది. ఆఖరుకు మేముచెరొక చిన్న శయనగారంలోనికి వెళ్ళిపోయాము. పడుకోడానికీ, కూర్చుండడానికీ వీలయినచిన్న గదులుఅవి. దీపాలుచల్లగా ఉన్నవి. నిరాడంబమయిన ఆసనాలు, కాని ఆకర్షణీయంగా ఉన్నాయి. దుప్పట్లు పరిశుద్ధంగా ఉన్నవి. పరుపుపక్కన సిగరెట్లూ, వేయించిన ఉప్పుచల్లిన బాదమిపప్పూ, మూతతీయని షాంపేను ద్రాక్షసారాయీ రెండుగ్లాసులూ, ఒక వాష్‌స్టాండూ, తెల్లనితువాళ్ళూ ఉన్నవక్కడ. సరే! ఆకాస్త వ్యవహారం ప్రారంభమయింది. అది ముగిసిన తరువాతకూడా నీ పరిశుద్ధభావం, ఆరోగ్యభావం, మనుష్యభావం పోకుండానే ఉంటుంది. నీవులోపల ప్రవేసించడానికీ, నిష్క్రి

మించడానికి రెండు మూడుగంటల వ్యవధి వుంటుంది. నీకు కనిపించే తేడాఅల్లా మున్నూరు ఫ్రాంకులనోట్లు ఖాళీయే!

అయినా బొంబాయి పడుపువీధుల్లో అమ్మబడే కామానికీ దీనికీ ఎంతభేదం! బొంబాయి గృహాలను మహా నీతివంతమయిన మునిసిపాలిటీ నిర్మూలించి వేసినా అవి కొత్త పేళ్ళతో బయలు దేరినవి. దేహంపట్టే సంస్థలు, నృత్యశాలలుగా అవి బయలుపడినవి. కిటికీలలో నుంచి ఆడవాళ్ళు చూడడం మానలేదు. ఆ ఆడవాళ్ళలో శక్తున్న వాళ్ళు ఓ ఇల్లు బాడుగకు తీసుకుని ప్రత్యేక సన్నిహిత మిత్రవర్గాన్ని వినోదింపజేసేవారు. ఓ పబ్లిక్ కంపెనీలో కొందరు ధనాఢ్యులు షేర్లు కొన్నట్లుగానే ఆలాంటి ఇల్లు. ఈ పారిశుధ్యంవల్ల కలిగిన భేద మొక్కటే. దీనితో మరింత పేదవానికి చిక్కు, ధనవంతులకు మరింత వసతి కలిగింది. వ్యాపారరూపమైన కామాన్నిగూర్చి ఇంత వరకు చెప్పాను.

ఇంగ్లాండుకు తొలిసారిగావచ్చిన భారతీయునికున్న అతి క్లిష్ట సమస్య ఏమంటే కుటుంబస్త్రీ ఎవతో, కానిదెవతో భేదం కనిపెట్టడం. ఎంతమందున్నా తెల్లాడవాళ్ళందరూ ఒకే రకంగా కనుపడు తారు. మొదటిసారిచూస్తే వచ్చినంత గౌరవస్త్రీలుగా కనిపిస్తారు. వారికై ప్రయత్నించి సఫలంకావడం బొత్తిగా సాధ్యంకానట్టు కనుపిస్తుంది. పైన రంగువాళ్ళమనే భయం. కాని, విజయంకన్నా ఆత్మ విశ్వాసం కలిగించేది ఇంకొకటుండదు. నాలుగయిదుసారులు విజయం సాధించేటప్పటికి కాస్త ధైర్యం వస్తుంది. రంగుపెదవుల సరాగ చుంబనాలను మహా నిర్లక్ష్యంగా తుడిచివేసుకుంటావు. నీ అనుభవం

పెరిగేకొద్దీ మరింత అలక్ష్యంగా, నిరాదరంగా ఆడవాళ్ళను చూస్తావు. అన్నిటిలాగే వారూ నీ కక్కరలేదన్నప్పుడే మీద వచ్చి పడతారు. అదీ పశ్చిమంలో జరుగుతున్నది. అదీ ప్రాచ్యంలో ఎన్నడూ జరుగనిది.

ఒకొకప్పుడు భారతంలో నీ యింటిదొడ్డి పచ్చికబయలులో భోజనమయినతరువాత ఆకసమంతా చుక్కలు మెరుస్తూండగా కూర్చుండి పారిస్ ఎలిసీస్ వీథిలో ఏ క్యాఫెలో కూర్చొని "కాగ్నాక్" సారాయి ఒంటిగానే పీలుస్తూ పక్కనే నడిచిపోతూన్న జీవితాన్ని చూస్తుండాలని నాలో ఆకాంక్ష బయలుదేరుతుంది. ఒకనాడు జీవితంలోని గొప్పతనం తెలియలేదు. ప్రపంచంలోని ఏ పట్టణములోనయినా వున్నట్లే ఎక్కువజనం కనపడేవారంతే. కానీ, ఈ మనుష్యులంటే ఏదో ఒక అర్థం కనిపించే సమయం వచ్చింది. ఈ జనాన్ని ముందునే నెరుగను, ఇక చూడబోను. సామాన్య పరిశీలకునికీ గొప్పగా కనుపించని సాహసకృత్యాలు ఆ ఫ్రెంచి రాజధానిలో ఓ అరక్షణంలో నీకు జరిగే సంగతులు ఇండియాలో జీవితమంతటిలోను సంభవించలేదు అయినా, నీ కాలగతి మహా కచ్చితంగా ఉండాలి. అదో కటాక్షం కావచ్చు. అదో ప్రతీక్ష కావచ్చు అదో రెప్పపాటు కావచ్చు. అదో సిగరెట్టు పొగ కావచ్చు. అదెక్కడివరకూ వెడుతుందో మాత్రం మనకు తెలియదు.

ఎందుకో కాని, ఇండియాలోమాత్రం అలా ఎన్నటికీ జరుగదు. సినిమాకు పోదామని ఏవొక అమ్మాయినడిగితే నీ వుద్దేశం గౌరవనీయమా కాదా, నీ వారును పోషించగలవా, ఆ వివాహము విజయవంతంగా నగునా, బిడ్డలనారోగ్యంగా ఉండదుగదా? అని వాళ్ళ

తల్లి ఆలోచనలో పడుతుంది. కాగా జ్ఞానవంతులైనవాళ్ళలోకూడా వారు పెండ్లిచేసుకుంటారనే స్థితిలోవుంటే తప్ప ఒక అమ్మాయిని ఒక అబ్బాయితో ఒంటరిగా వదలకూడదనీ ఒకరకమైన దృక్పథం ప్రబలింది. అలా వారిద్దరూ కలిసి కొన్నిసారులు కనబడ్డారా వివాహం నిశ్చయమైనట్లే భావించుకుంటారు. వారిద్దరూ ఒకరిచేతులు ఒకరు పట్టుకోడంతప్ప దూరంపోరు. ఆ తరువాత టెలిఫోనులో మాట్లాడుకోనడం ప్రారంభిస్తారు. అదైనా రెండూ మూడూముక్కలు, అవైనా భయంవల్ల నత్తిగా, ఏవో రెండు అర్థంలేని మాటలు అందమైన శృంగారభావాన్ని వేళాకోళంలోనికిదింపే మాటలు మాట్లాడుతారు. తల్లులు తమతమ చీరలను మెచ్చుకోడంలో మునిగివున్నప్పుడు కాస్త గుసగుసలాడుతారు. ఎంతో చెప్పాలనివున్నా, ఆ మాటల్లో ఏమీ అర్థముండదు. ఓ నిట్టూర్పు ఓ కటాక్షప్రసారం "మరీ కలుసుకునే వరకూ" అని చెప్పే కరస్పర్శా, అంతే.

అలాంటి ప్రారంభాలతో శృంగారం ఉద్భవిల్లుతుంది. సామాన్యంగా పరస్పరం ఒకసారయినా ముద్దు పెట్టుకోడంకూడా లేకనే పెండ్లి చేసుకోడానికి తల్లిదండ్రుల నడుగడానికి నిశ్చయించుకుంటారు. కొన్ని నెలలతరువాత చాల జాగర్తగా ఏర్పాటుచేసిన సుముహూర్తంలో వివాహం జరుగుతుంది. మేరీస్టోప్సు పుస్తకాలను కాస్త చదివిన కామశాస్త్ర పరిజ్ఞానంగల ఈ ఇద్దరుపిల్లలూ పెళ్ళినాటిరాత్రి జీవిత ప్రథమసౌఖ్యాన్ని రుచిచూస్తారు.

ఇంతకూ ఆధునిక భారతంసంగతి ఇంతే! ఇంకా తక్కువ వారిలో అసలు పెళ్ళికూతురుని చూడడమే జరగదు. వధువును చూచివచ్చిన ఆడబంధుగుల సలహామీద పురుషుడు స్త్రీని నిర్ణ

యించుకుంటాడు. ఇంకా పరదాఉన్న ప్రాంతాల్లో పెండ్లి కేవలం నాటకం. పల్లెటూరి సంతలో వేసే లాటరీవంటిది. సనాతన ధర్మపరాయణత ఒక పురుషాంతరం వెనకబడిన ఈ ఆచారాలన్నిటికీ ఏవో అర్థాలుచెప్పడం ప్రయత్నిస్తుంది. మనకు ఇవి మన ప్రజలు ఇంకా వెనకబడే ఉన్నారన్నదానికి నిదర్శనాలుతప్ప ఇంకోటికాదు. ఇన్నూరేండ్ల బ్రిటిషువాలన వచ్చినా నిర్మూలనంకాని ఇండియాఅంతా నిండిఉన్న నిరక్షరాస్యతకు ఇవి గుర్తువిషయంలు.

కాబట్టి ఈ ప్రేమ, కామనీతి అధ్యాయాన్ని జనసామాన్య విషయంలో చర్చించడం కష్టం. వారి జీవనసంగ్రామం సున్నితమయిన హృదయస్పందనాలకు తావీయదు. నీతి అనేది వారి ఆర్థికసమస్యలో ఒక భాగం. దానిని వ్యాపారదృష్టిలోనే చూస్తారు. ఒకరికొకరి వ్యాపారవిషయాలలో నమ్మకమూ, అపనమ్మకమూ అనేవే వారికి కావలసినవి.

ఆగ్రాలోని తాజమహల్‌ను చిత్రించిన చిత్రం చూస్తాంటే ఈ మానవ శాశ్వతప్రేమచిహ్నం భారతదేశపు మటిలోనుండి ఏలా ఉద్భవించిందా అని నాకు ఆశ్చర్యం కలుగుతుంది. ఇంకా నాకళ్లతో అసలు తాజ్‌ను చూడలేదు. ప్రతి మానవుని జీవితంలోనూ ఆఖరుకొకసారయినా అనుభవించవలసిన జన్మహక్కయిన ప్రేమను, తన గర్భమందు ఇముడ్చుకొన్న ఈ చలవరాతి గోరీని చూచే భాగ్యాన్ని అనేక సంవత్సరాల ప్రయాసతో సంపాదించుకోవాలని భవిష్యత్తుకు ఆ చూపు ఉంచుకొన్నాను. ఈ తాజ్ కథ నిజంగా భారతప్రేమచరిత్రేనా, లేక ఈ కళా సౌందర్యభవనానికి కారణంగా తర్వాత బయలుదేరినకథా అని నేను ప్రశ్నించుకుంటూ ఉంటాను.

నూతన నాగరికత ఉద్భవింపచేసిన ఆయుధాలు ఆధునికయుద్ధ ఘోరాలను మనదగ్గరకు తెచ్చినపుడు, ఈ చలువరాళ్ళు ఏరోజో మృత వ్రణిత రక్తధారాసిక్తం అవుతాయేమో ఎవరు చెప్పగలరు? బహుశా ఆశిఖరంపై తటస్థపక్ష పతాకమైన రెడ్‌క్రాస్ వారి పతాకం ఎగురుతోండగా చూస్తామేమో? జీవించినవారి బాష్పధారా స్రవంతి ఆ విశాలావరణంలో పారుతున్న తుల్యాప్రాయంగా ప్రవహింప గలవేమో? ఎందుకంటే ఈ తాజ్‌మహల్ మనకర్థమైన మటుకు ప్రేమచిహ్నమైన ప్రేమభావాన్నే సనాతనభారత సంకుచిత నియమాలు యువకులకు పనికిరావన్నది. సాధ్యమయినంత సుఖాన్ని భద్రతనూ ఆలోచించి కేవలం యంత్రాల్లా పిల్లలకనే పరమోద్దేశంతో తలిదండ్రులు చేర్చిన ఇద్దరువ్యక్తులలో ప్రేమెలా సంభవిస్తుంది?

మా యువప్రేమికులను కొందరినినేను చూచాను. ఆ ప్రేమ వీరిలో ఏవిధంగా తయారవుతుందంటే, మనోవేదనా, సముద్రతీర విహారమూ, లేడీస్ జింఖానాకు పురుషుల దినంనాడు వెళ్ళడమూ, బాడ్‌మింటన్ టూర్నమెంటులో మిశ్రద్వంద్వాలలో చేరడమూ సూర్యుడు చంద్రుడు నక్షత్రాలు మొదలైన వానినిచేర్చి, పందొమ్మిదవశతాబ్దపు సంగీతశాలలకు సరిపోయేరకంవంటి పద్యాలు వ్రాయడమూ, జేబులలో బొమ్మలు పెట్టుకోడమూ, నిద్రలేని రాత్రిళ్లూ పగటికలలూ తనలోని ప్రేమోద్రేకాన్ని అణచిపెట్టడంవల్లా. మానవ సహజవాంఛలకు ఆశాభంగం కలగడంవల్ల, నీతిసభ్యతల పేరుతో కామవాంఛను తొక్కిపెట్టడంవల్ల ఏమానసిక భావాలయితే కలుగుతాయో అటువంటి రూపాలన్నీ ఈ యువకులకు సంభవిస్తాయి.

ఓ పరిపూర్ణ గౌరవ వంతుడయిన భారతీయ— పెద్దమనిషి మా, పిన్నితో కలిసి ఇంగ్లండునుండి ఇండియాకు తిరిగివస్తూ. ఇంగ్లీషువారి కామవాంఛమీద నేనువ్రాసిన హాస్యవ్యాసాన్ని చదివి ఇంగ్లాండుకు వచ్చిన నావంటి యువకులు చదువుమీదే మనసు ఎక్కువపెట్టాలనీ, ఆదేశ వ్యసనాలగూర్చి కాదనీ తీక్ష్ణ చెప్పాడు. ఇంగ్లాండుకు వచ్చిన భారత విద్యార్థుల జబ్బల్లా జీవితానికి అవసరమయిన వాటినిగురించి బొత్తిగా తెలుసుకోక ఆడవారినిగూర్చి మరీ ఎక్కువగా తెలుసుకుంటా రనీ, ఆయన ఫిర్యాదు చేసినాడు.

అదినిజమే. కాని దానికి కారణంలేదా ? మొదటిది భారతంలో కన్నా ఇంగ్లాండులో ఆడవాళ్ళతో పరిచయం చేసుకోడానికి మాకె క్కువ అవకాశాలున్నాయి. ఇంగ్లాండులో పురుషులకన్న స్త్రీలసంఖ్య ఎక్కువ ఉండడమూ, ఇంగ్లీషుస్త్రీలు తమ్ము నాటకాల వద్దరాలకు ఎవరైనా తీసుకుపోయి తమకోసం ఖర్చుపెడితే సంతోష పడడమూ కూడా దీనికికొంత కారణాలు. కొందరు బాలికలకు తమ చచ్చుగా ఉన్న యధాప్రకార జీవనంనుండి బైటపడడానికి అవకాశం ఈలా చిక్కుతుంది. మరికొందరి విషయంలో తనకింతవరకూ కనబడే రంగు లేని పాలిపోయిన మనుషుల్లాంకాక ఈ మనుష్యుడు వేరనే కొత్తదనం ఆకర్షిస్తుంది. ఇలాంటివి ఇంకా ఎన్నో కారణాలు తూర్పు, శ్యామలను కూర్చిన శ్వేతస్త్రీల దృక్పథాన్ని వివరిస్తాయి. దీనికింకోపెద్ద కార ణంకూడా వున్నది. అది సుప్రసిద్ధమైనదే కాని సామాన్యంగా అను కోరు. అదేమంటే ఇంగ్లీషుపెద్దమనిషి భాషలోచెబితే ఆంగ్లో శాక్సన్ జాతిపురుషులుచచ్చురకం ప్రేమకు అనే విషయం.

లండనులో ఒక నైటు క్లబ్బును చూచాను. అక్కడికి చాలా మంది రంగుజాతులవారు వస్తూంటారు. అక్కడికి తమభర్తలతోనూ, తమమిత్రబాలకులతోనూ, తమ తాత్కాలిక పరిచితులతోనూ ఇంగ్లీషుస్త్రీలు చక్కనివారు చాలమంది వస్తారు, పెద్ద పెదవులు, వెడల్పు ముక్కుపుటాలూ దిట్టమయిన శరీరాలూగల నీగ్రోలను చూచేటప్పటికి వారిముఖాల్లో అసహ్యాతా, భయమూ తొంగిచూస్తుంది. నాట్యమే చెయ్యరు, ఒకవేళచేస్తే ఎప్పుడూ వారెరుగని ఏదో రకంశ్రుతిగతీగల ఆ సంగీతాన్ననుభవించలేరు. ఆలాంటి సంగీతం లండను వెస్టెండువీధుల పూర్వకాలపు నాట్యశాలలో లేదు. కాని ఏ అగోచరణ కారణంవల్లనో ఈ నాట్యశాలకుతిర్గి వారు వస్తారు. అప్పుడు వారిముఖభావాల్లో, చూపుల్లో విసుగూ, భయమూ ఉండవు. వారితో నాట్యంచేసే పురుషులూ కొత్తవారే! వట్టిగడబిడ అనే భావంలోనుంచి. ఏదో విచిత్రశ్రుతి స్వరూపంఅని "జాజ్" సంగీతం వారికి అవగతం అవుతుంది. ఎందుకువారు అలాతిరిగి ఆచోటుకు వస్తారు. ఆ స్థలంలో ఉన్న కొత్తతనమూ ; లేక అందులో ముఖ్యంగా ఉన్న కామోద్రేకశక్తి?

ఓ సాయంత్రం ఆచోట ఒకమూలగా కూర్చున్న మేఫెయిల్ పేటవారైన ఓ యిద్దరు యువతీ యువకులను చూచాను. వారెవరో అనే విషయంలో సందేహంలేదు. అతడు యువకుడు. ప్రఖ్యాత మయిన ఇంగ్లీషు పబ్లిక్ స్కూలు పాతవిద్యార్థి టైనికట్టుకొని ఉన్నాడు. అతనిసూటు "సావైలీరో" కుట్టుపని తయారుచేసినది. అతనికో "బెంటీ" కారు ఉండనేవుంటుంది. అతనికి ఆయన చెక్కులు తప్ప కుండా మారుతాయనే ధైర్యంఇచ్చే భవనవిలాసంఉంటుంది. అతనితో

ఉన్నమ్మాయి "భయంకరంగా" ఇంగ్లీషుబాలిక! గంభీరమైన కంఠ స్వనంతోమాట్లాడుతూంది. ఆమెబట్టలఖరీదు ఓమధ్యతరగతి ఇంగ్లీషు కుటుంబానికి ఒకవారం అన్నానికీబట్టకూ మంచినాటకం పెద్దతరగతిటిక్కెట్టులకూ సరిపోయే మూల్యంకలది. వారిద్దరూ ఒకరంటే ఒకరు విసుగెత్తిపోయి సంగీతమూ, వాతావరణమూ విసుగెత్తి జీవితంఅంటే విసుగెత్తి కూచున్నారు. బల్లమీద "జిన్" సారాసీసా ఒకటి చిన్న బిడ్డల చప్పిటి బలాపట్టే పానీయాలలాటివీ ఉన్నవి. వరుసగా తాగుతూనే ఉన్నారు. విసుగుపడుతూనే ఉన్నారు. ఒకటిరెండు తూర్లు రంగంమీదికి నాట్యానికొచ్చారు కాని కిక్కిరిసిన ఆ హాలులో అటూ ఇటూ త్రోయబడి ఇతరులలాగా నాట్యంచేయలేక తమబల్ల దగ్గరికి తిరిగిపోయి మరింత గిన్ సారా, బలంమందులూ పుచ్చుకున్నారు. గంటలుగడచినవి. ఆ సారాయి మత్తుతో ఆ యువకునితల వాలిపోతూంది రెప్పలు బరువెక్కినవి క్రమంగా టేబిలుమీద చేతులు పెనవేసుకొని వాటిమీద తలవాల్చి నిద్రపోయాడు. అతని పక్కనున్న అమ్మాయి మాత్రం పక్కన సంచలిస్తూన్న జీవితస్పందనంవల్ల తానూస్పందించి పూర్తిగా హుషారు ఎక్కింది. అతనిని లేపదొరిగినది. ఎంత కదలించినా అతనులేవలేదు. ఆయత్నం మానివేసి ఇతరులాక్రంద పరవశులవడం గమనిస్తున్నది. ఆ తర్వాత ఓ పొడుగాటి దిట్టమయిన నీగ్రో విశాలముఖంలో నవ్వు తొణుకుతూండగా వచ్చాడు. నాట్యానికి ఆమెను పిలిచాడు. ఆమె చకితురాలయింది. సహచరునివైపుచూచి నిద్రపోతున్నాడని పెదవివిరిచి నాట్యంచేయడం మొదలుపెట్టి ది. వా రిద్దరిడాన్సుసూ నేను గమనించాను. ఆదృశ్యం తమాషాగా వుంది. తొలుత కాస్త దూరంలో నిలుచుంది. తర్వాత కొంచెం

చిరునవ్వు వెడలింది; చల్లమాగాట్లాడింది. మందహాస మెక్కువయింది. క్రమంగా దూరంగాఉండడం మాయమయింది. ఎప్పుడో ఒకప్పుడు మాత్రం తన సహచరుని వైపుచూచేది. తరువాత ఆ నీగ్రోకుర్రమరీ దగ్గరకు వచ్చింది. కనులు వాల్చుకొని మరింత దగ్గరిలింది. ఆమె వక్షోజాలు అతనికోటు నదుముకున్నవి. ఆమె కనులుమరింత వాలి పోతూన్నవి, ఆమెశరీర మతనితో పెనవేసు కుంటున్నది. ఆనాట్యపు వేడి, శరీరాల నులివెచ్చదనం! అతనికి దగ్గరగా మరింత దగ్గరగా పోయింది. అతనిచేతిని ఆమె గట్టిగా పట్టుకొన్నది. ఊరు వులూరు వులను అప్పళించినవి. శరీరం శరీరంతో లయగా కదులుతూన్నది. ఆమెగుండె గుబగుబ లాడింది. తనలో తాను అభురుపోరాడం చేసు కుంది. విముక్తురాలయింది. తెరచినప్పుడామె కనుల్లోనిచూపులు, తృప్తి, ఆమెకృతజ్ఞత నాట్యం ముగిస్తూనే వెల్లివిరిసినవి.

అర్ధగంట తరువాత ఆమె తోటియువకుడు లేచాడు. క్షమా పణ అడిగి పొద్దుపోయిందన్నాడు. తమవన్నీ సర్దుకొని మాయమయి నారు. మరీ తమ గౌరవగృహాలకు వెళ్ళిపోయారు. వారిల్లు మేఫైరు లోనో, ఎక్కడో ఉంటుంది.

ఈ నైతికపతన దృశ్యంచూస్తే ఆ ప్రఖ్యాత గౌరవనీయు డయిన భారతీయ— పెద్దమనిషి ఏమనేవాడో? అప్పుడూ ఆమాటే అంటాడా? ఈ యాదృచ్ఛిక వ్యవహారాలకు భారతదేశంలో అవ కాశం లేకపోవడంవల్ల ఇంగ్లాండుకు తొలితూరి వచ్చినప్పుడు కనబడిన దానినల్లా నిశ్చింతగా చూస్తాము! ఈ క్లిష్టశృంగార సమస్యను అనేక దృక్పథాలలో పరిశీలిస్తాము. అలా అయితే ఇండియాకుతిరిగి వెళ్ళిం

తరువాత పెళ్ళి చేసుకోవాలనుకున్నప్పుడు వివాహంలోని శృంగార భాగాన్ని కెంత అర్థంచేసుకున్నవార మవుతాము. ఆ తరువాత మీ (ఉద్దేశప్రకారం) ఆడవాళ్ళకూ మా (ఉద్దేశప్రకారం) ఆడవాళ్ళకూ ఉన్నవిభేదం తెలుస్తుంది. ఆ తర్వాత స్త్రీలను నీతిపరులు అవినీతి పరులనే రెండువర్గాలుగా విభజించడం ఎంత తెలివితక్కువో గమనిస్తాము. ఎన్నోవిధాలయిన వర్గాలు– ఆకారంలో, హృదయ స్పందనాలలో, ఆదర్శాల్లో. రూపొంద సాగుతాయి. వీరిలో మీ ఆడవాళ్ళ ప్రతినిధి వర్గమేది ? ఇండియాలో కనవడే వర్గాల్లో భారతస్త్రీ ప్రతినిధి ఎవరు ?

మీరు రీజంటువీధిలో ఎక్కడనో ప్రాచ్యమైన విచిత్రకల్పనా దృశ్యము ఒక భారత స్త్రీరూపంలో చూస్తారు. ఆమె పెద్ద పెద్ద షాపులకు వెళుతూంటుంది. ఆమె మహాకారం కొన్నిగజాల జిలుగు రంగుల పట్టుబట్టల్లో అలంకరింపబడి వుంటుంది. పైనొక మింకుకోటు వేసుకొని వుంటుంది. ఆమె సామాన్యంగా ఏ ప్రముఖ భారతీయ గౌరవనీయునికో, ఏ రాకుమారునికో; ఏ ప్రభుత్వోద్యోగికో, ఇంగ్లాండుకు వ్యవహార రీత్యాగాని, సరదాకుగాని వచ్చిన ఏ మర్యాద కోటీశ్వరునికో భార్యఅయి వుంటుంది. ఆమె తన అమూల్య లిమోజిన్ రకంకారులో ఎక్కుతూన్న దృశ్యంచూచి భారత స్త్రీలంతా ఇలానే వుంటారేమో అనుకుంటారు మీరు. సినిమాలలో మీరు మా అంతఃపురాలను చూచివుంటారు. తెలివితక్కువ భావుకుని కల్పనఅయిన ఆ చిత్రం ఓ సుల్తాను కొజ్జాలతో పూర్తి అవుతుంది. ఇదే కాబోలు "భారతమాత" దృశ్యంఅని మీరనుకుంటారు !

అలాగే మేముకూడా భారతదేశంలో ట్రెయిపట్టణపు హెలెన్ గూర్చి, లేడీ ఆస్టర్‌ను గూర్చి, రెబెక్కావెస్టును గూర్చి విన్నాము. వీరే పాశ్చాత్య స్త్రీలకు మాదిరీలేమో అనుకున్నాము. ఈ ముగ్గురిమధ్యా అసలు పాశ్చాత్య స్త్రీత్వం ఉండవచ్చును. - హెలెన్ ముఖమూ. లేడీఆస్టర్ విశాల హృదయమూ, రెబెకావెస్టు మేధావిభవమూ కలిపితే కాని, అలాంటి పాశ్చాత్య స్త్రీని కచ్చితంగా చిత్రించగలదా ? అలాగే, రీజంటువీధిలో షాపులుతిరిగే స్త్రీ భారతమహిళను నిరూపించ గలదా ?

ఇంగ్లాండు వెన్నెముక మాతృరూపంలో దిట్టమయిన "బ్రిటను లోని తల్లి" మేపత్రికలు చదివేవారిలో రేడియోలు వినేవారిలో ఈమె ఎక్కువభాగం పంచుకుంటుంది. ఇంతకూ అదేగదా జాతంటే. నీతీ, దైవభక్తి, శిశుపోషణా ఆమెవి. ఉదాత్తమయిన వానికీ, గంభీర మయిన వానికీ ఆమె ప్రయత్నం చిహ్నం. తన జీవితమంతా ఇటుక ఇళ్ళల్లోగడపి తనజీవిత హేమంతంలో బిడ్డలూ, బిడ్డల బిడ్డలూ చుట్టూ చేరివుండగా వారికి తన బాల్యజీవితమూ, తన ప్రేమలూ, తన సాహ సాలూ, తన ఆనందమూ, తన దుఃఖమూ చెప్పుకోడంతో సంతృప్తి పడుతుంది. ఆమె నీతినిగూర్చి, పరిశుద్ధజీవితాన్ని గూర్చి గొంతెత్తి ప్రపంచానికి చాటగలదు. ఈ పీనపయోధర ఈవిశాలవక్ష ఈ కడుపు తల్లి "ఇంగ్లీషు మాత."

ఈమెకు పరిపూర్తిగా వ్యతిరేకమయిన చిన్నచిన్న బాలికలూ ఉన్నారు. వేసవిలో సరస్సుల్లో జీవిస్తూ ఒళ్ళు కనబడే పల్చని దుస్తులతో విందులనుండి విందుకు తిరుగుతూండే బాలికలు. వారే మీా ప్రమాదంలోకి దిగనివారు. అతిసుభ్రతగా ఉంటున్న పెదవులకు

బుగ్గలకూ రంగు వేసికొన్న బాలికా జంతువులు! ఉత్సాహ పిపాసతో. జ్ఞానక్షుద్బాధతో ఈ ఆధునికయువతి ఈ అతినూతన నాగరికతా ప్రియత్వాత తన నాగరికతనంతనూ "క్యూటెక్స్" గోళ్ళ రంగూ "క్లీరుక్స్" శుద్ధౌషధమూ పొట్లాలలో కట్టిపెట్టుకొని దాని మీద 'ఎక్స్' అనే చీటి నంటించుకుని అతి తెలిసిన శుభ్రతాభావం వ్యక్తంచేస్తూ ప్రత్యక్ష మవుతుంది. తనకున్న ఆ కొంచెంలోనే తన ప్రపంచాన్ని తన స్వప్న ప్రతిబింబంగా నిర్మించుకొంటుంది. తనవక్షో జాలను నిలుపుకోడానికి స్తనవల్గానికి మాసిక వేసుకుంటూ ఉంటుంది. మాసిక వేసుకోడమే. మాసిక వేసుకోడమే! ఎప్పుడూ మాసికే? చిన్నచిన్న పట్టణాల బాలిక రాజధాని లండనుకు విచ్చేసిన పాత కథ. ఎవడో అన్నాడామెను చూచి "ఇలాంటి నీముఖంతో సినిమాలో తప్పకుండా వుండవలసిదానివి" అని! నీవునన్ను వేళాకోళం చేయడం లేదుగదా? అంటుంది ఆమె అప్పుడు. "జీవితం" అనే చిత్రంలోని మహాప్రవాహంలో మరో 'ఎక్స్ట్రా' గా చేరింది. ఇంతకూ ఇది కళ కోసంగదా! ఆమెకు తెలియదు. చివరకు అడ్డాలలో ఓ బిడ్డ ప్రత్యక్ష మవుతుంది.

నేను గ్రోస్వెనర్ వీధి పార్క్ లైనులలోని కృత్రిమపు తయారు ఇండ్లలో ప్రవేశించినప్పుడు మరోరకం ఇంగ్లీషుస్త్రీలు కనపడతారు. వీరపుడపుడే పొటమరిల్లుతూన్న చిన్న గులాబీమొగ్గలు. అప్పుడే "పైకి" రాబోతున్నారు. కళాసౌందర్యోపాసినులని చెప్పుకునే ఉన్నత సంఘవిలాసినులు. కిలకిల నవ్వుతూ అతిడాబుగాఉన్న వెస్టెండు నాటకశాలలో నాటకప్రథమ ప్రదర్శనానికి హాజరయికనబడే బాలికలు. అదికాగానే సెవోయ్‌లోనో, కఫే-డి- పారిస్‌లోనో భోజనం చేస్తారు.

జీవితంలో ఉన్నత పథికులు వీరు. లెనారి, లాస్‌జ్లోవంటి ప్రసిద్ధచిత్రకారులు చిత్రించదగిన ముఖాలుగలవారు వీరు. ఇంకాచెప్పవలసివస్తే హొగార్త్‌గా, సెజనీవంటి మహా చిత్రకారులూ రచించతగిన ముఖాలు "గుసగుసల" శీర్షికలక్రింద వ్రాయబడ తగినవారు. "స్కెచ్, "టాట్లర్" పత్రికలలో మధ్యపుటలలో ఎక్క వలసినవారు. ఇంగ్లీనుప్రభు, కుటుంబాలవారు వీరు.

హర్ట్‌నెల్, చియా పరెల్లి సంస్థలజిలుగు వలువలు దాల్చిన ఈ ఉన్నత సంఘ సుందరులు చిన్నతనంలోనే యూరపుదేశాల రాజధానులన్నీ చుట్టివచ్చారు. ఎన్నిపాపాలనైనా చదువు కప్పివేస్తుంది. ఇంక ఒక బిరుదమూర్తి అయిన ప్రభువును గాలంవేయడం, పదిపాళ్ళలో తొంబ్మిది, విద్యాపట్ట సంపాదనే! కొత్తగా ప్రభు బిరుదం పొందిన ఇంగ్లీషుప్రభువు కోసమో లేక ఎవ్వరూ ఎరగని ఓ పోలండు దేశ కౌంటుప్రభువు కోసమో, అదీకాకపోతే ఓ స్పెయిన్ దేశపు "మార్క్విస్" ప్రభువుకోసమో వీళ్ళు ప్రయత్నిస్తారు.

ఇంక ఇంగ్లండులో "పాపం కళ్ళజోళ్ళు పెట్టుకొని. మగవాడు ముట్టుకోని, బాలికల" ను గూర్చి ఏమంటారు. కామ బాధితలయిన ఈ బాలికలు—అనగా అనగా అందమైన రాజకుమారుని బొమ్మను పక్కను పెట్టుకొని పడుకుంటారు. ఏ క్లార్క్ గేబిల్‌నో. రాబర్ట్ టైలర్‌నో, ఒక్కచూపు చూచేందుకు ఏ దిగంతాల కయినా వీరు ప్రయాణంచేసి సినిమానాయకుల పూజించే బాలికలు వీరే వీరంతా అవసరాన్నిబట్టి కన్యలే, అదర్శాన్ని బట్టికాదు. వారికో ఇల్లు కావాలి పిల్లలుకావాలి. తమ్ముకోరే ఎవ్వరితో నయినాసరే ఒకరాత్రి పడు

కోవాలని ఆశిస్తారు. అంతవరకూ వారి జీవితాలను (కామం తీరక వచ్చిన) మొటిమలకు మందు రాచుకుంటూ గడుపుతారు.

తారాపులకిత విశాలాకాశం క్రిందుగా ఒక నీలకంఠలుడయిన రోమియో' (షేక్స్పియర్ ప్రేమకథకు నాయకుడు) ఓ పరవశ ప్రేమగాధను గుసగుస లాడుతాడు. గాలిలో తియ్యటి సంగీతం తేలిపోతూంది. ఆ ఆకాశం క్రింద, ఆ పండు వెన్నెలలో తన్ను గట్టిగా అదుముకొని అతని నులివెచ్చని పెదవులతో తన గొంతును ముద్దిడుకొన్నాడు. నీపై ప్రేమ నాకు బాగా పూర్ణమయినది" అన్నాడు. ఇదీ ఆమె రాత్రికల! తెల్లవారి లేచేప్పటికి మొటిమలు మరికొన్ని బయలుదేరి వుంటాయి. పాపం కామార్తులయిన దీన బాలికలు! కమ్యూనిష్టులకో ఎన్ని సిద్ధాంతాలసమ్మె, వీరికి ఎన్ని మొటిమల సామ్యం!

ఇక కొందరు మా మహిళలు అంటే భారతమహిళల గురించి ; ఆమె నాఎదుటే ప్రత్యక్షమవుతున్నది. ఆమెచిత్రం నా కళ్ళఎదుట ఎప్పుడూ కనబడుతూనే వుంటుంది. ఆమెగొంతు మృదువయింది. రంగుశ్యామలము. ఆమె వేదాంత భావాలు క్లిష్టరహితాలు. ఆమె లోచనాలు నీలాలు. ఆమెముఖం సాధారణ అందం. ఆమె పెదవులు భావ సంచలితాలు. ఆమెలో విశిష్టతేమీ లేదు. ఆమె నిరాడంబరత లోనే ఏదో లావణ్యముంది. ఆమె మోములో శాశ్వతశాంతి విలసిల్లుతూ ఉంటుంది. ఆమె చలనంలేని గంభీరతలో ఏదో విలాసముంది. ఆమెలో గాఢమయిన స్త్రీత్వముంది. ఆమెలో ఉన్న ప్రధానాంశం బహుశా అదేకావచ్చు. అదీ నా భారతస్త్రీ చిత్రం.

కాని అందరూ అలాఉండరు. ఆంగ్లేయులుగా కత్తిరింపు గిర జాల వెంట్రుకలుధరించి కాక్ టైల్స్ (వివిధసారాయిల కలగలుపులు) తాగుతు అస్పష్టంగా మాట్లాడే వారున్నారు. తమవిశాల భవనాల్లో ఎల కూర్చుని ఆవిలాస సౌఖ్యాలన్నిటినీ అనుభవిస్తూ స్త్రీ ఆర్థిక విమోచనాన్ని గూర్చి మహోత్సవ్రంగా మాట్లాడుతూంటారు. ప్రపంచ దేశాలన్నిటా ప్రబలిన ఆర్థిక దౌర్భాగ్యాన్ని గురించీ ఉపన్యాసాలిస్తారు. వారి మేధాప్రకటనమంతా లారెన్సుగారినీ రాడ్ క్లిఫ్, హాల్ నీ చదవడంవల్ల వచ్చినదే. పారిస్ తీర్పునుగూడ వారులెక్క పెట్టరు. అటువంటి ఆడవాళ్ళూ మాకున్నారు.

అయినా కొన్నేళ్ళక్రితం భారతస్త్రీ చిత్రమెంత విభిన్నంగా ఉండేది? అప్పుడామె జీవితం జనానాలోనే గడిచేది. అక్కడికి మగ పురుగును రానీరు. ఇల్లువదలి బయటికివస్తే బాహ్యప్రపంచానికి కన పడరె. తమ ముఖానికి ముసుగులు వేసుకోవాలి. బలవత్తరసమాజ సంప్రదాయమైన పర్దాను వారి దైనిక దినజీవితంలో ఒకభాగంగా చేసివేసికొన్నారు.

పాశ్చాత్య నాగరికత ఆమెకుత్వరగా వ్యాపించలేదు. రంగు వేసిన పెదవులూ, కనుబొమలూ, పకిరావు! ఇప్పుడు పాశ్చాత్య స్త్రీల అలంకరణ మందిరంలో అలంకరించుకొనే వస్తువులన్నీ భారత గృహంలో ప్రవేసించినవి. సమాజస్త్రీ చేతిసంచిలో పెదవిరంగూ, పౌడర్లు నివాసం చేస్తున్నవి. ఇందుతో సన్నంగా అవ్వాలన్న పిచ్చి బయలుదేరింది. సన్నటికటీ, స్ఫటికపు దేహవర్ణాలూ, చంకలలో "వీటు" (రోమహారి) మందు ఉపయోగించడం వచ్చింది. కాని ఇంకా మాకు ఈ ఎముకలగూళ్ళ రకం ఎక్కువమందిలేరు. హాయికీ, ఓరిమికీ,

సోఫాలవంటి లావాటి ఆడవాళ్ళూ మాకు ఉన్నారు. నెయ్యి, వెన్న పదార్థాలతో పెరిగి వారు చాలాస్థలం ఆక్రమించుకొంటారు. బంగారునగలు పెట్టుకొనేందుకని చిన్నప్పుడే ముక్కులూ, చెవులూ కుట్టించుకుంటారు. ఆకండలుతిరిగిన చేతినిండా వరుసమీద వరుస గాజులు తొడుక్కుంటారు. గజగమనంతో తూచినట్లు లావుతొడల బరువుతో వారుఅడుగులుపెడుతూ నడుస్తూంటే కాళ్ళల్లోనిచిరుగజ్జెలు గలగల మంటూంటాయి. ఆశబ్దం చావును సూచించే చర్చిగంటలా మ్రోగుతుంది.

మరి ఒకప్రక్క మా పట్టణాలవీధుల్లో యాచక స్త్రీల భయంకర దృశ్యం కనబడుతుంది. బక్కచిక్కిన వేలాడే స్తనాలతో చేతులో ఓ సీసా రేకు డబ్బాపట్టుకొని అడుక్కుంటూ వుంటారు. ఎప్పుడో ఒకప్పు డెవరో తామకనినచ్చే హక్కులేని పిల్లను ఇంకో చేత్తో ఎత్తుకొని వుంటారు. వారికి మనసులేదూ, ఆత్మా లేదు. శరీరంలో మాత్రం ఏమి మిగిలిందిగనక? కాని, తమమూర్తుల దర్శనం పశ్చిమానికి ప్రసాదించిన మా రాకుమార్తెలలాగే వీరూ మావారే.

బయటికి వెళ్ళి పొలాల్లో చూస్తే నిప్పంటి ఎండలో పని చేస్తూన్న ఆడకూలీ కనబడుతుంది. దరిద్రంవల్ల స్త్రీ విలాస విభ్రమాలన్నీ ఆమెను స్పృశించలేదు. ఏ కొద్దిరూపాయిల ఖరీదుగల ఒకే ఒక్క చీరతో సంవత్సరమంతా ఆమెగడిపి సంతృప్తిపడుతుంది. మరీ ఏ పండుగనాడో గాని కొత్త చీరకొనుక్కునే సంబరం ఆమెకు లేదు. ఈ దృఢభారత స్త్రీ శ్రమల కోర్చుకోగలదు ప్రసవసమయంలో కూడ పెద్ద బరువులెత్త గలదు. ఈమె ప్రపంచంలో స్త్రీ సే మగవానిపని చేయాలి. సాయంత్రమవుతూనే తన ఆవు పేడతో

అలుకుకొన్న పూరిల్లు తుడిచి వంటచేసి మగడుతిన్న గిన్నెలూ అవీ కడగాలి.

నాగరికతా ప్రపంచ పద్ధతిలో చదువుకోక, విజ్ఞాన పరిశుద్ధ పద్ధతిలో శిక్షణపొందక ఈమె జీవితమంతా గుడ్డినమ్మకాలతో నిండి ఉన్నది. ఆ నమ్మకాలకు అర్థమూ కారణమూ ఉండవు. ఆమె ఇప్పటికీ దేవునికోపాన్ని శాంతింపజేయడానికి విచిత్రమయిన బలులుసమర్పిస్తూనే ఉంటుంది.

ఇంకా ఎంతమందో మాకున్నారు. దేవాలయాలలో దేవదాసీలు. వారిసంగతి మీరు వినిఉంటారు. దైవసేవకై వారిని అర్పించారు. బాలికా సమర్పణబలి జూపిటర్, జూనో మొదలయిన ప్రబల దైవాల కోపాన్నికూడా తగ్గించి వుండవచ్చును. ఈ కుళ్ళిపోయిన మత శిథిల సంప్రదాయాలు, ఈ ఆధునిక భారతంలోని సరిపడని సంగతులు. వీనిని గురించి ఆ "మిస్ మేయో" గారి రెండధ్యాయాలూ మాకింకా వుండనే ఉన్నాయి.

వీరందరూ రీజంటు వీధిలో మనకుకనబడిన మి సెస్‌తోనే సేబిల్‌తోనో తెల్లనక్క బొచ్చుతోనో తయారుచేసిన కోట్లు వేసుకున్నాగాని ఇంగ్లీషు చలికి గడ్డకట్టుకొనిపోయే భారతస్త్రీకి పరిపూర్తిగా విభిన్నమైన దృశ్యాలు.

కాని, భారత స్త్రీలలోని మార్పంతా రీజంటువీధి ధోరణిలోనే ఉన్నదనుకో కూడదు. జాతీయచైతన్య ప్రాదుర్భావంతో తమ లజ్జాభారాన్ని వదలివేసి దేశంలోని ఈ మూలనుండి ఆ మూలవరకూ స్వాతంత్ర సేనావాహినికి ముందు నిలిచినారు భారతీయ స్త్రీలు.

హఠాత్తుగా జరిగిన ఈ మార్పు నమ్మడానికి కష్టమే! ఇంతకు ముందెన్నడూ ఇల్లు విడిచి బయటికి రాని ఈ స్త్రీలు రాజకీయ సుడిగుండంలోనికి దుమికినారు. భారతీయోద్యమంలో తమకు వీలైన విధంగా అంగళ్ళ దగ్గర పికెట్ చేశారు. స్వదేశీ దుకాణాలలో ఖద్దరును, కుటీర పరిశ్రమ వస్తువులను నిలవడానికై పోరాడుతూన్న పరిశ్రమలకు ప్రోత్సాహమివ్వడం కోసం విక్రయించారు. పసుపుచీరెలు ధరించి ఉప్పు శాసన ధిక్కారం చేయడం కోసం వందేమాతరం పాడుకుంటూ సముద్ర తీరానికి నడిచారు. భారతదేశం ఇదివరకు శాసనమూ, అధికారమూ ఎన్నడూ ఎరుగని దృఢ నిరోధనమిది. ఇలా మత విశ్వాసాలూ, సమాజ న్యాయాలూ స్వాతంత్ర్యం కోసం, మానవ విమోచనం కోసం త్రోసి పారవేశారు.

ఖద్దరుకన్నా ప్రారంభంలో పారిస్, షాంఘైలనుండి వచ్చిన అందాల పట్టుబట్టలను వదలి చేతి నూలువలువలూ, బనారస్ చీరలూ కట్టుకోవాలంటే భారత స్త్రీ మొదట ఇష్టపడలేదు. ఈస్వదేశి సున్నితమైనవి కానే కావు. కాని, పద్ధతులు మారుతూంటవి. వాటితో భావాలూ మారుతూంటవి. ఇప్పుడా స్త్రీలే కొన్నాళ్ళ క్రిందట అసహ్యించుకొన్న ఆ చీరలనే కట్టుకొని గర్వపడుతున్నారు.

ఈ వివిధమైన స్త్రీలందరూ మా ఇండియాలో వున్నారు. ఒకే దేశంలో ఒకే సమయంలో వీరందరూ వున్నారంటే మీరు నమ్మలేరు. వీరందరిలోనూ ఒక సామాన్య గుణం మాత్రం ఉన్నది. ఎంతైనా వారింకా సనాతనపరంగా, [illegible]ీయంగా వున్నారు. ఇతర దేశాల్లోని ఆధునిక స్త్రీలకున్న గర్వాదులు వీరికింకా దరికి రాలేదు.

తిరిగి నేనూహించిన చిన్న చిత్రంవైపు మళ్ళీ చూస్తాను. ఆమె ఇంకా మృదువుగా, నల్లగా, నిరాడంబరంగానే ఉన్నది. అదే కన్నులు, అదేముఖము. కాలగతి ఈమెను నిరాదరపూర్ణగా, నిర్మొగమాటిగా అతి ఆలోచన పరురాలుగా మార్చలేదు. జీవితం అన్న ఉత్సాహమామెకు ఏమీ తగ్గిపోలేదు. ఆదర్శాలు ఛిద్రమయ్యే ఈ యుగంలో ఆమె ఒక జీవితవిధానాన్ని తానే నిర్మించుకున్నది. ఆమె జావకడి కాకుండా సాధారణ వాత్సల్యాన్ని చూపడంలో సమర్థురాలు. ఉన్నదానితో ఆమె సంతృప్తి పడుతోంది. టోపీవేసి డబ్బులాగడం ఎరగదు. అదీ నా భారతస్త్రీ చిత్రం వివిధ రకాలవారూ ఉన్నప్పటికీ ఈమె భారతస్త్రీలకు, మా స్త్రీలకు, చిహ్నంగా నాకు కనబడుతుంది. కాని, మంత్రపేర్ధం చల్లి దేవునితరఫున పురోహితుడు ఆశీర్వదిస్తే తప్ప వివాహం అయితేతప్ప ఆమె కామవిషయాలకు లొంగదు. ఇంగ్లాండు వచ్చిన మాకు కనబడే గొప్ప విభేదమది. ఇది సరియైన పోలిక కాకపోవచ్చు. కాని, సామాన్యంగా మనకు కలిగిన అభిప్రాయమే ముఖ్యం కదా! నిజానికి వ్యక్తులెందరో విభిన్నంగా వుండవచ్చు. మా స్త్రీల స్వభావాలే వారికి అలాంటి కామనియమ భావాలు కలిగించినవి, లేక కామ విషయంలో అతిజాగ్రత్తగా ఉన్న మా సంయమ నిబంధనాలు మా స్త్రీల నలా చేసినవో చెప్పడం కష్టం. అయినప్పటికీ మేము తేల్చుకొనే నిర్ణయమేమంటే, యాదృచ్ఛిక స్నేహంకోసం ఇంగ్లాండులో ఎవరినయినా ఒప్పించడం సులభం. భారతస్త్రీని ఒప్పించడం కష్టం!

పోలికలు తీసుకురావడం అసహ్యమే! చాలామందికి కోపకారణంకూడ అయితీరుతాయి. ఈ పోలిక భారతస్త్రీల గొప్పదనాన్ని

చెప్పడాని కుద్దేశింప బడలేదు. కామశాస్త్ర పరిజ్ఞానహీనత చెప్పు కోని గర్వింప దగింకాదు. ఇక ఇంగ్లాండులో ఇండియాకన్నా యాదా లాప ప్రేమ కార్యకలాపం ఎక్కువనేది వాస్తవం. వట్టిఅభిప్రాయం కాదు. మా యువకులు ఇండియాలో చేతులు చేతులూ స్పృశించడం మాత్రం అనుభవించడంకన్న ఇంగ్లాండులో శయనసుఖ మనుభవించ డమే మంచిదను కుంటారు.

భారత దేశం వారెరుగని కామసంబంధం విషయా లనేకం ఉన్నవి. ఆక్స్‌ఫర్డులో ఒక రాత్రి నేను భోజనం చేసేటప్పుడు ఓ ముద్దుగా ఉన్న అబ్బాయిని గూర్చి "చెస్ట్లీ" అని ప్రస్తావించాను. అప్పుడు మా పెద్ద విద్యార్థి నాకు కొద్ది జరిమానా విధించాడు. అది నే నాక్స్‌ఫర్డ్ లోయిన మొదటివారం. నిజానికి ఆ పదంలోని అసలర్థంక నాకు తెలియదు. అపోల్లో దేవునివంటి యువకుడు అనే అర్థంలో నేను వాడాను. ఈమాటకు హోమోసెక్సుయాలిటీ(పురుషులను పురుషులూ స్త్రీలను స్త్రీలు కామించడం) అన్న అర్థముందని ఏలా తెలుస్తుందిగన పైగా ఈ పురుషపురుషకామం ప్రపంచంలో మేధావుల విధానమని నాకు అంతకన్నా తెలియదు. అప్పటికి నేను ఏఇంగ్లీషు పబ్లిక్ స్కూలు లోనూ చదువుకోలేదు.

ఇటువంటి సంఘటనలు ఇండియాలోనూ ఉన్నాయని విన్నాను. ముఖ్యంగా ఉత్తరంలో బలవంతులయిన పఠానులు కామక్రియ తెలియని చిన్న పిల్లవాళ్ళను ఉపయోగించి తమ అవసరాలు తీర్చు కుంటారట. ఇదే నేనువిన్నది. ఆ తర్వాత నేను భారత శిక్షాస్మృ తిని అరగవేస్తూ దగ్గ ఇదో నేరమనీ, దీనికి పెద్ద శిక్ష ఉన్నదనీ తెలుసుకున్నాను అంతవరకే. దీనిని విశ్వవిద్యాలయంలోనూ మేధావి

వర్గంలోనూ కనిపించే యువజనులలో ఉంటుందని అనుకోలేదు.

కాని, ఈ మేధావివర్గంలోనే పురుషకామం పరివృద్ధంగా ఉంది. మా భారతంలోని విద్యా ప్రపంచంలోని ఇలాంటి క్రీడలున్నవనైనా సూచించదు. మేము ఇంగ్లాండుకు వస్తూనే ఇలాంటివి తొలిసారి తెలుసుకున్నప్పుడు దిగ్భ్రాంతులయి పోతాము. తత్కారణంగా కొన్ని క్లిష్ట వ్యవహారాల్లో చిక్కుకొని వదలించుకోడానికే బాధపడతాము.

ఆక్స్‌ఫర్డులో మేము ఒకరాత్రి విందు చేసుకుంటున్నాము. ఆ రోజే యూనియన్ ఎన్నికల ఫలితాలు ప్రకటించారు. అందులో నేనూ మైకేల్ ఫుట్ అనే అతనూ ఎన్నుకోబడినాము. మైకేల్ కోశాధిపతి అయినాడు. నేను కార్యదర్శి అయినాను. టోనీగ్రీన్‌వుడ్ అనే మా మిత్రుడు మాత్రం ఓడిపోయాడు. తర్వాత టరమ్‌లో అతను ప్రెసిడెంటు అయ్యాడనుకోండి. సరే, మేమంతా ఈ విజయోత్సవం చేసుకుంటున్నాము, టోనీ వైఫల్యవిషాదాన్ని అణచుకుంటున్నాము. మా పక్కనే ఇద్దరు కూచున్నారు. మధ్యవయసు, చక్కగా మేధావులుగా కనబడుతూన్నారు. శ్రీమంతులు అయిఉంటారు. మేమూ సందడి పడుతూండడం ఉత్సాహంగా ఉండడం వారి నాకర్షించినట్లు కనబడింది. అందులో ఒకడు నావైపే చూస్తున్నాడు. నేనతనివైపు చూచినప్పుడంతా ఏదో చెప్పాలన్నట్లు కనిపించేవాడు. నాకు కాస్త కించపోచి కనులు బాగా నులుముకొని నేనెప్పుడైనా చూచిన ముఖమేమోనని తేరిచూచాను. అతను వెంటనే క్షమాపణకోరి కళాపూర్ణమయిన నా హస్తాలను అభినందించకుండా ఉండలేక పోతూన్నానన్నాడు. ఆసవంతో ఎక్కిన మత్తుతో అవసరమర్యాద ఎక్కువై

లేచి తలవంచి కృతజ్ఞత తెలిపాను. కాని, అలాంటి అభినందన మగవానినుంచి రావడంతో కాస్త కించపడ్డాను. ఎలాగయినా మా సంభాషణను విన్నాడు. మా విజయాని కతను అభినందనాలు సమర్పించాడు. కాసేపయింతరువాత మళ్లీ అతను దగ్గరకువచ్చి తన కార్డిచ్చాడు. సమాధానంగా నా పేరూ చెప్పాను. భోజనానికి తప్పక రావాలన్నాడు. దానికి కృతజ్ఞత తెలపడంతో ఆ కథ ముగిసింది.

మరుసటిరోజు చాలా పొద్దుపోయిన తరువాత నిద్రలేచాను. నా ఎన్నిక సంగతివిన్న మా యింటావిడ మధ్యాహ్నానికి నేను మెట్లు దిగుతూ బలువెక్కిన తలపట్టుకొని ఆస్ప్రిన్ అడుగుతూ రావడం చూచి ఆశ్చర్యపడలేదు. కాఫీతాగి స్నానపు గదిలోకి వెళ్ళి హాయిగా నిద్రపోయాను. తలుపుతట్టి ఎవరో పెద్దమనిషి నాకోసం వచ్చినట్లు మా ఇంటి యజమానురాలు తెలిపింది. కాసేపుండమని చెప్పి ఎవరో తెలీక, దుస్తులువేసుకొని బయటికిరాగానే అతనో చీటిపెట్టి వెళ్ళిపోయాడు. ఆ చీటిలో ఆ మధ్యాహ్నం భోజనానికి రావలసిందనీ ముందునాటిరాత్రి భోజనందగ్గర పక్కన కూర్చున్నాయన తానేనని ఉంది. అతనికార్డుకోసం వెదికితే నా జేబులో కనబడింది. ప్రత్యేకంగా పోవలసిన ఆహ్వాన మప్పటికేదీ లేదుగనక వెళ్ళాను. అతను చాలా సంతోషించాడు. ఆ విందులో ఇద్దరున్నారు. ఒకడు ముఖ్యంగా ఆస్పత్రుల్లో చెడ్డపేరున్నవాడు ఇంకొకతను విందురాత్రి ఉడుపుతో ఉన్నవాడు. కరస్పర్శ చేసినప్పుడు నాచేతుల నతను తడుముతూ ఉండడం గమనించాను. ఎక్కువగా వాటిని మెచ్చుకున్నాడు. ఓ మగవాడు నా చేతులు తడమడం అలవాటు లేదు గనక చాలా ఏవగింపు కలిగింది. ఎలాగయితే మేము భోజనంచేశాము. భోజనసమయంలో

"చైమిస్-బ్లూ-ఏ-లా-రూసీ" ధరించినాడని 'ఐసిస్' లో ప్రస్తావించినది నీ సంగతేనా అని అడిగాడు. ఔనన్నాను. కాఫీ, సారాయీలూ అయింతరువాత నాతో ఏదో చెప్పాలని పక్కకు పిలిచినాడు. నేనేమైనా అనుకుంటానేమోనని ముందే క్షమాపణ చెప్పి తన ఉద్దేశాన్ని నిర్మొగమాటంగా చెప్పివేశాడు. ఇంత చెప్పవలసింది ఏముంది? అతనికి అలాంటో చేష్టలు నేను సంచరించివుంటే విచార పడుతూన్నాననీ, ఏ కొంత అనుమానమున్నా అలాంటి వ్యర్థాశలు కలిగించేవాణ్ణి కాననీ చెప్పాను. అయిన ఈ విషయం మరచిపోమ్మని ఎలాగయినా తన పేరు ప్రకటించ వద్దనీ వేడుకున్నాడు. అది నిజంగా విషాదకరమయిన దృశ్యమే! ఆ విషయంలో అంత మోటుగా ఉన్న మనిషికి ఆ పేరు వస్తే మాత్రం ఎందుకు సిగ్గుపడాలని అడిగాను. అతను దీర్ఘంగా నిట్టూర్చి "ఆక్స్‌ఫర్డులో నా కొడుకున్నాడు, నీ వయసే. అతనికి తెలియడం నాకిష్టంలేదు" అని అన్నాడు.

అతను వెళ్ళిపోయాడు. అతను ప్రకృతికి విరుద్ధంగా ప్రవర్తించడానికి ఏమి కారణమయి వుంటుందా అని చాలా సార్లు అనుకుంటూ ఉంటాను. అంతవరకూ ఈ "హోమో సెక్సుయాలిటీని (పురుషపురుష కామసంబంధం) గూర్చిన మాటలన్నీ వట్టి గప్పాలనీ ఏ కొంచెం చదువుకున్న ఏ మర్యాదస్తుడు కూడా ఇలాంటి విషయాలకు జోరబడడనీ అనుకునేవాణ్ణి. నేను భారత పరిజ్ఞానంతో చూచేవాణ్ణి. కామవిషయంలో ఆ దేశం చాలా నిరాడంబరమయింది. రేబియూ లారెన్సు చదివింతరువాత, ఇంకో దృక్పథం కూడా ఉన్నదని ఊహించాను. దానిమీద నాకు సానుభూతిలేకున్నా వారు చేస్తున్నదేమో తెలిసి ఆ చేయడంలో ఆనందానుభవించే శక

నాగరిక సంఘంలోని భాగం యొక్క దృక్పథాన్నిగా గుర్తించి తీరాలనుకున్నా. నేను చెప్పడానికి ప్రయత్నిస్తూన్న ఈ విషయాన్ని వివరించే వాక్యం సెవెన్ పిల్లర్స్ ఆఫ్ విజ్డం (ఏడు విజ్ఞాన స్థంభాలు) అనే పుస్తకంలో వుంది.

"Some began to justify this sterile process, and swore that friends quivering together in yielding sand with intimate hot limbs in supreme embrace found their hidden in the darkness a sensual co-effecient of mantel passion which was welding our souls and spirits in one flaming effort

"కొందరు ఈ వంధ్యా విధానాన్ని సమర్థించడం ప్రారంభించారు, మెత్తటి ఇసుకలో ఇద్దరు స్నేహితులు దగ్గరైపోయిన ఉష్ణాంగాల గాఢాలింగనంలో కదలిపోతూ, ఆ చీకటిలో కామసంబంధ తృప్తి, మానసిక కామకాంక్షా తృప్తి. ఆత్మల జీవాత్మల రెంటినీ ఒకే కామాగ్ని క్రీడలో కలిసిన తృప్తి పొందుతారని కూడా ఒట్టు పెట్టుకొని వాదిస్తారు."

కాని ఇండియాలో "హోమో సెక్సుయాలిటీ" ఎప్పటికీ సభ్యత కాదు. ఇందులో ఏ నాగరికతా లేదు. కేవలం అసభ్యపు మోటు మనుష్యులే ఇలాంటి అలవాట్లలో దిగుతారు. అటువంటి వారు ఆడంగి రకంగానే వుంటారు. వారు కేవలం కామం అణచి పెట్టడంవల్లనే యిందులో దిగుతారు. తమకు సంభవించనట్టి అసలు కామతృప్తికి దీన్ని ప్రత్యామ్నాయంగా వాడుతారు. కాని ఇంగ్లాండులో "హోమో సెక్సుయాలిటీ" కేవలం మామూలునుండి కాస్త వైదొలగడం మాత్రంగానే చూస్తారు, ఇంగ్లీషు సమాజంలో చాలా

ప్రఖ్యాతులయిన కొందరు స్పష్టంగా "హోమోసెక్స్" అలవాటున్న వారు ఇంగ్లాండులో కూడ భారత దేశంలో వున్న శాసనమే ఉన్నప్పటికి కోర్టులో ఎక్కువగా ఈలాంటి కేసులు ఎప్పుడూ రావు. అక్కడ కేవలం ఆకలితీర్చుకోడానికి ఏ రొట్టె దొంగతనంచేసిన పేదవాళ్ళనో మాత్రం విచారించి శిక్షిస్తూంటారు.

హోమో సెక్సుయూలిటీ పురుషుణ్ణి పురుష కామం ఇండియా లోని పురుషుల్లో అపురూపమయినట్లే "లెస్బియానిజం" (స్త్రీల వ్విపరీత కామం) బాహిటంగా కనపడదు. ఒక వేళఉంటే చాలా చాలా తక్కువగా వుంటుందేమో! ఈటన్ క్రాపులు పెట్టుకొని సూట్లువేసుకుని అసహ్యకర మయ్యేటంతవరకూ మగతనాన్నలవరచుకున్న ఆడవాళ్ళు ముఖ్యంగా పాశ్చాత్య దేశాలలోని దృశ్యమే! అది మేధావుల నటన అని మనం అనవచ్చు. పరాకాష్టచెందిన వ్యక్తిత్వమనీ అనవచ్చు స్త్రీ పురుష సమానతా స్థాపనకు చేసేప్రయత్నంగా మీరు భావించవచ్చు. కానీ, దీనికివ్వవలసిన సంజాయిషీ చాలాఉంది. ఇండియాలో దీనిప్రతిగా ఏదీలేదు. అక్కడ ఆడవాళ్ళు ఆడవాళ్ళే. అందులో ఏమీ సందేహంలేదు.

భారతస్త్రీలలో ఉన్న దుర్వ్యసనాలన్నీ పరిమితాలు. "హెటరో సెక్షుయల్ (విపరీత కామం) " ఉపరతివరకే వారువచ్చినది. బహుశా మేముకూడా పశుత్వదశ, నాగరకతదశా, వినాశదశా. చక్రాలన్నీ పూర్తి చేయవలసి వుందికాబోలు! ప్రస్తుతము నాగరిక దశలోనే తంటాలు పడుతున్నాము.

అలాగే ఇంకా విపరీతమయిన కామక్రీడా విధానాలుకూడ.. నేను తొలుత 'మాసోచిజం' (కామపరంగా స్త్రీలవల్ల దండింపబడి ఆనందంపొందడం) విన్నప్పుడు నాకేమీ అర్థంకాలేదు. ఇది ఏ గ్రీకు రోమనుల ఏ పురాతన రకవిధానమో తెలియజేసే పురాతనశబ్దము అనుకున్నాను. సామాన్యంగా మా కలవాటు లేనివన్నీ గ్రీకులవో, రోమనులవోనని అనుకుంటూంటాము. కాని, "సాడిస్టులను" కామపరంగా స్త్రీలనుబాధించి ఆనందించడం) "మాసోచిస్టులను" ఈ నాగరికత ప్రపంచంలో చూడడం అసంభవమనుకున్నాను. కాని, ఈ నాగరికతలోనే వారభివృద్ధి పొందారట. గత మహాయుద్ధంలో బ్రహ్మాండమయిన బాధలనూ, ఆవేదనలనూ అనుభవించినవారు ఈ భావావేశంతో ఆనందించే వారట. మాసోచిస్టులు ఆబాధ అనుభవిస్తూ సాడిస్టులు బాధిస్తున్నా ఆనందించేవారట. మార్క్విస్ (ప్రభువులలో ఒకరకం) డి సాడే సృజించిన పాత్రలనుండి సాడిజం అనేపేరు వచ్చింది. సాచర్ మసోచ్ అనే రష్యన్ సృష్టిచేసిన నవలలోని పాత్రలనుంచి మసోచిజం వచ్చింది. ఆ సాడే పాత్రగా, ఈ మసోచ్ పాత్రగా యూరోపు రాజధానివీధుల్లో నీప్రక్కనే నడుస్తూ వుండవచ్చు. బస్సులోనో, రైలులోనో నీప్రక్కనే కూర్చుండి ఉండవచ్చు. సామాన్యంగా కనబడేవారిని నీవు గమనించనే గమనించవు.

ఒక సాయంత్రం లండనులోని ఒక కఫేలో శిల్పి స్నేహితుని చటుక్కున కలుసుకున్నాను. అతడు ఒకడేవున్నాడు అతనిబల్లదగ్గర చేరాను. తానురచించే శిల్పానికి ఆధారమూర్తిగా కూర్చుండవలసిన మనిషికోసం ఎదురుచూస్తున్నానని చెప్పాడు. ఏ సుందరమైన విలాసవతో వస్తుందని నేనక్కడనే కూర్చోవచ్చునా అనిఅడిగాను. దానికే

మాక్షేపణలేదని, అయితే ఆ వచ్చేమనిషి స్త్రీకాదనీ మామూలు మధ్యవయసు పురుషుడనీ చెప్పాడు. "అతడా నీకు ఆధారరూపం? దేనికి?

"అతనిశిరస్సు స్కందశిల్పం తయారుచేస్తున్నాను. అతనే చేయమన్నాడు"

"ధనికుడా? ప్రముఖుడా?"

"రెండూ కాదు."

"అతనేం చేస్తాడు?"

"అతనో బ్యాంకులో వున్నాడు. అంతే."

"బ్యాంకరా?"

"కాదు బ్యాంకులో మామూలుద్యోగి. గుమాస్తా కాకపోవచ్చు కాని చెప్పుకోతగిన మనిషేంకాదు."

"విచిత్రంగా వుందే!"

"అప్పుడు నీవు కాసేపు వుండగలిగితే ఒక కథకు తగినవస్తువు దొరుకుతుంది."

అలాగే చేశాను. వాకిలి తట్టే చూస్తున్నాను. చాలా ఆముద్రాతో ఒకడు కూడ బొమ్మకు నిలబడవలసినంత ఆకర్షవంతంగా లేడు. ఆ మామూలు మనుషుల్లోనుంచీ ఒకడొచ్చి మా బల్లదగ్గిర కూచున్నాడు. పరస్పర పరిచయం తర్వాత అతనిపేరు మామూలుగానే కనబడింది. అతని ఆకారం, దుస్తులూ, ప్రవర్తన మామూలే. నా స్నేహితుడే చెప్పకపోయివుంటే ఇంకెక్కడయినా అసలతన్ని గమనించే వుండను. సంభాషణలో కూడ సామాన్యతే కనబడింది. అంత మాటకారికాదు. తానార్డర్ చేసిన "కాగ్నా" సారాయిని తాగు

కుంటూ కూచున్నాడు. నా స్నేహితుడు ఆతని ముఖభంగిమను. గమనిస్తూన్నాడు. వానివల్ల గమనిస్తున్నావన్న భావంవచ్చి కొంచెం ఆతుర్దాపడి చిబుకం సవరించుకొనసాగాడు. నే నతన్ని మహాజాగ్రతగా గమనించాను. ఆతని చూపులో ప్రత్యేకమయిన నైశిత్యమూ ముఖంలో హేళనాభావము కనిపించాయి. ఒదొక రకమయిన స్వరక్షణ భావం ప్రపంచ ధిక్కారం ఆతని క్రింది పెదవి కాస్త పెద్దది. అతను ప్రతి తూరీ దాన్ని నాలుకతో తడుపుకునేవాడు. అంతే నేను గమనించింది.

అతను చాలాసేపు వుండలేదు. త్వరగా వెళ్ళాలని తొందరపడ్డాడు. త్వరగా పనికి వెళ్ళాలని క్షమించమన్నాడు. ఒక రకమైన హేళనభావాన్ని ద్యోతనచేస్తూ "సమాజానికి బానిసలం" అన్నాడు. చిరునవ్వు నవ్వాను. అతను వెళ్ళగానే నా మిత్రుని వైపు తిరిగి ఇందులో ఉన్న మాయ వివరించమన్నాను. "మాయ ఏమీ లేదు. మామూలు మాదిరి 'సాడిస్టు' ఏ మాత్రం నా జూకు లేనివాడు. సమాజానికి బానిసలం అని అత ననడం వినలేదా?" అని నా మిత్రుడు అన్నాడు.

"సాడిస్టా? ఉహూం! అది అసంభవ!" అని నమ్మలేక అన్నాను.

కాని నిజమే! అంతా నమ్మశ నికి వీలులేకుండా ఎందుకయిందంటే అతని జీవిత పరిస్థితులు మరీ మామూలువి. అతనిలో ఉన్న ప్రత్యేకతల్లా జనంపై నున్న ఏవగింపు కాని అదేమంత అసాధారణంకాదు. జన సమ్మర్ధమంటే చాలా మందికి ఇరవూ అయిష్టమూ కానితఇ విలోని అసహజత మరింత లోతయినది. అతను తన

ప్రతిమను చేయించుకొన్న కారణంలోనే ఇది కనబడుతుంది. తన శాశ్వతమయిన ప్రతిమ ఉండాలని అతని ఇష్టం. తానెలాంటివాడో తనకు తెలుసు. ప్రపంచానికి తెలియదుగనుక. ఇందుతో తాను చనిపోతే తన శరీరంపోయినా సాడిస్టును మాత్రం ఆ ప్రతిమ నిలువుతుంది. ఆదినం సాయంత్రం తనబారికిబడిన మనిషిపై తనఅసహజతను ప్రయోగించి తన ముఖంలోని దృష్టిని నా స్నేహితునికి చూపడానికి వచ్చాడు. ఆ ముఖభంగిమనే శిల్పిగ్రహించి ఆ ప్రతిమలో ఉంచాలి. దీన్ని విన్నప్పుడు వణకిపోయాను. అతనిఆకారం చాలాసేపు నన్ను వెన్నాడింది ఎందుకంటే అటువంటివి మా దేశంలో కనపడవు. నా కసలర్థము కాదు. మా నాగరికతలో మేమింకా అంత విపరీతానికి రాలేదుకాబోలు! మా ప్రేమ, కామం, నీతినిర్వచనం పశ్చిమంతో పోలిస్తే బాల్యదశలోనే ఉన్నాయికాబోలు.

★

# ౧౧

## "నమ్మకం"

భారతంలో పనిచేసే ప్రతివారూ గాఢము, పారలౌకికము అయిన మతవిశ్వాసమును గమనించి తీరుతారు. పేదకూలీ ఒకడు ఇసుకతిప్పమీద మోకరిల్లి సూర్యాస్తమయవేళ ప్రార్థన చేసుకుంటూ ఉంటే, దినమూ చేయవలసినపని పూర్తి చేసుకొని, సూర్యకిరణాలు దూరాలలో, దిగంతాలలో చొచ్చి సంధ్యారక్తిమను చిత్రిస్తుండే పవిత్ర సాయంకాలంలో ఆతడుచేసే సంపూర్ణాత్మార్పణా, పూర్ణకంఠమెత్తి తన నమ్మకమునూ, తన భగవంతునీ, ప్రార్థించడమూ వీనివలె ఏ ఆర్థికవిమోచనము ఈతన్ని సంతృప్తిపరచగలదు అని నేను ఆశ్చర్యం పొందుతూ ఉంటాను.

ఆ సింధుదేశ మైదానములో కస్టంహౌసు కిటికీగుండా ఎన్నో సారులు ఈకరుణార్ద్ర దృశ్యాన్ని విలోకించాను. ఆ పెద్దఇసుకబయలు బూడిదవర్ణపు చిత్రఫలకంకాగా దానిపైన, పై వివరించిన దృశ్యం చిత్రం అయ్యేది. పని ముగించుకొని ఒంటెలబళ్ళు మరలినతర్వాత, ఆ శూన్యం నాకు మహాభారమైపోయేది. తర్వాత ద్వారరక్షకుడు కొట్టాల తలుపులకు తాళాలు వేసేవాడు. బళ్ళతో రేగిన ఇసుక రేణువులు అణగిపోయేవి. బళ్ళ చక్రాల గిట్టల గుర్తులు ఇసుకతో పూడిపోయి నేల తిరిగి చదును అయ్యేది. సంధ్యా ధూసరవర్ణ చిత్ర భావం పూర్తి చేసేది. తర్వాత ద్వారందగ్గిర కావలికాసే వృద్ధుడు తన పైకండువా పఱచి ప్రార్థనకు మోకరిలేవాడు. అలా అతను

ఆలాంటి ప్రతి సాయంత్రమూ జీవితమంతా ప్రార్థనచేస్తున్నాడు. ఆ దిన దిన ప్రార్థనలేకపోతే అతనిలో ప్రసరించిఉన్న శాంతిదొరక్క అతనికి జీవితం అసంపూర్ణమై పోతుంది. ఇది సామాన్యమైనా ఆ దృశ్యాన్నెప్పుడూ నేను మఱవలేను. అది ప్రాచ్యదేశాలయొక్కా భరత దేశంయొక్కా విశిష్టతా సూచకం. పశ్చిమంనుంచీవచ్చి మనకో చేరుకొన్న ఆధునిక భావ పరంపరకు ఆలవాలంకాని ప్రాచ్యవిశిష్టత అది.

సమాజ ఆర్థికవ్యవస్థా పునర్నిర్మాణంపై ఆధారపడి భారత దేశంలో ఎలాంటి విప్లవమైనా వస్తుందాఅనే అనుమానం కలుగుతుంది నాకు. అన్ని ఆర్థికవిప్లవాలవల్లేనేఅదీ మతవిశ్వాసోత్సాహాలనూ నమ్మకాలనూ పరిగణించకుండా ఉంటుందా అనీ నా అనుమానమే !

నెహ్రూ మతాన్నిగూర్చి వ్రాసినభావాలు చదివాను. ఆర్థిక సంప్రదాయ పోషిత మేధావుదృక్పథ మాయనది. ఆయిన ఆత్మకథలో ఇలాఅన్నాడు. ఇది(మతం) ఇస్లాంమతంలా సామాన్య హిందూ మతంలా అపనమ్మకమూ మనోయుద్ధంనుండీ సంరక్షించే రేవుస్థలంవంటిది. ఈ జీవితంలోని లోటులు ముందుజన్మలో పూర్తి చెందగలవనే విశ్వాసాన్ని చేకూరుస్తుంది." ఈ మంచి రేవుస్థలభావం మార్క్సులెనిన్ అనుయాయియైన ఈయన నాకర్షించదు. తుఫానుగాలివానలూతాండవం చేసే సముద్రమే ఈయనకు కావాలి. జీవితసమస్యలే కావసినంత ఆకర్షణ వంతాలై ఉండగా మరణానంతరస్థితి చింతఅంటే ఈయన లెక్క చేయడు.

ఈ నెహ్రూ భావంతో చాలామంది యువకు లేకీభవిస్తారు. వారికీ మతదృష్టి, అభ్యుదయానికి ఎప్పటికీ నిరోధకమే! మూఢవిశ్వాసమే వర్ణనాతీతమైన నిరక్షరాస్యతను శాశ్వతంచేసివేసింది. దానికి ఇనుపగొలుసులతో మనల కట్టిపార వేసుకున్నాము. ఈ దృష్టిలో మతం

భారత భవిష్యత్తునకు భీకరవిరోధి అవుతుంది. స్వాతంత్ర్య సంగ్రామంలో ఇదిఅడుగడుగునకూ అడ్డుతగులుతుంది. మతము,సంకుచితమూ, అసూయాపూర్ణమూ అవుతుంది. ఏదే సనాతనత్వంవల్ల మనకు సంభవించేవి. వీటితో మన ఆశయాలు మన జీవితాలలోనే ఫలించాలంటే అవినాశనం అయ్యేవరకు యుద్ధం చెయ్యవలసివుంది.

నా మతచిహ్నమైన పవిత్ర వస్త్రాలనుతీసి పారవెయ్యాలని చాలాసార్లనిపించింది నాకు. మావారికి కష్టం కలిగించకపోతే వాని నిప్పుడు వేసుకునేవాణ్ణికాదు. కంఠాపాఠము చేసిన అవెస్తాభాషా పదాలను గొణగడంలో ఏమి అర్థంకనిపించదు. వానిలో ఒకపదానికీ అర్థం తెలియకపోయినా దినానికిరెండుసార్లు పునరుచ్చరించడంలో ప్రయోజనమేమి? మా మతప్రార్థనలు మేముమాట్లాడే భాషలో లేవు. కేవలం పండితభాషలైన అవెస్తా పహ్లవీలో ఉన్నవి. పల్లెటూరి చర్చిలో ఆ పల్లెటూరి గురువులు గ్రీకు ప్రార్థనలను చదివినట్లుగా ఉంటుంది. ఆ గ్రీకుపదాలు ఎల్లాపలకాలో ఆతడు రాయించుకుంటాడు మాత్రం.

అనేకపండుగ సమయాలలో కొత్త గుడ్డలు కట్టుకొని దేవుని ఆలయంలో మా ప్రాభవైశ్వర్య ప్రదర్శనంచేసేందుకు మా అగ్న్యాలయానికి మందలుగా మేంపోవలసి వచ్చేది. వీటన్నిటికీ నేను తిరుగుబాటు చేశాను. అప్పుడప్పుడూ మా మతంవారుచూపే ఈ ప్రదర్శనతా భావంలో ఏదో జుగుప్సాకరమైనది ఉన్నది.

ఉగాదినాడు, నన్నుపాలలో స్నానంచేయించి గులాబి పన్నీరు చిలకరించి, కొత్తదుస్తులువేసి, అగ్న్యాలయానికి లాగుకొని పోవడం

నాకు జ్ఞాపకమున్నది. పార్సీ పంచాంగంలో ఏ తంత్రిపు లెక్కల వల్లనో సంవత్సరాది పార్సీ సంవత్సరాంత దినాన్ని వచ్చేది. దానికి నవరోజ్ కొత్త దినం అంటారు. ఆ మరుసటిరోజు మేమంతా "పడేటి"–అనే పశ్చాత్తాపదినం జరుపుతాము. ఇలా పశ్చాత్తాపంతో సంత్సరారంభం. ఇట్లా వచ్చేసంపత్సరం వెళ్ళేసంవత్సరం ఏంజరుగు తుందో ముందరేఅనుకోడం అతివిచిత్రమే! నాకు జ్ఞాపకంవచ్చి నప్పటినుంచీ ఇలాజరుగుతూ నేఉంది. ఇంకాఎందుకుచేయాలో కారణం లేదు. బాల్యంలో హిందూఉగాదికొక బహుమతి! క్రిస్మసులో బహు మతులను నా స్నాకింగు వేలాడగట్టేవాణ్ణి. మా ఉగాదకొకటి సంపా దించి, వచ్చే జనవరి ఒకటవతేదీకేమి వస్తుందాఅని కాచుకొనే వాడిని. అవిమాత్రమే మాకు తెలిసినమతం. అంతమటుకే అర్థ మైనదన్నీ.

ఏమినోవడో, తొమ్మిదోవడో ఓ సంస్కారంజరిపి దానితో మమ్ములను మతంలోనికి తీసుకుంటారు. దీనికి నవజ్యోతి– ఉపయునకర్మ అంటారు. అప్పుడే "శుద్రి" పవిత్రమైన చొక్కాయున్నా– "కుష్టి" పవిత్రసూత్రమూ. తొలిసారిగా పురోహితుడు, వందలకొలది అతి థులు చూస్తూఉండగా మాకు తొడుగుతాడు. ఆ బంధువులంతా కలాసాగా భోజనంచేసి పోవడానికి వచ్చినవారే. వారంతా ఏవో బహుమతులు చదివిస్తారు అవి సంతోషంతో అందుకుంటాము. వాళ్ళ ఇళ్ళల్లో ఇలాంటిదేదో జరిగినప్పుడు, మేమూ అలాగే ఖరీదుగల బహు మతులు చదివిస్తాము. ఇదంతా అర్థరహితంగా కనిపించేది. ఆ జతలు జతలు చేతిగుండీలు, ప్రతి చాకలి తెచ్చిన చొక్కాకూ వేరువేరుగా

మార్చినా సగిపోయేవి బహుమతులు వచ్చినప్పటికీ జీవితంలో ఉత్సాహంఅంతా ఇదేనా అని ఆశ్చర్యపోం దేవాడిని.

నా "నవజ్యోతి" బాగా జ్ఞాపకముంది. ఆతంతు అంతా విసుగెత్తించేసని. తొలుత ఆ శుభకార్యానికి కావలసిన గుడ్డలకూ టోపీకీ కొలతలు తీసుకొనేటప్పుడేదో ఉత్సాహకరంగానే ఉంటుంది ఆదినం మధ్యాహ్నం. స్నానంచేయించారు. పరిశుద్ధుడయ్యానా లేదా అని పురోహితుడు సంయంగా అక్కడేఉన్నాడు. శరీరశుద్ధ్యర్థం నేను ఆవు పంచితం తాగాలి. దానిలో మందులు కలిపినారు, కానీ ఎంత అయినా ఆవు పంతనే అది. దాన్ని నేను తాగననే టప్పటికీకో పెద్ద గందరగోళం జరిగింది. బాగా వాదాలు జరిగినాయి. పురోహితుడు తానావలికి తిరుక్కుంటూనని నేను తాగానని చెబితేసరేసనీ. అందులో తనపురోహితధర్మం నెరవేరుతు దనీఅన్నాడు. అలావట్టినట నతో మత లోకి వచ్చాను బాబోలు. నేనెప్పటికైనా ఓ పార్శీ బాలికనే పెళ్ళాడవలసివస్తే ఆ అవస్థే మళ్ళీ సిద్ధంఅవుతుంది. పెళ్ళికిముందూ ఈ ప్రాయశ్చిత్తం కావాలిట.

ఆచారం ఎలాంటిదే అయినా. పవిత్రితపదవే మంత్రాల ద్వారా అందులో ప్రవేశిస్తుందని అధికారాభిప్రాయం. కాబట్టి పురోహితుడు బద్ధకించి ముఖ్య మంత్రపదాలు, పదాలు కొంపలుమునిగి పవిత్ర చేసేటంత సమయంలో వదలివేసేసినా గిన్నెలు మారిపోయినా పవిత్రతందులో ప్రవేశించదట. దీనివల్ల నాకుకలిగిన సిద్ధాంతాభిప్రాయం. మేము శాస్త్రవిజ్ఞానస్థితి దాటిపోయి ఉండాలి, లేదా, ఆ విజ్ఞాన విశ్వాసంలో చాలా వెనకబడ్డవారుండాలి అను అందుకే పర

శుద్ధతఅను నమ్మకంతో, విజ్ఞానాన్ని మూఢవిశ్వాసంతో లంకె పెడుతున్నాడు.

ఇప్పుడు నేను వ్రాసినదల్లా మా మతానికి చెందినది. ఈ ప్రత్యేక సంప్రదాయాలు, భారతదేశంలోని వివిధమతాలకూ చెందవు. కానీ మొత్తంమీద మతం, కేవలం శూన్యఆచారంగా పరిణమించింది. మతానికి మొదలు ప్రయోజనము ఉన్నా, ఇప్పుడదిపోయి కేవలం ఆచారాలు మిగిలాయి. అలాంటప్పుడు భారతదేశ భవిష్యత్తుకు అవన్నీ ఎంతో ఆపత్తు సంభవింప చేయగలవు. అందుకే మతము తగాదాలకూ, మత కలహాలకూ ఆ కారణాలవల్ల సామ్రాజ్యతత్వం మన నెత్తిమీద ఉండానికీ కారణమవుతున్నవి. "విభజించి పాలించు" మనే సిద్ధాంతానికి ఈ శాశ్వతవివాదాలు ప్రోద్బల పరుస్తున్నాయి. మనవాళ్ళు ఈ చిన్న చిన్న మతపు పట్టింపులను కాపాడడంలో మునిగిపోయి మనల కుళ్ళిపోయేటట్లు చేసే సంగతులకెక్కువ ప్రాధాన్యమిస్తూ ఉంటే, బ్రిటిష్ పాలన వినాశనం సాగుతూనే ఉంటుంది.

నెహ్రూ చెప్పినట్లు "అతర్క్యాత మతం మార్పు చేయడానికి వీలులేని సిద్ధాంతాలను విశ్వాసాలను ఏమూశం తూచాతప్పక అనుసరించడం వల్లనూ, కేవలం అభిమానంమీదా, ఉద్రేకంమీదా ఆవేశం మీదా ఆధారపడి ఉండడంవల్లనూ నిర్మలమైన ఆలోచనకు విరోధిఅవుతుంది. పూర్వనిశ్చితాభిప్రాయాలతో సరిపోలేకపోవడం వల్ల, కావాలనిగాని, తెలియకగాని, వాస్తవికతను గమనించకుండ కళ్ళు మూసుకుంటుంది. ఎందుకంటే, ఇదివరకే ఏర్పడిఉన్న నిర్ధిష్టాభిప్రాయాలతో అతకలేమోననే భయంవల్లనే! అది కేవలమూ సంకుచితము. ఇతరభావాలు, అభిప్రాయాలూ భరించలేనిది, ఆబుద్ధి

తనచుట్టూ గీత గీసుకుంటుంది. స్వాభిమానపూరితము. స్వార్థపరులూ, సమయోపయోగులు ఉపయోగించుకుంటు ఉంటారు.

ఈ రకమైన మతధోరణితో మా యువకులు ఏమీ సంబంధం పెట్టుకోదలచుకులేదు. దీనివల్ల ఫలితం, సనాతనులు మమ్మల్ని నాస్తికులన్నారు. ప్రపంచ వినాశచిహ్నమైన సంశయాత్ములతరమన్నారు. దైవభీతీ, పాపభీతీ పితృభక్తీ లేనివారు గానూ అవినీతిపరులుగా, అనీతిపరులుగానూ అని పేరుపెట్టినారు. మా సనాతనాచార పరాఙ్ముఖితఒకసారి తెలిస్తేచాలు మమ్ములననిమాటలేదు. కానీ యదార్థం మేము అవినీతిపరులమూ, అనీతిపరులమూ కాము. కానీ నీతిస్థాయి మాత్రం మారింది. మేము నాస్తికులంకాదు, కాని మా మత నిర్వచనం, మా తలిదండ్రుల భావాలతో అతకడంలేదు. మతం అంటే సంగతులిచ్చే అర్థం ఒప్పుకోము. వట్టి ఆచారమాత్రంగా మారిన సిద్ధాంతాలు, వేదాంతాలు మేము గౌరవించము. లక్షలకొలది మా దేశీయులను, ఏ నీతినియమాలేని పురోహితవర్గం పీడించడం అనే భావం మా కేమాత్రం నచ్చలేదు. ఆ వర్గం కేవలం లాభంకోసమే పని చేస్తూ, మరణానంతరం మార్గదర్శకులుగా, ఆత్మరక్షకులుగా బిరుదా తగిలించుకున్న విషయం మాకు మరీ జుగుప్సాకరం. కాబట్టి భరత భూమినుంచి మతం మాసిపోయినాసరేగాని ఇప్పటివిధంగామాత్రం ఉండకూడదు.

ఈ మతదృక్పథాల్లో మరొక ప్రకారం ఉంది. మతం పూర్తిగా లేకపోతే భారతదేశం దీనమయిపోతుం దనిపిస్తుంది. అదే భారత జీవన సంగ్రామంలో మా పేదదేశాన్ని, లాఠీదెబ్బలతో నిస్పృహా పడిన దేశాన్ని తల ఎత్తుకొని నిలిచేటట్లు చేసిందేమో! అప్పుడీ

'మతం జనులకు నల్లమందైనది. అలసినవారిని, సేదదీర్చుకొని తిరిగి లేచి జీవన సంగ్రామాన్ని, స్వతంత్ర సంగ్రామాన్ని, ఆత్మగౌరవ సంగ్రామాన్ని సాగించే శక్తివంతులయ్యే వరకూ నిదురపుచ్చుతుంటుంది.

ఆదశలోని జాతీయ పోరాటంలో మతకలహాలు మాయమవుతున్నవి. ముస్లింలు హిందువులు ద్వేషం మాని పరస్పరాభిప్రాయాలను గౌరవించుకుంటూరు. భరతదేశంలోని వివిధమతాలూ సర్వవ్యాప్తమైన జాతీయతలో మగ్నమౌతవి. ఈ విరుద్ధసంఘటన బహు విచిత్రమైనది. కొన్నాళ్ళక్రిందటే కర్రలతో తలలు పగులగొట్టుకుంటున్నవీరు త్రివర్ణపతాకం క్రింద భుజాలుకలిపి, ఉత్సాహంతో వందేమాతరం నినదాలచేస్తూ నడుస్తూండడం, ఈ మహావిభిన్న భావాలన్నీ ఏకైక మహాశక్తిగా తయారుకావడం నిజంగా విచిత్రమే!

"ముక్తాద్" పండుగరోజుల్లో— ఆరోజుల్లో పితరులు భూలోకానికి వస్తారట— మాతల్లి వేకువజామునే లేచిపోతూండడం నేను తలచుకుంటే, ఆమె విశ్వాసపవిత్రతా, అగ్న్యాలయంలోని విశాలమైనగదిలో ఓ మూల ఏకాకి పురోహితుడుచ్చరించే ఆమంత్రసీరాడంబరతా గమనించగలిగేవాణ్ణి. మతతీవ్రతాశక్తి ఆమెమీదనేకాక తద్వారా నామీదకూడా ఎంతుందో గ్రహించగలిగేవాణ్ణి. ఆమెనలా పరికిస్తూంటే, పితరుల ప్రార్థనతో ఆమెపొందే తృప్తీ, ఆ విధినిర్వహణలో ఉన్న పవిత్రభావమూ చూడగలిగేవాణ్ణి. ఆ విధి ఆమె ఉద్దేశంలో భగవంతునికి అర్పణగా తనధర్మ నిర్వహణా అని! ఆమె అలసిపోయి

తిరిగి ఇంటికివచ్చేది. అప్పటికింకా నేను కాఫీతాగుతూ, యూరోపు భవిష్యత్తేమూ కేమి కొనివస్తుందా, ఏ రాజకీయప్రముఖ వార్త వచ్చిందా అనుకుంటూ పత్రికలు తిప్పుతూ ఉండేవాణ్ణి. ఆదర్శవిభిన్నతా, ఉద్దేశ్యాల పోరాటమూ, మనానికీ వాస్తవభౌతిక ప్రపంచానికీ విభిన్నతగల మా ప్రపంచ ద్వయంలోని భేదమూ కనపడేవి నాకు. ఆమె శరీరం అలసిపోయేది కానీ, ఆమె అంతరాళంలో, మనమర్థం చేసుకోలేని శాంతి, నేనింకా ఆశించని శాంతి, నాకున్నదనుకోలేని నిస్స్వార్థత, ఏదో ఉండేవి. రాజకీయాలలో, రచనలలో, నా స్త్రీపూజా భావలో నామతం రూపొందవచ్చును. నాకీవిషయాలే నా ఆత్మబలం, వానివల్ల నాలోకలిగే భావపరంపరలోనే నైతిక భావవిధానం ద్యోతకమవుతుంది.

నా తరంవారికీ ఆమె తరంవారికీఉన్న దృక్పథభిన్నత నాకు తోస్తూ ఉంటుంది. ఆమె దృక్పథాన్ని నేను గౌరవిస్తాను. ఆమె హృదయపూర్వకతలో నాకు సందేహంలేదు, అయినప్పటికీ, నేనామె ప్రార్థనా పద్ధతిని, మతవిశ్వాసనాన్ని అనుసరించానంటే అది కేవలం నటనే కాగలదని నా నమ్మకం. మా రెండుతరాలవారికీ అతిముఖ్య విభేదం బహుశా ఇదే కావచ్చును. ఆధునిక భారతజననం సూచించే పొలిమేర ఇదే కావచ్చును.

నేను ఆక్స్ఫర్డుకు వెళ్ళినప్పుడు, మజలీస్‌లో ప్రతివారమూ ఏ వ్యర్థాంశాల మీదనో చర్చించాలనే పేరుతో చేరేవారం. కానీ, నిజానికి ఏదోపిచ్చాపాటీ మాట్లాడుకొనేందుకూ, మా దేశీయులతో కలుస్తూఉండడానికి చేరేవారం. అక్కడ కుల విభాగాలుగానీ, మత వర్గాలుగానీ లేకపోవడం నేను తొలిసారిగా గమనించాను. మత విభే

ధాలులేవు. మేము భారతీయులమనే భావంతప్ప ఇంకోసంగతేమీనూ జ్ఞాపకంలేదు. అదికూడా నిజంకాదేమో; అతిథులుగా వచ్చిన సింహళీయులూ, బర్మీయులూ, చైనీయులూ కూడా భారతీయులలాగే మాలో చేరిపోయేవారు. మాలో తెల్లవారుఉన్నారు. ఉన్నారుఅన్న జ్ఞానం మాత్రమే ఉండేది. ఎందుకంటే రంగు కనబడుతుంది గనక. ఆనాటి అస్పృశ్యుల్లోని వారి దృక్పథమది. యువజనుల మార్గంలో మతం ఆటంకంకాదన్న. భావిభారతదేశంలో నేటివలెమతం ముఖ్య సమస్యకాబోదనీ అప్పుడునాకు తెలియవచ్చింది.

భారత మతాలను నిశ్చలనంగా అలాగే ఉంచాను బ్రిటిషు వారు బడాయిగా గర్వంగా చెప్పుకొనే విషయాలలో ఒకటి. ఇది మంచిదే కావచ్చుగానీ, మతం నిలపడంతో మతఅసూయలనుగూడా వారు కాపాడారు. స్వపరిపాలనలో అవిఎప్పుడో మాయమయి ఉండేవి. అవే లేకపోతే మా దేశమింకెంతో హాయిగా ఉంటుంది. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఏ సనాతన వైఖరినైనా కదిలించే ఏ శాసనం ప్రతిపాదించినా, భారతప్రభుత్వం బలపరచకుండా పోయేది. పైగా, ఏమీనూ కూడదంటూ యథాస్థితే పరమలక్ష్యంగాగల మొండి ఘటాలను బలపరచడానికే ఉబలాటంచూపేది. ఇలా బాల్యవివాహపు దిద్దుశాసనం వచ్చినప్పుడు, ఆ సంస్కరణకు ఆటంకం ప్రభుత్వంనుండే వచ్చింది. అలాంటి సమయాల్లో, ప్రభుత్వం, సనాతనాభిప్రాయ రక్షణ పరాయణంగా పనిచేస్తుంది. దీనికి ప్రత్యామ్నాయంగా. ప్రత్యేక ప్రతినిధులుగావచ్చే, దొంగ రాజనీతిజ్ఞుల బలం ప్రభుత్వం సంపాదించుకొనేది. వారేలోక ఆదర్శానికి చెందవలెగనక, సనాతనమత స్వయంనిర్మిత రక్షకులుగా తయారయ్యేవారు. సోవియట్

రష్యాతో రహస్యసంబంధం పెట్టుకొని, మరోవిధంగా శాంతంగా ఉన్న భారత భూఖండంలో తగాదా కొనితావడానికి కమ్యూనిస్టుల డబ్బుపుచ్చుకొనే విగ్రహ విధ్వంసకుల బారినుండీ మతాన్ని రక్షిస్తారట వారు. ఔనుమా దేశం శాంతిభారతమే, ఏ ఒకప్పుడో జరిగే హత్యలు తప్పితే!

తమకు అధికారమిచ్చిన సంగతిని ఋజువుపరుచుకొనేందుకు, మతతీవ్ర ప్రబోధకులు, భారతమతంలో అంటురోగాలులా వ్యాపించినట్టి. ఏమాత్రం చెప్పుకోతగ్గ నైతికశుద్ధిలేనటి మూర్ఖులైనది పురోహితులు వారికి వెనుకబలం. నాకో పార్సీ పురోహితుడు తెలుసు. అతను తన మతసర్వాహణ సముద్రం మధ్యలో, మూలనో ఉన్న తామలపాకుబీడా షాపులకుపోయి అక్కడ అమెరికన్ మార్కెట్ పట్టా వ్యాపారం పందెంలో తానూ ఒడ్డినవ్వాడు. ఇది పాకు చౌకరకమైన జూదం. పైగా మహా వినాశకరమూ, శాసనవిరుద్ధమూ కూడా అతనేతిరిగీ నెలసరి పూజలకు డబ్బు వసూలుచేయడానికి ఆ దుస్తుల్లో వచ్చినప్పుడతని ముఖంలో ఎంతమార్పు కనబడేది! అంటే, వాస్తవంగా తానుపురోహితుడనిపించుకోగల మనిషి ఆ వర్గంలో లేనే లేడని నేను చెప్పడంలేదు. ఆ పదవికి అనర్హులని నేననుకొనే అనేక సంఖ్యాకులను గూర్చి చెబుతున్నాను. ఈ అజ్ఞాన అవిద్యా భూషితులయిన రకం, పురోహితులలో అధికంగా కనిపించడం విచారకరం. ఇదే మా దేశంలోని మతస్థితినిగూర్చిన భయంకర సత్య వ్యాఖ్యానం!

నెహ్రూ మనసులోని భావనా ప్రత్యేకతను నేను గ్రహించజొచ్చాను. అతనిమార్గమే మనకు మోక్షమనీ కనుక్కున్నాను. మత

ప్రాతిపదికమీద వానిని చర్చించేకొలదీ, భారత సమస్యలు మరింత క్లిష్టంగా తయారవుతవి. అవి ఒక్క ఆర్థిక ప్రాతిపదికమీదనే తృప్తికరంగా పరిష్కృతం కాగలవు.

అయినా మిగతా కోట్లమంది సంగతేమిటి? కరాచీ కష్టంహౌసు కొట్టాల కావలి ముసలివాని సంగతేమిటి? అలాంటి మిగతా వారికథ ఏమిటి? ఈ ప్రపంచంలోనికి సేవకులుగా, అవిద్యాదాసులుగా, దరిద్ర వ్యాధిపీడితులుగా, సామ్రాజ్య బానిసలుగా ప్రవేశించినవారికీ జీవితంలోవచ్చే ఆ తృప్తికూడా నిర్మూలం కావాలా? జీవిత ప్రమాణాధిక్యం, నిరుద్యోగ భత్యాలూ, ఆరోగ్యభీమాలూ, అంతిమ సమయంలో స్వర్గసుకర ప్రయాణాన్నిచూపే పురోహితుల వాగ్దానాలకన్నా అధికమని, ఎన్నటికైనా వారు గ్రహింపగలరా? వారంతా అప్రధానులే. మరి ఆ అప్రధానులకోసమే మతం కావాలి కదా!

ఈ భావాన్ని, ఆక్స్‌ఫర్డ్ గ్రూపు మూవ్‌మెంటుకు (ఆక్స్‌ఫర్డు సమితి ఉద్యమం) చెందిన బుఖ్మాన్‌తో చెప్పిన సంగతి జ్ఞాపకమున్నది. బుఖ్మాన్‌గారు క్రైస్తవమతాన్ని నగ్నంచేసి చెండాడే మనిషి! "ఆక్స్‌ఫర్డు గ్రూపు మువ్‌మెంటు" అనే నినాదం చాలా మంచిది. "ఆక్స్‌ఫర్డు" అన్నమాటతో ఉత్తమస్థితీ, నాగరకత తెలుసుంది. "గ్రూపు" (సమితి) అనడంలో అందరూ కలిసి పనిచేయడం తెలుస్తుంది. "మువ్‌మెంటు" (ఉద్యమం) అనడంలో చేరవలసిన అవధి అన్న ఆశయం తెలుస్తుంది. అది పూర్తిగా అనేకసార్లు సంభవించినట్లు ఆక్స్‌ఫర్డు కాకున్నా, "మువ్‌మెంట్" (సంచలనం) లేకున్నా

పరవాలేని కట్టుదిట్టాలున్నాయి. అలాంటప్పుడు నాయకత్వంలో లోటనో, ముందుకుసాగడం కొంత ఆగిందనో, సరియైనమనుష్యులు లేరనో, తాత్కాలికంగా ఈ ఫోను పనిచేయడంలేదు" అనే టెలిఫోను కంపెనీవాళ్ళన్నట్లో అనిఅనుకునేందుకు సావకాశంఉంది. మతానికి సంబంధించిన ఓ బ్రహ్మాండమైన ఉద్యానవనపు విందుకు ముందుగా బుక్మాన్‌ను కలుసుకొన్నాను. ఆక్స్‌ఫర్డు స్టేషనులో నన్నాయనకు పరిచయంచేయగా నాకు ప్రవేశపుటికెట్టు నివ్వమని ఆదేశించాడాయన. తరువాత సమావేశంలో నన్ను చూడగానే వేదికమీద పెద్దలతోపాటు కూర్చునేందు కింకోటికెట్టు ఇప్పించాడు. ఈ ఉత్తమ మర్యాదకు చాలా కృతజ్ఞుణ్ణి. ప్రజామనోగతి పరిశీలనకని అది నిర్దేశింపబడింది. ఆ రోజుల్లో ఈ పరిశోధనఅంటే అందరూ సరదాపడుతున్నారు కాబట్టి నేనూ తెలుసుకుందామని వెళ్ళాను. ఆక్స్‌ఫర్డు గ్రూప్ మూవ్ మెంటు ఆ దినాల్లో పెద్ద సంస్థలలో ఒకటి. అందుచేత నాకు తెలియనివిషయాలు ఆక్స్‌ఫర్డుగ్రూపులో మాట్లాడుతుంటారనికూడా, నేను ఈ విషయం తెలుసుకుందామని సరదాపడ్డాను. ఒక్కొక్కరె తమ పాపాన్ని అందరెదుట ఒప్పుకొనడం నాకంత నచ్చలేదు కాని, అందరూ కలసి పాడడంమాత్రం నాకు నచ్చింది. లేడీ మార్గరెట్టు భవనాన్ని అప్పటికప్పుడు ఆకాశంక్రింది చర్చిలా మార్చివేసి ఏమీ శిక్షణలేని అపశ్రుతికంఠాల్ని మధురస్వరపూరితంచేసి శ్రుతిగా మతగీతాలు పాడడానికి ప్రయత్నించడమూ నాకు తమాషాగాఉంది. లేడీ మార్గరెట్టు భవనం మాకెప్పుడూ కంటిమంటగా ఉండేది. మన రాజుగారికీ, మన నియంతలకూ, మనసామ్యవాద ప్రభుత్వాలకూ, మనం తలవంచేటప్పుడు,

రాజులకు రాజయిన భగవంతునికి నమస్కరించడ ని కెందుకు వేను దీయాలని బుక్మాన్ అన్నమాట బహుబాగా అతికింది. ఆమాట ఓ నాటకంలో మాటలాడున్నా, నాలోని ఉత్సాహభావానికి సరిపోయి నాకుచాలా ప్రీతికలిగించింది. నాలోని ఆర్ద్రతను ఆమాట స్పందింప చేసింది. నాజాతి సంప్రదాయంకు తగినట్లు వెంటనేపులకరించి పోయాను. అతను చెప్పిన మాటలో వాదంలేకపోలేదు. ఇదంతా అయి పోయాకనే, అమెరికాపౌరుడో, కనడాపౌరుడో అయిన బుక్మానే ప్రపంచ వివిధదేశాల పురుషులూ, స్త్రీలు సమావేశమైన సభలో మాట్లాడుతూ, 'గాడ్ సేవ్ ది కింగ్' (భగవంతుడు రాజును రక్షించు గాక) పాట నెత్తుకున్నాడు. తాను సభజరుపుతున్న దేశప్రజల గౌర వార్థం పాడవచ్చుగాక, ఆపని ఏ రౌండుటేబిల్ సభాసభ్యులో తమ కిచ్చిన ఆహ్వానకృతజ్ఞత కోసంచేయవలసినపని. అలాంటిది ఒక దేవాల యంలో ఆ జాతీయగీతం పాడడాని కర్హస్థలమా? ఇంతకూ "రాజు లకు రాజు" రాజుతర్వాత వచ్చినట్లే! రాజకీయాలకూ, జాతీయ తకూ మతంరెండవస్థానం ఆక్రమించినట్లే! 'ఎలాఉందిఇదంతా" అని బుఖ్మాన్ నన్నడిగితే, పాడయిన కడపటిరంగంతో చక్కనినాటకాన్ని పాడుజేసి నట్లయినదన్నాను. అతను గడ్డంమీద వేలుంచుకొన్నాడు. అతడు వింటున్నాడా అనిపించింది. నేలనుచూస్తున్న కళ్ళను హఠా త్తుగా పైకెత్తినాడు. తానుచెప్పిన విషయానికీ, దీనికీ వైరుధ్యమున్న దని ఒప్పుకున్నాడు. "నీవుచేసిన తప్పిదానికి భోజనపంక్తిలో నాతో కూర్చోవాలని శిక్ష వేశాను" అన్నాడు. సరే నన్ను ఆహ్వానిస్తూ ఆయన పెద్దమంది శిష్యులలో ఒకరు కార్డుపంపినారు. ఈ విషయంలో తొందరగానే ముందుకునడిచిపోయాను. మొదట సభకు రమ్మనుమని

ఆహ్వానమూ, తర్వాత వేదికకు ఆహ్వానమూ. ఆతర్వాత విందుకే అహ్వానమూ! ఆహ్వానితులయిన కొద్దిమంది పెద్దలలో నేను ఆఖరి వాడినో లేకపోతే వట్టిసాధారుణుడనో కావచ్చుగాని, పిలవవలసిన వాడనుమాత్రం. ఎందుకంటే నేనే ఆయన్ను సరియైన ప్రశ్న వేశాను మిగతావారంతా, తమ హెూదావల్లనో ఖ్యాతివల్లనో అక్కడికి వచ్చినవారే.

పొడుగాటి బల్లముందు కూచున్నాము. బూర్క్మాన్ మధ్యగా ముఖ్యస్థలంలో కూర్చున్నాడు. ఆయనకెదురుగుండా నేను నా ఎడమ ప్రక్క బెవెర్లీనికోలూ. ఆప్రక్క ఓ ఇంగ్లీషు ప్రభువూ! అంతా బాగానేఉంది. క్రూరిపులగొడవా వారి మతిపునర్జీవన విషయంఅంతా మఱచిపోయాను. బువర్లీనికోల్సుపైద నాకుచాలా అభిమానం ఎందు కంటే ఆయనవ్రాసిన పుస్తకాలు బాగా కర్చవుతాయి. తను ఒక వ్యాసంలో రెండుభాగాలు నన్ను గురించి వ్రాసినాడు ఇక ప్రభువు మీాద నాకున్న అభిమానమేమంటే, ప్రభువులసభలో, భారత విష యంలో నానుభూతి ఏమాత్రమూ లేకుండా మాట్లాడగలగడం, అవి అందరు వినితీరాలి. జన్మతః ఆయనకా హక్కు ఉంది, నాకులేదు. ఆయన్ని చూస్తుంటే మతం నామనస్సులోంచి ఎగిరిపోయింది. మత భావంవల్ల జాతీయతాభావం పోవలసిందే. కాని ఆ జాతీయభావం పైకుబికి వచ్చింది. నా గభీరాంతరంలోని భావాలను ఆప్రభువుగారికి నేను నివేదింప సిద్ధంగాలేను. ఆ ప్రభువూ సూర్యోదయం నాముందు ఒలకబోయ లేదు. మేమిరువురిమూ లాచేసినా వచ్చేప్రయో జన మేమీా లేదు. అన్ని మతధర్మాలూ అతిప్రాచీనమైన భారతపద్ధ తిని కాపీండి, ఆధునికమైన ప్రపంచానికి కావలసిండి మాకు అవసరంలేని

అప్పుడు నాకు అర్థమయింది. ఇప్పుడనుకుంటున్న-ఆచరిస్తున్నమతం, తప్పులూ పాపాలూ చేయనివారికీ, గొప్ప ప్రేమగానీ ద్వేషంగానీ తమలో కలగనివారికీ, సంఘటనారహిత జీవితంగలవారికీ మాత్రమే పట్టె మామూలు జీవితాలు నడిపేవారికి మతశరణ్యం పొందవలసిన అవసరం అని నా విశ్వాసం. ఇక మాకా, తుపానులూ ఉప్పెనలూ గల మహాసముద్రమే! లంగరు వేసికొనిఉన్న రేవులలో సురక్షితంగా నాతరం యువకులలో చాలమంది నాయకుని ఆజ్ఞ కాగానే "అహో" అంటూ లంగరెత్తి అతివేగంగా ముందు కురుక సిద్ధంగా ఉన్నారు. నెహ్రూ నాయకుడుగా నడిపేటంతవరకూ వచ్చేయాత్రలో దిగవలసిన రేవులు లేవు. నౌకకు అన్ని పతాకాలనూ ఆయన దించివేశాడు. తుపానులో మునిగిపోయిన మతాలన్నిటి గౌరవార్థం, కాంగ్రెసుపతాక మొక్కటే అర్ధస్థగితమై ఎగురుతున్నది.

# ౧౨

## "పేదతనమూ - దురభిమానమూ"

ఏదైనా ఉద్యోగం కావాలని నిరుద్యోగశ్రేణి, లేబర్ ఎక్చేంజి (పనివారలకు పనులుఇప్పించే) కార్యాలయంవద్ద నిరాశతో కాచుకొనియుండడం, ఇంగ్లాండులో చూచిఉంటాము. అమానుషమైన వృత్తి సంకుచితాతత్వంతో ఎన్నోకుటుంబాలు విచ్ఛిన్నంకావడం మనం చూచిఉంటాము. ఉత్తరభాగాలలో బీదప్రాంతాలలో నివసించే మనుజుల పరిస్థితులు మనము పరికించిఉంటాము. వీరిబాధలుచూచి మన హృదయాలు తరుక్కొనిపోతాయి. మంచిరోజులలో కూడా భారత జనసామాన్యస్థితి అంతకన్నా విషాదకరంగా ఉంటుంది. వారు, అర్ధదిగంబరులు; కడుపునిండనివారు, సగం చచ్చివున్నవాళ్ళు. కటిక ఎండలో వారిదేహాలనిండా చెమటలు ఉంటాయి.

దూరప్రయాణాలలో నేను కిటికీలోనుంచి తొంగిచూస్తుంటే ఆలాంటిదృశ్యాలు జట్టున పక్కనుంచి వెళ్ళిపోతూఉండేవి. మైళ్ళకు మైళ్ళు బయళ్ళు. కొండలు, పైరుచేలు, వానలేక మాడిపోయిన ప్రదేశాలు పక్కనుంచి వెళ్ళిపోతూ ఉంటాయి. ఆ ప్రదేశాలు జనరహితంగా శూన్యంగా కనిపిస్తాయి. అప్పుడప్పుడు నగ్నంగాఉన్న బిడ్డలు, ముందుకువచ్చిన పొట్టలతో పిలకలుంచిన నున్నటి తలలతో కనిపిస్తారు. ఆ ముప్పైఅయిదుకోట్ల జనమెక్కడున్నారా అని నాకు ఆలోచన తట్టుతూఉంటుంది. భారతదేశ జనసంఖ్య మాయలెక్కలేక వారు వాస్తవంగా ఉన్నారా?

పాశ్చాత్య నాగరికత అనుసరించే పట్టణం ఒకదానినుండి మరోపట్టణానికి జట్టున పోతూండడంలో జనులను చూచేందుకే సమయము చిక్కదు. రైలుపోయే ఈ మైదానాల్లో నల్లటిచుక్కలై అక్కడక్కడ కనిపిస్తారు. వేగంతో ప్రసరించే చూపులో వారందరూ, పక్షుల భయపెట్టేందుకు పెట్టిన దిష్టిబొమ్మలు కనిపిస్తారు. చిక్కిపోయి సట్టివారి శరీరాలు భారతదేశ విశాల వదనంలో నీలినీడల్లా కనబడుతాయి. వారిమాటలూ ఎవరూవినరు, వారిచ్చే సందేశమూ లేదు. నిస్పృహతో తమబ్రతుకు బ్రతుకుతూ ఉంటారు. ఒక నిట్టూర్పు తర్వాత మరోనిట్టూర్పు వారిబ్రతుకు. అయినా వారి నిట్టూర్పులకు తాత్కాలిక కారణంలేదు. తమకేమి కావాలో తెలియదుగనక వారేమి వాంఛించరు. పెద్దపట్టణాల దీపాలూ వారెన్నడూ చూడలేదు. తమ పొలందాటి వెళ్ళేసాహసమూ వారు చెయ్యలేదు.

ఎక్కడో వేరే ప్రపంచమున్నదని వారెరుగుదురు. ఎక్కడో ఇంకోరకం జనమూ ఉన్నారనీ ఎరుగుదురు. కానీ నిజంగా వారున్నారా, లేక వట్టి నమ్మకమేనా? తమ చుట్టూచూస్తే, కాళ్ళకు చెప్పులులేక నడిచే ఆడవాళ్ళూ మగవాళ్ళూ స్త్రీపురుషజ్ఞానంలేక చెమటకారే శరీరాలుగల నగ్నదేహాలబిడ్డలూ కనిపిస్తారు.

తమ ఊళ్ళో గింజలూ దినుసులూ అమ్మే చిన్న అంగళ్ళూ గుడ్డల దుకాణాలూ ఉన్నవి. తాము గౌరవించే "పటేల్" ఉంటాడు. అప్పుడప్పుడూ ఒక కారు పోతూంటూంది. యంత్రాలేమిటో తెలియవు, ఇంజన్ల చప్పుడంటే వారికి భయం. ఒకప్పుడు తెల్లమొగమూ కనబడుతుంది. అతను వేరేనని వారికి తెలుసు. అతనెక్కువవాడనీ, తామతనికీ తలవంచాలనీ ఎరుగుదురు. అతను వారి తెల్లదేవుడు.

ఆ తెల్లవానిదే ఈ ప్రపంచమని వారి విశ్వాసం! కారణంఅడగ సాహసించరు. చదువూ సంధ్యాగల ప్రపంచంలోనుంచి వచ్చిన వాడతను. ఆయనెంతో దూరంనుంచి వచ్చాడు, ఎంతదూరమో వారెరుగరు. వారికి ప్రపంచం కనబడేటంతవరకే, ఆవల కనిపించదు. అక్కడికి ఎక్కడినుంచో వస్తూ పోతూ ఉన్న మేఘాలూ, వెలిగేసూర్యుడూ అంతే వారిప్రపంచం!

అలాగే ప్రపంచమంతా ఉన్నదా? యూరోపు దేశాలు, అయుధసేకరణకూ, సమాజసేవకూ, ఆరోగ్యభీమాకూ, నిరుద్యోగ సహాయానికీ కోటానకోట్లు ఖర్చు పెడుతున్నారని వారెరుగుదురా? రాజ్యమనేభావ మొకటున్నదనీ ప్రజారాజ్యాలూ, నియంతృత్వాలూ, రాచరికాలూ, ప్రజాస్వామ్యాలూ ఉన్నవని వారెరుగుదురా? వారికి తెలుసునా?

విశాలంగా స్వచ్ఛంగాఉన్న పెద్దవీధులున్నవని వారూహించగలరా? షికాగోడిల్లీలో అటూ ఇటూ తెల్లటిబాలికలు తిరుగుతుంటారనీ, ఒకపౌనుతో ఎవరినైనా అనుభవించవచ్చునని, భావించగలరా? అసలు పౌనంటే ఎంత? అంటే ఎన్నిబసాలబియ్యం? ఆలాకొనడానికి ఆపౌనుపనికివస్తుందా? వారిపేదఇళ్ళుకాకుండా ఇతరరకమైనఇళ్ళున్నవని వారూహించగలరా? ఆకాశాన్నంటే ఇళ్ళుఉన్నవనీ వాని చిట్ట చివర అంతస్తుకు యంత్రంలో పోవచ్చుననీ వారికి తెలియునా? మెరిసేకుళాయిలనుండి లేతఆకుపచ్చ స్నానపు తొట్లలోనికి వేడినీళ్ళు పడుతుంటే అక్కడ స్త్రీలూ పురుషులూ స్నానంచేస్తారనీ, వారు స్నానంచేయగానే ఆ స్నానపు తొట్టిలోనుండి చాపలమీద నడిచి వచ్చి టర్కీ తువాళ్ళతో తుడుచుకుంటారనీ గ్రహించగలరా?

పశువుల కూతలూ పల్లెటూరి సాన్నాయిాలూ బొక్క లు పొడిచిన చిన్న వెదురు పిల్లంగ్రోవులూ నీళ్లుపోసుకోని వారి చెవులకుతట్టే పాటలు కాక వేరే సంగీతముందని వారికి తెలుసా? దేవళంలో వేసే ధూపంకన్నా సున్నితమైన పరిమళాలు వారెరుగుదురా? తమవంటి వాసనకన్నా వేరె వాసన వారు ఎరుగుదురా? నాకు నమ్మకంలేదు. కాళ్ళకు జోళ్ళులేనివారితో వారి జీవితంఅంతా సోమవారమూ, మంగళవారమూ, ప్రతివారమూ వాళ్ళకు తారసిల్లుతూ కనిపిస్తుంది. వారికి కాలమంటేకూడా అర్థంపోయింది. ప్రొద్దెక్కితే పనికిపోవడం, రాత్రిపడగానే దేహాంగలకు విశ్రాంతికై నేలమీద పడుకోడం. మళ్ళీ సూర్యోదయ కిరణాలు ప్రసరించగానే లేవడం ఇదే జీవితం!

ఇంగ్లాండులో నిరుద్యోగులకు ప్రభుత్వమిచ్చే 15 షిల్లింగులు చాలవని కోప్పడే ప్రజలను చూచినప్పుడు, భారతదేశప్రజ జ్ఞాపకం వస్తుంది. వారు ఎనిమిది పదిగంటలు పనిచేసి, నెలకామాత్రమే సంపాదించుకొని సంతృప్తిపడతారు. జీవనప్రమాణం ఆ దేశంలో భిన్నం గనక ఇలా పోల్చడం సరికాదని మీరంటారు. కావచ్చు. కానీ దరిద్రంలో మరింత బాధపడ్డవారున్నారనీ, వారు కేవలం నిట్టూర్చడంకన్నా ఏమీ అనడంలేదనీ అన్న విషయము తెలుస్తుంది. మనకు దరిద్రమంటే ఏమీ తెలియదు. అయినా, రేయింబవళ్ళూ చెమటోడ్చి ఒకేరీతిని పనిచేస్తూ పల్లెత్తుమాటనని ఈ ప్రజలనుచూస్తే, వారికి అసలు దరిద్రమంటే ఏమో తెలుసునా అనిపిస్తుంది. దరిద్రం తప్ప మరొక్కటి వారనుభవించనేలేదు

కొన్నాళ్ళక్రితం చాలా కాలంకిందట కాదు, ఎందుకంటే నాకు 25 ఏళ్ళప్పుడు—పడమటి కనుమల్లోని మహాబలేశ్వరంలో—అది పై నాల్గునూర్ల మందికీ వేసవి విడిది — బుట్టలు బుట్టలు రాస్ప్బెరీలూ, ఎన్నో తేనెపట్టులూ కొన్నాము. ఇవన్నీ మా కమ్మిన ముగ్గురు గ్రామస్థులకూ మా నాయన అయిదు రూపాయిల నోటిచ్చాడు. అప్పటికి నోట్లు ఎన్నాళ్ళనుంచో ఉన్నవి. కానీ గ్రామస్థులు నవ్వేశారు. ఏమిటీ తమాషా అని మేమనుకుంటున్నాము. అది డబ్బు అని వారు నమ్మలేదు వారి ఆదర్శం అమెరికన్లలాంటిది. "మాకు భగవంతునిపై నమ్మకం" మిగతావారంతా నగదే ఇవ్వాలి అని. నగదంటే వారికి వెండినాణెం. అదే వారికి తెలిసినడబ్బు. వెండి సంగతి వారికి తెలుసు. వెండి సొత్తులు వారు పెట్టుకుంటారు. దానికి విలువ ఉందని తెలుసు. దానిలో ఎన్నో బియ్యపుమూటలూ, తిండీ, గుడ్డలూ కొనుక్కోవచ్చును. ప్రభుత్వంకానీ ఇంగ్లాండు బాంకు కానీ ఎవరివైనా నోట్లు వారికి వాటితో సమానంగా కనిపించవు. అప్పుడూ నేను భారతదేశం పేదదేశం, అయిదు రూపాయల నోట్లుకూడా ఈ దూరాల కింకా రాలేదు అని అనుకున్నాను.

ప్రతి భారతీయుడూ మహారాజో, కాకున్నా ధనికుడో అయి ఉంటాడని ఇంగ్లండుదేశములో అనుకొనే భావాన్నిగూర్చి దీనికి కారణమేమి అని ప్రశ్నించుకుంటాను. భారతీయుడు అని అనేటప్పటికే ప్రతి క్లాఫ్‌హామ్ బస్సువంటి బస్సులోని ఇంగ్లీషువానిదగ్గిరనుంచీ ఆగాఖాన్ మాట వారికి జ్ఞాపకంవస్తుంది. ఆయన గుఱ్ఱాలూ, డర్బీ విజయాలుపొందిన ఆ జానేయాలూ, అతడు రిట్జుహోటలులో మకామూ, ఉదయపుమెష్టులూ, మహారాజ బిరుదులూ అన్నీ జ్ఞాపకం

వస్తాయి. కానీ సామాన్య భారతీయుని చిత్రమా అది! ఇంగ్లాండుకు వచ్చి, చాలారోజులు గోవర్ వీధిలోని విద్యార్థిసమితిలో అతిథిఅయ్యే భారతీయుడైనా ఆగాఖాన్‌లా ఉంటాడా? మమ్మల్ని ఎందుకలా భాగ్యవంతులని భావించుకొంటారు? కానీ ఆగాఖానును శిష్యులు ఆయన్ను బంగారుతో తూచుతారనీ, ఆ బంగారంవిలువ ధనమూ ఆయనకు సమర్పిస్తారనీ, ఆ డబ్బునంతా ఆయన దానాలకు వినియోగిస్తారనీ ఇంగ్లండులో బాగా ప్రచారంచేస్తారు. ఈ వార్త వచ్చిన భారత దేశాన్నిగురించి విచిత్రభావాలు ఇంగ్లీషువారికి కలుగుతాయి కదా! ధనవంతమైన ఇండియానుండికాకపోతే ఎక్కణ్ణుంచి ఈ ధనం రాగలుగుతుంది కానీ మేమూ అలాగే అడుగగలం! గ్రాస్వెనర్‌లోనో డోర్చెష్టర్లోనో ఏదైనా "గోవిందుకు" రోల్సురాయిస్ కారు లెన్నో చేసుతాయి. అవన్నీ ఎల్లావచ్చాయి. "గోవిందు" అని హిందులను అనకూడదనుకోండి! ఈ రోల్సురాయిసులు ఇంగ్లండు లోని బీదతనం ఏమి తెలియజేస్తాయి?

1935 డర్బీలో "బ్రహామ్" గుఱ్ఱంతో ఆగాఖాన్ విజయ మందాడు. దానిని భారత విజయమని చెప్పుకొన్నారు. ఆలా అందరు చెప్పుకోడం నాకు ఆశ్చర్యమేవేసింది. మేము ముగ్గురం గ్లాషష్టర్ భవనంలో నివసిస్తున్నాము. ఆరోజులో మిగతావారిలాగే డర్బీ విజయంపొందే అశ్వాన్ని తెలుసుకోవాలనీ మేమూ మా స్వంత ఉత్సవం ఓటి చేసుకోవాలనీ ఆలోచించాం. ఎన్నోరోజులు దౌడులను గూర్చి, భవిష్యత్తు అంచనాలనుగూర్చి గుఱ్ఱాల ఖరీదులనూ పరిశీలించాము. పందెంలో పాల్గొనే ప్రతి ఆజానేయవిషయమూ బాగా తెలుసుకొన్నాము. భవిష్యత్తుచెప్పే జ్యోతిష్కులను అడిగినాము.

పందెం ముందురోజు ఆగాఖాన్ ఇలా అన్నాడట: "వానవస్తే - హైరాన్; బాగుంటే - బహ్రామ్" అని. వాతావరణ మెలా ఉంటుందా అని బి.బి.సి. జ్యోతిష్యాలు విన్నాము. వాన గంటలకొలదీ వస్తుండడంవల్ల హైరాన్ గెలవాలిగదా, లంచ్ అవుతూనే డర్బీ దినం కాచుకొని కూచున్నాం. బిబి.సి ఏంచెబుతుందో అని. పొర పాటుగా ముందడుగు పెట్టింది. వెనక్కు పడింది. ఇప్పుడు లేదు, ఔను — బయలుదేరినవి — ఇదీ వ్యాఖ్య. "టోటన్హామ్" మూల దాటినవి. జోస్యాలు, ఆశ్చర్యాలు, ఫలితం, న్యాయాధిపతుల నిర్ణయం. తర్వాత నిశ్శబ్దం — మా ప్లానులన్నీ కృష్ణార్పణం. ఆ రాత్రి మేము ముగ్గురమూ మా ఇంట్లోనే భోజనం. ముగ్గురమూ కూచొని ఏభై ప్లేయర్ సిగరెట్లు తగలేస్తు కాలం గడిపినాము. నిశ్శబ్దంగా కాలం జరిగిపోతోంది. ఆ దృశ్యంమాత్రం వికారంగానే ఉంది. ముగ్గురు యువకులు సిగరెట్లు కాల్చివేస్తూ పొగలు ఉంగ రాలుగా వదిలేస్తూఉండడం, మాకు కలిగిన చక్కని హాస్యభావం వల్ల ఆగాఖాన్ గారికి అభినందనపు తంతి పంపాము. "అభినందనలు, కానీ హైరాన్ మీద సుల్కాపట్టను తడిగా ఉంచండి" అని ఆ తంతి. అందులో ముగ్గురమూ సంతకాలు చేశాము. మా పిచ్చిపనిచూచి ఆ పెద్దమనిషి ఏమిఅనుకున్నాడో తెలుసుకోవాలి అని కొంత కుతూ హలం ఉండేది నాకు.

ఆలాగే రెండు పౌనులను మేము పందెంవేసి నష్టపెట్టుకోవడం భారత "నష్ట"మంటారా? అలాగే ఈయన "భారత విజయం" మాత్రం ముప్పై అయిదుకోట్ల భారతీయులకూ ఏంలాభం చేస్తుంది. ఆగాఖాన్ డర్బీ గెలిచాడన్నైనా భారతీయులు ఎరుగుదురా?

అసలు డర్బీ అంటే ఏమిటి? ఆగాఖాను ఎవ్వరు? ఆయనకూ వారికీ ఏమిటి సంబంధం? అతనెన్ని మిల్యుంయాటల ఖరీదు? మొత్తంమీద ఆగాఖాన్‌గారిని ఇండియాలోకన్నా ఇంగ్లాండులోనే చాలామంది యెఱుగుదురని నాకు అనుమానరహితమైన అభిప్రాయం.

నేనిలా అనడం తప్పుగా వ్రాయాలని కాదు. ఆగాఖాన్ పేరు భారతదేశప్రజ కేమీ అర్థంలేనిపదం. ఆయన కేవలం ఓ చిన్న సంఘమైన ఖోజావారికి గురువు—ప్రాదేశిక రాజ్యాధికారాలులేని ఒక వర్గంవారికి మతగురువు. ఈయన వంశం ఈజిప్టు ఖాలీపాలు "ఫెనెఫాటిమేటు" వంశాన్నుంచి వచ్చింది. మహమ్మదు ప్రవక్త ఏకైకపుత్రిక ఫాతిమానుంచి ఏడవ ఇమాము ఇస్మయేలువరకూ తెల్సుకోవచ్చుననేది నిజమే, కానీ దీనివల్ల భారతప్రజాకోట్లకు ఏమి అర్థంఅవుతుంది?

ఆగాఖాన్ అంటే నాకు ఎప్పుడూ ఏమీ అర్థంకాదు. ఎందుకంటే ఈయన జీవితాదర్శాలలో పాశ్చాత్య హృదయంకలవాడు. అలాంటిది గాఢ జాతీయభావాలు తాండవించే ఈ రోజుల్లో భారతీయ నాయకుడుగా ప్రతినిధిగా ఈయన ఎల్లా ఎన్నుకోబడినాడు. గుండ్రబల్ల సమావేశంలో భారత రాయబారనాయకుడు. ఇంకా అనేకపర్యాయాలు భారత ప్రతినిధి నెం 1 ఇతడు. ఈయన ఉనికే యెఱుగని కోట్లకొలది భారతీయుల ప్రతినిధిగా ఈయనా శ్రుతి పెట్టడం?

నెహ్రూ తన పుస్తకంలో ఆగాఖాన్‌గారిని తీవ్రంగా ఖండించాడు. ఈయన రౌండుటేబిల్ అధ్యాయాన్నిగూర్చి ఇలా వ్రాశాడు:

"సామ్రాజ్య, భూస్వామి, ధనిక, పారిశ్రామిక, మత, కుల నాయకుల సమావేశంలో బ్రిటిష్ భారత రాయబార నాయకత్వం, ఆగాఖాన్ మీదనే పడింది. ఆ ప్రయోజనాలన్నీ ఈయనలో అంతో ఇంతో కూడిఉన్నాయిగనక ప్రాతినిధ్యం వహించడం సహజమే. బ్రిటిష్ సామ్రాజ్యంలోనూ, బ్రిటిష్ అధికారవర్గంలోనూ సన్నిహితుడై, ముఖ్యంగా ఇంగ్లాండులోనే నివసిస్తూఉన్న ఈయన పాలకప్రయోజనాలనూ, బ్రిటిష్ దృక్పథాన్నీ చక్కగా వెల్లడించగలడు. రౌండు టేబిల్ సమావేశంలో ఈయన ఇంగ్లీషు సామ్రాజ్యానికి చక్కగా ప్రాతినిధ్యం వహించి ఉండవలసింది. ఇందులోని విచిత్ర మేమంటే యీయనను భారత ప్రతినిధిగా ఎన్నుకొన్నారట!"

ఆగాఖాన్‌గార్ని కేవలం కుతూహలంతోపాటు ఆయన వ్యక్తిత్వం అంటే ఉత్సాహం పొందేవాడిని అవటంచేతా ఆయన చరిత్ర రాయడానికి అనుమతికై ఇటీవలనే వ్రాశాను. ఆయనలాగే జన్మతః భారతీయుడూ, దృష్టిలో పాశ్చాత్యుడూ అయినవాడు! ఆయన చరిత్ర రాయాలని చాలానాళ్ళనుండీ నా మనస్సులో ఉండేది. ఎంత తెలివైనవాడైనాసరే ఈ పని ఇంగ్లీషువానికివ్వకూడదు. ఇక ఆయన కార్యకలాపంలో తన స్మృతులను రాసుకొనేటంత అవకాశం ఉండదని అనుకున్నాను. ఈ అవకాశం నావంటి యువకునికివస్తే జీవితంలో ఒకేసారివచ్చే అద్భుతమైన అవకాశమనికూడా నేను అనుకున్నమాట వాస్తవం. ఆగాఖాన్‌గారు వెంటనే దయతో బదులువ్రాసినా నా అదృష్టం ఏమీ పండలేదు. తన జీవిత కార్యకలాప మిగతా పూర్తికాలేదని ఆయనెంతో వినయంగా ఉత్తరం వ్రాశాడు.

ఆయన జవాబుచూచి చాలా ఆలోచించాను. ఆయనంతటివాడలా వ్రాయడం గొప్పదే. తాను చేయదగినంతా చేయలేదని తానే అనుకుంటున్నవాడన్నమాట. కానీ ఆయన లక్ష్యమేమిటి? జీవిత హేమంతంలో భారతప్రజలతో చేరాలని ఏమైనా భావిస్తున్నాడేమో! తన అధికారంఅంతా త్యాగంచేసి దరిద్రనారాయణులకై పోరాడాలనుకుంటున్నాడా? అలాచేస్తే భారతప్రజ సంతోషిస్తుంది. ఆయనంతటి సమర్థుడూ ప్రపంచ వ్యాప్త సంబంధం కలవాడు. ఇంగ్లాండులోని "టర్ఫ్ క్లబ్బుల" కన్నా వారికెక్కువ అవసరం. అప్పుడే అది బ్రహ్మాండవిజయంకన్నా నిజంగా ఉత్తమ భారతవిజయం. ఆయన మనసులో ఏముందో కాలమే నిర్ణయించాలి. ఎందుకంటే, ఇటీవల ఆయన నానాజాతిసభకు అధ్యక్షుడుకావడం, అయిదువేల పౌన్లు విందుచేయడంమాత్రమే ఆయననుకున్న జీవిత కార్యకలాపం పూర్తి అని నేను నమ్మజాలను.

పేదతనంపై రాస్తున్న అధ్యాయంలో ఆగాఖాన్ పేరు తెలపడం అసంబద్ధంగా కన్పించవచ్చును. కాని ఎన్నోసార్లీయన భారతప్రజకు సాధికార ప్రతినిధిగా మాట్లాడినాడు. భారతదేశం మొత్తంమీద పేదవారిదేశము. ఇవి మనసులో ఉంచుకుంటే ఆ అసంబద్ధత నిలవదు. అదీగాక ఈ దేశంలో చాలామంది, మేమంతా ఆగాఖానులాంటివారమనీ, అధిక ధనవంతులమనీ, మాకందరికీ భారతంలో ప్రాసాదాలున్నవనీ, ఇక్కడ జోన్సులూ, స్మిత్తులూలా పల్లెటూరి ఇళ్ళు అద్దెకు పుచ్చుకుని తర్వాత కొనుక్కునేవిధం కాదనీ అనుకుంటారు. అది మీరు జ్ఞాపకంచేసుకొంటే ఆ అసంబద్ధత అసలే నిలువదు.

నేను సామాన్యంగా ఇంగ్లండులో డబ్బులేక ఇబ్బందిపడేవాణ్ణి. నెలనెలకు సొమ్ము వచ్చేముందు కొన్ని రోజులు మరీ దారుణంగా కని పించేవి. ఈ గడ్డు రోజులే విద్యార్థిజీవితంలో మంచి మజా రోజులు. ఈ మజామసాలా ఒక్కోతూరి జాస్తీ అవుతుంది. ఆ వాడురోజుల్లో ఓ ముఖ్య మిత్రునింటికి వెళ్ళాను. నా పాత చెక్కు-బుక్కులోని ఈవలి కాయితా లాయన స్వంత పేరుకు వన్నె పెట్టినవి. జె. హెచ్. కు ఇవ్వాలి అని ఆ చెక్కులో ఉంది. ఎందుకు జె. ఎచ్. కు డబ్బు ఇవ్వాలో నా బ్యాంకు మేనేజరుకు అర్థం అయ్యేదికాదు. జె ఎచ్. నేను ముందువచ్చే తారీఖు వేసి చెక్కు ఇస్తే అవి అతడు మార్చిపెట్టేవాడు. అలా ఎందుకు కావలసివచ్చేది అతనికీ అర్థం కాలేదు. కొన్నాళ్ళు నా ఇబ్బంది తీర్చడమే ఆయన చేసిందల్లా. కొన్నాళ్ళు వేచి తన డబ్బు తాను తీసుకోవడం. అంతే! కానీ ఇంగ్లాండుకువచ్చిన ప్రతి విద్యార్థి ముందు తేదీ చెక్కుల్లేకుండా ఉండలేదు. అయినా అది దరిద్రమా? భారతంలో దరిద్రం చూచిన మావంటివా రెవరైనా మేము పేదవార మనగలమా!

పట్టాభిషేక సమయంలో, చాలామంది మహారాజులు ఇంగ్లాం డుకు వచ్చారు. పెద్ద హోటళ్ళ రిజిస్టరన్నీ వీరి పేళ్ళతో నిండి పోయాయి. వారు జీవితంలో ఏంచేశారు? ఎప్పుడైనా వారేంచే శారు? పట్టాభిషేకం చూచేందుకై వీరిలో ఒకాయన తన సేవకునికి స్థలంకోసం ఇరవై అయిదు పౌను లిచ్చాడట. ఆ సేవకునికి ఆరు నెలల్లో ఆమాత్రం జీతంరాదు. ఈ సంగతి విన్నప్పుడు నా కెంతో నొప్పి కలిగింది. యూరోపుకువచ్చే ఈ భారత రాకుమారులకు డబ్బంటే

లెక్క లేదు. వారి యూరోపులోని ఖర్చు లెక్కల్లో "ఇంగ్లీషు కార్యదర్శికై ఖర్చు...500 పౌన్లు" అని ఉంటుంది ఒకొక్కప్పుడు.

"ప్రతివాది అనే అపవాదు రాకుండా చేసుకొనేందుకు......2000 పౌన్లు." ఇలాంటివి చాలా ఉంటాయి ఆ లెక్కలలో. వారు చెఱిచిన కన్యలనుగూర్చి ఎవరో అన్నారు, "వారు సగం మెదడు పాడయి పోయి ఆడవాళ్ళజోలికి వెడతారు. మిగతా సగం ఆ మానభంగమైన ఆడవాళ్ళకు డబ్బు అర్పించుకొనేందుకు ఉంచుకుంటారు." బయటపడిన కేసు ఒకటికి ఆయన రాజీపడినారన్న మాట. చేయవలసిందల్లా బడ్జెటు సవరణే, అందుకు కాకపోతే మంత్రులెందుకింక ?

సంస్థానంలోని ప్రజలు చావుబ్రతుకులమధ్య తగిలి చస్తుంటే, ఇదేమో ఇలా జరుగుతూనే ఉంటుంది. అయినా ఇప్పుడు ఇన్నిఏళ్ళకు సంస్థానాధీశుల రక్షణకై శాసనాలు చేస్తున్నారు. దానిని రాజకుమార రక్షణచట్టం అంటారు. దీనికి వ్యాఖ్య అనవసరం. ఈ రాకుమారులగూర్చి రాసిన సంగతి అందరికీ చెందదు. ఇందులో కొందరు చేరరు. మైసూరు బరోడా సంస్థానాధీశులు చేరరు. కానీ అలాంటివారెందఱున్నారు? ప్రజాసౌఖ్యాన్ని ప్రధానంగా ఎవరు పెట్టుకున్నారు? అంతమాత్రం సంస్కారం కలవారలు ఎంతమంది ఉన్నారు? ఆ ఇరువురివలె ప్రజా గౌరవాని కెంతమంది పాత్రులైనారు? ఈ రెండూ ఇంకా కొద్దిపాటివీ సంస్థానాలుమాత్రమే సంస్థానాల సాధారణ సూత్రానికి అపవాదసూత్రాలు. కూలిపోతున్న ఈ సంస్థానాలకోసం వచ్చే భారత రాజ్యాంగశాసనంలో రక్షణాలు కల్పిస్తారట. వీనివల్ల మాకు ఏమీ ఉపకారం జరగలేదు.

ఇవన్నీ బ్రిటిష్ రాజ్యచ్ఛాయక్రిందనే ఉన్నవి. ఎంతకాలం బ్రిటిషు వారు వారిని రక్షిస్తూఉంటారో అంతకాలమే ఇవి ఉంటాయి.

కొందరు యువకులైన పాలకుల జీవితాన్ని దూరంనుంచి నేను గమనించేవాణ్ణి. ఈ చిట్టిప్రభువులు "లంచి" లోపల లేవరు లేదా కనిపించరు. తర్వాత సభాస్తారుల శాఖలో చేరేవారితో పేకాటకు కూర్చుంటారు. ఇక మధ్యాహ్నం మంత్రులనబడేవారు ఈ చిట్టిప్రభువుల పరిశీలనకై కొన్ని కాగితాలు తెస్తారు. అది కేవలం రోజువారీ చర్య. మరీ సాయింత్రం మరింత ఆటా మరింత తిండీ. తర్వాత ఏ అమ్మాయి జోలపాటో వారిని నిద్రపోనాకొడుతుంది, లేదూ దేహ వాంఛను రేపనైనా రేపుతుంది—ఆ వాంఛ మరుసటి ఉదయానికే అంతా చచ్చిపోతుంది.

పేదతనాన్ని గూర్చి రాసేటప్పుడు, ఆ దారిద్ర్యాన్ని భారత జీవితంలో శాశ్వత భాగంగా చేయడానికి కారణభూతులైన కొందరినిగూర్చి చెప్పకుండా వదలలేను. ఎందుకంటె ఈ చిన్న సంస్థానాలే భారత స్వాతంత్ర్యం రాకూడదని ఆశించేవి. తాము జీవించిఉండడం కోసం తమ ప్రజల రక్తకణాన్ని పీల్చిపిప్పిచేస్తున్నాయి.

కాబట్టి వీరు సర్వ భారతీయ సంయుక్తరాజ్యంచేరి, ప్రజా ప్రతినిధుల విమర్శకు గురయ్యేందుకు, రౌండు టేబిల్ సమావేశంలో చేరడానికి ఒప్పుకోలేదంటే ఆశ్చర్యంలేదు. బ్రిటిష్‌రాజ్యమే వారికి శరణ్యం. గవర్నరు జనరల్ తమ పదవీ త్యాగానికి ఉత్తర్వు ఇచ్చినా ఒప్పుకుంటారుగానీ, ప్రజలవల్ల ఎన్నుకొన్న ప్రజామంత్రులాపని చెయ్యడం వారికిష్టంలేదు. కాబట్టే వైస్రాయి వస్తున్నాడంటే ఎంత ఖర్చయినాసరే లెక్కపెట్టరు అది సంస్థాన ఆర్థికప్రతిపత్తికే

దెబ్బయినా అతనికి సంస్థాన మంతో ఆధికంగా బాగా ఉన్నదన్న అభిప్రాయం రావాలనేదే వారి కోరిక. ఆయనకు వేట ఇష్టమని తోస్తే, అందు కెంతఖర్చయినాసరే వేటమృగాన్ని ఎక్కణ్ణుంచి తేవలసినాసరే వదలరు. ఉద్యోగం విరమించి తమ భవనాలనిండా మంచి మంచి చర్మాలతో అలంకరించేవారున్నారు. వారు అడవుల్లో ఎన్నాళ్లో కాచుకొని వేటాడినారని మీ అభిప్రాయం? ఆ జంతువు స్వేచ్ఛఉండగా కాల్చారనా! అబ్బే, దాన్ని గోడకుపెట్టి కాల్చడం వంటిపనే చేస్తారు. బోనులోఉన్న ఎలకల్ని పట్టుకోడంవంటిది. అలా భారతదేశంలో వేట మధ్యాహ్నం భోజనానికీ, తేయాకునీటి పానానికీ మధ్యలో జరిగిపోతూ ఉంటుంది. ఉద్యానంలోకి వాహ్యాళికి వెళ్లడం వంటిది. అది వాస్తవం అనిపించడానికి చేసే హంగామా ఆ సంస్థాన ప్రభువుకుకూడ విసువు వస్తూఉంటుంది. సరిగా ఆ సమయాని కాజంతువు రాకపోయిందా, ఆ పనికోసం నియమించినవారిగతి దేవునికే తెలుసు.

ఇదంతా జరుగుతూండడం, నోరు లేని కోట్లకొలది జనం పరికిస్తుంటారు. తమ పాలకులు భారత సంస్థానాధిపతిగానీ, బ్రిటిషు ప్రభుత్వంగానీ వారి హక్కులేమి ప్రజలు ప్రశ్నించరు. ఎవరధిరధికారంలోఉన్నా భారతదేశప్రజలు మాట్లాడకుండా అనుసరిస్తారు. యథారీతి కొన్నాళ్ళకు దానికి ఒక పవిత్రత సంక్రమిస్తుంది.

కాంగ్రెసువాడు ప్రజాసంబంధం కల్పించుకొనేందుకూ, కాంగ్రెసు సంస్థానిర్మాణానికిచే ప్రయత్నాన్ని అర్థం చేసుకోవాలంటే పై తెలిపిన భారతదేశప్రజల గుణం జ్ఞాపకముంచుకోవాలి. ఈ నోరులేని ప్రజానీకంలో పోరాటమూ శక్తినీ రేకెత్తించేందుకే వారి

ప్రయత్నం. అది లేకుంటే, పేదతనంనుంచీ, శతాబ్దాలనుంచి అనేక వత్సరాలు వృథాపుచ్చినందువల్ల వచ్చిన నిరక్షరాస్యతనుంచీ బయట పడేదారి ప్రజలకు దొరకదు కాంగ్రెసు లక్ష్యం సంస్థానప్రభువుల అధికారశక్తినీ, కోటీశ్వరులైన పారిశ్రామిక సంస్థల అధిపతుల అధికారశక్తినీ నాశనంచేయడమే. ఆ కాంగ్రెసు లక్ష్యం నెహ్రూ రావడంతో, సామ్రాజ్యశక్తి విచ్ఛిత్తికీ, మతసమస్యా పరిష్కారానికీ, విద్యాభివృద్ధికీ ప్రజాసేవకూ, దరిద్రతా నిర్మూలనానికీ ప్రయత్నిస్తోంది. భారతదేశప్రజలు ఉత్తమ స్వతంత్ర జాతీయత సముపార్జించడానికై చేసే ప్రయత్నాలన్నీ ఉత్తమార్థికవ్యవస్థ ఏర్పరచే పై యత్నానికి తబవాతివయినాయి. అన్ని సమస్యలకూ ఆర్థికంగా ఉత్తమస్థితి ప్రజలకు తీసుకురావడమే కాంగ్రెసు సమాధానం. ముఖ్యంగా దరిద్రమైన దేశంలోవచ్చే సమస్యలకు అదొక్కటే చక్కని సమాధానం.

పేదతనంతోపాటిదే అస్పృశ్యతాసమస్య ఉంది. అది సనాతనులతో మరింత దృఢపడింది. వృత్తులనుబట్టి, తొలుత ఏర్పడ్డ వర్ణవ్యవస్థే దీనికి మూలం. ఈ కులవ్యవస్థ హిందువుల్లోమాత్రమే ఉంది, కానీ వారే అధికసంఖ్యాకులు గనుక భారతదేశానికి అంతా కులాలున్న దేశమని పేరువచ్చింది.

ఈ కులరాజ్యానికి పెద్ద, బ్రాహ్మణుడు. అతనే మతానికి ముఖ్యవ్యాఖ్యాత. సంస్కరణయుగంలో ఇంగ్లాండులో క్రైస్తవ మత గురువులలోలాగా వీరిలోనూ పలుకుబడీ సంస్కృతీగలవారున్నారు. తర్వాత వీరో కులంగా గట్టిపడ్డారు, హిందూమహాసంఘంలో వీరు

అఖండ శక్తిగా పరిణమించారు. ఆ హక్కును తండ్రినుంచి కొడుకు నకు సంక్రమించే హక్కు సంపాదించుకొనినారు.

ఇలా హిందూమతం ముక్కలు ముక్కలైంది. రాజపుత్రు లనే క్షత్రియకులం బయలుదేరింది. వైశ్యులు, వ్యాపారమూ అప్పివ్వడమూ వీరివృత్తి. ఇక చెప్పులుకుట్టేవృత్తివారూ తోటీ పనిచేసే వారు మలినవృత్తులబట్టి అంటరానివారుగా పరిగణితులైనారు. "పరి శుభ్రత" అనేది తెలియదుగనక, కొందరు పట్టణం పరిశుద్ధం చేయ డానికి కావలసివచ్చారు. వీరు కసవూగట్రా మలంకూడా ఊడ్చు కొనిపోవాలి. ఆ మురికితో సంబంధించినవారితో మిగతావారు కలుసుకోవడం మానివేశారు. బజారులో అతను కనిపిస్తే సహజంగా వైదొలుగుతాము, అలాగే అతని భార్యాపుత్రులతోకూడా. ఇక పిల్లలు పెద్దలైతే తండ్రివృత్తే అవలంబించేవారు. అందుకని కొన్నా ళ్ళకు ఇదో కులంగా తయారయింది.

పరిశుద్ధతవిధానం రావడమూ చదువు రానడమూ వీనితో ఈ కులంవారు తమ్ముకుష్ఠురోగులుగా తమ మతస్థులే చూడడం ఒప్పు కోలేదు. హిందువులందరికీ ఒకడైన దేవుని దేవాలయాల్లోకి వీరిని వెళ్ళి పూజలు చేయనీయలేదు సంఘం. దేవునిదృష్టిలో అందరూ ఒకటేననీ తా మంతకుముందుచేస్తున్నపని ఇప్పుడు చేయకున్నప్పటికీ తమ్ము వెనకటివలెనే చూడడం అన్యాయమనీ, ఇలా వారినీ వారిసంతా నాన్నీ శాశ్వతంగా అంటరానివారిని చేయడం అన్యాయమనీ అంట రానివారే వాదించారు. అప్పుడది అక్రమమైన సంఘదోషంగా

పరిణమించింది. పూర్వ ముందిగనక ఇప్పుడూ ఉంది, ఎప్పుడూ ఉంటుంది అన్నదే ఈ స్థితికి ఆధారవాదం.

సంస్కారణలూ కాస్త స్వపరిపాలన వచ్చేప్పటికి, తమకూ శాసనసభలలోనూ ప్రభుత్వ కార్యవర్గాలలోనూ తప్పక ప్రాతినిధ్యం కావాలన్నారు. తమకు ప్రత్యేక నియోజకవర్గాలిస్తే తప్పకుండా కొంత ప్రాతినిధ్యమైనా ఉంటుందని ఆశించారు. స్వపరిపాలనలో తమకూ భాగం కావాలన్నారు. ఈ అస్పృశ్యతేకాక దరిద్రమూ వారి పాలబడింది. ఉత్తమకుల హిందువులు వారితో సంబంధం పెట్టుకోరు కాబట్టి వారికి ఉద్యోగాలులేవు. ఇంక వారిగతి, తమ పూర్వీకులు చేసినపనే వారికి దిక్కు అని కనబడింది. ఆర్థిక నిర్మాణ పునస్సంస్కరణంలో వారిని తప్పక జాగ్రత్తగా చూడవలసివచ్చింది.

వారి స్థితిని చక్కబరచేందుకు రెండు మార్గాలను సూచిస్తున్నారు. ఈ కులాల ముఖ్య ప్రతినిధులు ఎవ్వరినీ నమ్మలేకున్నారు. తమ హిందూసంఘం ఏమిచేస్తుందో వారికి అనుభవపూర్వకంగా తెలుసు. తమకోసం ఇతరమతాలవారు జోక్యం తీసుకోరని వారికి తెలుసు. కాబట్టి దేశపాలన స్వాధీనమయినప్పుడు తమకు రక్షణ కావాలని కోరుతున్నారు ఒక కక్షవారు. కానీ మిగతా గాంధీజీవంటి వారు మరింత దూరదృష్టితో చూచారు. ప్రత్యేక ప్రాతినిధ్యం ఉండవలసినందుకు కారణాలు చెప్పవచ్చుకానీ, ఈ ప్రత్యేక ప్రాతినిధ్యంవల వీరు ప్రత్యేకమై ఎప్పుడూ దూరంగా ఉండే సంఘం అయిపోవడంలేదా? ఈ స్వరాజ్యాన్ని నవయుగాన్ని ఈ కేటాయింపుతో ఆరంభించాలా? అని వీరి వాదం

ఆ దురదృష్టవంతుల దీనస్థితి ఈ వాదనలలో దేనివల్ల బాగుపడుతుందో చెప్పడం కష్టం. రెండూ హృదయపూర్వకమైనవి, రెండూ పరస్పర విరుద్ధమైనవి. గట్టిగా చెప్పడం కష్టం. భారత స్వతంత్ర సంగ్రామంలో భాగంగా, తమపై పెద్దకులాలవారురుద్దిన బానిసతనం పోగొట్టుకునేందుకై హరిజనులుచేసే పోరాటమూ ప్రారంభమైనది.

నెహ్రూ హరిజన సమస్య కొక్కటే పరిష్కారం ఉందంటాడు. అది జనుల ఆర్థికస్థితి శృంఖలానివృత్తి! అదే భారత సమస్యలన్నిటినీ — మత సామాజిక రాజకీయాలన్నింటినీ అదే నివారించేది. అతను నిర్మాణంచేయ ఆశించే భరత దేశంలో ఎక్కడ బయలు దేరినవారూ ఒకే సాయికి వస్తారు. వారందరూ ఒకే మార్గంపట్టాలని అతని ఆశయం. ప్రజాకోటిని స్వతంత్ర రాజధానికి కొనిపోయే ఈ రైల్లో హరిజనులకు ప్రత్యేకంపెట్టెలు వద్దంటాడీయన.

తన దేశపు మహాసామాజిక సమస్యకు గాంధీజీ ఈ సమాధానంతో తృప్తి పడలేదు. ప్రత్యేక నియోజకభావమూ ఆయన వప్పుకోలేదు. కుల సంకుచితత్వంతో ఏర్పడిన హరిజనస్థితి ఒక్క ఆర్థిక విప్లవంతో బాగుపడుతుందని ఆయన ఒప్పుకోలేదు.

తన మహద్రాజకీయ జీవితాధ్యాయం తర్వాత గాంధీజీ అతి ప్రముఖమైన హరిజనసేవకై జీవితాన్ని అర్పిస్తానన్న ప్రకటనచేశాడు. ఆయన ఆశ్రమ మిక ముఖ్య రాజకీయ నిర్ణయరంగంకాదు. మానవ సమానతారంగమయింది. తన జీవితం పూరా అప్పగించిన స్వతంత్రంలో ఏ కళంకమూ ఉండడ మాయన కిష్టంలేదు. తాము స్వతంత్రాన్ని గుంజుకొన్నవారు స్వతంత్రులయ్యేవరకూ, ఇండియా స్వతంత్రాని కర్హంకాదు. తాను భూమి దున్ని విత్తనాలు వేశాడు అదే

నందనవనం కావాలి. ఆ ఉత్తమ మహావనపాలకుడు తన తర్వాత వచ్చే చిన్నవానికి ఆ శిక్షణ గఱపి వదిలివేశాడు. నెహ్రూకు దేశాన్నప్పగించి, తాను పొలంలో తిరుగుతూ కనిపించిన చోట్లా కలుపులాగివేసి, అస్పృశ్యతను కూకటివేళ్ళతో పీకివేస్తూ, చుట్టూ తిరుగుతున్నాడు. ఈ ముసలాయన తిరిగీ పొలంలో తిరగడమే హృదయాన్ని ఆర్ద్రితచేసే పవిత్ర దృశ్యం.

హరిజనుల పక్షంగా ఈయన చేసిన విజ్ఞప్తికివచ్చే సమాధానం దేశానికి పరీక్ష కాగలదు. భారతప్రజకే ఈయన తన యావజ్జీవం సమర్పించాడు. వారి కోర్కెల వెల్లడించాడు. తన మాట వినబడాలని ఉపవాసవ్రతాలు చేశాడు. రక్తపాతం లేకుండా ఎలా పోరాడాలో వారికి నేర్పాడు. తాను పరిపూర్ణంగా నేర్చుకున్న అహింసా విధానంలో దేశానికంతకూ శిక్షణ ఇచ్చాడు. దీనికి అధికారులేమి నిరోధమార్గం కనిపెట్టలేకపోయారు. ఫ్రెంచి రష్యావిప్లవాలు భిన్నమైనవి. తమ స్వాతంత్ర్యానికి వారెంతో త్యాగం చెయ్యవలసి వచ్చింది, కానీ భారత ప్రజావిజయం, అతి స్వల్ప ప్రాణనష్టంతో జరిగింది.

తానివన్నీ భారతానికి చేశాడు, ప్రతిగా వర్ణాచార బానిసలైన హరిజనులకు స్వాతంత్ర్యమివ్వమని కోరాడు. ఈ అమానుషమైన కులవిభేదాలు పోవాలన్నాడు. అవి జన్మహక్కునే వినాశం చేస్తున్నాయన్నాడు. ఆఖరుకు దేవాలయంలోనైనా మానవులు సమానులయ్యేట్టు చేయమన్నాడు. తన ఆశ్రమంలో వారి అవసరాలు చూచాడు, తన శిష్యులూ అలా చేయాలని. విపరీతంగా పాదుకున్న కులపు కోటగోడలు ఆర్థిక విప్లవంతో కూలిపోవని గాంధీజీకి తెలుసు.

మన ఈ జాతీయ చరిత్రాధ్యాయంలో భావి హరిజనస్థితి ఎలా ఉంటుందో చెప్పడం కష్టం. మనలోకూడ ఉద్యమంలో కష్టపడిన వీరు స్వతంత్ర్యఫలా న్ననుభవిస్తారా? స్వతంత్ర సంగ్రామానంతరం కూడా వీరికా అనుభవాన్ని మనం ఇవ్వ నిరాకరిస్తే భగవంతుని మహాగ్రహానికి మరింత పాత్రులవుతాము.

ఇలా మా ఆదర్శప్రాప్తికి, దరిద్రమూ అసూయా రెండూ పెద్ద అడ్డంకులుగా పరిణమించినవి. దేశ భవిష్యత్తు ఆధారపడిఉన్న తరంవారికున్న వేనా మా తరంవారి ఆశయాలున్నా? ఎన్ని దెబ్బలు తిన్నా సనాతనబలం దేశంలో నశించలేదు. గాంధీనికూడా దాటి అసూయ చెలరేగుతున్నది. నెహ్రూ చెప్పేదానిలో బహుశా ఏదో ఉండాలి. ఏమీ చెప్పలేము ఇప్పుడే జాతీయ ఆత్మపునరుద్ధారణలో ఆత్మోద్ధరణం మాకు! కులవిభజనభావం ఏమీ మేలు చెయ్యలేదని ఏదోరోజున గ్రహిస్తాము. దరిద్రాన్ని ఇన్నాళ్ళూ ఏమరిఉన్నందుకు అచ్చుకోవాలనీ లెక్కలు చూచుకొని ఫలం అనుభవించాలనీ గ్రహిస్తాము.

ఈ అసూయావైఖరులు కొన్ని అతి రాక్షసంగా నాకు కన్పించినవి. దక్షిణ భారతంలోని మలబారులో నాయర్ కులం బలమైనదనీ, అందుచే నిమ్నజాతులస్థితి అతి శోచనీయమనీ విన్నాను. నాయరొకడు వీధిలో వస్తూంటే, అస్పృశ్యుడు ఆతని దారి దాటరాదు. అది అవమానం. కాబట్టి ఆ మచ్చపడిన కులంవాడు వెళ్ళిపోవాలి

వెనక్కు. నాయరు నడిచే భూమిని అతడు మైలపరచరాదు. అసూయ అంటే ఏమో, భారతంలో కులం అంటే ఏమిటో, మేము అర్ధంచేసుకొన మొదలిడినాము. దీనిని విధ్వంసం చేసేందుకు ప్రభుత్వమూ సనాతనులూ ఉత్సాహం చూపకపోవడ వల్ల మా భావికర్తవ్యం నిర్ణయంచేసుకున్నాము.

౧౩

# "ఇంకా ముగియలేదు"

భారతదేశాన్ని గూర్చి నా భావాలు ఇవి! అవి వట్టి భావ చిత్రమే, మరేమీకాదు. ఇది నా ఆత్మకథాకాదు, మా దేశపు అధికార వివరణమూకాదు. నా వయసులో రెంటికీ ప్రయత్నించలేను. స్వదేశంలో తన్నెదుర్కొన్న శత్రులనూ, విదేశాలలోని అసూయనూ ఎదుర్కొనే ఒక వ్యక్తి పోరాటాన్ని చూపడంమటుకే నా కోరిక. నన్నూ నా దేశాన్నీ అర్థంచేసుకొనడానికి ఇది ఒక ప్రయత్నం. జీవిత స్వాభిమానదశలో, తానూ, తనకు చెందినవీ అన్న ధోరణే కనిపించేది. స్వార్థభావము — విమర్శకు పాత్రమవుతుంది. ఇంగ్లాండులో చదువుకున్న నావంటి యువకులు స్వార్థపరులు కాజూస్తారు — విరుద్ధాశయాలకు ఇటూ అటూ లాగబడుతూంటాము మేము. ఇళ్ళకు పోతూనే, ఆశయాలకు పరిసరాలు సరిపడవు. మా సానుభూతి విభక్తమవుతుంది. మా చిన్న ప్రపంచము తూర్పు పడమరల సంకరమై కనిపిస్తుంది. మమ్ములను ఇరువురూ సగంకూడా వాళ్ళవాళ్లు అని ఒప్పుకోరు.

పాస్‌పోర్టుతో బ్రిటిషు దేశస్థుణ్ణి అయినా "రూల్ బ్రిటానియా" పాట విన్నప్పుడు మహా సంకటపడుతుంటాను. ఇప్పుడు దానికి బానిసత్వం అర్థం. మమ్ములను చిన్నతనంలో నావికుల దుస్తులు వేసి ఆపాట పాడేటట్టుచేసేవారు. ఇప్పుడదివింటే, మా ప్రజల స్వాతంత్ర సంగ్రామ తీవ్రతా, కత్తినిచూపి భయపెట్టి మాపై బలవంతంగా రుద్దిన రాజభక్తి విడగొట్టుకొనేవారి ప్రయత్నమూ కనిపిస్తాయి. అయినా

మా దేశీయులను కొందరినిచూస్తే, ఎంత హీనస్థితికివచ్చారా అని వారు మావారు అనుకునేందుకే సిగ్గవుతుంది నాకు. మా దేశీయుల భావాన్నుంచీ నేనే జారిపోతున్నట్లుగా తోస్తుంది. వారి స్థాయిలో నన్ను కొలవడం ఒప్పుకోను. వారి నీతభావాలు నన్ను ఆగ్రహావేశిని చేస్తాయి. చదువూ సంస్కారమూ లేని సంకుచిత స్వభావులు నాకై జీవితశాసనాలుచేస్తే నేను అంగీకరించను. వారి మతనిర్వచనం, ది కాదు. వారి ప్రార్థనామార్గం నా ఆత్మకు శాంతినివ్వదు. కర్మకాండకూ ఆచార నిషేధాలకూ నాకూ పడదు. నాకూ వారికీ ఉన్న దృఢబంధ మొక్కటే. నేనూ వారిలాగే నల్లగా పుట్టాను.

ఇదే నాకూ, నా జాతికీ, నా జనానికీచెందిన అతి ముఖ్యమైన సంబంధం. మిగతావన్నీ సడలిపోయినవి, మా నాగరికతను కూడా మేము పశ్చిమాన్ని వరవడిగా చేసుకొనడంవల్ల తోసిపారవేసినాము. కాక ఇప్పటి మా స్థితి, పశ్చిమంమీదే తప్పక ఆధారపడవలసినట్లుంది. విజ్ఞానమనే తుపాకుముక్క మా పేకలో లేదు, దాన్ని పశ్చిమంనుంచి ఎరువు తెచ్చుకోవాలి. నా జీవిత దృక్పథం కూడా, పశ్చిమంలో ఆక్సుఫర్డు, లండను, పారిస్‌లతో ఏడేళ్ళ సంబంధంవల్ల వచ్చిందే. ఇండియాలోని నిషేధాలను తప్పించుకొని పారిపోయి వచ్చినవానిమీద ఆ పట్టణాలు ఎంత మార్పు తెస్తాయో! ఆ తర్వాత తెల్లవారు చూపించే అసూయను తప్పించుకొనేందుకు ఆ పట్టణాలు వదిలి ఇండియాకు పరువెత్తగా కల్గిన భావాలు మావి. జీవితం అంతా ప్రతీచీ ఆశయాలనుంచి ప్రాచ్యాశయాలకు, ప్రాచ్యంనుంచి ప్రతీచీ ఆశయాలకూ పారిపోతూ ఉండడమే అని అనిపిస్తుంది.

మా జ్ఞాతి నాకంటేముందు కేంబ్రిడ్జికి వెళ్ళివచ్చి నాతో అన్నాడు. ఇంగ్లాండు, ఆక్సుఫర్డు, పశ్చిమాల ఆశయాలు ఎంత ఎక్కువగా అరిగించుకుంటే అంత ఎక్కువగా విచారపడతావన్నాడు. అది నిజం. నీ జీవితంమీాదా, నీ బంధువులమీాదా, నీమీాదా అతృప్తి అందువల్లనే బయలుదేరుతుంది. నీలో ఏదో విచిత్రవాంఛ మొలకెత్తుతుంది. దాన్ని తృప్తిపరచడం కష్టం. ఇండియా నిజరూపం ఏమిటి? దాని ఆదర్శమేమి? అదెందుకు పనిచేస్తుంది? అని ప్రశ్నలు ఉద్భవిస్తాయి.

ఒకొక్క సమయంలో కూచుని గంగాతీరంలో అస్తమయం గూర్చి కలలుకంటూంటాను. అది భారతానికి సంకేతమా అనిపిస్తుంది. తాజ్ మహాలూ, అజంతా గుహాలూ, భరతదేశమా? లేక కాషాయవస్త్రాల్లో నుదుట గంధపుపూత పూసుకున్న సన్యాసి భరతదేశమా? కాని, ఈ భావచిత్రాలు మాయమైపోయి నాలోని సంశయాత్మ బయటపడుతుంది. సూటు వేసుకుని భారతదేశ విద్యార్థి ఒకడు హ్యామెర్ స్మిత్ ఆస్టోరియాలో తన యింటావిు కొమరితతో "డన్సు" చేస్తూండే దృశ్యం కనబడి కడుపులో కలబెట్టినట్లవుతుంది. మేమలాగే ఉన్నాము—అటూ ఇటూ కాకుండా! నవ్య భారతంలో నిరాడంబరతా, సౌందర్యమూ, అలౌకికభావమూ ఉంది. వానితో పాటు మోటుతనం, పచ్చితనం, అసహ్యాము కలిగిస్తుంటవి.

ఇందులో కష్టమేమిటంటే, ఈ రెండిటినీ నేనభినందిస్తూ ఉన్నాను. కాస్త ఇంగ్లీషు చదువుకొని, మరీకాస్త సారస్వతం తెలుసుకున్నవారు కథలుచెబుతుంటే వినబుద్ధిఅవుతుంది. ఈకారాన్ని

ఇకారంచేసే పార్సీ పెద్దమనిషినోట బడేప్పటికి. ఫ్లీట్ వీధి "ఫ్లిట్" వీధి అయి అందులోఉన్న హోటలు "భిఫ్"కూ "చిజ్"కూ ప్రసిద్ధ మవుతుంది. నీవు జాగ్రత్తగా ట్రెటర్‌లో వెళ్ళకపోతే "బిచ్" లో పడిపోతావు అన్నాడు. "నిప్పల్సు"లో చనిపోయిన యువకుణ్ణిగూర్చి చెబుతూ అతని శరీరం "ఎంబాస్" చేయవలసివచ్చిందన్నాడు. ఇవన్నీ వింటూ ఉంటూ, ఎందుకంటే నాకు, నా చదువుకు స్వాతిశయం కలుగుతుందిగనక. దీనివల్ల నాలాగే మాట్లాడలేనివారిని "పాపం" అనుకునేవాడిని. తీవ్రంగా చదువుకునే సనాతన విద్యార్థికీ మాకూ భేదముంది. అతను కుటుంబ సంప్రదాయాన్ని నిలబెట్టడానికి తగిన నియమాలతో వచ్చిఉంటాడు. వానికి ముఖ్యంగా పాశ్చాత్యమయిన సంశయాత్మక దృష్టి కలగదు. వాడు ఇంగ్లాండులో ఉన్నప్పుడు, సున్నితమయిన యంత్రాలనుగూర్చో, దంత వైద్యాన్ని గూర్చో నేర్చుకుంటారు. తిరిగి పోయేటప్పుడు యథాప్రకారమే పోతారు; ఏ కాస్త వేషంలో భేదంతప్పితే ఇంకోటిలేదు.

కప్పులేని రెండంతస్తుల బస్సులు లండనులోఉన్న రోజుల్లో మా జ్ఞాతి ఒకడు బస్సుపైన కూర్చునిఉన్న భారతదేశ విద్యార్థిని కనిపెట్టాడు. ఆ బస్సుపక్కనే ఆతని బస్సు ఆగింది. అతను బౌవరు హాట్ పెట్టుకొని వున్నాడు. మావాడు అతనికి తగిలేట్టు బంతివేసే ధైర్యం లేదని తన స్నేహితుణ్ణి కవ్వించాడు. అతడు వేస్తానని పందెం వేసుకున్నాడు. ఆ స్నేహితుడు తనదగ్గరఉన్న సాయంకాల పత్రిక చుట్టి వానిపై వేశాడు. మా దురదృష్టవశాత్తూ బస్సులు త్వరగా పోకపోవడంవల్ల కండక్టరూ, పోలీసువారూ రంగంలో దిగారు. ఆ భారతదేశ విద్యార్థి ఆ దెబ్బతో చెవులవరకూ వచ్చిన

హాటును సర్దుకుంటూ క్రిందికి దిగివచ్చాడు. కథ అడ్డంతిరిగేటట్టుందని మావాడు గ్రహించి గబగబా అతని దగ్గరకు వెళ్ళి అన్నాడు, "చాలా విచారంగా ఉందయ్యా స్నేహితుడా, నువ్వు మేము బాగా ఎరిగిఉన్న స్నేహితుడొకడని అనుకున్నాం" అన్నాడు. అది బాగా పనిచేసింది. ఆ భారతదేశ విద్యార్థి అతి సూక్ష్మమయిన తన అసమ్మతి ఇలా తెలిపాడు, "అరే మనిషీ, ఏమిట్రోయ్ ఇద్దేనా ఏమిట్టి దగ్గిర స్నేహితుణ్ణి చేస్నేవిధాన్నం" అని వత్తుల ఇంగ్లీషులో అన్నాడు.

దీనినిబట్టి మా నోరు వాయీలేని స్వదేశీయుల నెలా మేము ఆల్లరిచేస్తామో తెలుస్తున్నది. అదే ఏ ఇంగ్లీషుమనుష్యుడో భారతీయునిటోపీ ఎగరగొట్టివుంటే ఈ ఇద్దరు యువకులే ఆ తెల్లతోలును ముష్టులతో మర్దించేవారు. అత్యవసర సమయం వచ్చినప్పుడు మాకూ తెల్లవారికీ ఉండే అసలుతేడా, మేము నల్లగా పుట్టాము అన్నదే, కాబట్టి మాలో మాకు ఏకీభావం గట్టిగా కలుగుతుంది. అప్పుడు మా పడమటి పైపూత మరచిపోయి ఎంత బౌలర్ హాటు పెట్టుకున్నా, మహా ఘోరమయిన తీవ్ర ముఖభంగిమతోఉన్నా భారతదేశ విద్యార్థి మాలో ఒకడై పోతాడు.

ఇదే ఒకచోట కొంచెం తేడాగా సంభవించడం చూచాను. పారిస్ బోయటీలో ఒక ఫ్రెంచిబాలిక తనతో నాట్యం చేయకుండా ఒక రంగువానితో ఒప్పుకున్నందుకు ఒక ఇంగ్లీషాయనకు కోపం వచ్చింది. ఆమె సహచరుడూ తనబల్ల దాటిపోతూండగా ఆఇంగ్లీషతను పక్కవానినిచూచి గట్టిగా "ది బ్లడీ నిగ్గర్" అని అరిచాడు.

పక్క బల్లవద్ద కూర్చున్న ప్రసిద్ధికెక్కిన ఒక నీగ్రో మల్లుడు ఈ మాట విన్నాడు. ఇంగ్లీషాయనవైపు తిరిగి అంత కటువుగా

మాట్లాడవద్దన్నాడు. ఇంగ్లీషువాడు మరీ ఆ మాట అన్నాడు. నీగ్రో మల్లుడు లేచి తన బల్లవద్దఉన్న ఆడవాళ్ళకు క్షమాపణచెప్పి ఇంగ్లీషువానివద్దకు వచ్చాడు. వాని కోటుకాలరు దొరకబుచ్చుకొని దౌడకు ఒక ముష్టిఘాతం తగిలించాడు. గబగబా పరుగెత్తుకొని వచ్చిన హోటేల్ యజమాని స్పృహ తప్పిపోయిన ఇంగ్లీషాయనను పట్టుకున్నాడు. ఏదో యుద్ధం జరుగుతుందనుకున్నాను. సామాన్యంగా హోటల్ యజమానులు దెబ్బతిన్నవానివైపే వుంటారనుకున్నాను. అయితే ఎవరు దెబ్బ తిన్న వారుగా పరిగణింపబడుతారో నాకు తెలియలేదు. కాని మెల్లగా ఇంగ్లీషువాణ్ణి బయటికి మోశారు. మానేజరు నీగ్రోవద్దకువచ్చి ముష్టి నుపయోగించే అవసరం వచ్చినందుకు చాలా క్షమాపణ చెప్పుకున్నాడు. ఆ నీగ్రోబలవంతుడు దాని కొప్పుకొని అన్నాడు "అదిసరే, ఆతడు నాకేమీచేయలేదు. కేవలం సిద్ధాంతానికే" అని అన్నాడు. అంతే వాస్తవంగా. తెల్లవానివిషయంలో, నల్లవాడూ నల్లవాడూ ఏకంకావాలి. అలాంటప్పుడు మానవులు సహజంగా అలాజట్టులుగా అవుతారు.

కొన్నాళ్ళు విశ్వవిద్యాలయంలోనో, సాండుహర్స్ట్ సైనికాలయంలోనో, క్రామ్‌వెల్‌లోనో గడపిన మాలో కొందరు భారత దేశానికి తిరిగి వెళ్ళేటప్పటికి, "వాగ్సు" అని పిలవబడతారు. అంటే "వెస్టరైన్స్‌డ్ ఓరియంటల్ జంటల్‌మాన్"—పాశ్చాత్యుడైన ప్రాచ్యం పెద్దమనిషి—కొందరి నలా అనవలసిందే. అంత కటువుగా అనిపించుకోవడం సరిపడదు మాకు. నేను వారికంటే విభిన్నుడనిపించుకోవాలని ఉన్నా, ఇతరులు విమర్శించే పనులనే నేనూ చేస్తుంటాను. సంప్రదాయం తోసివెయ్యాలనుకుంటే పోదు, అదైనా

కేవలం ప్రదర్శనంచేసుకొనే జబ్బు. ఉద్దేశ్యాలను కాస్త విభేదించి అంశలలో తేడా చూపించగలను. అదొక రకమైన సంతృప్తికోసం నేను "సుల్కా" షర్టు వేసుకుంటాను. క్రాపుకోసం "డ్వైజ్" మంగలిషాపుకు వెళ్ళితే అక్కడ లోపల సీసాలపై అతికించిన ప్రసిద్ధికెక్కినవారి పేరుచూచి కొంచెం గొప్ప అనుభవించానుకో డానికి ధైర్యం చాలదు. నేను "బెర్కిలీ" కి వెడితే, ఫెర్రరో నే నెవరో తెలియకున్నా నన్ను కాస్త జాగర్తగా చూడాలని కోరిక ఉందనీ ఒప్పుకోలేను. అయినా ఇవన్నీ నా కిష్టం. ఇంకోచోట చౌకగా దొరికినా, ఓయూస్టర్లు (నత్తలు) "ప్రూనియర్స్" లోనే తినా లనీ యిష్టం నాకు. సాయంత్రం దుస్తుల్లో కోటుగుండీకి "గార్డెనియా" తగిలించుకోవాలనుకుంటాను. ఓ అమ్మాయి మాట్లాడిస్తూఉంటే, నైట్‌క్లబ్బులో తెల్లవారగట్ల ఏదైనా సారాయి త్రాగుతూఉండాలని కోర్కె నాకు. పారిస్‌కు ప్రతి వారాంతమూ వెళ్ళాలనీ, నా పారిస్‌ను గూర్చి అనుభవించిన గాఢానందము ఇతెరులుకూడా నేను చేసే పనినే చేస్తున్నా వాళ్ళకన్న ఆ పనులలో నేను ఎక్కువ అనుభవించా లని కోర్కె. అయినా, వీటన్నిటివెనకా ప్రదర్శనానైజమే నాలో ఉన్నదని నేను గ్రహించుకొన్నాను. ఈలాంటి పనులు చేసేవారి మల్లేనే నేనుకూడా అనీ గ్రహించాను. ఈ అతి తెలివితేటలవాళ్ళల్లో నే నా కానందము. అది ఓ టిదే అనుకొనండి. గట్టిగాఉన్న భారత దేశ పరిసరాలు నాకు విసుగెత్తిస్తాయి. జీవితంలో ఇవి ప్రధానం కాదని తెలిసినా, "కొక్టైల్" మొదలగు మత్తుపదార్థాలవలెనే ఇవీ ఉత్సాహం కల్గించి, ఒక నీరసత్వబారినుండి ఇంకొకదానికి నన్ను నడుపుతుం

టాయిఅనుకుంటాను. ఇందులోఉన్న ఉత్సాహంఅంతా ఏమిటి అంటే వెనకటివిఏమీ సరేఅని ఒప్పుకోలేనుగనుక నే. ఒకోతూరి నిస్పారపడి నిల్చిపోయి, మరో అర్థరాను (ఒకనాటెం) ఎక్కడనుంచివస్తుందా అని ఊపిరి బిగపట్టి ఆశ్చర్యంపడుతూ ఎదురుచూస్తాను. నా వెండి సిగరెట్టు పెట్టె కుదువపెట్టడమూ — కొంతకాలానికి అది విడిపించుకోడమూ, ఈలా జీవితం సాగిపోతూఉంది. ఈలాగే కుదువలూ విడిపించుకోవడాలే, ఆ జీవితమే ఆనందం ఇస్తుంది నాకు. అప్పుడే జీవితానికి అర్థం కనబడుతుంది. పడకకూ, కూర్చునేందుకు ఒకటయిన నా గది పెద్ద స్టూడియో మందిర లా పెరిగిపోవాలని కలలు కంటూఉంటాను. ఆ మందిరంలో తెరలు జరీబుటావు పనిచేసిన గాఢ నీలపు మొఖమల్ వి అయిఉండాలనీ, నా సిగరెట్టు బూడిద దులుపుకొనే గిన్నెలు అతి పెద్దవై నేను సాగి దులపుకొన నక్కరలేకుండా ఉంటాయనీ కలలు కనేవాడిని. ఆ కలలలోనే కూర్చునే పడకగది నా మంచం అంత చిన్నదైపోవాలనీ కాంక్షిస్తాను. ఈ రెంటిలో ఏదైనా సరే కావాలి గాని, నా జీవితం యావత్తూ ఆ కూర్చునే పడకగదిలోనే తృప్తిగా అధివసించి ఉండాలనిమాత్రం కోరను.

కాని మా ఇంటిదగ్గిరవారెవరికైనా ఈనా భావం అరమవుతుందా? భద్రతారక్షణ అక్కరలేదనే యువకుడు అవినీతిపరుడు కానక్కరలేదనీ, ఈ నవ్యయుగంలో "నీతి" అనే పదానికి భావం మారిపోయిందనీ, మా తాతా దంపతులకు దారుణంగా కనబడేవి అన్నీ ఈనాటి సర్వసాధారణ సంఘటనలనీ వారికెప్పుడైనా తెలుస్తుందా? ఇంతవరకు రావాడులు అయిన మార్గాలు వదలి కొత్త దారుల చూద్దామనుకొనేటటువంటీ, సనాతన నీతిశాసనాలు వదలివేద్దామనే

టేటువంటి నాబోటి యువకులకు—యువకులు తమ హక్కులు కావాలి అనే కోర్కెను పెద్దలు నిరాకరించడానికి వీలులేదనీ, ఇవాళకాకపోతే రేపైనా తనయువకులు సనాతనభావ అధికారంపైన తిరుగుబాటుచేస్తారనే భావానికి భరతదేశం అలవాటుపడాలనీ, ఈసారి సనాతనత్వమే తలవంచాలనీ—పెద్దలకు చెప్పి ఒప్పించడమనే గడ్డు సమస్య ఎదుర్కొంటున్నది. మేము చిన్నవాళ్ళమని మాకు జీవితం అనుభవించే హక్కును నిరాకరిస్తే, నాబోటి యువకులు ఎదుర్కోవలసిన పోరాటంలోని ఒక ముఖ్యాంశమిది.

సంవత్సరంక్రితం ఎనిమిదవ ఎడ్వర్డురాజు ఇంగ్లీషు సామ్రాజ్య సింహాసనంనుండి దిగివచ్చాడని రాత్రి చాలా పొద్దుపోయినవెనుక వార్త వచ్చిన సమయం నాకు బాగా జ్ఞాపకంఉంది. అతను చేయవలసిన సరైన పనేమిటని ప్రపంచంలో అన్ని కుటుంబాలలాగే మా కుటుంబమూ చర్చిస్తున్నది. పెద్దవారేమో రాజ్యాంగదృష్టిని తీసుకున్నారు. చిన్నలేమో ఎవరైనా తనసంగతి తానే నిర్ధరించుకోవాలన్న వ్యక్తి స్వతంత్రదృష్టిని తీసుకున్నారు. ఈ విరుద్ధాభిప్రాయాలు వింటూ నా గదిలో నేను ఒక బొంబాయి పత్రికకై వ్యాసం "స్త్రీయా, రాజ్యమా?" అన్న శీర్షికతో వ్రాస్తున్నాను నాకు వ్యవధిలేదు. ఇంగ్లండుకు నేను వెళ్ళబోతున్నాను గనుక మరు ఉదయమే కరాచీపోయి మా నాన్నగారికి వీడుకోలు చెప్పిరావాలి. సమయం తక్కువ. ఓడకు బోటులోపోతూ ఆ వ్యాసం దిద్దాను. మనసారా ఎడ్వర్డు నభినందిస్తూ ఆ వ్యాసం పూర్తిచేశాను. పదవీత్యాగం విచారకరమే. కాని మాలో ఒక్కడైనా తన అభిప్రాయాన్ని సనాతన సంకుచితసమాజానికి ఎదురునిలిచి చెప్పాడుగా అని సంతోషం.

ఆ దృష్టితో చూస్తే, ఈ విరుద్ధభావాల తగాదా చరిత్రలో మహాద్దిన మది ఆ శుభదినాన్ని ప్రపంచ యువకులంతా ఉత్సవం చేయాలి. సనాతనులే పైకి విజయమందినట్టూ, సంప్రదాయం నిలబెట్టినట్టూ, ఇంగ్లీషు రాజ్యాంగశాసనం రక్షితమైనట్టూ కనిపించినా, నైతిక విజయం యువకులదే. రాచరికంలోనైనా "ఎడ్వర్డు" కొత్తతనానికి చిహ్నం, అదే విజయవంతమైంది.

కాబట్టి, సనాతన విరుద్ధ సంగ్రామం కేవలం భారతంలోనే జరుగడంలేదు.

అయినా భారతదేశంలో ఈ పోరాటభావం అనేక రూపాలుగా తాల్చింది. ధనికులతో దరిద్రుల పోరాటం, సవర్ణులతో అవర్ణుల పోరాటం, బ్రిటిష్ సామ్రాజ్యంతో, నాయక నియంతృత్వంతో తమ్ముళ్ల ముందుకుపోకుండా అరికట్టాలని ఆ నీచస్థితిలో ఉంచాలనే ప్రతీగామి సర్వస్వంతో. జనసామాన్యమంతా చేసే పోరాటం. ఈ మహా దేశంలో చిన్న చిన్న నల్ల చుక్కలులాఉన్న కోటానుకోట్ల జనులగతి ఏంకావాలన్నదే భారత సమస్య! ఎవరు ఆ సమస్యకు తీర్పు చెప్పగలరు?

ఒక జాతి భవిష్యత్తూ అదృష్టమూ, ఒక దేశ భవిష్యత్తు అదృష్టమూ కాని, ఎవరు జోస్యం చెప్పగలరు. బాగా గణించి తేల్చిన లెక్కలను ఒక యుద్ధం తారుమారు చెయ్యవచ్చును. పాత జర్మనీ అధినేత కైజర్ రెండవ విల్హెల్ముడూర్న్ ప్రవాసంలో తన వార్ధక్యము గడపవలసి వస్తుందని ఎవరనుకున్నారు. జర్మనీ అంతలో ప్రజాప్రభుత్వమూ అవుతుందనీ, ఇంతలో ఫాసిష్టు నియంతృత్వ రాజ్యం అడోల్ఫు హిట్లరుక్రింద అవుతుందని ఎవరనుకున్నారు?

అయినా ఇవన్నీ జరిగాయి. కొన్నాళ్ళయ్యేసరికి వీని వింత పోయి పాతబడిపోతాయి. జర్మనీలో యూదుల హింస ప్రారంభమైతే, ప్రపంచం దీని కోర్చుకోదన్నారు, కానీ అదీ జరిగింది. అబిసీనియాపై ఇటలీపడితే నానాజాతిసమితి ఏమో చేస్తుందన్నారు, కానీ అబిసీనియాను ఇటలీ ఆక్రమించుకోనడం పూర్తి చేయనే చేసింది. తర్వాత స్పెయిన్ అంతర్యుద్ధం ప్రాచ్యదేశ యుద్ధాలు మన జోస్యాలను తారుమారు చేసినవి. ఇవన్నీ మన పెద్దలు ఊహించలేనేలేదు. కడకు తమ దేశంలోనే ఇలాంటి నూత్న రాజకీయవేత్తలు పుడతారనీ, బ్రిటిషువారి మహత్తరమైన నిరంకుశత్వాన్ని నాశనం చేస్తారనీ వారు గ్రహించలేకపోయారు. అలా ఊహిస్తే ఆ పెద్దలు బ్రిటిషు ప్రభుత్వానికి భక్తిగలబంటు లెందుకవుతారు ?

కాబట్టి ముందంతా ఆ అనిశ్చయతే! ఏమి జరుగుతుందో దేవునికి తెలుసునేమో కాని, ఏమిజరగాలో మాకు తెలుసు మా దృక్పథంప్రకారం ఇదీ భారతదేశ భవిష్యత్తు, మేము వాంఛించే భవిష్యత్తు, జరుగుతుందని అనుకోనతగిన భవిష్యత్తు ఆధునిక భారతదేశ చరిత్రలో నూతనాధ్యాయం, నెహ్రూ త్వరలో రానున్న సాంఘిక వాదాన్నిగూర్చి తెలిపిన కాంగ్రెసు అధ్యక్షోపన్యాసంతో ఆరంభమయిందని నా ఉద్దేశ్యము. అది కాంగ్రెస్ సంస్థతరఫున తాను చెప్పడంలేదనీ, కాకన్నా తన్ను నాయకుడుగా ఎన్నుకున్న పార్టీకి తన అభిప్రాయం స్పష్టంగా చెప్పడం ధర్మమనీ తెలిపినాడు. ఆయన అవలంభింపదలచిన మార్గం అదీ. ఆ మార్గమే భరతదేశం ఆయన నాయకత్వాన అవలంభింపదలచిన మార్గము.

సోషలిజం! (సాంఘికవాదం) — భారతదేశంలో ఆ మాటంటే కాస్త భయపడేవారు. చీకటికి బిడ్డలు భయపడినట్లుగా, మంచి మేధావంతులూ ఆ పదానికి బెదిరిపోయేవారు. దాని అర్థమేమిటో, అది ఏ రాజకీయవిధానాన్ని తెలియజేస్తుందో తెలియదుగనుక వారికది చీకటిలోకి వెళ్ళడంవంటిదే! భారతదేశ సమాజం మార్పులకు త్వరగా అలవాటుపడదు. అందుకే సాంఘికవాదం అంటే నిర్వహించడంలో ప్రమాదభూయిష్టమూ, బోధనలో అసభ్యమూ అని వారు అనుమానంపడినారు. సోవియట్ రాజ్యస్థాపనం చూచి ఇంగ్లీషువారు బెదిరినట్లే భారతీయులూ సోషలిజం అంటే బెదిరిపోతారు. సోవియట్ ప్రథమ రాయబారి సెట్ స్కీమ్ను రాజసభలో ప్రత్యక్షమవడం ఇంగ్లీషువారు సహించలేకపోయారు. కమ్యూనిస్టు విప్లవ చరిత్రలో వాస్తవంగా జరిగినట్లు వారు అంగీకరించలేకపోయారు. కానీ కాలం ఆ బాధలన్నీ మార్చివేసింది. ఇప్పుడు, రాజకీయ మర్యాదలైనా వస్తే స్టాలిన్ రెండు చెక్కిళ్ళనూ ముద్దిడుకొనేందుకు తమ రాజ్యాంగ కార్యదర్శులను, ఇంగ్లీషువారు పంపుతున్నారు. సనాతన ఇంగ్లాండు కమ్యూనిస్టుల ఉనికిత్వాన్ని ఒప్పుకున్నా, తనలో ఉన్న సాంఘికవాదాన్ని భారతదేశమింకా అంగీకరించలేకున్నది.

సాంఘికవాద ప్రచారమంటే, అధికారులొప్పుకోరు. సనాతనులకూ, ప్రభుత్వానికీ సాంఘికవాదం పనికిరాదు. ప్రతి వినాశదశలోనూ కారు మేఘానికి తెల్లటి అంచులా ఏదో భాగ్యము ఏమలుపులోనన్నా ఎదురుపడదా అని వారు మా సమస్యలన్నిటికీ చెప్తారు. భగవద్విశ్వాసంతో మొక్కుబళ్ళు చెల్లించి దానికై

ఎదురుచూడండని ఈ జీవిత వేదాంతాన్ని వారు ఉపదేశించేయ చూస్తారు. ఆర్థిక సిద్ధాంతాలకంతా ఇదే వారి ప్రాతిపదిక. వారి మతంకూడా అదే!

సాంఘికవాదం అంటే ఒకవైపు కలిసి మెలిసి ఉండడమనీ, మరోపక్క విప్లవమూ, సామ్యవాదమూ అనీ కంగాళీపడుతున్నారనేకులు. "గిగోలా" అంటే ఏదో స్వజాతి కామ విచిత్రప్రవృత్తి అని కంగారుపడుతారు. అలాగే సాంఘికవాదంకూడ ఒక విచిత్ర రాజకీయ ఆశయం అనీ, మర్యాదైనది కాదనీ వారి భావం.

కానీ అదొక్కటే భారతదేశ ప్రజా తారకమని నెహ్రూ అన్నాడు. అదో మహోత్తమసమయ నిర్ణయం. దీన్నిగూర్చి సాధారణులభావాలు కనుక్కోడం సరదాగానేఉంటుంది. దేశంఅంతా సాంఘిక వాదాన్ని ఖండించసాగినారు. వారికది అంటే అర్థం అయితేగా! మా మతమూ, మా సంస్కృతీ, మా పవిత్ర భావాలు దీనితో ఆఖరన్నాయి. సంస్కృతి అట! మన మితవాదులు ఆ మాట అంటూ ఉంటే హాస్యంగా తోచదా?

సర్ కోవాస్జీ జహంగీరుగారికి మీటింగులో, వందన సమర్పణసమయంలో లిబరల్ పార్టీనిగూర్చి నేను మాట్లాడిన మాటలు మళ్ళీ చెప్పకుండా ఉండలేను. "ఆక్సుఫర్డులో ఎవరో ఆనాటి జాతీయ మిశ్రమప్రభుత్వాన్నిగూర్చి ఇలాఅనడం విన్నాను: "జాతీయ ప్రభుత్వంగూర్చి వెదకడం ఎలాంటిదంటే, కటికరాత్రిలో చిమ్మచీకటి గదిలో అక్కడ లేనట్టి, నల్ల పిల్లికోసం వెదకడంవంటిది" అని! అది జాతీయ ప్రభుత్వం గూర్చి సరిపడకపోవచ్చునేమో గానీ, ఇండియాలో మితవాదపక్షం గూర్చిమాత్రం నిజం. వారి రొట్టె కిరుప్రక్కలా వెన్న బూసుకోవా

లని ఇష్టపడతారు. ఒక ప్రక్క కాంగ్రెసు కార్యాలయం స్వరాజ్య భవనానికీ, ప్రభుత్వ భవనానికీ మధ్య వీరు తిరుగుతారు. ఇలా ఉండడంలో ఎవరు అధికారంలోకివస్తే వారు వీరిని చూడకుండా పోరని వీరి ఆశ."

నెహ్రూ వీరినిగూర్చి అన్నమాట చెప్పవలసిందే: "వారికి నిర్ణీత భావాలు లేవుగనుక వారిస్థానం ఏమిటో సరిగాచెప్పడం కష్టము! వారు కొద్దిమంది ఉన్నారు. పరస్పరం విభిన్నాభిప్రాయాలు గలవారు. "వద్దు" అనడంలోనే వారు గట్టివారు. ప్రతిచోటా తప్పులే చూచి వాటిని తప్పించుకొనడానికి ప్రయత్నంచేస్తారు. ఆలా చెప్పి సత్యాంగీకరణ చేస్తామనుకుంటారు. వారికి సత్యము రెండుచివరల మధ్య ఉంటుంది. అతివాదమనుకున్న ప్రతిదాన్నీ విమర్శించడంతో, తాము గుణవంతులమూ, సత్ప్రవర్తకులమూ, మితవాదులమూ అనుకుంటారు. ఇందువల్ల, ప్రతి విషయమూ, ఆలోచించుకునే కష్టమూ, బాధా, తప్పిపోతుంది. తనకు నిర్మాణయుత భావాలు లేకనే సరిపోతుంది. యూరపులో ధనతత్వం విజయం పొందలేదని అస్పష్టభావాలు కలిగిఉంటారు అనుకొందరు. ఇక సోషలిజం, ధనికులందరినీ దెబ్బతీస్తుందిగనక ఇదీ చెడ్డదే అనుకుంటారు కొందరు."

తెలివిగలవాళ్ళుగా, తామూ, ఇతరులు కొందరూ భావించుకునే కొందరి సోషలిజమునుగూర్చి దృష్టి ఇది కాబట్టి, సోషలిజం వస్తుందన్న నెహ్రూగారి బాంబు పడేప్పటికి, దానికి భయపడేవారు దిగ్భ్రాంతితోనూ, సోషలిజం అంటే ఏమిటో అర్థంకానివారు పట్టి వాగుడుగానూ భావించారు.

నెహ్రూ అధ్యక్షప్రసంగం చేస్తున్న సమయంలోనే నేను, కొన్ని పాత ఆక్స్‌ఫర్డ్ సూక్తాలను. బొంబాయి రోటరీక్లబ్బులో "యువజనసమస్య" అన్న ఉపన్యాసానికి ఉపోద్ఘాతంగా చదువుతున్నాను. తర్వాత కొన్నాళ్ళు మా జ్ఞాతి ఒకడు. ఉత్తర హిందూస్థానంలో అందరూ బాగా చదివే లాహోరు పత్రిక కత్తిరింపొకటి పంపాడు. "మబ్బూ, తెలిసీ" అని సంపాదకీయం శీర్షిక, "పండిత జవహర్లాలు నెహ్రూతోపాటూ మేఘాల్లో ప్రయాణం చేసింతర్వాత, డి. యఫ్. కరకాతో గట్టి నేలమీదికి అమ్మయ్యా అని దిగుతాము" అని.

ప్రపంచ వ్యక్తి అయిన నెహ్రూతో నన్ను పోల్చిన ఈ సంపాదకీయం చదివినప్పుడు కలిగినంత సిగ్గూ, కష్టమూ నా కెన్నడూ కలగలేదు అంత ప్రఖ్యాతుడు కాకుండా సాధారణంగా ఉన్నవానితో అర్హరీతిగా పోల్చిఉంటే చాలా సంబరపడేవాణ్ణి. భారత భాగ్య విధాతగా నేను పరిగణించే నెహ్రూతో నా దారుణంకాదూ! పైగా ఆ సంపాదకీయంలో. నెహ్రూ ఆకసంలో ఉన్నాడనీ, నాది చాలా తెలివనీ రాయడంతో మరింత మనస్సుకు కష్టంకలిగింది. దాంతో నా అల్పత్వము గోచరించింది. ఒకప్పుడు, పెద్దవారితో పోలికను అపేక్షించేవాణ్ణే కానీ, ఇప్పుడది నాకిష్టంలేదని అరమయింది. ఎందుకంటే, నే నేది చెప్పాలనుకున్నానో దానినే నెహ్రూ మరింత నిఖరంగా, స్పష్టంగా, మరింత ఘాటుగా, అధికారయుతంగా చెప్పాడు. నేను చిన్నవాణ్ణిగనకా, భారతదేశ రాజకీయాల్లో అనుభవం లేదుగనకా ఎక్కువ చెప్పడానికి జంకాను!

అదే నెహ్రూకూ, భరత దేశంలో సోషలిజం తేవాలనుకున్న మావంటి యువకులకూ ఉన్న భేదం. మేము జంకుతాము, ఆయన జంకడు. తా ననుకున్న ఆదర్శ రాజ్యాంగాన్ని తేవడంలో ఆయన ఏమి ఆటంకంవచ్చినా ఆగడు. మేము కమ్యూనిస్టు విప్లవం తేవడం కన్నా, నిరీక్షిస్తూ కూచోవడానికే నిర్ణయించుకుంటాము. మాకు రక్తపాతమంటే హడలు. మాకు హింసంటే గిట్టదు. కొంతవరకూ పిరికివాళ్లమూ గనుకనూ, కొంతవరకూ మా స్వాతంత్ర్యమూ, గౌరవమూ అంత మూల్యముపెట్టి సంపాదించుకొన దలచుకోలేదుగనకనూ! యౌవ్వనంలో చనిపోయి వీరులుగా పూజితులు కావడంకన్నా, బతకాలనుకొన్నందుకు మనం వాళ్ళను దూషించకూడదు. అదే మాకున్న నిజమైన భేదం. ఆదర్శాలను ఆచరణలోనికి తీసుకొని మార్గాలలో ఉన్న విభిన్నతే మా పోలిక. ఆ సంపాదకీయానికి తగిన శీర్షిక "ధైర్యమూ, భీరుత్వమూ" అని ఉంటే బాగుండేది.

అయినా నన్ను పిరికివాడు అని నేను పిలుచుకోవడమూ కష్టమే. భయంలేని శాంతివాదు లనిపించుకోవాలనికోరే మమ్మల్ని గాంధ్యా ప్రపంచమేమో భీరువు లంటుంది. అస్పష్టంగానైనా "రాజూ దేశమూ" అన్న వాదోపన్యాసంతర్వాత, ఏవిధంగా వాదించి కాంగ్రెసువాలు చెప్పినాసరే, శాంతివాదులు ధీరుల దృష్టిలో భీరువులే. ధీరులంటే మమ్మల్నిను భీరువు లనేవారంతానూ. తాము పోరదలచుకున్న నినాదం చక్కనిదైనప్పుడు ఎవరైనాగాని ఎందుకు యుద్ధం చేయ దలచుకోరో, కొందరికి అర్థమేకాదు. "రాజూ, దేశమూ" నుంచి నినాదమే, అది వింటూనే చాలామంది ఉత్సాహ ప్రపూర్ణు లౌతారు.

కానీ నా దృక్పథంలో దీని కర్తవ్యమేమిటి? ఆ దృష్టితో నేను చూచాను. అలాగే అందరు నల్లవారూ చూస్తారు. మనకు దాని లబ్ధి ఏమిటి? మన దేశాన్నీ, మన ప్రజలనూ మనం రక్షించుకొంటున్నామా? మన ఇళ్ళనూ, గుళ్ళనూనా? కాని, భారతదేశం మీదికే దాడివస్తే నేను కుర్చీ కానుకొని "ఊహూ నేను శాంతి వాదిని" అని ఊరుకుంటానా అనేది వట్టిమాట. నావలెనే రంగు వారికీ అంకుశంతో బాధపడేవారికోసమని యుద్ధంచేస్తాను. తెరలో చావడం నాకు జుగుప్సాకరమైనా, అలాంటిదానికోసం నేను పోరాడగలను. మనమంతా తెల్లవారూ, నల్లవారూ సమానులుగా ఒక్క సమయంలో, మరణంలో పరిగణితులౌతామనుకుంటాను—అందులో సమానులనుచేసే గుణముంది. శవగృహంలో అందరూ "మృతులే". అక్కడ వీరు జర్మన్ మృతులూ, ఫ్రెంచి మృతులూ, వీరు ఇంగ్లీషు మృతులూ, వీరు ఇంకో మృతులూ అనము. తెల్లమృతులూ, నల్ల మృతులూ అనము. వారిలో కనబడేది ఒకే సంఘటన—మృతి. కుల మత వర్గభేదము చూడకుండా మృతిపొందినవారికిచ్చే గౌరవం ఇస్తాము. ఇదే ఆశ్చర్యకరమైన విషయం. కాని అది వాస్తవం.

అయినా మృతి ఒక్కటే సమానతాస్థాపకమూ జన స్వాతంత్ర్య దాయకమూనూ? భారతంలో నూతనార్థిక వ్యవస్థా స్థాపనకు, మన మంత దూరం పోవాలా?

వీని అన్నిటికీ గుండెతీసిన బంటులా బదులు చెప్పడం కష్టం. అయినా పరిస్థితుల్లో సహజోద్రేకంతో మనం విభిన్నంగా ప్రవర్తించవచ్చు. మన యెదుట కనబడే సంగతులు మరింత దారుణంగా కనిపిస్తే, మా ఆదర్శాలన్నిటినీ, మా అహింస నంతటినీ కట్టిపెట్టేట్టు చేయ

వచ్చును మా ప్రజల కష్టాలను మనం గుర్తిస్తే, మా జీవితాలు
త్యాగంచేయడానికి మేము సిద్ధపడవచ్చును. కానీ మా రక్షణా
ప్రాకారాల్లో దూరంగా కూరుచుంటే మాత్రం బాధపడే భారత దేశాన్ని
చూడలేము. ఒకొక్కసారి మసలనుమించి పైకి చూడడం మనకు
తెలుసునా అనీ, మా శుష్క జీవితం మార్చుకోవడానికి ప్రయత్నిం
చామా అని అనిపిస్తుంది. మనం సాంఘికవాదమంటే ఏమో, దాన్ని
ఎలా సంపాదించాలో తెలియకుండానే. సాంఘికవాదం భారతప్రజ
లకు తారకమని చెబితే లాభంలేదు. ఇక భారతంలో అధికారులు.
సాంఘికవాదమంటే ఏదో తెలియనేర్చుకోనేవారికి తెలుసుకోనీయ
కుండ చూస్తారు. సోషలిజంమీద ఏమాత్రం ఇష్టం కనబరచేవారి
నైనా ప్రభుత్వం అతి జాగర్తగా పరిశీలిస్తుంది. ఇండియన్ సి. ఐ. డి.
కళ్ళబడకుండా ఎవరూ సోవియట్ రష్యాకు పోలేరు. కస్టమ్సు అధి
కారులకు తెలియకుండా వస్తే తప్ప. ఎవరూ కారల్ మార్క్సును
చదవలేరు. సోషలిస్టు సారస్వతం అంతా రాజద్రోహకరంగా మా
దేశంలోని ఇంగ్లీషువారేకాదు, అధికారంలోని భారతీయులుకూడా
భావిస్తారు. ఏండ్లతరబడి దాస్యంవల్ల కలిగిన ఫలిత మేమంటే,
స్వాతంత్రం అంటే మాకే భయంవేస్తుంది —మాకు ఇష్టం ఉన్న చోటికి
పోయేందుకు, చదివేందుకు, తెలుసుకొనేందుకు మాకు భయం.

స్వాతంత్రం అంటే భయం "ఎమిలీ జోలా" అనే అమెరికన్
సినిమా చిత్రంలో చక్కగా చిత్రించారు. దెయ్యాల దీవిలో
"డ్రైఫస్" ఖైదుకొట్టులో ఉంటాడు. చాలాయేళ్ళతర్వాత, అతనికి
విముదల ఉత్తర్వు వచ్చింది. వాకిళ్ళు తీశారు, నీవు స్వతంత్రుడైనావని
అతనికి చెబుతారు. డ్రైఫస్ వెలుపలికి పోతాడు, స్వాతంత్రమంటే

ఏమో తెలియక మళ్ళీ కొట్టులోనికి వస్తాడు. ఏళ్ళ శిక్షతో స్వతంత్ర మంటే అతను మఱచిపోయాడు. అది తెలియక కొట్టులోకి పదేపదే వస్తూనేఉంటాడు. మేము కొన్ని విధాలా అలాగే ఉన్నాం. భారత దేశ దుస్థితికి మేమూ కొంత కారణం.

లార్డు విల్లింగ్డన్ బొంబాయి గవర్నరయ్యాడు. ప్రజలు ప్రభుత్వ భవనం చూడవచ్చునని చెప్పేసరికి వారూ వీరూ వెళ్ళి, ఆ మహాప్రభువు సంపాదించిన వందల కాలిజోళ్ళజతలను అతి భక్తితో చూచి ధన్యుల మైనామనుకునేవాళ్ళు. అతని అధికారాని కది సంకేతం కావచ్చు; బహుశా అది మొఖమల్ ముష్టిత్రాణం చుట్టిన ఇనుప ముష్టిచిహ్నమేమో (తేనెపూసిన కత్తిలా) లేక తక్కువవానిని నలిపివేసే బూటుకు సంకేతమేమో? ఈ జోళ్ళ బారుల దర్శనానికి మావాళ్ళు బారులుతీరడం చూడండి! మేమూ జోళ్ళలో ఒకటి సంపాదించాం, దాని పేరు "విల్లింగ్డన్ జోడు" అని! అదేమిచిత్రమో అందులో గోధుమరంగూ తెలుపురంగూ కలిసి ఉంది. విచిత్రమైన కలయిక, అందులో తెలుపూ గోధుమరంగూ మన రెండుజాతుల చిహ్నాలూ ఇంగ్లీషువాని జోడులో పొదగడం మరింత చిత్రం. ఇందులో మా భారతీయులను త్రొక్కేందుకు ఇంగ్లీషువారికి మేమే ఎలా తోడ్పడినామో చిహ్నమై తెలుస్తుంది. భారత దేశ చరిత్ర ఇలాంటి సంఘటనలతోనే నిండిఉన్నదనే నా అనుమానం!

మా దేశప్రజలకు స్వాతంత్ర్యం తేవాలని చేసే ఉద్యమములో మా దేశస్థులే మాకు ఎదిరిగా చేరారు. మా యువకుల స్వతంత్ర

ఉద్యమ ప్రయత్నాలకు మా తలిదండ్రులే అడ్డుపడినట్లు. కాబట్టి స్వతంత్రోద్యమమూ, యువసంగ్రామమూ సాగుతూ నేడున్నాయి. ఇంకా ముగియలేదు — చాలాకాలంవరకు భరతదేశానికి సాంఘిక వాదం రాదు. తమ జీవితంయావత్తూ పరిశ్రమలలో లాభం తెచ్చేటం దుకు ప్రయత్నించే మా పారిశ్రామికేశులు, ఓ రాత్రి రాత్రిలో వాడకంకోసమే పరిశ్రమ అన్న సిద్ధాంతానికి మారిపోతారనా? అస్పృశ్యుడు పూజచేసే దేవాలయంలో నే 'ఉత్తమ కులజుడైన బ్రాహ్మణుడు పూజచేస్తాడనా? కులతత్త్వరహితమైన సంఘము మహా సంఘర్షణలేకుండా ఉద్భవించదు. సంస్థానాధిపతులు తమకు వచ్చే సంపూర్ణ రాజ్యాధికారం ఉంచుకోడంకోసం నాశనం అయ్యే దాకా పోరితీరుతారు. బీదవాళ్ళు భరతదేశ విశాలత్వంపైన నల్ల చుక్కలులానే ఉంటారు. వచ్చిన అధికారాన్ని చంయుక్కన వదులు కొనేటంత విలువలేనిదాఅదిమరి. దాని శక్తి మా యువకులు సనాత నత్వంతో, సాధారణ ప్రజాభిప్రాయంతో, పెద్దలతో, సంప్రదా యంతో, ఆచారమర్యాదలైన నీతిభావాలతో పోరాడేసమయంలో మేమూ తెలుసుకున్నాము. ఒకనాడు అధికారంకోటను మేము ఛేదించగలము. ఆ ఉద్యమంలో మాలో చాలామంది నాశనం అయి పోయారు. ఇంకా నాశనం అయిపోతారు, కాని పోరాటం సాగుతూనే ఉంటుంది.

వ్యక్తిగతమైన ఈ పోరాటమూ, యువకుల తిరుగుబాటూ రెండూకూడా తెల్లజాతులపైన, రంగుజాతులవారు సాగించే పోరాటం ముందు కొంచెం వెనక్కుపోతాయి. ఈ రకంగా నా దేశ స్థులు చాలామంది ఆనాటికన్న ఆనాటికి ఎక్కువగా ఇలా అనుకుంటు

న్నారని నాకు తోచడంచేత, నా ముందుదారి తూర్పుననే ఉందని ఆశిస్తున్నాను. నేను ప్రాచ్యసంతానంలా నల్లగా పుట్టాను, కాబట్టి మా ఆశియాజాతు లందరిలో సమానత ఉదయిస్తున్నది.

ముందు ఉద్భవించేవారిస్థితి తలుచుకుని గడగడ వణుకుతాను. మా బిడ్డలుకాని, వారి బిడ్డలుకాని ఆ మహాఖండంలోనికి స్వాతంత్ర్యంతో పెరుగుతూ సర్వసమత్వంగల ప్రజలు విలసిల్లే ఒక దేశాన్ని మేము ఉద్భవింపచేశామని చెప్పుకుంటారనితోస్తే, ఆ స్వాతంత్ర్యం ముందు వచ్చేవారికే అయినాసరే నేను యుద్ధంలోకి ఉరుకుతాను.

త్వరలో ఆ దినం వస్తుందని మాలో కొందరినమ్మకం ఆ దినం నాడు ఏ ఇంగ్లీషు వాడైనా ఇండియాలో మిగులుతాడా, లేక సామ్రాజ్య మకుటంలోని అమూల్య రత్నం, నల్లబిడ్డలకు ఆటలకు తావయిందని వదిలివేసిపోతాడా అని నాకు చాలాసార్లు ఆలోచన కలుగుతూ ఉంటుంది.

కలకత్తాలో ప్రకటితమయ్యే "ది ఇంగ్లీషుమాన్" అనే పత్రికలో ఎన్నోసంవత్సరాలు ఎరిగిఉన్న ఈదేశంనుండి సెలవు పుచ్చుకునే ఆఖరు సంపాదకీయం జ్ఞాపకముంది. ఆ సెలవులో ఏదో అనుకంప ఉన్నది, తాను పూనుకున్న ఆదర్శాలు ఇంక లేవన్న విషాదపూరితమైన అనుకంప! పాతకాలంనాటి సామ్రాజ్యభావం మాయమయింది. మొదట ఇనుపముష్టి, తర్వాత మొఖమల్ త్రాణంలో ఇనుపముష్టి, తర్వాత ఇనుపముష్టినే పయల్నించారు, ఆ వెనక మొఖమల్ త్రాణమే ఉపయోగించారు. ఆ తర్వాత ముష్టీ లేదు, త్రాణమూ లేదు. అదీ "ఇంగ్లీషుమాన్" పత్రిక విచారం. ఆలాగే చాలామంది ఇండియాలో ఉండే ఇంగ్లీషువారి భావమూ! ఎప్పటిదో చెప్పలేకున్నా

ఆ వ్యాసంమాత్రం నాకు బాగా జ్ఞాపకముంది. తాము తొలుతవచ్చి నప్పటి బ్రిటిష్ సామ్రాజ్యాధికార మహాబలము చెప్పి వారి సమర్థతనూ వివరించి తర్వాత భారత ప్రజలూ, కాంగ్రెసు సంస్థాభివృద్ధీ ఆ అభివృద్ధిలోని భావము చెప్పుతూ కాంగ్రెసువారి బలానికి విచారిస్తూ సంపాదకీయం ముగిసింది.

అందులో విచారమున్నా కృతఘ్నత ధ్వనిస్తున్నది మనిషి కుండే కృతఘ్నత నీచం, ఎన్నేళ్ళో క్షుధార్తులైన భారతదేశ దీన ప్రజలమీద బదికి వారిని పీల్చుకు తిని, ఇంక తినలేనివారివిషయంలో కృతఘ్నత ఎంత నీచమో వర్ణించలేము. అలాంటివారిని వర్ణించేపదం ఒకటి హిందూస్తానీ భాషలో ఉంది. "నమ్మక్ హరామ్" అంటారు — వారి ఉప్పుతిని వారికే ద్రోహం తలచేవారన్నమాట! ఉప్పు జీవితానికి ముఖ్యం గనక, ఆ మాట అతి నికృష్టుడిగా చూడ డానికి వాడతాము. ఆ భావమే ఆ సంపాదకీయం తల్చుకున్నప్పుడు నాకు కలుగుతుంది.

ఇప్పుడు ఇండియాకు వెళ్ళే ఇంగ్లీషువారు, ఈనాటి భరత దేశము వెనకటి భారతదేశంకాదని కళ్ళు తెరుచుకొనే వస్తారు. ఆ మార్పు గమనించి వచ్చేవారికి నేమానందంతో స్వాగతమిస్తాము. ఇప్పుడు దేశం వారు కుర్చీమీద వెనక్కు వాలి దరిద్ర భారతీయులు "ఛస్తున్నా మేము మీకు దండంపెడుతున్నాము" అని చెప్పే నాటి ఇంగ్లీషువారి భారతదేశంకాదు. ఆ పాత మొక్కుబడి విధానం వచ్చింది, పోయింది. ఇనపచేతితో రాజ్యంచేసినకాలం మళ్ళీరాదని నా దృఢనమ్మకం. లార్డు ఇర్విన్ (హాలిఫాక్సిప్పుడు) గారి వెనక వైస్రాయిగా విల్లింగ్డన్ వచ్చి, బలప్రయోగ పాలనానికి ఆఖరు చచ్చు ప్రయత్నం చేశాడు. ప్రచ్ఛన్న నిరంకుశత్వాని కదే ఆఖరు.

ఈ మార్పులకు అలవాటుకాని చాలామంది ఇంగ్లీషువాళ్ళు వెళ్ళిపోవలసివస్తుందనడంలో నాకేమాత్రం సందేహంలేదు. ఏ చిన్నదానికి కోపంవచ్చినా క్రిందివారిని "సువ్వర్ కా బచ్చా" అనే అలవాటు పడినవాడుగనుక ఆ అలవాటు వదిలిపెట్టడం చాలా కష్టం. ఆఖరుకు తొలగిపోయేప్పుడైనా కొంతమందిలా కాక, శాస్త్ర గౌరవంగాపోతే మంచిది. ఎన్నో తరాలుగా వారికీ, వారి భార్యలకూ, బిడ్డలకూ తిండిపెట్టి, వాళ్ళ దేశంలో వారికి దిక్కు లేకపోయినా ఉద్యోగాలిచ్చి పోషించిన దేశంపైన ఒకసారైనా వారు కృతజ్ఞత చూపడం మంచిది. మేమిచ్చినవాటికోసం కాకపోయినా వారు తీసుకొన్నవానికోసమైనా వారు కృతజ్ఞత చూపడం మంచిది. ఎందుకంటే ఏదో ఓనాడు మేం వారికి అవసరంకామా!

ఈ పరమదృశ్యం స్వప్నజీవులైన మాకు ప్రత్యక్షమవుతూ ఉంటుంది. నల్లనై, సంపూర్ణ స్వాతంత్ర్యంకలిగి, తనకడకు తెల్లవారు నిరంకుశులూ, దౌర్జన్యపూరితులూగా కాక మిత్రులుగా, ఆహ్వానితులుగా వచ్చే భరతదేశ పవిత్ర దృశ్యమది. తక్కిన స్వప్నాలు మాయామరీచికలు. ఇదే మాకు సాక్షాత్కరించవలసిన దృశ్యం. మాకుమల్లే నల్లగా పుట్టేవారు కాబట్టి ఇదే మా బిడ్డలూ దర్శింపవలసిన దృశ్యం!

*